
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
గురువారం 3 ఆగస్టు 2017 • 16





కాకినాడలో కలువపువ్వులతో వెలుతున్న వృద్ధుడు

వర్షం

జిల్లాలో బుధవారం పలుచోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో జనజీవనానికి ఇబ్బంది కలిగింది. మెట్టలో భారీ వర్షం పడడంతో సాగుకు అనుకూలంగా ఉంది. డెల్టాలో నారుమళ్లకు కొద్దిపాటి నష్టం ఉంటుంది. - **8,9లో**

జడ్పీ చైర్మన్ గా జ్యోతుల నవీన్

వైస్ చైర్మన్ గా నళినీకాంత్

పాలకవర్గ సభ్యుల్లో 60 మందికి 49 మంది మద్దతివ్వడంతో ఏకగ్రీవమైన ఎన్నిక

ప్రతిపక్ష వైసీపీ 10 మంది జడ్పీటీసీల్లో ఫ్లోర్ లీడర్ ప్రసన్నకుమార్ ఒక్కరే హాజరు

కొత్త పాలకవర్గాన్ని అభినందిస్తున్న చినరాజప్ప, రెడ్డి సుబ్రహ్మణ్యం



సర్కారు ఆసుపత్రిలో ప్రసవం

రంపచోడవరం ఏరియా ప్రభుత్వాసుపత్రిలో రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ విజయకృష్ణన్ కాన్పు..

గిరిజనుల్లో స్ఫూర్తినింపడానికి భర్త ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ సూచనతో సిజేరియన్ కు అంగీకారం



కాట్రేనికోన మండలంలో తీర ప్రాంతం



సాగుకు రెడీ!

ఆగస్టు మూడో వారం నుంచి ఆక్వా సాగు

చెరువులను సిద్ధం చేసుకుంటున్న రైతాంగం

రైతులను ఆకర్షించేందుకు రేటు పెంచిన వ్యాపారులు

వైరస్, ధరల పతనంతో నష్టపోయిన ఆక్వా రంగం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - కాకినాడ)

రొయ్యల సాగుతో ఏపీకి ఏటా రూ.20 వేల కోట్ల విదేశీమారక ద్రవ్యం వస్తుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం బాగా ప్రోత్సహిస్తోంది. అయితే విచ్చల విడి సాగు, సరైన యాజమాన్య పద్ధతులు పాటించక పోవడం వంటి కారణాలతో జూన్, జూలై నెలల్లో జిల్లాలో వేలాది ఎకరాల రొయ్యల సాగునకు నష్టం వాటిల్లింది. వైరస్ సోకడంతోపాటు.. ఇదే సమయంలో ధరల పతనం కూడా రొయ్య రైతును దెబ్బ తీశాయి. జూన్, జూలై నెలల్లో వచ్చిన నష్టాన్ని ఆగస్టు నుంచి జరిగే సాగులో భర్తీ చేసుకోవాలని చాలామంది ఆత్రుతగా - **మిగతా 15లో**

బ్రహ్మసమేధ్యంలో ఫిషరీస్ ఓపెన్ యూనివర్సిటీ

ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏర్పాటు

125 ఎకరాల స్థలం గుర్తింపు

యూనివర్సిటీ ఏర్పాటుకు ముందుకొచ్చిన ఆనంద్ గ్రూపు

నేడు మంత్రిమండలిలో ఆమోదమే లాంఛనం - 15లో



ఇక ఎన్నికలే ఆలస్యం!

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలకు సన్నద్ధం


డివిజన్లకు రిజర్వేషన్ల కేటాయింపు

గెజిట్ ఆమోదంతో జీవో 298 జారీ

ఇప్పటికే ఎన్నికలకు నిధుల కేటాయింపు

- వార్తా కథనం 2లో

మినీ లోకం



పాదయాత్రకు సిద్ధమైన ముద్రగడ

నేటి నుంచే యాత్ర అంటున్న ఉద్యమకారులు

అనుమతి లేనిదే కుదరదంటున్న పోలీసులు

కిర్లంపూడిలో మళ్లీ హడావుడి

- 15లో



ఘాటెక్కుతున్న ఉల్లి

వారంలో రెట్టింపైన ఉల్లి ధరలు.. ఇంకా పెరిగే అవకాశం

వ్యాపారుల గుత్తాధిపత్యం, సాగు పడిపోవడమే కారణం

కొత్త పంట వచ్చేదాకా కష్టాలే.. వినియోగదారుల్లో దడ

తుని/ సామర్లకోట : ఉల్లి నానాటికి ఘాటెక్కుతోంది. రాష్ట్రంలో సాగు 50 శాతానికి తగ్గడం, ఉల్లి గణనీయంగా ఎగుమతి చేసే రాష్ట్రాల్లో నెలకొన్న వివిధ పరిస్థితుల నేపథ్యంలో ధరలలో నానాటికి పెరుగుదల కనిపిస్తోంది. గత వారంలో కేజీ రూ.8గా ఉన్న ఉల్లి ధర రెట్టింపయ్యింది. గత నాలుగు రోజులుగా మరింత పెరుగుతుండగా, రూ.30 వరకు చేరుకోవచ్చునని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రధానంగా ఉల్లి ఎగుమతి చేసే మహారాష్ట్రలో రైతులు గిట్టుబాటు ధర కోసం ఆందోళనలు చేయడంతో అక్కడి ప్రభుత్వం రైతుల వద్ద ఉన్న మొత్తం ఉత్పత్తిని ప్రభుత్వ కొనుగోలు చేసి వ్యాపారులకు అమ్మకాలు చేసింది. దీంతో రైతులు నేరుగా ఇతర రాష్ట్రాలకు విక్రయించే అవకాశాలు - **మిగతా 15లో**

ఏ డివిజన్ కు.. ఏ రిజర్వేషన్ ..

కార్పొరేషన్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి మొత్తం 50 డివిజన్ల రిజర్వేషన్లు ఖరారు చేస్తూ జీవో నంబర్ 298 జారీ చేయగా, ఏ డివిజన్‌కు ఏ రిజర్వేషన్ వర్తిస్తుందో ఖరారు చేస్తూ బుధవారం సాయంత్రం ప్రభుత్వం జీవో నంబర్ 299 జారీ చేసింది. ఈ జీవోను రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కరికాల్ వల్లవన్ విడుదల చేశారు. దీని ప్రకారం... ఎస్టీ జనరల్‌కు 6వ డివిజన్, ఎస్‌సీ జనరల్‌కు 19, 24 డివిజన్లు, ఎస్‌సీ మహిళకు 7,31 డివిజన్లు కేటాయించారు. బీసీ జనరల్‌కు 14,15, 16,20,22,32,18,26,13 డివిజన్లు,

- **మిగతా 15లో**



అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో బుధ వారం 978వ్రతాలు జరిగాయి. వివిధ విభా గాల ద్వారా రూ10లక్షలు ఆదాయం లభిం చగా అన్నదాన పథకానికి రూ.1.16లక్షలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163. - అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	22
ఓల్డ్‌సీసీ	47	16
న్యూసీసీ	47	10
ప్రకాశ్‌సదన్	86	18
ఎస్‌జీహెచ్	59	24
హరిహరసదన్	140	85
సత్యనికేతన్	60	34
వనదుర్గ	12	5



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి బుధ వారం 476మంది భక్తులు విచ్చే యగా విరాళంగా రూ.36853 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.12100 వచ్చినట్టు ఆలయ సహాయ కమి షనర్ వెత్సా దేముళ్లు తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	63
రిటైల్	77
విత్‌స్కిన్	108
స్కిన్‌లెస్	127

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.05
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.05

16న పుదుచ్చేరి-హైదరాబాద్ విమాన సర్వీసు ప్రారంభం

కేంద్ర విమానయాన శాఖ మంత్రితో మల్లాడి భేటీ



కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజుతో సమావేశమైన మంత్రి మల్లాడి కృష్ణారావు

యానాం: పుదుచ్చేరిలో ఇటీవల ప్రారంభించిన విమానాశ్ర యం నుంచి ఈ నెల 16వ తేదీన విమాన సర్వీసులను ప్రారం భిస్తామని మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి అధ్యక్షతన మంత్రుల బృందం రెండు రోజులుగా ఢిల్లీలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా పౌర విమానయానశాఖ మంత్రి అశోక్‌గజపతిరాజుతో మంత్రి మల్లాడి భేటీ అయ్యారు. పుదుచ్చేరిలో విమాన సర్వీసులు ప్రారంభిం చేందుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 16వ తేదీ ఉదయం 11.30 గంటలకు పుదుచ్చేరి ముఖ్యమంత్రి, సహచర మంత్రులతో విమాన సర్వీసును ప్రారంభిస్తామన్నారు. పుదుచ్చేరి నుంచి గంట10 నిమిషాల వ్యవధిలో హైదరాబాద్ చేరుకునేలా స్పైస్‌జెట్ విమాన సర్వీసు నడుస్తుందని, టిక్కెట్ ధర సుమారు రూ.3వేలు ఉంటుందన్నారు. ఈ ధరలో కొంత మేర (50శాతం) కేంద్ర ప్రభుత్వం భరాయించనున్నారు. త్వరలో పుదుచ్చేరి-బెంగుళూరు, పుదుచ్చేరి-తిరుపతి, పుదుచ్చేరి-కోయంబ త్తూరు మధ్య విమాన సర్వీసులు నిర్వహించేందుకు చర్యలు చేప ట్టాలని కోరారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ కూడా సర్వీసులు ప్రారంభించేలా చూడాలన్నారు.

230 దేవాలయాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

- పూజా సామగ్రి, రూపు ఉచితం
- వనం-మనంలో ఒక నెలలో 3 వేల మొక్కలు
- ఎండోమెంట్స్ డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబు



దేవీచౌక్ (రాజమహేంద్రవరం): శ్రావణమాసం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 230దేవాలయాల్లో సామూ హిక వరలక్ష్మి వ్రతాలకు అన్ని ఏర్పా ట్లు చేసినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ డీఎల్‌వీ రమేష్‌బాబు బుధవారం రాజమహేంద్రవరంలో చెప్పారు. జిల్లాలో మొత్తం ఆదాయం గల దేవాలయాలు 926ఉండగా ముఖ్యమైనవి 230ఉన్నాయన్నారు. వా టిలో శ్రావణమాసం నాలుగు శుక్రవారాలు సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. ద్రాక్షారామం, పిఠా పురం, అన్నవరం, అంతర్వేది, అప్పనపల్లి, కడలి, ముక్తేశ్వరం, అయినవిల్లి తదితర 120 దేవాలయాల్లో గత శుక్రవారం ప్రారం భించామన్నారు. వ్రతంలో పాల్గొనే ముత్తైదువులకు పూజా సామ గ్రిలో భాగంగా పత్రి, పళ్ళు, పుష్పాలు, కుంకు మ, వస్త్రాలతో పాటు రూపు, రవిక అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రసాదం, ఉచిత భోజన ఏర్పాట్లు చేశామన్నారు. చిన్నపాటి దేవాలయాల్లో కూడా వెసులుబాటును బట్టి శ్రావణమాస కుంకుమ పూజలు, గౌరీ పూజలు, వరలక్ష్మి వ్రత మహత్య పూజలు వంటివి నిర్వహిం చాలని సూచించామన్నారు.

వనం - మనంలో 3 వేల మొక్కలు

వనం-మనంలో భాగంగా జిల్లాలో వివిధ దేవాలయాలు, సత్రాలలో 3,096 మొక్కలను నాటినట్టు చెప్పారు. కాకినాడ డివిజ న్‌లో 1409, రాజమహేంద్రవరం 937, రామచంద్రాపురం 132, అమలాపురం డివిజన్‌లో 618 మొక్కలు నాటించామన్నారు.

ఎన్నికలే ఆలస్యం ..!

ఆంధ్రజ్యోతి, కాకినాడ: సుదీర్ఘ కాలం తర్వాత కాకి నాడ నగరపాలక సంస్థ ఎన్నికలు జరిగే సూచనలు దగ్గర పడ్డాయి. ఎటువంటి ఆటంకాలు లేకపోతే అక్టోబ రులో ఈ ప్రక్రియకు నగారా మోగనుంది. సోమవారం రాత్రి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ దీనికి సంబంధించి పోటీ చేసే కార్పొరేటర్లకు రిజర్వేషన్‌లను కేటాయిస్తూ జీవో నెం.298 జారీ చేసింది. ఎన్నికలు ఎపుడు నిర్వహి స్తామనేది అధికార ప్రకటన రావడమే మిగిలి ఉంది. ప్రకటన రాగానే ఇక్కడ ఎన్నికలు జరిపి నూతన పాల కవర్గాన్ని కొలువు తీర్చాలని ప్రభుత్వం భావిస్తుంది. ఇప్పటికే ఈ వ్యవహారానికి సంబంధించి ఈ ఏడాది ఫిబ్రవరి 14న ఎన్నికల ఖర్చు విషయంలో ప్రభుత్వం ఒక జీవో జారీ చేసింది. రాష్ట్రంలో 10 స్థానిక సంస్థలతో పాటు, కాకినాడ నగరపాలక సంస్థతో కలిపి రూ.24 కోట్లు ఎన్నికల ఖర్చు కోసం కేటాయిస్తూ నిర్ణయం తీసు కుంది. అంచనా వ్యయం పెరిగే సూచనలు కనిపిస్తు న్నాయి.

ఇవీ రిజర్వేషన్‌లు

రిజర్వ్ కేటగిరి	జనరల్	మహిళ	మొత్తం
ఎస్టీ	1	--	1
ఎస్సీ	2	2	4
బీసీ	9	8	17
మహిళ జనరల్	--	15	15
అన్ రిజర్వ్ జనరల్	13	--	13
మొత్తం	25	25	50

అన్నీ అడ్డంకులే

గత డిసెంబరులో ఎన్నికలు జరగాల్సి ఉండగా, కోర్టు కేసుల వల్ల వాయిదా వేశారు. ఈ ఏడాది జనవరికి కొత్త ఓటర్ల జాబితా సిద్ధమవుతుండడంతో అప్పట్లో షెడ్యూల్ ప్రక్రియకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం ఎటువంటి అవాంఛనీయ లేనందున ఎన్నికలు నిర్వ హించడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉంది. అయితే ఎన్నికలు పార్టీ గుర్తుల రహితంగా జరిపించాలని, ప్రచార గడువును 9రోజులకు కుదించాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఆర్డినెన్స్ ద్వారా చర్యలు తీసుకుని రానున్న రెండు నెలల వ్యవధిలో ఎన్నికలు జరిపించా లనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

150 ఏళ్ల చరిత్ర

కాకినాడ పురపాలక సంఘం, ఆపై నగర పాలక సంస్థకు 150 ఏళ్ల చరిత్ర ఉంది. ఆగస్టు 2015 వరకు పురపాలనలో ఉన్న కాకినాడ నగరపాలక సంస్థగా ఆవిర్భవించడంతో సెప్టెంబరు 30, 2015న ఇక్కడ తొలి సారిగా మేయర్ పాలకవర్గం ప్రారంభమయింది. సెప్టెంబరు 29, 2010తో పాలన ముగిసింది. అప్పటి నుంచి దాదాపు ఆరున్నరేళ్ల పాటు నగరపాలన పరాధీనమయింది. కలె క్టర్లు, జాయింట్ కలెక్టర్లు ఇన్‌చార్జ్‌లుగా వ్యవహ రించారు. ప్రస్తుతం కొత్త కలెక్టర్ చేతిలో పాలన నడుస్తోంది.

విలీన వివాదాలు సమసినట్టే

కాకినాడ రూరల్ మండలం తూరంగి, ఎస్.అచ్చుతాపురం, గంగానపల్లి పంచాయతీ పరిధి, నగరంలో ప్రతాప్‌నగర్ చేర్చి ఉన్న టీచర్స్ కాలనీ, స్వామినగర్‌లతో విలీనమై 50డివిజన్‌లుగా కాకినాడ నగరపాలక సంస్థకు ఓ రూపు రేఖలు ఏర్పడ్డాయి. దీంతో రిజర్వేషన్ల ప్రక్రియ గెజిట్‌లో ఆమోదం పొందా యి. ఇపుడు వీటిని కొత్త జాబితాతో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడమే తరువాయి. ఈ షెడ్యూల్‌లో తూరంగి ఉంటుందా లేదా ఇంకా అనుమానమే

సరిహద్దు వివాదాల్లేవు

50 డివిజన్‌ల భౌగోళిక స్వరూపంతో కాకినాడ



అర్బన్ మండలం ఉంది. ఇక్కడ ఒక్కో డివిజన్‌లో నివ సిస్తున్న జనాభా, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలతో డివిజన్‌ల ప్రక్రియకు మార్గదర్శకాలు రూపొందించారు. నగర హద్దుల్లో ఉత్తర దిశ నుంచి తూర్పు దిశగా ఒక పాయింట్ మార్కు చేసి, క్లాక్‌వైజ్ డైరెక్షన్‌లో డివిజన్‌లకు సరిహద్దులు కేటాయించారు. కొంత కాలం వరకు ఈ సరిహద్దుల్లో కొన్ని చోట్ల వివా దాలు నడిచాయి. పలానా డివిజన్ సరిహద్దు, తమ డివిజన్‌లో అంతర్భాగమని వాదన నడిచింది. జరుగ బోయే ఎన్నికలకు ఎటువంటి సరిహద్దు వివాదాలకు తావు లేకుండా కార్పొరేషన్ అధికారులు చక్కదిద్దారు

అదెలా అంటే

గత ఏడాది ఆగస్టులో పది రోజులపాటు డివిజన్ల సరిదిద్దుపై డ్రాఫ్ట్ ప్రపోజల్ తయారు చేశారు. డ్రాఫ్ట్ నోటీసు, ప్రపోజల్‌పై 50డివిజన్ల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఆ ఏడాది సెప్టెంబర్ 18నుంచి 20 వరకు తుది జాబితా కరారు చేశారు. దీన్ని సెప్టెంబర్ 21, 22 తేదీల్లో రాష్ట్ర మున్సిపల్ డైరెక్టరేట్‌కు నివేదిం చారు. అనంతరం డివిజన్ల పునర్విభజన అనుమతి తీసుకున్నారు. ఈ అంశాలన్నింటిపై ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. అంతా సజావుగా ఉన్న వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తే సమంజసంగా ఉంటుందనే భావన వ్యక్తమవుతోంది.

సామాజిక అభివృద్ధికోసం యువజన సంఘాలు

మండలానికో పది సంఘాలు ● నేటి నుంచి ఎయిర్‌ఫోర్స్‌లో చేరేవారికోసం ఎంపికలు

అమలాపురం రూరల్: సమాజాభివృద్ధిలో యువ త పాత్ర ఎంతో ప్రధానం. అటువంటి యువతను సన్మార్గంలో నడిపిస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వాము లను చేసేందుకు జిల్లా యువజన సంక్షేమశాఖ (సెట్రాజ్) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. విభిన్నరంగాల్లో ప్రతిభావంతులైన యువతకు కొదవ లేదు. అటువంటి వారిని యువజన సంఘాలుగా ఏర్పాటుచేసి వారి ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్ప డానికి సంఘాలే వేదిక కానున్నాయి. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు రక్షణగా నిలిచేందుకు యువతను తీర్చిదిద్దనున్నారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ విభాగాల్లో ఉద్యోగాల కోసం పొందేందుకు శిక్షణలు ఇవ్వనున్నారు.

మండలానికో పది యువజన సంఘాలు

జిల్లావ్యాప్తంగా ప్రతి మండలంతోపాటు పురపాలక సంఘాల్లో పదేసి చొప్పున యువజన సంఘాలు ఏర్పాటుచేయాలని మండల పరిషత్, మున్సిపల్ కార్యా లయాలకు సెట్రాజ్ ఆదేశాలు జారీచేసింది. గ్రామం, పురపాలకసంఘంలో వేర్వేరు వార్డులకు చెందిన పది మందిని ఒక్కోసంఘంగా ఏర్పాటుచేయాలి. ఈనెల 14వ తేదీలోగా యువజన సంఘాల ఏర్పాటు ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. 18నుంచి 29 ఏళ్లలోపు యువతను సంఘాలుగా ఏర్పాటుచేయనున్నారు.

యువతకు ప్రత్యేక శిక్షణ

యువజన సంఘాల ఏర్పాటు అనంతరం విభిన్న రంగాలవారికి సెట్రాజ్ ఆధ్వర్యంలో శిక్షణలు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుంది. ప్రధానంగా ఎవరెస్ట్ శిఖరం అధిరోహించడం, అంతర్‌జిల్లాలు, అంతర్‌రాష్ట్ర యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్, యూత్ ఫెస్టివల్స్ నిర్వ హణ, ప్రకృతివిపత్తుల సమయంలో యువతపాత్రపై ప్రత్యేకశిక్షణలు ఇస్తారు. అంతేకాకుండా ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలకు ఉచితంగా శిక్షణ ఇస్తారు. యువ క్రీ డాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన క్రీడాసా మగ్రిని అందించడంతోపాటు వారిని అత్యుత్తమ క్రీడా కారులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ ఇస్తారు.

నేటి నుంచి ఎయిర్‌ఫోర్స్‌లో చేరేవారి ఎంపికలు

ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్‌లోభాగంగా శిక్షణ నిమిత్తం యువతను ఎంపిక చేస్తారు. సెప్టెంబరు 7నుంచి 30వ తేదీవరకు విజయవా డలో ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్ మెంట్ ర్యాలీ జరుగుతుంది. దీనిలో భాగంగా కాకినాడ సెట్రాజ్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన యువతకు 30 రోజు లపాటు శిక్షణ ఇస్తారు. ఇం దుకోసం జిల్లావ్యాప్తంగా ఈనెల 3, 4, 5, 6 తేదీల్లో అభ్యర్థుల ఎంపిక జరగ నుంది. దీనిలో భాగంగా అమలాపురం టీటీడీసీ కా ర్యాలయంలో ఈనెల 3వ తేదీ ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు అభ్యర్థుల ఎంపిక నిర్వహిస్తారు. 4న రాజమహేంద్రవరం క్వాయర్‌బోర్డు లోను, 5న రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్ లోను, 6న కాకినాడ జిల్లాస్పోర్ట్స్ స్టేడియంలోను అభ్యర్థుల ఎంపిక నిర్వహిస్తారు. 17నుంచి 21 ఏళ్లలోపు వయస్సుగల అభ్యర్థులు ఎంపికలో పాల్గొనవచ్చు. 1998 జనవరి 13నుంచి 2001 జూన్ 27వ తేదీ మ ధ్యలో జన్మించిన వారు శిక్షణకు అర్హులని ఎంపీడీవో ఎ.శారారాణి తెలిపారు.



ఎయిర్‌ఫోర్స్‌లో శిక్షణ పొందేది ఇలా..

ఎంఏ తెలుగులో తక్షణ ప్రవేశాలు

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): 2017-2018 విద్యా సంవత్సరానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం సాహిత్య పీఠం రాజమహేంద్రవరం ప్రాంగణంలో ఎంఏ తెలుగు (రెగ్యులర్) కోర్సులో ప్రవేశం పొందేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని పీఠాధిపతి ఎండ్లూరి సుధాకర్ తెలిపారు. డిగ్రీలో ద్వితీయ భాషగా తెలుగు చదివిన విద్యార్థులు, ఓరియంటల్ డిగ్రీ విద్యార్థులు, దూరవిద్యలో డిగ్రీ చేసిన వాళ్ళు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులకు చక్కని వసతి సౌకర్యం ఉంటుందని, ఈనెల 10 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ కాగా దరఖాస్తు కొరకు రూ.550 డీడీల రూపంలో రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, హైదరాబాద్ పేరున చెల్లించవలసి ఉంటుందన్నారు. వివరాల కోసం పీఠాధిపతి, సాహిత్యపీఠం, రాజమహేంద్రవరం ప్రాంగణం, బొమ్మూరులో లేదా ఫోన్ 0883 2419322లో సంప్రదించాలన్నారు.

అన్నను హతమార్చిన తమ్ముడి అరెస్టు

అడ్డతీగల: మండలంలోని ధాన్యంపాలెం పంచాయతీ చినమునకంగడ్డ గ్రామంలో కుటుంబ ఆస్తులు, భూ తగాదాల విషయంలో చోడి నూకరాజుపై అతని తమ్ముడు నాగేశ్వరరావు బాణంతో దాడి చేయడంతో నూకరాజు మృతి చెందాడు. దీనిపై అడ్డతీగల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితుడు నాగేశ్వరరావును అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు సీఐ మురళీకృష్ణ తెలిపారు.

19న బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ అదాలత్

రాజమహేంద్రవరం అర్బన్: బీఎస్ఎన్ఎల్ జిల్లా టెలికం పరిధిలో ఈనెల 19న టెలిఫోన్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు ఏజీఎం సీహెచ్ శివభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. టెలికం జిల్లా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ అధ్యక్షతన జరిగే ఈ టెలిఫోన్ అదాలత్‌లో జులై 31వ తేదీకి ముందుగా బీఎస్ఎన్ఎల్‌లో నమోదైన ఫిర్యాదులు పరిశీలిస్తామన్నారు. ఈ మేరకు అర్జీలను టెలిఫోన్ అదాలత్ - ఆగస్టు 2017 శీర్షికతో ఈనెల 16వ తేదీలోగా జనరల్ మేనేజర్, టెలికం, తూర్పు గోదావరి జిల్లా, ఫోర్టుగేటు, రాజమహేంద్రవరం అనే చిరునామాకు పంపుకోవాలని సూచించారు. ఎస్టీడీ పీటీ / లోకల్ పీటీ అటెండెంట్లు ఫిర్యాదులు ఈ అదాలత్ పరిధిలోకి రావని ఆ ప్రకటనలో తెలిపారు.



అధికారులు, పోలీసులపై పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేస్తున్న రైతులు

అధికారులు, మెగా కంపెనీపై పురుషోత్తపట్నం రైతుల ఫిర్యాదు

సీతానగరం: అధికారులు, మెగా కంపెనీ రైతులకు నష్టం కలిగిస్తున్నారంటూ బుధవారం పోలీస్‌స్టేషన్ లో పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. పైప్‌లైన్ వేస్తుంటే తమకు కలిగే నష్టాలపై అధికారులను, పైప్‌లైన్ సిబ్బందిని అడుగుతుంటే రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని చెబుతూనే పనులు చేసుకుపోతున్నారని తెలిపారు. రైతులు గట్టిగా అడిగితే పోలీసుల సహాయంతో అధికారులు రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయారు. పైప్‌లైన్ పనుల వల్ల నీరువెళ్ళక భూములు ముంపునకు గురై వ్యవసాయానికి పనికిరాకుండా పోతున్నాయని తెలిపారు. ఆవలి వైపున ఉన్న భూములకు నీరందక ఇంతవరకు ఊడ్పులు కాలేదని రైతులు పేర్కొన్నారు. దీనివల్ల రైతులు, కూలీలు నష్టపోతున్నారని రైతులను మోసగిస్తున్న వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో కోడేబత్తుల వరప్రసాద్, చల్లమళ్ల విజయభాస్కరరావు, కూచిపూడి నాగేశ్వరరావు, మద్దిపాటి పుల్లారావు, కలవచర్ల వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఎస్ఐ వివరణ: రైతులు ఇచ్చిన ఫిర్యాదుపై సీతానగరం ఎస్ఐ వెంకటేశ్వరరావును వివరణ కోరగా గతంలో నీరు తోడుకోవడానికి సహకరిస్తామని చెప్పడం వాస్తవం. రైతుల ఫిర్యాదుపై మెగా కంపెనీ వారిని గురువారం రామచంద్రపురం వద్దకు రమ్మని కబురు చేశాం. అక్కడికి రైతులను కూడా రమ్మని చెప్పామని, సమస్యను అక్కడే పరిష్కరించడానికి ప్రయత్నిస్తామన్నారు.

బిల్డింగ్‌పై నుంచి పడి వ్యక్తి మృతి

రాజమహేంద్రవరం సిటీ: నగరంలోని చౌడేశ్వరనగర్‌కు చెందిన కె.వరప్రసాద్(45) వడ్రంగిపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల అతని చెల్లెలు మృతి చెందడంతో బెంగతో మద్యానికి బానిసయ్యాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి మద్యం మత్తులో తాను నివాసం ఉంటున్న బిల్డింగ్‌లో రెండో అంతస్తుపైకి ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు అతనిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Government of Andhra Pradesh
Roads and Buildings Department

Short Term Chit Tender Notice No.17/T.O/2017-18, Dt.02.08.2017

Number of work-Urgent Repairs to handrails of RCRB across river Godavari at Rajahmundry from Km. 0/0 to 4/473 in E.G.Dist.

Approximate Estimate Contract Value of Rs: 0.81 Lakh.

Date of Receipt and issue of Application for Tender Schedule: From 03.08.2017 at 10:30 AM to 10.08.2017 at 3:00 PM - Tenders Opening date 10.08.2017@3:30 PM.

For further details contact Phone No.0883-2479400

Executive Engineer (R&B)
Rajamahendravaram

కుక్కల దాడిలో ఐదు గొర్రెల మృతి

వరరామచంద్రపురం: కుక్కలు దాడి చేయడంతో ఐదు గొర్రెలు మృతి చెందాయి. మండలంలోని రేఖపల్లిలో బుధవారం మొగిలిపువ్వు నాగేశ్వరరావుకు చెందిన ఐదు గొర్రెలు కుక్కలు దాడి చేయడంతో మృతి చెందాయి. కుక్కలు రోజూ దాడి చేస్తున్నాయని, దీంతో ఆర్థికంగా నష్టపోతున్నామని, ఈవిషయంలో గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరాడు.


మృతి చెందిన గొర్రెలు

పింఛన్ల పంపిణీ వేగవంతం

ఎంపీడీవో బాపన్న దొర

వై.రామవరం: మండలంలోని జూలై నెలకు సంబంధించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీవో బాపన్న దొర తెలిపారు. ఈనెల 1వ తేదీ నుంచి మొదలుపెట్టి నేటి సాయంత్రం లోపు పింఛన్ల పంపిణీ పూర్తిచేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండలంలో 17 పంచాయతీల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయా ప్రాంతాల్లో పింఛన్‌దారు లంతా సకాలంలో హాజరై పింఛన్లు పొం దాలని ఎంపీడీవో సూచించారు. పలు గ్రామాల్లో పింఛన్ల పంపిణీలో ట్యాబ్‌లు, పింఛన్ దారుల వేలిముద్రలు స్వీకరించక పోవడంతో పంపిణీదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో పింఛన్ల పంపిణీలో జాప్యం ఏర్పడుతుంది.

విద్యుత్ ఇక్కట్లు

నిలిచిన విద్యుత్ సరఫరా

వై.రామవరం: మండలంలో బుధవారం రోజంతా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నాలుగు రోజులుగా విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడడంతో అవస్థలు పడుతున్నారు. రంపచోడవరం విద్యుత్ లైన్ల నుంచి విద్యుత్ స్తంభం చడంతో ప్రత్తిపాడు విద్యుత్ లైన్ల నుంచి సరఫరా అవుతుందని విద్యుత్ సిబ్బంది తెలుపుతున్నారు. దీంతో అధికలోడు ప్రభావానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం మేర్పడుతున్నట్లు తెలుపుతున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పలు మంచినీటి కుళాయిలు పనిచేయక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోని ఉద్యోగులు సైతం విద్యుత్ అంతరాయంతో అవస్థలకు గురయ్యారు.

అంగన్ వాడీల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

సీడీపీవో గీత


తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీవో గీత

చింతూరు: అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని చింతూరు సీడీపీవో ఎస్.గీత సూచించారు. బుధవారం లచ్చిగూడెం అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీవో పలు సూచనలిచ్చారు. తల్లిపాల ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, డబ్బా పాలతో చోటుచేసుకొనున్న నష్టాలను ఆమె వివరించారు. అంగన్ వాడీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరిస్తూ తల్లులకు ఆయా పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పి.వెంకటలక్ష్మి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

7,500 ఎకరాల్లో జీడిమామిడి పంట సాగు

జీడిమామిడి, మామిడి రైతులకు అవగాహన


జీడిమామిడి పెంపకంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అడ్డతీగల: స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జీడిమామిడి, మామిడిలో యాజమాన్య పద్ధతులపై క్షేత్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ఆర్థిక సహాయంతో ఐటీడీఏ రంపచోడవరం వారు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విస్తరణ సంచాలకుడు ఆర్‌వీఎస్‌కే రెడ్డి మామిడి, జీడిమామిడి యాజమాన్య పద్ధతులపై వివరించారు. వెలుగు ఏపీడీ సత్యం నాయుడు మాట్లాడుతూ 7,500 ఎకరాల్లో జీడిమామిడి సాగ వుతుందన్నారు. ఈప్రాజెక్టు ద్వారా రైతులు పొందే ప్రయోజనాలు వివరించారు. రైతులు, మహిళలు ప్రభుత్వం చేపట్టే పథకాలు వివ రంగా తెలుసుకుని శిక్షణలో పొందుపరిచిన విషయాలతో జీడిమామిడిని పరిరక్షించుకోవాలన్నారు. ఆత్మ ఏపీడీ సునీత మాట్లాడుతూ పండ్ల తోటలో అంతర పంటలు వేసుకోవడం వల్ల లాభదాయకంగా ఉంటుందన్నారు. ఆత్మ తరుపున కూడా ఈపథకాలు మొదలుపెడితే బాగుంటుందన్నారు. మూడేళ్ల పాటు జాగ్రత్తగా చెట్లను కాపాడితే ఆశించిన స్థాయిలో ఫలసాయాన్ని అందిస్తాయన్నారు. సర్పంచ్ పప్పుల చిట్టమ్మ ఐదెకరాల్లో జీడిమామిడి మొక్కలు అడ్డతీగలలో వేశారని, దీని ద్వారా ప్రతీ ఏడాది రూ.8లక్షలు ఆదాయం సమ కూరు తుందని వివరించారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాస్, విద్యారాణి, పి.మంజరి, రాజశేఖర్, ఏపీఎం దుర్గాప్రసాద్, ఆర్‌హెచ్‌డబ్ల్యుఈపీలు, రైతులు పాల్గొన్నారు.

రాయితీపై వ్యవసాయ పనిముట్లు, క్రిమిసంహారక మందులు

మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల

కోటనందూరు: రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు, క్రిమి సంహారక మందులు, సూక్ష్మ పోషకాలు అందిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ పనిచేస్తోందని అన్నారు. కేఏ మల్లవరం గ్రామానికి చెందిన రైతులకు బుధవారం రూ. 5 లక్షల మేర రుణాలు అందించారు. ఈ సందర్భంగా కృష్ణుడు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. ఇప్పటికే చాలా మంది రైతులు రుణాలు పొందారన్నారు. ఇంకా ఎవరైనా అర్హులుంటే రుణం కోసం దరఖాస్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాడి రాజుబాబు, జడ్పీటీసీ సభ్యురాలు లగుడు శివకుమారి, సొసైటీ సెక్రటరీ పి. రమేష్, కొండబాబు, అచ్చిపాత్రుడు, శివ పాల్గొన్నారు.

జామాయిల్ సాగుచేస్తున్న గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలి



చింతూరు ఐటీడీఏ కార్యాలయం ముందు ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న ఎటపాక మండల ఆదివాసీ రైతులు

చింతూరు: గిరిజనుల భూములను కౌలుకు తీసుకుని జామాయిలు సాగు చేస్తున్న గిరిజనేతర రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజాశ్రీను డిమాండ్ చేశారు. బుధవారం చింతూరు ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఎటపాక మండలం కుసుమకపల్లికి చెందిన ఆదివాసీ రైతులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కుంజా శ్రీను మాట్లాడారు. ఎటపాక మండలానికి చెందిన ఓ గిరిజనేతర రైతు ఆదివాసీలకు చెందిన 143 ఎకరాల భూమిలో జామాయిలు సాగు చేశారన్నారు. ఆ రైతు ఆదివాసీలకు కనీసం కౌలు కూడా చెల్లించడం లేదన్నారు. భూయజమానులైన ఆదివాసీ రైతులపై ఎటపాక పోలీసు స్టేషన్ లో అతడే ఫిర్యాదు చేయడం చేశారన్నారు. ఆది వాసీలకు అన్యాయం చేయడమే కాకుండా తిరిగి కేసు పెట్టడం దారుణమన్నారు. ఈవిషయమై అధికారులు చొరవ తీసుకుని ఆదివాసీలను మోసం చేసిన గిరిజనేతర రైతుపై చట్టపరమైన చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈమేరకు స్పందించిన చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు వివరాలు సేకరించి, చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జల్లి నరేష్, కుర్సం బాబూరావు, నూప భాస్కరరావు, తెల్లం ముద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం

గంగవరం: బుధవారం ఉదయం మండలంలో పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. మండలంలోని జగ్గంపాలెం, జీఎంపాలెం, రాజవరం, భైనపల్లి, నెల్లిపూడి, కొత్తాడ, సూరంపాలెం తదితర గ్రామాల్లో బుధవారం ఉదయం భారీ వర్షం పడింది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. భారీ వర్షానికి రాజవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి వర్షపునీరు భారీగా చేరింది. పంట పొలాల్లో వర్షపునీరు పాఠశాలల్లోకి వచ్చింది. పంట పొలాల్లోకి వర్షపునీరు ఎక్కువగా చేరడంపట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.


రాజవరం పాఠశాల ఆవరణలోకి చేరిన వర్షపునీరు

'పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలి'


అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన టీడీపీ నాయకులు

మారేడుమిల్లి: ప్రభుత్వం బాలింతలకు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని మారేడుమిల్లి పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ బషీర్ అన్నారు. బుధవారం మండలంలోని కుండాడ అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్య ఉపకేంద్రాన్ని జన్మభూమి కమిటీ సభ్యులతో కలిసి ఆయన సందర్శించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న టీకా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ షేక్ సుభాని, జన్మభూమి కమిటీ సభ్యులు పుత్సల వీరన్న, కె.సోమరాజు, వీ.గోపి, అంగన్‌వాడీ కార్యకర్త కె.సుజాత, ఏఎన్ఎంలు డి.మాధవి, సుభద్ర పాల్గొన్నారు.

'తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం'


తల్లిపాల విశిష్టత గురించి వివరిస్తున్న డాక్టర్

వరరామచంద్రపురం: చిన్న పిల్లలకు తల్లిపాలే ఆరోగ్యమని రేఖపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. వి.ఆర్.పురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పిల్లలకు పోతపాలు పట్టకూడదన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో వడ్డిగూడెం ఎంపీటీసీ సభ్యుడు సోడి మహాలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ కడుపు పద్మావతి పాల్గొన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణతకు సహకరించాలి

హెచ్ ఎం అప్పారావు


జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న అప్పారావు

గంగవరం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా ఎం.అప్పారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయుడు ఎ.సత్యనారాయణ బాధ్యతలు అప్పగించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈఏడాది నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులంతా సహకరించాలని కోరారు. ఈసందర్భంగా అప్పారావును ఉపాధ్యాయులు ఆర్.వెంకటేశ్వరరెడ్డి, బుల్లివెంకన్న దొర, వరలక్ష్మి తదితరులు స్వాగతం పలికి అభినందించారు.



'రేల, ఆదివాసీ దినోత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలి'

చింతూరు: రేల పండుగ, ప్రపంచ ఆదివాసీ దినోత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ డిమాండ్ చేశారు. ఆగస్టు తొమ్మిదిన జరుపు కోనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సంలో ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొనేలా చొరవ తీసుకోవాలన్నారు. ఆదివాసీల పండుగలు, వాటి నిర్వహణ అంశాలను తమ సంఘం జాతీయ స్థాయి నాయకుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. రేలా పండుంను జనవరి 27,28,29 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. రేలా పండుంకి బీజేపీకి చెందిన కొందరు మంత్రులు, ఎంపీలు కూడా హాజరవుతామని తమకు తెలిజేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు బంగారు వెంకటేశ్వర్లు, పులి వీరయ్య, సోడె మురళి, కట్టం మల్లేశ్వరరావు, చిడుమూరు ఎంపీటీసీ సభ్యుడు బొక్కిలి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుదాం

ఐటీడీఏ పీవో చిన్నబాబు



గ్రీవెన్స్‌లో మాట్లాడుతున్న చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు

చింతూరు: ఈనెల తొమ్మిది తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహిద్దామని, తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు సూచించారు. బుధవారం నిర్వహించిన గ్రీవెన్సులో మండల స్థాయి అధికారులకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమ నిర్వహణపై ఆదేశాలు ఇచ్చారు. ఆదివాసీ దినోత్సవంలో ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలన్నారు. ఆదివాసీల్లో సీనియర్ సిటిజన్ లేదా సమాజసేవ చేసిన వారిని గుర్తించి సన్మానం చేయాల్సి ఉందన్నారు. ఆదివాసీ ఆరోగ్యం పథక పర్యవేక్షణను మండల స్థాయి అధికారులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్ఠాత్మకమైన ఈపథకం ద్వారా గిరిజన విద్యార్థులకు ఆరోగ్యసేవలు నిరంతరం అందేలా చొరవ తీసుకోవాలన్నారు. ఎంపీడీవో, తహసీల్దార్లు, ఎంఈవోలు విధిగా ఆశ్రమ పాఠశాలలకు వెళ్లి పథక నిర్వహణపై పర్యవేక్షించాలన్నారు. అదే దశలో ఆశ్రమపాఠశాలలకు సమీపంలో ఉన్నటువంటి ఇతర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ఈపథకం ద్వారా ఆరోగ్య సేవలు పొందవచ్చన్నారు. ఏదేని వ్యాధి సోకిన సందర్భంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఆశ్రమ పాఠశాలల్లో నియమితులైన హెల్త్ వలంటీర్లను సంప్రదించి వారి నుంచి ఆరోగ్య సేవలు పొంద వచ్చన్నారు. చింతూరు ఐటీడీఏ పరిధిలో గిరిజన ఆరోగ్య పథకం ద్వారా 24మంది హెల్త్ వలంటీర్లను మెరిట్ ఆధారంగా నియమించామన్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు ఉపాధి లభ్యమయ్యేలా అవసరమగు చర్యలు ఉపాధి పథక సిబ్బంది ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆయకట్టు భూములకు పంపా జలాలు విడుదల

అన్నవరం: మెట్ట ప్రాంత రైతులకు వర ప్రదాయని అయిన పంపా రిజర్వాయర్ నుంచి ఆయకట్టు భూములకు పంపా జలాలను విడుదల చేశారు. తొండంగి మండల బివృద్ధి కమిటీ చైర్మన్, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు యద్ల బేతాళుడు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. యనమల రామకృష్ణుడు, కృష్ణుడు ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అవసరమైతే పుష్కర నుంచి కూడా పంపా రిజర్వాయర్‌కు నీటిని మళ్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇరిగేషన్ డీఈ శేషగిరిరావు మాట్లాడుతూ ప్రస్తుతం పంపా నీటిమట్టం 90 అడుగుల ఉందని తొలిరోజు 50 క్యూసెక్కులు విడుదల చేశామని క్రమేపీ పెంచుతామన్నారు.

పునరావాస భూముల పరిశీలన

ఎటపాక: పోలవరం ప్రాజెక్టు కారణంగా మొదటి దశలో ముంపునకు గురయ్యే కూనవరం, వరరామచంద్రాపురం మండలాల పోలవరం ముంపు గ్రామాల నిర్వాసితులకు పునరావాస కల్పనలో భాగంగా బుధవారం ఎటపాక మండలంలో పలు గ్రామాల్లో పోలవరం ప్రత్యేక కలెక్టర్ భాను ప్రకాష్ భూములను పరిశీలించారు. రాయనపేట, చోడవరం, పాండురంగాపురం గ్రామాల్లో ముంపు ప్రభావం లేని భూములను ఆయన క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈగ్రామాల్లో ఇప్పటికే అధికారులు పునరావాసం కోసం 230 ఎకరాల భూమిని సేకరించారు. ఈ భూములను నిర్వాసితులకు కేటాయించేందుకు తుది నిర్ణయంలో భాగంగా నిర్వాసితులకు ఈభూములు అన్ని విధాల సదుపాయంగా, సౌకర్యవంతంగా ఉంటాయా లేదో పరిశీలించారు. నిర్వాసితులు ఎటువంటి అభ్యంతరాలు తెలప కుండా ఉండేలా పునరావాసం కల్పిస్తామన్నారు. ఆయన వెంట పోలవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్లారమ్మ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి: ఎంఈవో



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో మల్లేశ్వరరావు

గంగవరం: పాఠశాలల అభివృద్ధికి గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని ఎంఈవో వై.మల్లేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని లక్కొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం హెచ్ఎం ఆర్.బాబు రావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఎంఈవో మల్లేశ్వరరావు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. విద్యార్థుల చదువు విషయంలో ఉపాధ్యాయులతో పాటు తల్లి దండ్రులు శ్రద్ధచూపాలన్నారు. మధ్యాహ్న భోజనం పథ కంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూప్రకారం అమలు జరుగుతున్నది లేనిదీ పరిశీలించుకోవాలన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాలలకు అవసరమయ్యే మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట ధర్నా



సీఐటీయూ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవోకు వినతి పత్రం అందిస్తున్న విద్యుత్ శాఖ కాంట్రాక్టు కార్మికులు

చింతూరు: చింతూరుఐటీడీఏ పరిధిలోని విద్యుత్‌శాఖ కాంట్రాక్టు కార్మికులు బుధవారం చింతూరు ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ నాయకుడు దాకి శేషవతారం, పల్లపు వెంకట్ మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులకు ఎనిమిది నెలలుగా వేతనాలు చెల్లించడంలేదన్నారు. దీంతో విలీన మండలాల విద్యుత్ శాఖ కాంట్రాక్టు కార్మికులు అవస్థలు పడుతు న్నారన్నారు. తక్షణమే వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందజేశారు. సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు వారికి హామీ ఇచ్చారు.

కుండపోత వర్షం- పొంగుతున్న కొండవాగులు



ఉధృతంగా ప్రవహిస్తున్న ఈనుకొండ కాలువ

దేవీపట్నం: మండలంలో బుధవారం ఉదయం కురిసిన కుండపోత వర్షానికి కొండవాగులు పొంగి పొర్లాయి. వి.రామన్నపాలెం, చినరమణయ్యపేట, ఇందుకూరు పంచాయతీల్లో కొన్ని ప్రాంతాలలో బుధవారం ఉదయం కుండపోతగా వర్షం కురిసింది. సుమారు 2గంటల పాటు కురిసిన వర్షానికి కొండవాగులు పొంగిపొర్లాయి. కొత్తవీధి, లోతుపాలెం మీదుగా వెళ్లే ఈనుకొండ కాలువ ఇందుకూరుపేట వద్ద ఉధృతంగా ప్రవహించటంతో గోకవరం-దండంగి మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రంపచోడవరం-దేవీపట్నం మధ్య ప్రధాన రహదారిలో వెలగపల్లి వద్ద సీతపల్లి వాగులో కలిసే కొర్రిగడ్డ కాలువ ఉధృతంగా ప్రహహిస్తుంది. దీంతో గంటల తరబడి జనజీవనం స్తంభించింది. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు గ్రామాల్లో చెరువులు నిండి జలకళను సంతరించుకోవటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

దేవీపట్నం: పక్కా గృహాల మంజూరుకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామ సభలు నిర్వహించారు. మండలంలోని 9 పంచాయతీల్లో మండల స్థాయి అధికారుల సమక్షంలో 3బృందాలుగా స్మార్ట్ సర్వే ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసున్నామని గృహ నిర్మాణ శాఖ ఏఇ దాడి సతిబాబు తెలిపారు. బుధవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో శరభవరం పంచాయతీలో, తహసీల్దార్ ఆధ్వర్యంలో ఇందుకూరులో, ఎంఈవో ఆధ్వర్యంలో పాముగండిలో గ్రామ సభలు నిర్వహించారు.3న దేవారం, ఇందుకూరుపేట, వి.రామన్నపాలెంలలో, 5న తున్నూరు, చొప్పకొండ, డి.ఎన్.పాలెం గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. ఈగ్రామ సభలలో ఎంపీడీవో రూప్సీ లక్ష్మీబాయి, తహసీల్దార్ కె.సురేష్‌బాబు, ఎంఈవో గంజి వీరభద్రరావు, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, విఆర్ఏ, ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డు అసిస్టెంట్, మండల వ్యవసాయాధికారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పాల్గొంటారన్నారు.

ఆదివాసీ దినోత్సవం సెలవుగా ప్రకటించాలి

గిరిజన సంఘం డివిజను అధ్యక్షుడు సురేష్

చింతూరు: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన సంఘం డివిజన్ అధ్యక్షుడు సీసం సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం చింతూరులోని ఎస్ఎంహెచ్ వద్ద ఆదివాసీ జెండాను వసతిగృహ విద్యార్థి సమ్మయ్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆదివాసీలు ఏడు శాతం జనాభా ఉన్నారన్నారు. ఆదివాసీల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామని ఆయన పేర్కొన్నారు. ఆమేరకు ప్రతి ఆదివాసీ కదలిరావాలని ఆయన కోరారు. విద్యార్థి నాయకులు కుంజా సుధీర్, లేలా భద్రయ్య, రాజేష్, వెంకటేష్, పవన్ పాల్గొన్నారు.



ఆదివాసీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న గిరిజన సంఘం డివిజను అధ్యక్షుడు సీసం సురేష్

బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం



బ్యాంక్ మేనేజర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మారేడుమిల్లి: వృత్తి పట్ల నిబద్ధతో పనిచేస్తే గుర్తింపు, గౌరవం లభిస్తాయని మారేడుమిల్లి ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ రామ చంద్రదేవర్ అన్నారు. ఒరిసాలోని సంబల్‌పూర్‌జోన్ స్కేల్-2గా పదోన్నతి వెళ్తున్న మేనేజరును వెలుగు సిబ్బంది దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. పలువురు వెలుగు సిబ్బంది మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులు, గిరిజన రైతులకు బ్యాంకు సేవలు అందించడంలో మేనేజర్ కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం కె.శ్రీనివాస్, సీసీలు బి.కుమార్‌రాజా, జి.గోపాలకృష్ణ, ఇ.నగేష్, ఎస్.లింగారెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

వసతి గృహాలలో అవినీతికి పాల్పడితే ఇంటికే

● ఆన్ లైన్ లో హాజరు వివరాలు ● జేసీ మల్లికార్జున ● గంగలకుర్రులో జిల్లాలోని 8హాస్టల్స్ వార్డెలతో సమావేశం



గంగలకుర్రులో హాస్టల్ వార్డెన్ల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జేసీ మల్లికార్జునరావు

అంబాజీపేట: పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం అధిక నిధులు వెచ్చించి వసతి గృహాలను ఏర్పాటు చేసిందని, ఈ వసతి గృహాలలో అవినీతికి పాల్పడితే వార్డెన్లను సస్పెండ్ చేస్తానని జాయింట్ కలెక్టర్ ఎ.మల్లిఖార్జునరావు హెచ్చరించారు. అంబాజీపేట మండలం గంగలకుర్రులో ఏర్పాటు చేసిన సమీకృత వసతి గృహంలో జిల్లాలోని 8వసతి గృహాల వార్డెలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ హాస్టల్ పనితీరుపై వచ్చిన ఫిర్యాదులపై ఈ వసతి గృహాలను తనిఖీ చేశామని అన్నారు. జిల్లాలోని పిఠాపురం, అంబాజీ పేట, ద్వారపూడి, అసన్‌బర్గ్, ఆలమూరు, ధవళేశ్వరం, రౌతులపూడి, రాజోలు వసతి గృహాల వార్డెన్లపై అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. దీంతో ఆర్డీవోలతో విచారణ చేపట్టి నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని జేసీ తెలిపారు. అవినీతి ఆరోపణలు రుజువైతే వార్డెన్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల హాజరుశాతాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు త్వరలో చర్యలు తీసుకుంటామని జేసీ తెలిపారు. అనంతరం హాస్టల్‌లోని మరుగుదొడ్లు, తాగునీరు, వంటగది పరిసర ప్రాంతాలను జేసీ పరిశీలించారు. విద్యార్థులకు రక్షిత మంచినీరు అందక ఇబ్బందులు పడుతున్నారని ఎంపీడీవో టీఎస్ విశ్వనాథ్ జేసీకి వివరించారు. విద్యార్థులకు కావల్సిన నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై జేసీ స్పందిస్తూ ఈ హాస్టల్స్‌లో వాటర్ ట్యాంకులను తక్షణమే ఏర్పాటు చేయాలని వసతి గృహ ఇంజనీరింగ్ అధికారులు భాస్కరబాబు, నగేంద్రబాబుకు సూచించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు జి.గణేష్‌కుమార్, ఎల్.రఘుబా బు, వీవీ విశ్వేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ డీడీ ఎంఎ స్ శోభారాణి, రెసిడెన్షియల్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్.రమామహేశ్వరి, ఎంపీపీ దాసరి సత్యనారాయణ, తహసీల్దార్ ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

1.50లక్షల మందికి ఎంఆర్ వ్యాక్సిన్

డీఎం అండ్ హెచ్‌వో చంద్రయ్య



అంగర పీహెచ్‌సీలో ప్రసవాల పరిస్థితులను తెలుసుకుంటున్న డీఎంఅండ్‌హెచ్‌వో చంద్రయ్య

కపిలేశ్వరపురం: జిల్లాలో లక్షా53వేల మంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశామని డీఎం అండ్ హెచ్‌వో కె.చంద్రయ్య అన్నారు. బుధవారం మండలంలోని అంగర పీహెచ్‌సీలో ఆయన ఎంఆర్ వ్యాక్సిన్ అమలుపై వైద్య, ఆరోగ్య సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాక్సినేషన్ సక్రమంగా అమలు జరుగుతోందని, కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో తల్లిదండ్రులు అవగాహన లేక అభ్యంతరాలు తెలపడంతో సక్రమంగా సాగడంలేదన్నారు. వారానికి నాలుగు రోజుల చొప్పున నెలరోజులు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తామని తెలిపారు. గర్భిణీగా ఉన్నప్పుడు మెదడుకు సంబంధిత వ్యాధులు, తట్టు, పొంగు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ఈ వ్యాక్సిన్ ఉపయోగపడుతుందన్నారు. పీహెచ్‌సీలకు ఏడాదికి రూ.లక్షా 75వేలు ఇస్తున్నామని, డబ్బులకు, మందులకు కొరతలేదన్నారు. జిల్లాలో పది వైద్యాధికారుల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. అంగర పీహెచ్‌సీలో 20రోజులుగా త్రాగునీరు లేకపోవడాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జ్ వైద్యాధికారిణి కె.శివరంజనిని ఆదేశించారు. రోగులకు మెరుగైన సేవలందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మండపేట ప్రభుత్వాసుపత్రిలో ఆయన రూబెల్లా టీకా వేసే కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట రామచంద్రపురం డివిజనల్ ఆఫీసర్, కె.సత్యనారాయణ, స్థానిక ఎంపీహెచ్‌ఎస్ పి.సురేష్, వైద్య, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

రూ.4కోట్ల పన్ను చెల్లింపునకు అంగీకారం

మిగిలిన వారిపై త్వరలోనే దాడులు :కమిషనర్

తుని: తునిలో మంగళవారం ఇన్‌కాం ట్యాక్స్ అధికారులు దాడులు చేసిన నేపథ్యం లో 11కోట్ల అదనపు ఆదాయానికి గాను సంబంధిత వ్యక్తులు రూ.4కోట్ల పన్ను చెల్లించేందుకు అంగీకారం తెలిపినట్లు తెలిసింది. విశాఖపట్నం ఇన్‌కాం ట్యాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్ సీహెచ్ ఓంకారేశ్వర్ ఆధ్వర్యంలో 12మంది అధికారులు 60మంది సిబ్బంది సర్వే ఆపరేషన్ నిర్వహించారు. పట్టణంలోని నగల వ్యాపారులు, కొంతమంది డాక్టర్లు పెద్ద మొత్తం లో ఆదాయాన్ని సంపాదించినప్పటికి తగిన రీతిలో ఆదాయం పన్ను చెల్లించనట్లు గుర్తించారు. దీంతో అధికారులు మంగళవారం ఉదయం 11నుంచి అర్ధరాత్రి 2గంటల వరకు దాడులు జరిపారు. అదనపు ఆదాయానికి రూ.4కోట్లు వరకు ఈ నెలాఖరు లోగా పన్ను చెల్లించేందుకు పన్ను చెల్లింపుదారులు అంగీకరించారు. ఇదేరీతిలో పట్టణంలో అనేక మంది వ్యాపారులు, వైద్యులు వారి ఆదాయానికి అగిన రీతిలో పన్ను చెల్లింపు జరగడం లేదని తమవద్ద సమాచారం ఉందని ఏ సమయం లోనైనా మిగిలివారిపై దాడులు నిర్వహిస్తామని అధికారులు చెప్పారు.

కౌశికలో జారిపడి వ్యక్తి మృతి

అంబాజీపేట: గంగలకుర్రు అగ్రహారం శివారు ప్రాంతంలో ఉన్న అప్పర్‌కౌశికలో ప్రమాదవశాత్తు వ్యక్తి జారిపడి మంగళవారం రాత్రి మృతి చెందాడు. గంగలకుర్రు అగ్రహారానికి చెందిన మట్టా కమలేశ్వరరావు (46) మంగళవారం రాత్రి పొడిగేడెను ఇంటికి తీసుకొస్తున్న సమయంలో కౌశిక గట్టు నుంచి జారిపడిపోయాడు. దీంతో కమలేశ్వరరావు మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. మృతుడు కుటుంబ సభ్యులు చిట్టిమేను వెంకటేశ్వరావు ఫిర్యాదుతో కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్.భీమరాజు తెలిపారు.

శబరిమలైకు అయ్యప్పమాలధారుల సైకిల్‌యాత్ర



శబరిమలకు సైకిల్‌పై బయలుదేరిన అయ్యప్పమాలధారులు

రాయవరం: మండలంలోని వి.సావరం గ్రామానికి చెందిన ముగ్గురు అయ్యప్ప మాలధారులు బుధవారం గ్రామం నుంచి శబరిమలకు సైకిల్‌యాత్ర చేపట్టారు. గ్రామానికి చెందిన గురుస్వామి నౌడు త్రిమూర్తులు ఆధ్వర్యంలో మేడిశెట్టి శ్రీరాములు, నులుకుర్తి దుర్గాప్రసాద్ అయ్యప్పస్వామి దీక్ష చేపట్టి సైకిల్‌పై శబరిమలైకు బయలుదేరారు. స్థానిక శివాలయం వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించి యాత్రచేపట్టారు. మాట్లాడుతూ 21రోజులు సైకిల్‌యాత్రచేసి శబరిమల చేరుకుంటామని నౌడు త్రిమూర్తులు చెప్పారు. తాను 19వసారి అయ్యప్పదీక్ష చేపట్టడంతోపాటు గతంలోను సైకిల్‌యాత్ర చేసినట్లు చెప్పారు.

సత్యదేవుని సన్నిధిలో దివ్యదర్శన భక్తులు



సత్యదేవుని దివ్యదర్శనంలో పాల్గొన్న భక్తులు

అన్నవరం: పేద భక్తులకు ప్రధాన ఆలయాల దర్శనంలో భాగంగా చేపట్టిన దివ్యదర్శన కార్యక్రమంలో భాగంగా బుధవారం విశాఖ జిల్లా కొయ్యూరు మండలానికి చెందిన 250 మంది భక్తులు సత్యదేవుడిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సూపరింటెండెంట్ బలువు సత్యశ్రీనివాస్ తదితరులు స్వాగతం పలికారు.

ముద్రగడ ఉద్యమానికి సంఘీభావం తెలపాలి

కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీ

కార్పొరేషన్: పార్టీలకతీతంగా కాపులందరూ ఏకమై బీసీ రిజర్వేషన్ల సాధనకు కృషి చేస్తున్న ముద్రగడ పద్మనాభం ఉద్యమానికి సంఘీభావం ప్రకటించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంతం నానాజీ విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం జగన్నాథపు రం వంతెన సమీపంలో కంచాలను మోగిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ కాపుల ఆకలి కేకలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినపడేలా నిరసన తె లుపుతున్నామన్నారు. అధినాయకుని మెప్పుకోసం వెంపర్లాడకుండా కాపుల అభ్యున్నతి కి పార్టీలకతీతంగా బీసీ రిజర్వేషన్ల సాధనకు కృషి చేయాలన్నారు. ఎంతటి కష్టనష్టాలు వ చ్చినా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పా ర్టీగా కాంగ్రెస్ కాపులకు మద్దతు పలుకుతోందన్నారు. కార్యక్రమంలో నాయకులు తూము బన్ను, పెద్దాడ సుబ్బారాయుడు, ఆకుల వెంకటరమణ, జవ్వాద్ ఆలీ, బొల్లంరెడ్డి రవిరాజా, రాళ్లపల్లి రమణ, అల్లాడి ప్రసాద్, బసవా ప్రభాకర్, బుర్రా పద్మనాభం, కంభం రాజబాబు, పి.కృష్ణ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

పామర్రు మాజీ సర్పంచ్ మృతి



కె.గంగవరం: పామర్రు గ్రామ మాజీ సర్పంచ్ కాదా సత్యనారాయణ(80) బుధవారం మృతి చెందారు. సత్యనారాయణ గతంలో కల్లుగీత కార్మికుల సంఘం నాయకుడిగా పనిచేశారు. సత్యనారాయణ కుమారుడు వెంకటరమణ రెడియాలజిస్టుగా కాకినాడలో పనిచేస్తున్నారు. డీఎంఅండ్ హెచ్‌వో కె.చంద్రయ్య, ఎంపీటీసీ చెలుబోయిన వెంకటలక్ష్మి, మండల మాజీ ఉపాధ్యక్షుడు దేవరపల్లి గోపాలకృష్ణ, మాజీ సర్పంచ్ సాదే సత్యవతి, సాదే కపిల్, మండల పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు కె.రాంబాబు, కార్యదర్శి పున్నం రాము, రామచంద్రపురం మండల పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు, కార్యదర్శి వి.శ్రీనివాస్ సత్యనారాయణ పార్థీవదేహానికి నివాళులర్పించారు. వెంకటరమణకు సానుభూతిని వ్యక్తం చేశారు.

చిల్డ్రన్ హోమ్స్‌కు కొత్త రిజిస్ట్రేషన్లపై అవగాహన



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏఎస్పీ దామోదర్

కాకినాడ క్రైం: జిల్లాలోని చైల్డ్‌కేర్ ఇనిస్టిట్యూషన్ చిల్డ్రన్ హోమ్స్‌కు కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంపై బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కాకినాడ గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ ఏఆర్ దామోదర్ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకురాలు (పీడీ) శారదాదేవి హాజరయ్యారు. ఏఎస్పీ దామోదర్ మాట్లాడుతూ సమాజంలో నిరాదరణకు గురైన పిల్లల రక్షణలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయమన్నారు. ప్రతీ చిల్డ్రన్‌హోమ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా పిల్లల కదలికను ఎప్పటికప్పుడు గుర్తించవచ్చని, ఎవరైతే అపసామాన్య ప్రవర్తనను కలిగి ఉంటారో వారికి తగిన కౌన్సెలింగ్ అందించడం ద్వారా బాలల ప్రవర్తనా మార్పునకు కృషి చేయవచ్చన్నారు. ఐసీడీఎస్ పీడీ శారదాదేవి మాట్లాడుతూ ఏజెన్సీలో వరుసలు మధ్య ఆపివేసే బాలల సంఖ్య ఎక్కువగా ఉందని, ఈ విషయంలో స్వచ్ఛంద సంస్థలు చొరవ చూపి పిల్లల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. రీజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ప్రొబేషన్ అధికారి నందగోపాల్ మాట్లాడుతూ పిల్లలతో పనిచేస్తున్న హోమ్స్‌లో ఈ నెల 10వ తేదీలోగా రాజమహేంద్రవరం జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి ఛైర్‌పర్సన్ వై.సత్యశివనాథ్, జిల్లా బాలల పరిరక్షణాధికారి సీహెచ్ వెంకటరావు, జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యురాలు పద్మావతి, స్పెషల్ జువైనల్ పోలీస్ యూనిట్ డీఎస్పీ విజయారావు, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్స్ బాలప్రభాకర్, చిరంజీవి, ప్రకాశరావు, సిబ్బంది పాల్గొన్నారు.



కిర్లంపూడిలో విలేకరులతో మాట్లాడుతున్న కాపు జేఏసీ నాయకులు

కాపులను విభజించి పాలిస్తారా..

మాజీమంత్రి కొప్పన రామ్మోహన్‌రావు

కిర్లంపూడి: కాపులను విభజించి పాలిస్తున్నారని మాజీమంత్రి కొప్పన రామ్మోహన్‌రావు ఆరోపించారు. బుధవారం ముద్రగడను ఆయన కలిసి సంఘీ భావం తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల్లో కాపుల ఓట్లు టీడీపీకి వేయమని చెపుతున్నారన్నారు. రాజశేఖర్‌రెడ్డి, జగన్, షర్మిల పాదయాత్రకు చేశారని, కాపులు పాదయాత్ర చేస్తామంటే అరాచక శక్తులున్నాయనడం విడ్డూరంగా ఉందన్నారు. తుని సంఘటన దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు చేపడుతున్నామనడం ఎంతవరకు సమంజసమన్నారు. తుని సభలో 15లక్షల మంది కాపులను చూసి ఓర్వలేక ప్రభుత్వమే ఆ పని చేసిందని ఆరోపించారు. శాంతియుతంగా ముద్రగడ పద్మనాభం పాదయాత్ర చేస్తానంటే అనుమతి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కాపు జేఏసీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చామన్నారు. పోలీసులు అడ్డుకుంటే ఆయా గ్రామ సచివాలయం వద్ద అధికారులకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అందించాలని తెలిపామన్నారు. అఖిల పక్షాన్ని ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించాలన్నారు.

● గరిటెలతో కంచాలను మోగించిన ముద్రగడ

కాపుల ఆకలి కేకలు ప్రభుత్వానికి తెలిసేలా కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం బుధవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరిటెలతో కంచాలు మోగించి ఆందోళన తెలిపారు. ముద్రగడ కుటుంబీకులు, ఆయన బంధువులు, మనుమరాలుతో సహా కంచాలు మోగించారు. పరిసర ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజలు, మహిళలు కంచాలు మోగిస్తూ నిరసన తెలిపారు. మాజీమంత్రి కొప్పన రామ్మోహన్‌రావు, డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ తదితరులు ముద్రగడను కలిసి సంఘీభావం తెలిపారు.

● పవన్‌కల్యాణ్‌కు కులాన్ని అంటగట్టాలనుకోలేదు

కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం నిరవధిక పాదయాత్ర గురువారం తొమ్మిది గంటలకు ప్రారంభిస్తారని కాపు జేఏసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ తెలిపారు. బుధవారం కిర్లంపూడిలో కాపు జేఏసీ నాయకులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మైండ్ గేమ్ ఆడుతున్నారన్నారు. సీఎం చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన కల్యాణ్ కలిసిన సమయంలో పవన్‌కల్యాణ్ కాపు ఉద్యమంపట్ల స్పందించడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. ముద్రగడ జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు రాసినలేఖలో తమ కులం అని ముద్రగడ ప్రస్తావించడంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చారు. పవన్ కల్యాణ్ సెలబ్రిటీ కావడం, ఒక పార్టీకి అధ్యక్షుడిగా పనిచేస్తుండడంవల్ల ఆయనకు కులాన్ని అంటగట్టాలనుకోలేదని తెలిపారు. సమావేశంలో గుండా వెంకటరమణ, గౌతు స్వామి, చల్లా సత్యనారాయణ తదితరులున్నారు.

31వరకు జిల్లాలో సెక్షన్ 30 అమలు: ఎస్పీ

కాకినాడ క్రైం: జిల్లాలో అమలవుతున్న సెక్షన్ 30 ఇండియన్ పోలీస్ యాక్ట్ ఈ నెల 31 వరకు కొనసాగుతుందని ఎస్పీ విశాల్ గున్ని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అస్థిరత నెలకొన్న నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 30 పొడిగించినట్టు తెలిపారు. బహిరంగ సభలు, సమావేశాలు, ధర్నాలు, ఆందోళనలు, మైక్‌లతో ప్రచారాలు చేస్తే చట్టరీత్యా శిక్షార్హులని స్పష్టం చేశారు. ఈ విధమైన కార్యక్రమాలు చేపట్టదలిస్తే సంబంధిత సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అనుమతి తప్పనిసరన్నారు. జిల్లాలోని కాకినాడ, రంపచోడవరం, పెద్దాపురం, అమలాపురం, రామచంద్రపురం, చింతూరు పోలీస్ సబ్‌డివిజనల్‌ల పరిధిలో సెక్షన్ 30 అమల్లో ఉంటుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.



అడ్డతీగల పోలీస్‌స్టేషన్‌లో గంజాయి నిందితులతో పోలీసులు

రూ.22లక్షల విలువైన

గంజాయి స్వాధీనం

అడ్డతీగల/వై.రామవరం: అడ్డతీగల పోలీస్ సర్కిల్ పరిధిలో వై.రామవరం మండలం చవిటిదిబ్బలు, కోట సమీ పంలో అక్రమంగా గంజాయి తరలి స్తున్నారని సమాచారం మేరకు అడ్డతీగల సీఐ మురళీకృష్ణ, వై.రామవరం ఎస్ఐ సతీష్‌బాబు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 140 ప్యాకెట్లలో 280 కిలోల గంజాయిని, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. రవాణా చేస్తున్న కేరళకు డ్రైవర్ అనిష్ అలియాస్ కొచ్చిన్నిను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనిపై విచా రణ చేపట్టగా చవిటిదిబ్బలు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, చెన్నైకు చెందిన షాజి అనే వ్యక్తి ఈ అక్రమ రవాణాకు పాల్పడినట్టు తెలిపారు.నిందితుడు అనిష్, మరో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నిర్మూలనే ధ్యేయం

జాయింట్ కమిషనర్ ప్రసాదరావు

రాజానగరం: రోడ్డు ప్రమాదాల నిర్మూలనే ధ్యేయంగా తమ సంస్థ పనిచేస్తోందని రవాణా శాఖ జాయింట్ కమిషనర్ ప్రసాదరావు పేర్కొన్నారు. ఉభయ గోదావరి, కృష్ణా, విశాఖ జిల్లాలకు చెందిన రవాణా, పోలీస్, జాతీయ రహదారులు సంస్థ, ఇంజనీరింగ్ కళాశాలలు, జేఎన్టీయూకేకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులతో గైట్ కళాశాలలో బుధవారం బుధవారం రోడ్డు సేఫ్టీ ఆడిట్‌పై ఒక రోజు వర్క్ షాపు నిర్వ హించారు. ముఖ్య అతిథిగా జాయింట్ కమిషనర్ మాట్లాడారు. రహదారిపై వాహనాలు నడిపే ప్రతీ వ్యక్తి బాధ్యతయుతంగా వ్యవహరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు బారిన పడి గాయపడి, మృతిచెందేవారి సభ్యులను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా వర్క్‌షాపు నిర్వహించామన్నారు. ప్రస్తుతం ఉన్న రహదార్లు ఐఆర్‌సీ స్టాండర్డ్స్ ప్రకారం ఉన్నాయా? లేదా? తదితర అంశాలను పరిశీలించి, తుని నుంచి కృష్ణా జిల్లా వరకు హైవేను పరిశీలించి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తారన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్స్‌లో ద్వారా వివిధ అంశాలను వివరించారు. సమావేశంలో జిల్లా అడిషనల్ అడిషనల్ ఎస్పీ రెడ్డి గంగాధరరావు, తూర్పు, విశాఖ జిల్లాల డీటీసీలు సిరి ఆనంద్, వెంకటేశ్వరరావు, డీఎస్పీలు, ఇంజినీరింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వర్క్‌షాపులో మాట్లాడుతున్న కమిషనర్

కాపులకు రూ.20కోట్ల రుణాలు

డీసీసీబీ జనరల్ మేనేజర్ ధర్మారావు

ఆత్రేయపురం: జిల్లా సహకార కేంద్రబ్యాంకు ద్వారా కాపులకు రూ.20కోట్ల రుణాలు అందించినట్లు డీసీసీబీ జనరల్ మేనేజర్ ఎం.ధర్మారావు పేర్కొన్నారు. బుధవారం ఆత్రేయపురంలో సొసైటీ భవనాన్ని ఆయన పరిశీలించారు. డీసీసీ డైరెక్టర్ చిలువూరి రామకృష్ణంరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జీఎం మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.20కోట్లమేర రుణాలు కాపు కార్పొరేషన్ ద్వారా అందించినట్లు తెలిపారు. రైతులకు రూ.880కోట్లతో పంట రుణాలు అందించేవిధంగా లక్ష్యం పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు రూ.300కోట్ల రుణాలు రైతులకు అందజేశామన్నారు. కౌలు రైతులకు స్థానిక సొసైటీల ద్వారా రుణాలు అందజేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గొడౌన్ల నిర్మాణాలు చేపడుతున్నట్టు వివరించారు. రైతులకు వ్యవసాయ రుణాలను త్వరితగతిన అందిస్తున్నట్టు తెలిపారు. సొసైటీల బలోపేతానికి చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏజీఎం వెంకటేశ్వరరావు, స్థానిక బ్రాంచి మేనేజర్ క్రాంతికృష్ణ, ఫీల్డు ఆఫీసర్ మహాలక్ష్మీ రాజు పాల్గొన్నారు.



ఆత్రేయపురంలో సొసైటీ భవనాన్ని పరిశీలిస్తున్న డీసీసీబీ జీఎం ధర్మారావు



జడ్పీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన జ్యోతుల నవీన్‌ను అభినందిస్తున్న జడ్పీటీసీ సభ్యులు

జిల్లా పరిషత్ చైర్మన్‌గా..

జ్యోతుల నవీన్.. ప్రమాణ స్వీకారం





జడ్పీచైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న జ్యోతుల నవీన్



చైర్మన్ నవీన్ , వైస్ చైర్మన్ నళినీకాంత్‌లకు ధృవీకరణ పత్రం అందజేస్తున్న కలెక్టర్



అధికారులు, ప్రజాప్రతినిధుల అభినందనలు

కాకినాడ (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజాపరిషత్ నూతన చైర్మన్‌గా జగ్గంపేట జడ్పీటీసీ సభ్యుడు జ్యోతుల నవీన్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా రంగంపేట జడ్పీటీసీ సభ్యుడు పెండ్యాల నళినీకాంత్ మరోమారు ఎన్నికయ్యారు. బుధవారం కాకినాడలోని జడ్పీ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధ్యక్షత వహించి ఎన్నిక సరళిని సభ్యులకు వివరించారు. అనంతరం సభ్యుల హాజరును పరిశీలించారు. జడ్పీటీసీలు 60 మందికి మొదట 47 మంది హాజరయ్యారు. తీర్మానం పుస్తకంలో వారంతా నవీన్, నళినీకాంత్‌ల కు మద్దతిస్తున్నట్టు సంతకాలు చేశారు. ఆ ప్రతులను సీఈవో పద్మ కలెక్టర్‌కు సమర్పించారు. పంచాయతీరాజ్ షెడ్యూల్‌లో దఖలుపరిచిన నిబంధనల మేరకు ఎన్నిక నియమావళిని కలెక్టర్ సభలో ప్రస్తావించారు. దీనికి సభ్యులంతా ఆమోదం వ్యక్తం చేశారు. నూతన చైర్మన్‌గా నవీన్ పేరును ఐ.పోలవరం జడ్పీటీసీ పేరాబత్తుల రాజశేఖర్ ప్రతిపాదించగా కాట్రేనికోన జడ్పీటీసీ నాగిడి నాగేశ్వరరావు బలపరిచారు. వైస్ చైర్మన్ పదవికి నళినీకాంత్ పేరును రాజానగరం జడ్పీటీసీ పి.రత్నం ప్రతిపాదించగా కూనవరం జడ్పీటీసీ వై.కన్యకాపరమేశ్వరి బలపరిచారు. మిగిలిన సభ్యులంతా వారి ప్రతిపాదనలకు మద్దతు పలికారు. దీంతో పూర్తి మెజారిటీ ఉందని వారిద్దరి పేర్లను కలెక్టర్ అధికారికంగా ప్రకటించారు. ఈలోగా పెదపూడి, పెద్దాపురం జడ్పీటీసీలు వచ్చి మద్దతు ప్రకటించడంతో కోరం 49కి చేరింది. సభలో ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, పెందుర్తి వెంకటేష్, పులవర్తి నారాయణమూర్తి, దాట్ల బుచ్చిబాబు, పిల్లి అనంతలక్ష్మి, జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు పాల్గొన్నారు. ప్రతిపక్షం నుంచి వైసీపీ జడ్పీటీసీల్లో పదిమందికి ప్రతిపక్ష నేత,రావులపాలెం జడ్పీటీసీ సాకా ప్రసన్నకుమార్ ఒక్కరే హాజరవడం చర్చనీయాంశమైంది.

ఎన్నికకు అభ్యంతరం వ్యక్తం చేసిన ఫ్లోర్‌లీడర్

నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో నామినేషన్లు స్వీకరించాలని, అది చట్టంలో నిబంధన అని రావులపాలెం జడ్పీటీసీ, జడ్పీ ప్రతిపక్ష నేత సాకా ప్రసన్నకుమార్ కలెక్టర్ వద్ద అభ్యంతరం వ్యక్తం చేశారు. కోరం ఉండగా ఈ నిబంధన అడ్డురాదని, దీనికి సంబంధించిన ప్రతి కావాలంటే తమ కార్యాలయంలో తీసుకోవచ్చని కలెక్టర్ బదులిచ్చారు.

29వ చైర్మన్‌గా నవీన్

50 మంది సభ్యుల బలం

జడ్పీ పాలకవర్గానికి 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి 45 మంది, వైసీపీ నుంచి 15 మంది జడ్పీటీసీలు గెలుపొందారు. అనంతరం జరిగిన పరిణామాల్లో వైసీపీ నుంచి ఐదుగురు జడ్పీటీసీలు టీడీపీలో చేరడంతో అధికార పార్టీ 50 మందితో బలపడింది. స్థానికంగా పట్టు చేజిక్కించుకుంది.

ఇదీ చరిత్ర

భౌగోళికంగా రాష్ట్రంలో పెద్ద జిల్లా అయిన తూర్పుగోదావరి జిల్లా పరిషత్‌కు మొదటి పాలకవర్గం ఏర్పడి 100 ఏళ్లు పూర్తి కావస్తున్నది. 1917లో జిల్లా బోర్డుకు దివాన్ బహదూర్ దురిశేటి శేషగిరిరావు పంతులు తొలిచైర్మన్‌గా వ్యవహరించారు. అప్పటి నుంచి 9 మంది బోర్డు చైర్మన్లుగా కొనసాగారు. చివరిగా మారిన నర్సన్న 1949 నుంచి 1953 వరకు బోర్డు చైర్మన్ ఉండగా అనంతరం బోర్డు వ్యవస్థ రద్దయింది. తదనంతరం జిల్లా పరిషత్, అనంతరం జిల్లా ప్రజా పరిషత్, మళ్లీ జిల్లా పరిషత్‌గా పాలకవర్గం జూలై 22, 2011లో సీహెచ్ వేణుగోపాలకృష్ణ చైర్మన్‌గా ముగిసింది. అప్పట్లో 37 నెలల విరామం అనంతరం ఆగస్టు 24, 2014న జిల్లా పరిషత్ పాలకవర్గం సభలో అడుగుపెట్టింది. 28వ చైర్మన్‌గా పి.గన్నవరం జడ్పీటీసీ నామన రాంబాబు ఎన్నికయ్యారు. ఆయన టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికవ్వడంతో 29వ చైర్మన్‌గా నవీన్‌కుమార్ జడ్పీ పగ్గాలు చేపట్టారు.

జడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు అభినందనలు

జడ్పీ నూతన చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, వైస్ చైర్మన్ పెండ్యాల నళినీకాంత్‌లను ఉపముఖ్యమంత్రి, హోం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, శాసనమండలి ఇన్‌చార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అభినందించారు. ఎమ్మెల్యేలు దాట్ల సుబ్బరాజు, పిల్లి అనంతలక్ష్మి, పెందుర్తి వెంకటేష్, జ్యోతుల నెహ్రూ, వేగుళ్ల జోగేశ్వరరావు, పులవర్తి నారాయణమూర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డిలతో పాటు ఎంపీపీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్లు, జడ్పీటీసీ సభ్యులు నవీన్, నళినీకాంత్‌లకు పూలమాలలు అందజేసి అభినందించారు.



దేవీపట్నం మండలం ఎం.రావిలంక, ఇందుకూరుపేట గ్రామాల మధ్య ప్రవహిస్తున్న ఈనుకొండ వాగు



కాకినాడలో ఇంతే!

కాసేపు వర్షానికే..

మునిగిన రోడ్లు, పొంగిన వాగులు

వారంరోజులుగా తీవ్రమైన ఎండలతో అల్లాడిన ప్రజలు బుధవారం కూసింత సేదతీరారు. ఉదయం నుంచి చల్లని గాలులు వీచాయి..తర్వాత నెమ్మదిగా చిరు జల్లు లతో మొదలై.. భారీ వర్షం కురిసింది. అలా మధ్యాహ్నం ఒంటిగంట వరకు కురుస్తూనే ఉండటంతో మళ్లీ రహదారులపైకి నీళ్లు వచ్చాయి. ఏజెన్సీలో కొన్ని వాగులు పొంగుతూ ప్రవహించాయి.



తహసీల్దార్ కార్యాలయమే ఇలా ఉంటే..(జగ్గంపేటలో)



ఇది ఒక స్కూల్ (కాకినాడలో ప్రభుత్వ పాఠశాల)



సామర్లకోట రోడ్డులో వరినారుతో వృద్ధ రైతు



పెద్ద వర్షంలో..బుడ్డి రైన్ కోట్ వేసుకొని..(కాకినాడలో)



గోకవరంలో నీట మునిగిన పంట పొలాలు







ఎలాగైనా ఇంటికెళ్లాల్సిందే.. (రాజమహేంద్రవరంలో..)



కమ్ముకొచ్చిన కారుమేఘాలు (కాకినాడలో)



పిఠాపురంలో జలమయమైన వీధులు



కాకినాడలో వస్త్రదుకాణాల వద్ద రద్దీ



లక్ష్మీదేవి రూపులకు డిమాండ్

రూ.70కోట్ల వ్యాపారం!

రేపే వరలక్ష్మీ వ్రతం ☆ మార్కెట్లు కిటకిట

కాకినాడ సిటీ: జిల్లాంతటా శ్రావణ శోభ సంతరించుకుంది. ఈ మాసం లక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరమైనదిగా భావిస్తారు. అందునా వచ్చేది శ్రావణ శుక్రవారం.. ప్రతి ఇంటా వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.ఈరోజుల్లో డబ్బును మించిన దైవం లేదని అందరి భావం.. జగమంతా డబ్బు చుట్టూనే తిరుగుతుందని బలంగా నమ్ముతున్న కాలం.. ఈ నేపథ్యంలో ఆ ధనాన్నిచ్చే.. ఆ మహాలక్ష్మి వ్రతం ఇది.. అందుకే ప్రజలందరూ.. ముఖ్యంగా మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో తమ శక్తికొద్దీ ఆ తల్లి వ్రతాన్ని ఆచరించేందుకు ఆరాటపడుతుంటారు. రేపు రానున్న వరలక్ష్మీ వ్రతం సందర్భంగా జిల్లాంతటా పండుగ వాతావరణం నెలకొంది. మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి. ఇప్పటికే చాలా మంది పండుగకు సంబంధించిన సరుకులు, సామగ్రి కొనుగోలు చేశారు. ప్రధానమైన బంగారం, వస్త్ర, కిరాణా, ఫ్యాన్సీ వంటి సరుకులను కొనుగోలు చేశారు. ఉదయం నుంచి రాత్రి 10గంటల వరకు మార్కెట్లు సందడిసందడిగా మారాయి. వస్త్రాల మార్కెట్‌లో స్పెషల్ డిస్కౌంట్లు, ఆకర్షణీయమైన ధరల్లో వినియోగదారులను ఆకట్టుకుంటున్నారు.

కాకినాడ, అమలాపురం, తుని, రాజమహేంద్రవరం, మండపేట, పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం, రామచంద్రపురం పట్టణాలకు గ్రామీణ ప్రాంతాలకు చెందిన పలువురు మహిళలు వచ్చి కొనుగోలు చేస్తున్నారు.ఎవరి ఆర్థిక స్థోమతను బట్టి వారు.. ఆ స్థాయిలో చేసుకుంటున్నారు. మొత్తమ్మీద ఈ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా జిల్లాలో రూ. 70కోట్ల మేర వ్యాపారం జరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ముఖ్యంగా బంగారం షాపులు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. షాపు యజమానులు ముందస్తుగా కొత్తకొత్త ఆభరణాలు, డిజైన్లతో దుకాణాలను నింపేశారు. దిగువ, మధ్యతరగతి మహిళలు ఎక్కువగా రూపులు కొనుగోలు చేస్తుంటారు. ఖచ్చితంగా ఏదొక బంగారం వస్తువు.. ఆరోజు ఉండాలనే భావనతో రూ.1000-2000 ఆ పైన ఖరీదుతో కొనుగోలు చేస్తుంటారు. మరోవైపు చీరలకు మహా డిమాండ్ ఉంటుంది. కొందరు ఖరీదైన చీరలు తీసుకుంటే.. మరికొందరు ఉన్నంతలో కొత్త చీరలు ఖరీదు చేస్తారు. ఇక పిండి వంటలు చేయాలి కాబట్టి.. కిరాణాషాపులకు డిమాండ్ పెరిగింది. వాటి విక్రయాలు జోరందుకున్నాయి. ఇలా జిల్లాంతటా శ్రావణశోభ సంతరించుకుంది. మరోవైపు వివిధ పువ్వులు, పండ్లకు విపరీతమైన డిమాండ్ నెలకొంది. ఒక్క చామంతి పువ్వులు కిలో రూ.600కి విక్రయిస్తున్నారు. రూ.20కి అడిగితే 5పువ్వులు లెక్కపెట్టి మరీ ఇస్తున్నారు. పండ్ల ధరలు అమాంతం పెంచేశారు. దీపం ఉండగానే అన్నట్లు డిమాండ్ ఉన్నప్పుడే అధిక ధరలకు విక్రయించడం ఇటీవల ఎక్కువైంది. ప్రజలు విధిలేని పరిస్థితుల్లో కొనాల్సి వస్తోంది. ఒక్క పువ్వులు, పండ్లకే రూ. 500 వరకు అవుతుందని వాపోతున్నారు.



బాల అలంకరణలో దర్శనమిస్తున్న వనదుర్గ

తొలిరోజు 'బాల' రూపంలో..

వనదుర్గమ్మ


అన్నవరంలో.. ఘనంగా శ్రావణమాస మహోత్సవాలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అన్నవరం: రత్నగిరి వనదేవతగా పూజలందుకుంటున్న వనదుర్గ ఆలయంలో అమ్మవారి శ్రావణ మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం తొమ్మిది గంటలకు ప్రధాన అర్చకులు కొండవీటి సత్యనారాయణ ఆధ్వర్యంలో రుత్వికలు, విఘ్నేశ్వరపూజ, పుణ్యావహనం, కలశస్థాపన, మండపారాధనలు నిర్వహించారు. ఈసందర్భంగా రుత్వికలకు దీక్షా వస్త్రాలు అందజేసారు. శ్రావణ పౌర్ణిమ వరకు జరిగే ఈ ఉత్సవాల్లో అమ్మవారు రోజుకోక అలంకరణలో భక్తులను అనుగ్రహిస్తారు. తొలిరోజు అమ్మవారు బాలా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు తరలివచ్చి... అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుండి లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ ఈవో జగన్నాధరావు, ఆలయ విభాగ ఏఈవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెకబుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రీ ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎమ్.సి.ఉలేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఓ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?



ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) పారున్

5. డిఆర్‌డిఓకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహనాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటొ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?



ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామా పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్టు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) ర్లైకోనెన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని పుజియాన్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయయ డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?



ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానీయాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కతా మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్స్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్ ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్ స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజినీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.

ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ

టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్

వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.

అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే

ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా

ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25

వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబిహెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)

అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.

వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్ల మించరాదు

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు

ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న

దరఖాస్తు ఫీజు: రూ.500

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8

చిరునామా: Medical Director, GTB Hospital, Delhi

వెబ్‌సైట్: http://www.delhi.gov.in

రాజ్యసభ సెక్రటేరియట్

రాజ్యసభ సెక్రటేరియట్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 115

పోస్టులు - ఖాళీలు: పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ (ఇంగ్లీష్ / తెలుగు 1, ఒడియా 1), అసిస్టెంట్ లెజిస్లేటివ్ / కమిటీ / ప్రోటోకాల్/ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 20, స్టెనోగ్రాపర్ (ఇంగ్లీష్) 11, సెక్యూరిటీ అసిస్టెంట్(గ్రేడ్ 2) 21, సెక్రటేరియట్ అసిస్టెంట్ (ఇంగ్లీష్ 30, హిందీ 7, ఉర్దు 2), ట్రాన్స్‌లేటర్ 19, ప్రూఫ్ రీడర్ 3)

అర్హత: డిగ్రీ/ సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నిమిషానికి 40 ఇంగ్లీష్/ హిందీ పదాల టైపింగ్.

వయసు: పోస్టును అనుసరించి దరఖాస్తు నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

ప్రొబేషన్: రెండేళ్లు

ఎంపిక: ప్రిలిమినరీ & మెయిన్ ఎగ్జామ్స్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా

ప్రిలిమినరీ ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం

దరఖాస్తు ఫీజు: రూ.300


ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18


వెబ్‌సైట్: www.rajyasabha.nic.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these
2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these
3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these
4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these
5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these
6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these
7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700
8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these
9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these
10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if

(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travalled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km
2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$
3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
$= 54.28\% \approx 54\%$
4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\% \approx 64\%$
5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr
6. (1) By Alligation method

Mobile +25% Laptop −15%
+5%
[5−(−15)] = 20% [25 −5)] = 20%

Required ratio = 1 : 1

C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
$= 20 : 12 : 9$
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900
8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day
9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
$= 4050$
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000
10. (3) Average marks of 100 students = 40
Total marks $= 40 \times 100 = 4000$
Required correct average
$= \frac{4000-(83-53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a+7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a+10) - 3(a+10) = 0$
$\Rightarrow (a-3)(a+10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$
12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a-3) - 14(a-3) = 0$
$\Rightarrow (6a-14)(a-3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b+3) + 7(b+3) = 0$
$\Rightarrow (6b+7)(b+3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$
13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$
14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a-3) - 12(a-3) = 0$
$\Rightarrow (5a-12)(a-3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b-12) - 6(5b-12) = 0$
$\Rightarrow (5b-6)(5b-12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$
15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a+6) + 27(a+b) = 0$
$\Rightarrow (9a+27)(a+6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b-4) + 3(b-4) = 0$
$\Rightarrow (b+3)(b-4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్ లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబిఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్ , రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్ & మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను అందించాలి

రౌతులపూడి: ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గంగాసూరిబాబు అన్నారు. బుధవారం ఎంపీడీవో రాధకృష్ణకుమారికి వినతిపత్రం అందించారు. ములగపూడి, రౌతులపూడి ఉన్నత పాఠశాలల్లో మూలనపడిన కంప్యూటర్లను మరమ్మతు చేసి ఉపాధ్యాయులను నియమించాలన్నారు. బలరాంపురం, రౌతులపూడి పాఠశాలల్లో ప్రహరీ నిర్మించాలన్నారు. మండలంలో ప్రాథమిక ఆదర్శ పాఠశాలకు ఫర్నిచర్, కంప్యూటర్లు, డిజిటల్ క్లాసురూములు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యావికాస వేదిక కన్వీనర్ కేవి రమణ పాల్గొన్నారు.




ధర్మవరంలో చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఆందోళనకారులు. పక్క చిత్రంలో రౌతుపాలెంలో కొవ్వొత్తుల ర్యాలీ

ముద్రగడ పాదయాత్రకు అనుమతివ్వాలి

● ధర్మవరంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం ● కొనసాగుతున్న పోలీసుల తనిఖీలు

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం గ్రామంలో శనివారం పలువురు ఆందోళనకారులు సీఎం చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. కాపు నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు దిష్టిబొమ్మను ధర్మవరం సీతంపేట నుంచి ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శన రామారావుపేట, సినిమాహాల్ సెంటర్ మీదుగా ప్రధాన రహదారిలో నంది సెంటర్‌కు చేరుకుని అక్కడ సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతులు ఇవ్వక పోవడాన్ని నిరసిస్తూ వీరు ఈ ఆందోళన చేపట్టారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా ఆందోళనకారులు నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో సానా నూకరాజునాయుడు, చల్లా సత్యనారాయణ, బొల్లు సోమన్నదొర, బొల్లు తాతాజీ, నానిపల్లి చంటి, నానిపల్లి శ్రీను, అమరపల్లి త్రిమూర్తులు, దాడి శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

రౌతుపాలెంలో కొవ్వొత్తుల ర్యాలీ: మండలంలోని రౌతుపాలెం గ్రామంలో బుధవారం రాత్రి పలువురు కాపులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతులివ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కొనసాగించారు.

కొనసాగుతున్న ఆందోళన: ప్రత్తిపాడులో బుధవారం 375 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారని సీఐ అద్దంకి శ్రీనివాసరావు తెలిపారు. ప్రత్తిపాడు ఫారెస్టు చెక్‌పోస్టు సెంటర్, సంతోషిమాత ఆలయ హైవే జంక్షన్, అంబేద్కర్ కళామందిర్ సెంటర్, ప్రగతి స్కూల్ తదితర చోట్ల పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు వివరించారు. నేటి నుంచి ముద్రగడ తిరిగి పాదయాత్రకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో గ్రామంలో పోలీసు బలగాలు మోహరించాయి. ముఖ్యంగా కిర్లంపూడి వైపు వెళ్లే వాహనాల వివరాలతో పాటు అటుగా వెళ్లే వారి వివరాలను కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు.




నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న చేనేత సంఘం జిల్లా అధ్యక్షుడు. సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఏలేశ్వరం: చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా చేనేత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సమటం రమణ మహేష్ కోరారు. బుధవారం ఏలేశ్వరంలో బసవేశ్వర కర్ణభక్త చేనేత సంక్షేమ సంఘం తొలి కార్యవర్గ మహాసభను నిర్వహించారు. దీనికి సంఘం రాజమండ్రి, విజయవాడ నగర అధ్యక్షుడు వీరం రామలింగేశ్వరరావు, వాసపల్లపురాజుతో కలిసి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమణమహేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సంఘం అభివృద్ధితో పాటు అన్ని రంగాల్లోను ప్రగతి సాధించేలా సభ్యులంతా ఐకమత్యంతో హక్కులు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన బసవేశ్వర కర్ణభక్త చేనేత సంక్షేమ సంఘం కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షుడిగా శిద్దానికోటి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షుడిగా చిక్కంశెట్టి అర్జునరావు, కార్యదర్శిగా కుడికా సూర్యనారాయణ, జాయింట్ సెక్రటరీగా తమ్మా మల్లేశ్వరరావు, కోశాధికారిగా అతివెల నరసింహప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా సాగా మల్లిఖార్జునరావు, విశ్వనాధుల సత్తిబాబు, వెన్నా శ్రీనివాసరావు, తమ్మా గోపాలరావు, దొడ్డిపట్ల శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. అనంతరం ఆయా నూతన కార్యవర్గ సభ్యులతో జిల్లా అధ్యక్షుడు, ముఖ్య అతిథులు ప్రమాణ స్వీకారం చేయించి సత్కరించారు.

గిడజాంలో కాపుల కొవ్వొత్తుల ర్యాలీ

రౌతులపూడి: గిడజాం గ్రామంలో ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా పలువురు కాపులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మండల జేఏసీ నాయకులు కూరగాయల వెంకటరమణ, వనుము కూటయ్య ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. ఎన్నికల్లో కాపులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా కాపుల రిజర్వేషన్ సాధించే వరకూ ముద్రగడ పాదయాత్ర ఆగదన్నారు. కార్యక్రమంలో పలువురు కాపులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఫిదా
జయశ్రీ	గౌతమ్‌నంద

కత్తిపూడి:

సత్యనారాయణ	గౌతమ్ నందా

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు



నేటి నుంచి గ్రామసభలు

ప్రత్తిపాడు: మండలంలో నేటి నుంచి గృహనిర్మాణ లబ్ధిదారులకు గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవోతో కూడిన మూడు బృందాలు గ్రామసభలు నిర్వహించనున్నాయి. గురువారం ఒమ్మంగి, ఉత్తరకంచి, 4న పెదశంకర్లపూడి, చినశంకర్లపూడి, లంపకలోవ, బవురువాక, 5న ప్రత్తిపాడు, ఏలూరు, శరభవరం, గజ్జనపూడి, చింతలూరు, 7న వెంకటనగరం, యుజెపురం, 8న రాచపల్లి, పెద్దిపాలెం, బురదకోట, 9న గోకవరం, పోతులూరు, వాకపల్లి, 10న ధర్మవరం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు.



మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన

ఏలేశ్వరం: సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఆందోళన చేపట్టారు. కాకరపల్లి సునీత, కె.బంగారుపాప, బి.నాగలక్ష్మి తదితరుల నేతృత్వంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలు ముందుగా పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. మండలంలో ప్రిమోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయడంతో మూడేసి అంగన్‌వాడీ కేంద్రాలను ఒక అంగన్‌వాడీ కేంద్రంగా ఏర్పాటు చేయడం ద్వారా ప్రస్తుతమున్న అంగన్‌వాడీ కేంద్రాలను తగ్గించే ప్రయత్నాలను ప్రభుత్వం విడనాడాలని నినాదాలు చేస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబును కలిసి సమస్యలపై వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎన్.అమలావతి, నాగలక్ష్మి, ఆర్.రత్నకుమారి, పి.నూకరత్నం, సుజాత తదితరులు పాల్గొన్నారు.



కత్తిపూడిలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న కాపునేతలు

కాపులకు రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం

శంఖవరం: కాపులకు రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం సాగిస్తామని అరెస్టులతో బెదిరిపోయేది లేదని కాపునేతలు గౌతు సుబ్రహ్మణ్యం, గౌతు అర్జిబాబు అన్నారు. బుధవారం కత్తిపూడి కోర్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంతో తామంతా నడుస్తామన్నారు. కల్లబొల్లి మాటలకు కాలం చెల్లిందని ఇక కాపులకు రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని డిమాండు చేశారు. కమిషన్లతో కాలం సాగదీయడంతోపాటు పోలీసులతో తమ వారిని అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గౌతు వాసు, పెనుమచ్చు సత్యవతి, గాబు కృష్ణ, జీలకర్ర లక్ష్మణ్, గౌతు నగేష్, గౌతు కృష్టారావు, గౌతు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

సేంద్రియ పద్ధతితో అధిక దిగుబడులు

శంఖవరం: సేంద్రియ పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చునని ఉద్యానవన శాఖాధికారి ఏ.శ్రీవల్లి అన్నారు. బుధవారం మండలంలో రైతులకు సేంద్రియ పద్దతిలో జీడితోటల పెంపకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జీడితోటల్లో ఎండిన, వ్యాధిగ్రస్త కొమ్మలు కత్తిరించడం ద్వారా ఎరువుల వాడకం తగ్గించవచ్చునన్నారు. సేంద్రియ పద్ధతిలో ఎరువులుగా మార్చే వర్మీకంపోస్టు పద్ధతిని వివరించారు. కార్యక్రమంలో సింఫెడ్ కంపెనీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత, ఎంపీటీసీ నాగేశ్వరరావు, చిన్న, జోగిబాబు, ఎంపీఈవో, రైతులు పాల్గొన్నారు.

★

యానిమేటర్ల సమావేశం

గండేపల్లి: మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం యానిమేటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీఎం ప్రశాంతి మాట్లాడుతూ గ్రామాల్లో డ్వాక్రా గ్రూపుల్లో పెండింగ్ సొమ్ములు రికవరీ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. యానిమేటర్లు ఎప్పటికప్పుడు తమ పనులు పూర్తిచేసి నివేదికలు అందించాలని ఏపీఎం ప్రశాంతి వివరించారు.



7న మండల సర్వసభ్య సమావేశం

జగ్గంపేట: ఈనెల7వతేదీన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి.వాసుదేవరావు తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగే సమావేశానికి మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. అధికారులు తమ తమ శాఖల పనితీరుపై సమావేశంలో వివరించాల్సి ఉంటుందన్నారు.

చంటి బాబుకు పరామర్శ

జగ్గంపేట: ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ జ్యోతుల చంటి బాబును, టీడీపీ సీనియర్ నాయకుడు జ్యోతుల రామస్వామి బుధవారం పలువురు పరామర్శించారు. చంటిబాబు తల్లి అన్నపూర్ణ అకాల మృతి పట్ల బీజేపీ నాయకుడు తోట సర్వారాయుడు, ఇరిగేషన్ డిపార్టుమెంట్, రెవెన్యూశాఖ, అరవ వెంకటాద్రి, ముమ్మిడివరం ఏఎంసీ చైర్మన్ అల్లుమిల్లి విజయ్ కుమార్ జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో చంటిబాబు కుటుంబీకులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

ముద్రగడకు మద్దతుగా నిరసన

జగ్గంపేట: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా బుధవారం జగ్గంపేటలో కాపులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కర్రిశ్రీను ఆధ్వర్యంలో కాపులు చేతులకు సంకెళ్లు కట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో వీర్రాజు, పెదకాపు, వీరబాబు, నీలంవీరబాబు పాల్గొన్నారు.

వైసీపీ గెలుపే లక్ష్యం

జగ్గంపేట: 2019 ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వైసీపీ సేవాదళ్ స్టేట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. బుధవారం జగ్గంపేటలో కల్యాణం ప్రకాశం, భద్రాసి మహంకాళి, దూసనపూడి శ్రీనివాస్, తూరపాటి రాజు, తూరపాటి దుర్గాప్రసాద్ తదితరులు వైసీపీలో చేరడంతో డాక్టర్ రఘురామ్‌కి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. 2019 ఎన్నికల్లో విజయం వైసీపీదేనన్నారు. అనంతరం డాక్టర్ రఘురామ్ జన్మదిన వేడుకలు శ్రీస్వామీ వివేకానంద విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును డాక్టర్ రఘురామ్ కట్‌చేసి పంపిణీ చేశారు.



వైసీపీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న డాక్టర్ రఘురామ్

● సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్X -1	ఫిదా
స్క్రీన్X -2	వాసుకీ
రాజవేణి	ప్రేమలీల పెళ్లిగోల
కృష్ణవేణి	వైశాఖం
వెంకటరత్నం	పెద్దలకు మాత్రమే
శ్రీ నాగేశ్వరా	గౌతమ్‌నంద

మెట్టలో భారీ వర్షం

రెండు గంటలపాటు ఎడతెరిపి లేని వాన



జగ్గంపేట తహసీల్దార్ కార్యాలయంవద్ద వర్షపు నీరు



గోకవరంలో డ్రైవర్స్ కోలనీలోకి చేరిన వర్షపు నీరు



గండేపల్లి మండలం ఎన్టీరాజాపురంలో వర్షం కురుస్తున్న దృశ్యం

జగ్గంపేట/గండేపల్లి: జగ్గంపేట, గండేపల్లిలో బుధవారం ఉదయం భారీ వర్షం కురిసింది. ఉదయం రెండు గంటల పాటు ఎడతెరిపిలేకుండా వర్షం పడ్డాది. వర్షాకాలం ప్రారంభమైన తరువాత మొదటిసారిగా భారీవర్షం కురవడంతో రహదారులన్నీ నిండిపోయాయి. పల్లపు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా జగ్గంపేట తహసీల్దార్ కార్యాలయం, మండల పరిష కార్యాలయాలు నీట మునగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు గంటలపాటు జనం రాకపోకలు స్తంభించాయి. ఎక్కడికక్కడే ప్రజలు ఇళ్లకు పరిమితమయ్యారు. వర్షం కారణంగా వాహనాలను రహదారి పక్కనఉంచి వర్షం తగ్గిన తరువాత ప్రయాణం కొనసాగించారు. వర్షంతో రహదారిపై వాహన రాకపోకలు కనిపించక దారి మార్గం ఇబ్బందిగా ఉండడంతో వాహనదారులు అవస్థలు ఎదుర్కొన్నారు. మరోపక్క కొన్నిరోజులుగా ఎండలు దంచికొట్టడంతో ఉక్కపోతకుగురైన ప్రజలు బుధవారం కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు. ఈ భారీవర్షం వ్యవసాయ పంటల సాగుకు ఉపయోగకరంగా ఉంటుందని రైతులు తెలుపుతున్నారు. గండేపల్లి మండలం ఎన్టీరాజాపురం రోడ్డు మార్గంలో చెరువు తెగిపోవడంతో నీటి ప్రవాహం బయటకు వచ్చేసింది. దీంతో స్థానికులు చేపలు పట్టుకున్నారు. వర్షం ధాటికి రోడ్లన్నీ చెరువుల్లా మారి తలపించాయి.

నీట మునిగిన పంట పొలాలు, డ్రైవర్స్ కోలనీ

గోకవరం: గోకవరం మండలంలో బుధవారం హఠాత్తుగా కురిసిన భారీ వర్షానికి ప్రజలు అతులాకుతులమయ్యారు. ముఖ్యంగా చాలా ప్రాంతాలలో పంట పొలాలు నీట మునిగాయి. ఆకుమడులకు మాత్రం చాలావరకు ఈవర్షం కలిసి వచ్చిందనే చెప్పవచ్చు. గోకవరంలోని డ్రైవర్స్‌కాలనీ వర్షపు నీటితో నిండిపోయింది. పలు ఇళ్ల చుట్టూ నీరు చేరడంతో స్థానికులు సంచరించేందుకు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతం నుంచి వచ్చే వర్షపు నీటికి బురదకాలువ కూడా ప్రవహించింది. రోడ్లుపై ఏర్పడ్డ పెద్దపెద్ద గోతులలోకి నీరు చేరడంతో వాహనదారులు నానా అగచాట్లు పడ్డారు.

వైసీపీలో నెగ్గి టీడీపీలో పదవులా?

వైసీపీ జగ్గంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ ముత్యాల శ్రీనివాస్

జగ్గంపేట: వైసీపీలో ఎమ్మెల్యే, జడ్పీటీసీగా నెగ్గి దొడ్డిదారిన టీడీపీలో చేరి పదవులు అనుభవిస్తున్నారని వైసీపీ జగ్గంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ ముత్యాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు జగ్గంపేటలోని ట్రావెలర్స్ బంగ్లానుంచి సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి వైసీపీ జగ్గంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ ముత్యాల శ్రీనివాస్ క్షీరాభిషేకం చేశారు. అనంతరం కో ఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ తరపున జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్యేగాను, జ్యోతుల నవీన్‌కుమార్ జడ్పీటీసీ గాను పోటీచేసి గెలుపొంది పదవులపై మోజుతో టీడీపీలో చేరారని విమర్శించారు. దమ్ముంటే వైసీపీ తరుపున పోటీ చేసి గెలుపొందిన పదవులకు రాజీనామాచేసి ప్రజల్లోకి వెళ్లాలన్నారు. పార్టీలకు రాజీనామా చేయడంకాదని పదవుల కు రాజీనామాచేసి తమ సత్తా చూపించాలన్నారు. కార్య క్రమంలో వైసీపీ నాయకులు వరసాల ప్రసాద్, ముచ్చు నాని, అడబాల పెదబాబు, శలగల దొరబాబు, కోడిగుడ్ల శ్రీనివాస్, పోటు సూరిబాబు, తోట చినబాబు, మురారి రవి కుమార్, బత్తిన సత్యనారాయణ, దున్నా సురేష్, భారీ సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



జగ్గంపేటలో మాట్లాడుతున్న వైసీపీ కోఆర్డినేటర్ ముత్యాల శ్రీనివాస్

జడ్పీ చైర్మన్‌గా నవీన్ ఏకగ్రీవ ఎన్నికపై హర్షం

జగ్గంపేట: జడ్పీ చైర్మన్‌గా జ్యోతుల నవీన్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో జగ్గంపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం కాకినాడలో జరిగిన జడ్పీచైర్మన్ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈ సందర్భంగా జడ్పీటీసీలందరూ నవీన్‌కుమార్‌ను జడ్పీచైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్లు తెలపడంతో ఇప్పటివరకు తాత్కాలిక చైర్మన్‌గా ఉన్న నవీన్‌కుమార్ ప్రస్తుతం నుంచి శాశ్వత చైర్మన్‌గా కొనసాగనున్నారు. అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, వైస్‌చైర్మన్ పెండ్యాల నళినీకాంత్‌ను అభినందించారు.



జడ్పీ చైర్మన్ నవీన్‌కుమార్‌ను అభినందిస్తున్న హోంమంత్రి రాజప్ప

ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోండి



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రత్నకుమారి

గోకవరం: ప్రభుత్వ సాయాన్ని గృహ నిర్మాణ లబ్ధిదారులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కె.రత్నకుమారి, తహసీల్దార్ పీవీవీ గోపాల కృష్ణ అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో హౌసింగ్ లబ్ధిదారుల ఎంపికపై బుధవారం నిర్వహించిన గ్రామసభలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తహసీల్దార్లు మాట్లాడుతూ పల్స్ సర్వేలో నమోదైన లబ్ధిదారులను గుర్తించి వారికి గృహనిర్మాణ పథకంలో ఇళ్లను మంజూరు చేశామన్నారు. ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని వారు లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.

ఉమా గోకర్ణేశ్వరస్వామి ఆలయంలో కాపు జేఏసీ నాయకుల పూజలు

గోకవరం: కాపులకు ఇచ్చిన హామీలను పరిష్కరించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని గోకవరంలోని శ్రీ ఉమా గోకర్ణేశ్వరస్వామి ఆలయంలో బుధవారం కాపు జేఏసీ నాయకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. కాపు నాయకుడు ముత్యం నాని ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పరమశివునికి సమర్పించారు. కాపులను అణచివేసే రీతిలో సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని పలువురు దుయ్యబట్టారు. వీరికి స్థానిక దళిత నాయకుడు వరసాల ప్రసాద్ తన సంఘీభావాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో కాపు నాయకులు దాసరి ధర్మరాజు, పల్లెల రామకృష్ణ, సుంకర పెద్దపండు, మైపాల పండు, సుంకర చిన్నపండు, అరిసెపు డాక్టర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



గోకవరంలోని ఉమా గోకర్ణేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కాపు జేఏసీ నాయకులు

కిర్లంపూడిలో కాపుల నిరసన



సోమవరం గ్రామంలో నిరసన తెలుపుతున్న కాపు నాయకులు

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టదలచిన నిరవధిక పాదయాత్రకు మద్దతుగా మండల గ్రామాల్లో బుధవారం ఆందోళనలు మిన్నంటాయి. మండలంలోని సోమవరం, వేలంక, తామరాడ, పాలెం, గోనేడ, రామచంద్రపురం, రాజుపాలెం, ముక్కొల్లు, కిర్లంపూడి తదితర ప్రాంతాల్లో ముద్రగడకు మద్దతుగా వినూత్న రీతుల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. గురువారం చేపట్టబోయే పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాపు మహిళలు రోడ్డెక్కి పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. కాపు ఉద్యమాన్ని అణచివేయడంపట్ల ఆగ్రహావేశాలు వ్యక్తంచేశారు. సోమవరం గ్రామంలో అడబాల శ్రీను ఆధ్వర్యంలో కాపు నాయకులంతా రోడ్డెక్కి ముద్రగడకు మద్దతు పలికి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాదయాత్రకు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మచ్చా చిట్టిబాబు, తోలేటి గోపి, బుజ్జి, శివ, ప్రసాద్, అడబాల నాగభూషణం, సత్యనారాయణ, రాజారావు, అప్పన్న, కొండలరావు తదితరులున్నారు.

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?

సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



ప్రతి వంద మందిలో..


ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..



మేని ఛాయ (స్కిన్ కలర్)

తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70




జాతీయత

ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1




కంప్యూటర్

సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93



లైంగికత

మహిళలు - 52
పురుషులు - 48



విద్య


కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99



హెచ్ఐవీ


(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99




ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నవాళ్లు - 30
తినడానికి కొరత ఉండీ కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరకనివాళ్లు - 50
పోషకాహార లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1




స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)




అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14




విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



నవ్వుల్ నవ్వుల్

వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!!



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ▸ ....
2. లఆస్యం ▸ ....
3. మాదంప్ర ▸ ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000



జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

పదాలు కనుక్కోండి


M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

రంగులు వేయండి



బొమ్మ గీయండి



బ్రహ్మసమేధ్యంలో ఫిషరీస్ ఓపెన్ యూనివర్సిటీ

ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏర్పాటు

(ఆంధ్రజ్యోతి-అమలాపురం)

దేశంలోనే ఆక్వా ఉత్పత్తుల్లో అగ్రగామిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్యసంపద ఉత్పత్తులను మరింత వృద్ధి చేసే లక్ష్యంతో సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం కలిగిన నిపుణులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రైవేట్ భాగస్వామ్యంతో ఆక్వా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దేశంలోనే ఆక్వా ఉత్పత్తుల్లో రాష్ట్రం అగ్రగామిగా ఉంటే రాష్ట్రంలో గోదావరి జిల్లాలు కీలకస్థానంలో ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని సుమారు రూ.300 కోట్ల అంచనావ్యయంతో గోదావరి జిల్లాల్లో ఏపీ ఫిషరీస్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనుంది. ప్రైవేట్ భాగస్వామ్యానికే అగ్రతాంబూలం కల్పించి ఈ విశ్వవిద్యాలయం ప్రారంభించేందుకు ఇప్పటికే ప్రభుత్వంతో కీలక ఒప్పందాలు జరిగాయి. దేశంలో మత్స్య సంపద ఉత్పత్తి ద్వారా డాలర్ల పంట పండుతోంది. రాష్ట్రవిభజన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వ ఆక్వారంగ అభివృద్ధికి ఎన్నో వరాలను ప్రకటించి రైతులను ప్రోత్సహించింది. దీనిలో భాగంగా రొయ్యలు, చేపలు, పీతలతోసహా ఇతర మత్స్యసంపద ఉత్పత్తికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, సలహాలు, నైపుణ్యం కలిగిన నిపుణులను ముఖ్యంగా మత్స్యశాఖ కోర్సుల్లో విద్యార్థులకు ప్రావీణ్యత కల్పించేందుకు రాష్ట్రంలో రెండు ఓపెన్ యూనివర్సిటీలను ఏర్పాటుచేసే ప్రతిపాదనలకు గురువారం జరిగే రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో చర్చకు వచ్చే అవకాశముంది. కోనసీమలోని తీరప్రాంతమైన కాట్రేనికోన మండలం బ్రహ్మసమేధ్యం సమీపంలో 125 ఎకరాల సువిశాలమైన స్థలంలో ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏపీ ఫిషరీస్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఆక్వా పరిశ్రమల్లో కీలకస్థానంలో ఉన్న ఆనంద్ గ్రూపు 51 శాతం వాటాతో ప్రభుత్వం 49 శాతం వాటాతో యూనివర్సిటీని ప్రారంభించనున్నారు. ఒకటి కోనసీమలో అయితే, మరొకటి పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి సమీపంలో 25 ఎకరాల స్థలంలో యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదనలు పూర్తి చేసుకున్నాయి. బ్రహ్మసమేధ్యంలో ఇప్పటికే స్థల ఎంపికతో పాటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆనంద్ గ్రూపు ఏర్పాటుచేసుకుంటోంది. మత్స్యసంపద ఉత్పత్తిలో ప్రపంచంలోనే కీలకంగా ఉన్న కొన్ని దేశాలతో ఈ సంస్థలు ఒప్పందం చేసుకుని అక్కడి సాంకేతిక పరిజ్ఞానం నిపుణుల ద్వారా ఇక్కడ యూనివర్సిటీల్లో నైపుణ్య కోర్సులను అభివృద్ధి చేయనున్నారు. మత్స్యసంపదకు సంబంధించి మెరైన్ స్కూల్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, పోర్ట్ హార్బర్, మెరైన్ ఇంజనీరింగ్‌తో సహా 16 రకాల కోర్సుల్లో బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్ డిగ్రీ, పీహెచ్‌డీ కోర్సుల వరకు ఉంటాయి. ఇక్కడ కొంతకాలం విద్యాబోధన అయిన తర్వాత రెండేళ్లపాటు ఒప్పందం కుదుర్చుకున్న వివిధ దేశాల్లో మిగిలిన కోర్సులను విద్యార్థులు పూర్తిచేసేవిధంగా ఏర్పాట్లు సిద్ధమవుతున్నాయి.

అయితే ఫిషరీస్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటులో మెజార్టీ వాటా ప్రైవేట్ భాగస్వామ్య సంస్థ అయిన ఆనంద్ గ్రూపునకు అప్పగించడంతోపాటు ఆ సంస్థ ద్వారానే యూనివర్సిటీల నిర్వహణ జరిగే పరిస్థితులపై కొన్ని సందేహాలు తలెత్తుతున్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే వివిధ స్థాయిల్లో ఒప్పందాలు పూర్తిచేసుకుంది. గురువారం జరిగే మంత్రిమండలి సమావేశంలో ఆమోదం పూర్తయితే అతి త్వరలోనే తాత్కాలిక భవన వసతులు ఏర్పాటుచేసి కోర్సులు ప్రారంభించేందుకు అవకాశముందని ప్రైవేట్ భాగస్వామ్య సంస్థకు చెందిన ప్రతినిధులు చెబుతున్నారు. బంగాళాఖాతం సముద్ర తీరాన ఆహ్లాదకరమైన వాతావరణంలో సువిశాలమైన ప్రాంతంలో యూనివర్సిటీ ఏర్పాటుకావడం పట్ల కోనసీమ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

ఏ డివిజన్‌కు.. ఏ రిజర్వేషన్ ...

(ఒకటవ పేజీ తరువాయి)

బీసీ మహిళకు 10,12,25,21,37,42,27,33 డివిజన్లు కేటాయించారు. జనరల్ మహిళకు 11,39,34,44,45,23,28,38, 5,36,47,41,4,8,40 డివిజన్లు, జనరల్‌కు 35,29,43,48,17,50,1,9,3, 2,30,46,49 డివిజన్లు కేటాయించారు. మొత్తం 50 డివిజన్‌లలో ఎస్టీ జనరల్‌కు 1 డివిజన్, ఎస్‌సీలకు కేటాయించిన 4 డివిజన్‌లలో జనరల్ 2, మహిళకు 2, బీసీలకు కేటాయించిన 17 డివిజన్‌లలో జనరల్ 9, మహిళకు 8 డివిజన్లు కేటాయించారు. అలాగే మహిళా జనరల్ 15 డివిజన్లు, జనరల్ 13 డివిజన్లు ఇచ్చారు. మొత్తం 50 డివిజన్లకుగాను మహిళలకు 25 డివిజన్లు, జనరల్‌కు 25 డివిజన్లు కేటాయించారు. దీంతో ఇక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం ఒకటే మిగిలింది.

ఘాటెక్కుతున్న ఉల్లి

(ఒకటవ పేజీ తరువాయి)

సన్నగిల్లాయి. వాస్తవంగా ఆ రాష్ట్రంలో ఉల్లి ఉత్పత్తులు కేరళ, తెలంగాణ, గుజరాత్ , ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఎగుమతి అవుతాయి. సరుకు మొత్తం వ్యాపారుల చేతుల్లోకి వెళ్లిపోవడంతో ఎగుమతులు దారితప్పాయి. ఇది ధరల పెరుగుదలకు ఒక కారణమని చెబుతున్నారు. అలాగే ఒక మోస్తరు ఉత్పత్తి జరిగే గుజరాత్ , రాజస్థాన్‌లలో వరదలు రావడంతో అక్కడ నుంచి ఉల్లి దిగుమతి లేనట్టేనని భావిస్తున్నారు. మన రాష్ట్రంలో ఉల్లి విరివిగా పండించే కర్నూలు జిల్లాలో రైతులు గత సంవత్సరం నష్టాల ఊబిలో చిక్కుకోవడంతో ఈ ఏడాది సాగుకు విముఖత చూపారు. దీంతో సాగు సగానికి సగం తగ్గిపోయింది. దీనివల్ల మన రాష్ట్రం నుంచి కూడా ఉల్లి సరఫరా జరిగే అవకాశాలు పెద్దగా లేవు. ఈ కారణాల నేపథ్యంలో ఉల్లి ధర మరింత ఘాటెక్కించే అవకాశం ఉంది. కొత్త ఉల్లి అందుబాటులోకి రాగానే అంటే మరో 70 రోజులు ఆగితేగానీ ధరలు తగ్గే అవకాశం ఉండకపోవచ్చు. మొన్నటిదాకా 10 కిలోల ఉల్లిపాయలు రిటైల్ మార్కెట్టులో గత వారం రూ.80కే అమ్మకాలు జరగగా, ఒక్కొక్క రోజు ఒక్కొక్క ధర ఉంటూ మంగళవారం నాటికి అమాంతంగా పెరిగింది. గత బుధవారం కిలో రూ.14, శుక్రవారం రూ.20 ఆదివారం మరో 4లు వెరసి రూ.24కి చేరింది. బుధవారం నాటికి ఈ ధర రూ.25కి పెరిగింది. హోల్‌సేల్ మార్కెట్‌లోనే 10 కిలోల ఉల్లిపాయల బస్తా రూ.190 నుంచి రూ.210కి పెరగడం వలనే రిటైల్ మార్కెట్‌లో కిలో రూ.25కు చేరింది. రైతు బజార్‌లలో కూడా రూ.18 నుంచి 20 మధ్య అమ్మకాలు సాగున్నాయి.

సాగుకు రెడీ!

(ఒకటవ పేజీ తరువాయి)

ఉన్నారు. ఆగస్టు మూడవ వారం నుంచి వనామీ సాగు కోసం చెరువులను సన్నద్ధం చేసుకుంటున్నారు. జూన్, జూలై నెలల్లో రొయ్యలకు వైరస్ సోకడం అనేది చాలాకాలంగా వస్తూనే ఉంది. అయితే ఈ సమయంలో కూడా నాణ్యమైన సీడ్ వేయడం, సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం వంటివి చేసే రైతాంగానికి పెద్దగా నష్టం ఉండడంలేదు. అత్యాశకుపోయి కొంతమంది రైతులు, ఇతర రంగాలకు చెందిన వ్యాపారులు, బినామీ పేర్లతో ప్రభుత్వ అధికారులు రొయ్యల సాగులో పెట్టుబడులు పెడుతున్నారు. ఆయాచితంగా వచ్చిన సొమ్ముతో పెట్టుబడులు పెట్టేవారు సీరియస్‌గా దృష్టిసారించకపోవడం కూడా రొయ్య సాగులో సంక్షోభానికి ఓ కారణమవుతోంది. జిల్లాలో 40 వేల ఎకరాలలో వనామి రొయ్యల సాగు జరుగుతోంది. ఇందులో 70 శాతం కోనసీమలోనే ఉంది. మిగిలినది తొండంగి, కొత్తపల్లి, తాళ్లరేవు, కాజులూరు, కరప, పెదపూడి మండలాల పరిధిలో ఉంది. వనామీ రొయ్యలకు అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉండడం.. థాయ్‌లాండ్ వంటి దేశాలలో వైరస్‌తో రొయ్యల సాగుకు గండం ఏర్పడడంతో మన ప్రాంతంలో రొయ్యలకు మంచి డిమాండ్ ఏర్పడుతోంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంత రైతాంగం రొయ్యల సాగుపై ఆసక్తి చూపుతున్నారు.

అత్యాశతోనే అనర్థం

రొయ్యల సాగులో శాస్త్రీయ విధానాలను పక్కనపెడుతుండడంతోనే ఎక్కువగా నష్టాలు వస్తున్నాయని మత్స్యశాఖ అధికారులు, సైంటిస్టులు చెబుతున్నారు. ఎకరా చెరువులో లక్ష సీడ్ వేయాల్సి ఉండగా రెండు లక్షల నుంచి మూడు లక్షల వరకు వేస్తున్నారు. అలాగే పంట పంటకు మధ్య గ్యాప్ ఉండాలి. 90 రోజుల నుంచి 120 రోజులపాటు రొయ్యలను పెంచిన చెరువులలో నీటిని సమూలంగా మార్చాలి. తర్వాత చెరువును క్లోరినేషన్ చేయాలి. ఫంగస్, వైరస్ కారకాలులేకుండా శుభ్రం చేసుకోవాలి. చాలా మంది ఈ జాగ్రత్తలు పాటించడం లేదు. దీనివల్లే వైరస్ ఎటాక్ చేస్తోంది.

నాణ్యమైన సీడ్.. సరైన యాజమాన్య పద్ధతులు

డాక్టర్ విజయభారతి, ఎస్ఐఎఫ్‌టీ శాస్త్రవేత్త

తక్కువ ఖరీదుకు దొరుకుతోందని అనాథరైజ్డు హేచరీల నుంచి కొనుగోలు చేసిన సీడ్ వేయడంతోనే రొయ్యల సాగులో ఇబ్బందులు మొదలవుతున్నాయి. పక్క రైతులు కూడా సరైన యాజమాన్య పద్ధతులు పాటించేలా ఉండాలి. లేకపోతే శాస్త్రీయంగా సాగుచేసే రైతాంగానికి కూడా పక్కవాళ్ల వల్ల వైరస్ బెడద ఏర్పడి నష్టం కలుగుతుంది. మన ప్రాంతంలో జూన్, జూలై నెలల్లో ఎక్కువగా విబ్రియో వైరస్ సోకింది. అలాగే రెడ్‌గిల్ వంటివీ వచ్చాయి. ఎక్కువ దిగుబడి వస్తుందన్న ఆశతో సీడ్ ఎక్కువగా వేయడం వల్ల సరిపడినంత ఆక్సిజన్ లభించక రొయ్య ఎదుగుదల లోపిస్తుంది. ఒక్కోసారి రొయ్యలు చనిపోతాయి. సరైన యాజమాన్య పద్ధతులు పాటించేవారికి సాధారణంగా నష్టాలు వచ్చే పరిస్థితి ఉండదు.

పాదయాత్రకు సిద్ధమైన ముద్రగడ

మరలా మొదలైన ఉత్కంఠ

జగ్గంపేట/కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తలపెట్టిన ఛలో అమరావతి నిరవధిక పాదయాత్రకు సిద్ధమయ్యారు. గత వారం రోజుల నుంచి స్వీయ గృహనిర్బంధంలో ఉన్న ముద్రగడ ఇంటి వద్దే ఉండి గరిటెతో కంచంపై కొట్టే నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వచ్చారు. ఆయన పిలుపుమేరకు జిల్లాలో కోనసీమతోపాటు పలుచోట్ల ఈ తరహా నిరసనలు కాపులు వ్యక్తంచేశారు. వాస్తవానికి గత నెల 26న ముద్రగడ పాదయాత్రను ప్రారంభించాల్సి ఉంది. అయితే అనుమతి లేనిదే పాదయాత్ర చేయకూడదని పోలీసులు అడ్డుకున్నారు. కలెక్టర్ ఆగస్టు 2వ తేదీ వరకు నిషేధ ఉత్తర్వులు అమలులో ఉంటాయనే నోటీసును ముద్రగడకు పంపించారు. దీంతో ఆగస్టు 3న తన పాదయాత్రను తిరిగి ప్రారంభిస్తానని ముద్రగడ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే గురువారం మళ్లీ పాదయాత్ర చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు సమాచారం. అయితే పోలీసులు మళ్లీ అప్రమత్తమయ్యారు. అనుమతి లేకుండా యాత్ర జరగనివ్వమని చెబుతున్నారు. నాలుగు రోజుల కిందటే వివిధ జిల్లాల పోలీసులు తమ స్థానాలకు తరలిపోయినా మళ్లీ బుధవారం సాయంత్రం నాటికి కిర్లంపూడికి చేరుకున్నారు. విజయనగరం జిల్లా నుంచి అధిక సంఖ్యలో పోలీసులు బస్సులపై కిర్లంపూడి చేరుకుని గస్తీకి సన్నద్ధమయ్యారు.



కిర్లంపూడిలో పోలీసు పహారా

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6 7, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. పరిచయాలు ఆనందం కలిగిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగావారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జిల్లాలో కాపు నిరసనలు



కిర్లంపూడిలో కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం గృహం వద్ద కంచాలు మోగిస్తున్న నాయకులు



ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లిలో కంచాలు మోగిస్తూ వర్షంలో నిరసన తెలియజేస్తున్న కాపు నాయకులు



అమలాపురంలో కాపు ఉద్యమ నేతలు నల్లా విష్ణుమూర్తి, పవన్‌కుమార్ ఆధ్వర్యంలో కంచాలతో నిరసన తెలియజేస్తున్న దృశ్యం

లక్ష్యం మేర ఖరీఫ్ సాగు

- జిల్లాలో వరినాట్లు ముమ్మరం చేయండి
- రైతు మిత్ర గ్రూపులను ప్రోత్సహించాలి
- వ్యవసాయ శాఖ సమీక్షలో కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కలెక్టరేట్: జిల్లాలోని డెల్టా కాలువలకు సకాలంలో సాగునీటిని విడుదల చేయడం, వర్షపాతం అనుకూలంగా ఉన్నందున, ఖరీఫ్ లక్ష్యం మేర వరి సాగుకు నాట్లు ముమ్మరం చేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో వ్యవసాయశాఖపై జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజనుకు 2.32 లక్షల హెక్టార్లలో వరిసాగు లక్ష్యంగా కాగా ఇప్పటివరకు 1.59 లక్షల హెక్టార్లలో వరిసాగుకు నాట్లు వేయడం జరిగిందని,



వ్యవసాయ శాఖాధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

ఈ వరినాట్లను డెల్టా, మెట్ట ప్రాంతాల్లో చురుగ్గా జరిగేలా రైతులను వ్యవసాయశాఖ ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని కాలువలు ద్వారా సాగు జరిగే ప్రాంతాల్లో కూడా నాట్లలో కొంత జాప్యం జరుగుతుందని, ఈమేరకు జలవనరులశాఖ అధికారులతో సమన్వయంచేసి అన్ని ప్రాంతాలకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నూరు శాతం సబ్సిడీపై రైతులకు పంపిణీ చేసే మైఐ-క్రో న్యూట్రియంట్స్ 1235 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయాలని లక్ష్యం కాగా, ఇప్పటి వరకూ 1185మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో పంట రుణా లు రూ.4250 కోట్లుకాగా, 203152 రైతులకు రూ.3884 కోట్లు రుణ సౌకర్యం కల్పించారన్నారు. సమావేశంలో జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో జరుగుతున్న పనులను కలెక్టర్ సమీక్షించారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారంలో ఒక రోజు కేటాయించండి

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన మీకోసం పోర్టల్‌లో వచ్చిన ప్రజాసమస్యలు పరిష్కారం జరగాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లో మీకోసం ప్రజాసమస్యల పరిష్కారంపై చేపడుతున్న చర్యలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి 1100 సర్వీస్, పరిష్కార వేదిక, ఏపీసీఎం కనెక్ట్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కథనాలు, ప్రతి సోమవారం ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, జన్మభూమి పిటిషన్లపై వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం వారానికోరోజు కేటాయించి, జిల్లా అధికారుల పరిధిలోకి కింది స్థాయి కార్యాలయాలలో ఉన్న పెండింగ్ ఫిర్యాదులనూ పరిష్కరించాలన్నారు.

బెల్ట్‌షాపులు మూసి వేయాలి

జిల్లాలో బెల్ట్‌షాపులపై ప్రజల నుంచి వచ్చిన పిర్యాదులపై ఎక్సైజ్‌శాఖ వెంటనే చర్యలు చేపట్టి బెల్ట్‌షాపులు మూసి వేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు 67 ఫిర్యాదులు అందాయని, ఆయా ప్రాంతాలలో అధికారులను అప్రమత్తం చేసి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ఆనంద్, జేసీ-2 జె.రాధాకృష్ణమూర్తి, డీఆర్‌వో జితేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'ఎన్టీఆర్ ఇళ్లు'కు జాబితా పంపండి

- ప్రతీ వారం హౌసింగ్‌పై సమీక్ష
- సమస్యలు నా దృష్టికి తీసుకురండి
- ఆర్డీవోలతో కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కలెక్టరేట్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ రూరల్, అర్బన్ హౌసింగ్ కార్యక్రమంలో 2017-18గాను దరఖాస్తులు స్వీకరించి అర్హులైన లబ్ధిదారుల జాబితాను పంపాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కోర్టుహాలులో ఎన్టీఆర్ రూరల్, అర్బన్ హౌసింగ్ కార్యక్రమంపై హౌసింగ్ ఇంజనీర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఏపీటిడ్‌కో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ 2016-17లో ఇంత వరకు గ్రౌండ్ చేయగా మిగిలినవి, ఆగస్టు 15నాటికి నూరుశాతం గ్రౌండింగ్‌కు చర్యలు చేపట్టాలన్నారు. 2017-18, 2018-19 పరిపాలనామోదం ఇచ్చిన వాటికి దరఖాస్తులు స్వీకరించి, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ వారం హౌసింగ్‌పై సమీక్షించడం జరుగుతుందని, ఈ వారం మెషీన్‌మోడ్‌లో పనిచేసి, లక్ష్యాల సాధనకు చర్యలు చేపట్టాలని, ఆర్డీవోలను, హౌసింగ్ ఇంజనీర్లను ఆయన ఆదేశించారు. గృహనిర్మాణాలలో ఉపాధి హామీ పథకం ద్వారా మండలానికి ఇద్దరు వర్క్‌ఇన్‌స్పెక్టర్లు పెట్టి కూలీలకు మస్తర్ వేయాలన్నారు. రంపచోడవరం, కాకినాడ, అమలాపురం, రామచంద్రపురం డివిజన్లలో గ్రామ పంచాయతీవారి ఎన్టీఆర్ రూరల్ పెండింగ్ లిస్టు తయారు చేయాలని, సంబంధిత ఆర్డీవోలను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీల్లో ఇళ్ల గ్రౌండింగ్‌కు లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటుచేసి, మండలాల వారీగా ట్యాగ్ చేయాల ని, సమావేశాన్ని వీడియో తీసి ప్రతివారం పంపించాలని ఈఈలకు ఆదేశించారు.

జిల్లాలోని ఎనిమిది ప్రాంతాల్లో లేఅవుట్ భూమి ఇవ్వడం జరిగిందని, ప్రతీ వారం దీనిపై సమీక్ష నిర్వహించాలని, ఏ చిన్న విషయమొచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఆర్డీవోలను ఆదేశించారు. ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ స్కీమ్ కింద లేఅవుట్లలో డ్రైన్లు, రోడ్లు, ఇతర మౌలిక సౌకర్యాలు ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఆనంద్, హౌసింగ్ పీడీ విశ్వేశ్వరప్రసాద్, టిడ్‌కో ఎస్‌ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ అలీంభాషా, ఆర్డీవోలు, హౌసింగ్ డీఈలు, ఈఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్‌సీసీఎల్ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్ఎస్‌ఆర్ఎం నాయుడు పాల్గొనగా, అమలాపురం నుంచి జాయింట్ కలెక్టర్ మల్లికార్జున, రాజమహేంద్రవరం నుంచి ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ విజయ రామరాజు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి నాయకుల హామీ



మత్స్యకారులనుద్దేశించి మట్లాడుతున్న ఎంపీ రవీంద్రబాబు

కె.గంగవరం: మత్స్యకారుల సమస్యలు పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు, పాండిచ్చేరి సీఎం నారాయణస్వామి, ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తదితరులు హామీ ఇచ్చారని మత్స్యకార సంఘ నాయకుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్రి చిట్టిబాబు తెలిపారు. బుధవారం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న మత్స్యకారులను ఉద్దేశించి వారు ప్రసంగించారని చెప్పారు. ఆయన ఢిల్లీ నుంచి స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. 50ఏళ్లు నిండిన మత్స్యకారులకు పింఛను ఇవ్వాలని, మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలనే ప్రధాన డిమాండ్‌లతో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన చెప్పారు.

వెంకన్న ఆలయంలో పవిత్రోత్సవాలు

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతి వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం పవిత్రోత్సవాలు నిర్వహించారు. మూడు రోజులపాటు ఆలయంలో స్వామివారికి పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం వేకువజామునే ప్రత్యేకపూజలు నిర్వహించారు. వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం ఖండవిల్లి రాజరాజేశ్వరరావు ఆధ్వర్యంలో వేదపండితులు పవిత్రోత్సవాలు నిర్వహించారు. నీరాజన మంత్రపుష్పం, పుణ్యాహవచనం, వాస్తు పూజ, హోమం, వాహనాల సంప్రోక్షణ వంటి పూజా కార్యక్రమాలు వేద మంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు. శాంతిహోమం, శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయచైర్మన్ కరుటూరి నరసింహారావు, శ్రీమతి విశ్వేశ్వరి దంపతులు హోమంవద్ద పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల నడుమ గోవిందనామస్మరణతో పవిత్రోత్సవాలు రమణీయంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాలనుంచి అధికసంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.



వాడపల్లి వెంకన్న ఆలయంలో స్వామివారి పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యాలు

5న శని త్రయోదశి పూజలు

అమలాపురంరూరల్: బండారులంక బిళ్లవారివీధిలో పద్మావతి అలివేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనిత్రయోదశిని పురస్కరించుకుని ఈనెల 5వ తేదీన విశేష పూజాభిషేకాలు నిర్వహిస్తున్నట్టు శ్రీ శ్రీనివాసా బాలమిత్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చింత పట్ల బాబు, లక్ష్మిశెట్టి ఫణిరాజు తెలిపారు. పూజలు అనంతరం భక్తులకు పులమొక్క, రావితో పాటు వెంకటే శ్వరస్వామి ఫొటోను అందిస్తామని చెప్పారు.

● మినీ ఇంటర్వ్యూ



కొనసాగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు

కె.కిరణ్‌బాబు,
మండల విద్యాశాఖాధికారి

● **ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియ కొనసాగుతోందా?**

ఉపాధ్యాయుల బదిలీల పర్వం కొనసా గుతోంది. కొమరగిరిపట్నం, దేవగుప్తం హైస్కూళ్లలో హెచ్‌ఎం పోస్టులు ఖాళీ అ య్యాయి. మండలంలో 63 ప్రాథమిక, ఏడు యూపీ, 9 హైస్కూళ్లు, రెండు గురుకుల పాఠశాలలున్నాయి.

● **ఏకోపాధ్యాయ పాఠశాలల పరిస్థితి ఏంటి?**

ప్రస్తుతం 14 ఏకోపాధ్యాయ పాఠశాల లున్నాయి. గతంలో 11 ఉండేవి. మామిడి తోట, బోడసకుర్రు, హనుమాన్‌కాలనీ, మొగల్లమూరి పాఠశాలల్లో మూడు ఏకోపా ధ్యాయ పాఠశాలలు కొత్తగా చేరాయి.

● **బడికొస్తా సైకిళ్లు పంపిణీ చేశారా?**

ప్రస్తుతం పదో తరగతి చదివే 281 మంది బాలికలకు బడికొస్తా సైకిళ్లు పంపి ణీచేశాం. 1నుంచి 8వ తరగతి వరకు చదివే బాలబాలికలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశాం. మండలంలో 39 వంట షెడ్లు నిర్మించాల్సి ఉంది.

● అల్లవరం

దుప్పట్లు పంపిణీ

అమలాపురంటౌన్: అమలాపురం లయ న్స్‌క్లబ్ సీనియర్ సభ్యుడు బెహరా వీరహను మంతరావు పుట్టినరోజును పురస్కరించుకుని నేదునూరి పెదపాలెంలో వృద్ధులకు బుధ వారం దుప్పట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ వాసంశెట్టి వీరవెంకటతాతారావు(తాతాజీ) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జోన్ ఛైర్మన్ హనుమంతరావు జన్మదిన వేడుకల కేక్‌ను కట్‌చేశారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు పప్పు సత్యనారాయణమూర్తి, జేఈ డీవీ రామారావు, సాపే బాలరవి, కూచిమంచి రాంబాబు, రీజనల్ కార్యదర్శి డా క్టర్ యర్రా నాగబాబు, పేరి లక్ష్మీనరసింహం నంబూరి శ్రీనివాస్, కాళ్లకూరి సత్యనారాయ ణమూర్తి, యర్రమిల్లి విశ్వేశ్వరరావు పాల్గొ న్నారు.

కంచాలపై గరిటెలు మోగిస్తూ నిరసన

అమలాపురంలో కొనసాగుతున్న కాపుల ఆందోళనలు

అమలాపురంటౌన్: కాపు అనుబంధ కులాలకు బీసీ రిజర్వేషన్లు తక్షణం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్ర గురువారం ఉదయం 9 గంటలకు కిర్లంపూడి నుంచి ప్రారంభమవుతుందని కాపు రిజర్వేషన్ పోరాటసమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి తెలిపా రు. చలో అమరావతి పేరిట చేపట్టిన శాంతియుత పాద యాత్రను గత 8 రోజులుగా ప్రభుత్వం పోలీసుల నిర్బంధాల మధ్య అడ్డుకుందని ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆరోపించారు. ముద్రగడ గృహనిర్బంధం బుధ వారంతో ముగియడంతో గురువారం నుంచి జరగనున్న పాదయాత్రలో కాపు అనుబంధ కులాల ప్రతినిధులంతా పాల్గొ ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



కంచం, గరిటెలతో నిరసన

కాపుల ఆకలి కేకలు

బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కాపుల ఆకలికేకలు వినిపించేలా కాపు ఉద్యమనాయకులు నల్లా విష్ణుమూర్తి, నల్లా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో కంచాలు, గరిటె లతో నిరసన ప్రదర్శన జరిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినా దాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు సలాది నాగేశ్వరరావు, గండు రాజా, అయ్యల బాషా, అరిగెల నాని, వాండ్రపు లక్ష్మణ రావు, మామిళ్లపల్లి రాము, ఏఎస్ గోపాల్ పాల్గొన్నారు.

కంచాలు, గరిటెలతో నిరసన

కాపులకు ఇచ్చిన హామీలను తక్షణం అమలుచేయాలని డి మాండ్ చేస్తూ ముద్రగడకు సంఘీభావంగా కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో బుధవారం అమలాపురం మో బర్లీపేటలో నల్ల దుస్తులు ధరించి కంచాలు, గరిటెలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. గతంలో ఉన్న రిజర్వేషన్లను తిరిగి పున రుద్ధరించాలని మహిళలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు అడపా సూరిబాబు, వి.రామకృష్ణ, పినిశెట్టి భాను, యేడిద శ్రీను, కల్వకొలను బాబి, మెండా రవి, చిక్కం కిట్టు, సాధనాల మురళి, పి.బాబు, నల్లా శ్రీను, బి.దొరబాబు, అరళ్లపల్లి అయ్యప్ప, పసుపులేటి రంగా, అడపా శ్రీనివాస్, కర్రి లక్ష్మణ్, క ల్వకొలను ఉమ, అడపా అబ్బు, నల్లా ప్రవీణ్, వర్రే శేషు పాల్గొ న్నారు.

వెండి మకర తోరణం బహూకరణ



మకర తోరణం అందిస్తున్న దృశ్యం

అమలాపురంటౌన్: శ్రీ కోనసీమ మహాశాస్తా అయ్యప్ప స్వామి ఆలయానికి మహిపాలవీధికి చెందిన కౌన్సిలర్ జంగా అబ్బాయివెంకన్న, స్వర్ణకనకదుర్గ దంపతులు వెండి మకరతోర ణాన్ని బహూకరించారు. తొలుత అయ్యప్పస్వామి ఆలయంలో అబ్బాయివెంకన్న దంపతులు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం రెండు కేజీల వెండి మకరతోరణాన్ని మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, రాష్ట్ర వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మెట్ల రమణబాబు స్వామివారికి బహూకరించారు. కార్యక్ర మంలో అల్లాడి స్వామినాయుడు, నల్లా స్వామి, ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగినీడి గణేశ్వరరావు, కోశాధికారి నల్లా చిట్టిబాబు, వాసన పుల్లయ్యనాయుడు, రామాయణం వెంకటేశ్వరరావు, మోరం దొరబాబు, తూము నాయుడు, దొమ్మేటి సాయి, బండా రు గంగాధరం, నడింపల్లి సత్యనారాయణరాజు, కడలి సత్యనా రాయణ, చాగంటి ప్రసాద్ పాల్గొన్నారు.

'తప్పుగా రుణం పొందలేదు'

అల్లవరం: "2004 ఎన్నికల్లో ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వగలిగితే ఎమ్మెల్యేగా పోటీ చేసేదానినని, ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వనందునే ఎమ్మెల్యే టిక్కెట్ వేరొకరికి వచ్చింది" అని జిల్లా తెలుగుమహిళ ఉపాధ్యక్షురాలు, అల్లవరం మండల పరిషత్ కోఆప్షన్ సభ్యు రాలు వడ్డి సుభాషిణి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తనకు దళిత క్రిస్టియన్‌గా రుణం పొందే అర్హత ఉందని, 1997నుంచి ఎస్సీ సర్టిఫికెట్ అడ్డుపెట్టుకుని లబ్ధి పొందలేద న్నారు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.50వేలు సబ్సిడీ లేని వడ్డీపై చెల్లించే రుణం పొందానన్నారు. రుణం మంజూరు చేసే సమయంలో అధికారులు కానీ బ్యాంకు అధికారులు కానీ కుల ధ్రువీకరణ పత్రాలు అడగలేదని, అడిగితే బీసీ సర్టిఫికెట్ ఇచ్చేదానినని వివరించారు. తనపై కక్షతో ఆరోపణలు చేయడం తగదన్నారు. వడ్డి సుభాషిణి బీసీ సర్టిఫికెట్‌తో సబ్‌ప్లాన్ నుంచి అక్రమంగా రుణాలు పొందారని పత్రికల్లో వచ్చిన కథనాలను మండల ఎంపీటీసీ సమాఖ్య సమావేశం ఖండించి ది.ఎంపీపీ చింతా యూన్సీలక్ష్మీగౌరి, సమాఖ్య అధ్యక్షుడు నల్లా నాగరాజు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తా:

సబ్‌ప్లాన్ నిధుల్లో జరిగిన అవకతవకలపై పలు పత్రికల్లో వచ్చిన కథనాలపై విచారణ జరిపి డీఆర్‌డీఏ ఉన్నతాధికారు లకు నివేదిస్తామని ఏరియా కోఆర్డినేటర్ రాయ్ పేర్కొన్నారు. 2016-17 సంవత్సరానికి రూ.83 లక్షల విలువైన 166 యూనిట్లు అందజేశామన్నారు. ఏపీఎంగా ఎం.వెంకటేశ్వరరావు పనిచేసి నప్పుడే అవకతవకలు జరిగి ఉండవచ్చునని, తనకు సంబంధం లేదని ఏపీఎం వెంకటరమణ విలేకరులకు వివరణ ఇచ్చారు.

సాంకేతిక లోపాలతో రేషన్ పంపిణీలో అవరోధాలు

ఉప్పలగుప్తం: రేషన్ బియ్యం పంపిణీలో అవాంతరాలు ఏర్పడుతున్నాయి.. యంత్రాల్లో వెర్షన్ మార్పు కారణంగా సమయం వృధా అయితే మరోవక్క ఈ-పోస్ యంత్రాలు మొరాయించడంతో డీలర్లు చేతులెత్తేశారు. ఇక 2వ తేదీ బుధ వారం అదే పరిస్థితి పునరావృత్తమైంది. ఒక్కొక్క షాపులోను కనీసం నలుగురు లేదా అయిదుగురికి కూడా బియ్యం ఇవ్వలే కపోయారు. జిల్లా కేంద్రానికి ఫోన్ చేస్తే అక్కడనుంచి సమా ధానం లేదని డీలర్లు వాపోతున్నారు. రాష్ట్రస్థాయిలో కాల్‌సెంట ర్‌కు ఫోన్‌చేస్తే ఒక గంట వ్యవధిలో సమస్య పరిష్కారమవు తుందన్న సమాధానం వస్తుంది. అయితే ఎప్పుడు ఫోన్ చే సినా ఇదే సమాధానం రావడంతో డీలర్లు గందరగోళంలో ప డుతున్నారు. ఇక పౌరసరఫరాల శాఖ అధికారులు సైతం డీల ర్లకు సమాధానం చెప్పలేక ఇబ్బందిపడుతున్నారు. సాంకేతిక విభాగంలో ఉత్పన్నమైన సమస్య కావడంతో అధికారులు సమాధానం చెప్పలేని స్థితిలో పడ్డారు. జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. అప్పుడప్పుడూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో పరి ష్కారానికి ఉన్నతస్థాయిలో ప్రయత్నాలు జరగడం లేదన్నది లబ్ధిదారుల భావన. ఎప్పుడైనా మిషన్లు పనిచేయనప్పుడు ఆ సమస్య అన్నిచోట్లా ఉందా లేదా, కొన్ని మండలాలకే పరిమిత మైందా అన్నది నిశితంగా పరిశీలన జరగడంలేదు. అయితే కార్డుదారులకు సమాధానం చెప్పలేక డీలర్లు యాతన పడు తున్నారు. ఇత ర మండలాలకు ఫోన్ చేసి అక్కడ పరిస్థితి ఏమిటని ఆరాతీస్తున్నారు. ఈ రెండురోజుల్లోను డీలర్లు వివిధ మండలాల్లో రేషన్‌షాపులకు ఫోన్‌చేసి సమస్యపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎవరికివారే ఇదే సమస్యను ప్రస్తా వించడంతో సమస్యను ఎవరు పరిష్కరిస్తారనేది ప్రశ్నగా మిగి లింది. ఇప్పటికైనా జిల్లా, రాష్ట్రస్థాయిలో అధికారులు సాంకేతిక లోపాలను సవరించడం ద్వారా సమస్యలు పునరావృత్తం కా కుండా చూడాలన్నది లబ్ధిదారుల కోరిక.

పొలాలకు రక్షణ కల్పించండి

తహసీల్దార్‌ను కోరిన రైతులు



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఉప్పలగుప్తం: తమ పొలాల నుంచి ముంపు నీరు దిగేలా తక్షణ చర్యలు తీసుకుని సార్వాసా గుకు మార్గం కల్పించాలని ఎంపీటీసీ సభ్యుడు పోలిశెట్టి భాస్కరరావు, మాజీ ఎంపీపీ పెయ్యల విష్ణుమూర్తితో సహా పలువురు రైతులు బుధ వారం తహసీల్దార్ సలాది సుబ్బారావుకు వినతి పత్రం సమర్పించారు. ఉప్పలగుప్తం పంచాయతీ ఏటిమెరకలో సర్వే నెంబర్లు 531/1బి, 854/3, 855/2, 853/5, 853/4లలో 20 ఎకరాల ఆయక ట్టుకు ముంపునీరు దిగే అవకాశం లేకుండా పో యిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆక్వాచెరు వుల కారణంగా దిగుడుబోదెలను పూర్తిగా మూసివేశారన్నారు. మరో పక్క ఓఎన్జీసీ భారీవాహనాల రాకపోకల వల్ల రోడ్డు దిగ బడి తూరలు మూసుకుపోవడంతో పంటపొలాల్లోని నీరు బయటకుపోయే మార్గం లేకుండా పోయిందన్నారు. తక్షణమే నీరు దిగేందుకు బోదెలు ఏర్పాటు చేయాలని, లేకుంటే సార్వా సాగును వదులుకోవల్సి వస్తుందని తహసీల్దార్‌కు వివరించా రు. సమస్యను తక్షణం పరిష్కరిస్తామని తహసీల్దార్ రై తులకు హామీనిచ్చారు. పెయ్యల దుర్గారావు, పోలిశెట్టి శాంత మ్మతోపాటు పలువురు రైతులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

తెలుగు దేశభక్తి గేయాల పోటీలు

అమలాపురంటౌన్: శిరా వేదిక సాహితీ సాంస్కృతిక సంస్థ, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 6వ తేదీన విద్యార్థులకు తెలుగు దేశభక్తి గేయాల పోటీలు నిర్వహిస్తున్నట్టు వ్యవస్థాపక అధ్యక్షుడు శిరా రావు తెలిపారు. అమలాపురం ఎస్‌కేబీఆర్ మహిళా కళాశాల ప్రాంగ ణంలో 6వ తేదీ ఉదయం 10 గంటల నుంచి పోటీలు ప్రారం భమవుతాయని చెప్పారు. అయినవిల్లి మండలం నేదునూరు గ్రామానికి చెందిన గొర్తి కామేశ్వరి హనుమాయమ్మ, గొర్తి వెంకటసూర్య సత్యనారాయణమూర్తి స్మారకార్థం ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఒక్కో పాఠశాల నుంచి అయిదుగురు విద్యా ర్థులు పాల్గొనవచ్చు. 5నుంచి 8 సంవత్సరాల వరకు మొదటి శ్రేణిగాను, 9నుంచి 12 సంవత్సరాల వరకు ద్వితీయ శ్రేణి, 13నుంచి 16 వరకు తృతీయశ్రేణిగా పరిగణించి పోటీలు నిర్వహిస్తారు. ఒక్కొక్క శ్రేణికి విడివిడిగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు. బహుమతులు అందుకున్న గేయాలతో పాటు విజేతల వివరాలను శిరా కదంబం అంతర్జాల పత్రికలో ప్రచురించనున్నట్టు నిర్వాహకులు చెప్పారు.

తెలుగులో దేశభక్తి గేయాలను మాత్రమే పాడాల్సి ఉంటుందని సినిమా పాటలు, జాతీయగీతాలు ఆలపించ రాదని చెప్పారు.

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి	
స్క్రీన్-1	వైశాఖం
స్క్రీన్-2	బాహుబలి
గణపతి	నిన్నుకోరి
రమా	శమంతకమణి
శేఖర్ స్క్రీన్-1	శమంతకమణి
స్క్రీన్-2	మాయామాల్
శ్రీలలిత	దువ్వాడ జగన్నాథం
వెంకటరామ	దండుపాళ్యం-2
వెంకటరమణ	ఫిదా

వడ్డిగూడెం హాస్టల్‌కు విద్యార్థులను తరలించాల్సిందే

అమలాపురంలో ప్రైవేటు హాస్టల్స్‌ను తనిఖీ చేసిన జేసీ మల్లికార్జున



విద్యార్థులతో మాట్లాడుతున్న జేసీ మల్లికార్జున

అమలాపురం(ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అమలాపురంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఆధీనంలో నడుస్తున్న హాస్టల్స్‌లోని బాలికలను ప్రభుత్వ హాస్టల్ భవనంలోకి మార్చాల్సిందేనని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున స్పష్టం చేశారు. వడ్డిగూడెంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ హాస్టల్ భవనంలోకి పట్టణంలోని రెండు విద్యాసంస్థల ఆధీనంలో నడిచే హాస్టల్స్‌లోని ప్రథమ సంవత్సరం జాయిన్ అయిన విద్యార్థినులను తరలించాల్సిందేనని అధికారులను ఆదేశించారు. హాస్టల్ సమస్యలపై కలెక్టర్‌కు అందిన ఫిర్యాదుల మేరకు బుధవారం ఆయన అమలాపురంలోని మదర్‌థెరెసా శాంతి ఒకేషనల్ కాలేజీలో నడిచే హాస్టల్స్‌తో పాటు మరో ప్రైవేట్ బాలుర హాస్టల్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆర్డీవో జి.గణేష్‌కుమార్, తహసీల్దార్ బి.బేబీజ్ఞానాంబ, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎంఎస్ శోభారాణి, ఏఎస్‌డబ్ల్యూవో కుసుమ విజయబాబు తదితరులు జేసీ వెంట ఉన్నారు. శాంతి ఒకేషనల్ కాలేజీకి చెందిన విద్యార్థినులు, మదర్‌థెరెసా కాలేజీకి చెందిన విద్యార్థినులు సుమారు 180 మందిని తక్షణమే తరలించాలని జేసీ మల్లికార్జున సూచించారు. ఆయా హాస్టల్స్‌లోని విద్యార్థినులతో జేసీ నేరుగా మాట్లాడారు. విద్యాసంస్థలకు చెందిన కొందరు ప్రతినిధులు విద్యార్థినులను ప్రలోభపెట్టే చర్యలను గ్రహించిన జేసీ వారిని దూరంగా ఉంచి విద్యార్థినులతో వాస్తవాలపై ముఖాముఖీ చర్చించారు. ప్రభుత్వం కోట్ల రూపాయల ఖర్చుతో ఏర్పాటుచేసిన హాస్టల్ భవనంలోకి వెళితే మరిన్ని సౌకర్యాలు పొందవచ్చునని అధికారులు విద్యార్థినులకు సూచించారు. సాధ్యమైనంత తొందరలో ఆయా హాస్టల్స్‌లో విద్యార్థినులను వడ్డిగూడెంలోకి హాస్టల్‌కు తరలించాలని జేసీ మల్లికార్జున ఆదేశించారు. 216ను ఆనుకుని ఎర్రవంతెన వద్ద సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న బాలుర వసతిగృహాన్ని జేసీ ఆకస్మికంగా పరిశీలించి అక్కడ ఏర్పాట్లపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థులను మరో హాస్టల్‌కు తరలించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం. అధికార పక్షానికి చెందిన కొందరు ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రైవేట్ హాస్టల్‌లో విద్యార్థులను కొనసాగించడంపై ఇప్పటికే అనేకమంది అటు ప్రభుత్వానికి, ఇటు జిల్లా అధికారులకు ఫిర్యాదుల పరంపరను కొనసాగిస్తున్నారు. ఈనేపథ్యంలో జాయింట్‌కలెక్టర్ ఆకస్మికంగా ప్రైవేట్ హాస్టల్‌లోని వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా అధ్యయనం చేసి తగు సూచనలు చేశారు.

ప్రైవేటు విద్యా సంస్థలకు కొమ్ము కాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

అమలాపురం టౌన్: స్థానిక వడ్డిగూడెంలో సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతిగృహ నిర్మాణం పూర్తయినా కొందరు ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు వసతిగృహాలను తమ ఆధీనంలోనే ఉంచుకుని ప్రభుత్వ సొమ్ములను దోచుకుంటున్నారని మాలమహానాడు జిల్లా కన్వీనర్ చీకురుమిల్లి కిరణ్ కుమార్ ఆరోపించారు. జూన్ 29న జాయింట్ కలెక్టర్ మల్లికార్జున అమలాపురంలోని బాలికల వసతిగృహాన్ని సందర్శించి తక్షణం ప్రైవేట్ వసతిగృహాల్లో ఉన్న విద్యార్థినులను తరలించాలని సాంఘికసంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణిని ఆదేశించినప్పటికీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. వసతిగృహానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించినప్పటికీ లాభాపేక్షతో కొందరు వ్యక్తులు ప్రైవేట్ వసతిగృహాలనుంచి విద్యార్థినులను పంపించడం లేదని విమర్శించారు. దీనిపై తక్షణం విచారణ నిర్వహించి సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే హైకోర్టులో కేసు దాఖలు చేస్తామని కిరణ్‌కుమార్ హెచ్చరించారు.

సబ్‌ప్లాన్ రుణాల్లో అవకతవకలపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

అల్లవరం: మండలంలో ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల రుణాల మంజూరులో అక్రమాలు జరిగి నిధులు దుర్వినియోగమైనందున దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వైసీపీ మండల నాయకులు డిమాండ్ చేశారు. మండల కన్వీనర్ కొనుకు బాపూజీ అధ్యక్షతన బుధవారం సమావేశమై అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కృషీ ట్రాక్టర్లు, గేదెల రుణాల్లో అక్రమాలు జరిగాయని, అర్హులైన ఎస్సీలకు రుణాలు అందలేదని, తుమ్మలపల్లిలో ఎస్సీ రుణాల మంజూరు అవకతవకలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుని డీఆర్‌డీఏ అధికారులు ఏపీఎంను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తుమ్మలపల్లిలో ఉన్నతి యూనిట్లు ఇవ్వకుండానే రుణాలు ఇచ్చారని, బీసీ-సీకి చెందిన ఒకే కుటుంబంలో ముగ్గురికి ఎస్సీ రుణాలు ఇచ్చిన సంఘటనపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి ఇజ్రాయిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇళ్ల శేషారావు, మండల కన్వీనర్ బాపూజీ, ఎస్సీ సెల్ కన్వీనర్ కలగట ఏసు పేర్కొన్నారు. తుమ్మలపల్లిలో సబ్‌ప్లాన్ నిధుల అక్రమాలకు బాధ్యత వహించి మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలిగా వడ్డి సుభాషిణి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసినవారికే ఇళ్లు మంజూరుచేయడం దారుణమన్నారు. కొన్నిచోట్ల ఒక్కో ఇంటి రుణం మంజూరుకు రూ.20 వేలు ఇస్తేనే పేరు రాస్తామని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. రొక్కాలవారిపాలానికి రహదారి నిర్మించాలని కలెక్టర్‌కు ఫిర్యాదుచేశామని, రోడ్డు నిర్మించకుంటే నిరవధిక దీక్ష చేస్తామని ఎంపీటీసీ సభ్యురాలు విజయశ్రీ, బొక్కా శ్రీనివాస్ పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు పులుసుగంటి గంగాధర్, కాట్రు రాబర్ట్, జల్లి శ్రీనివాసరావు, బొంతు కృష్ణమూర్తి, నాతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రూబెల్లా, మీజిల్స్ వ్యాధులపై అవగాహన సదస్సు

అమలాపురం రూరల్: బండారులంక బాపూజీ ఉన్నత పాఠశాలలో మీజిల్స్ రూబెల్లా వ్యాధి నిరోధకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఛైర్మన్ కాలెపు భీమేశ్వరరావు సిద్ధాంతి అధ్యక్షతన జరిగిన సదస్సుకు హెల్త్ సూపర్‌వైజర్ బి.కోటేశ్వరరావు, ఎంపీహెచ్‌ఈవో ఎన్.మోహనరావు హాజరయ్యారు. మీజిల్స్ రూబెల్లా వ్యాధి లక్షణాలను వివరించారు. సీఆర్‌పీ గూటం నాగన్న, కాలెపు కుమారస్వామి, జేవీఎస్ సోమయాజులు, వై.రామకృష్ణ, బీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కంచాలు మోగించి కాపుల నిరసన



కాపుల కొవ్వొత్తుల ప్రదర్శన

అల్లవరం: కాపులను బీసీలుగా గుర్తిస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకోవాలని, ముద్రగడ పద్మనాభం చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా అల్లవరం సెంటర్‌లో కాపులు కంచాలపై గరిటెలతో వాయించి బుధవారం నిరసన తెలిపారు. కాపులను బీసీల్లో చేర్చి రిజర్వేషన్లు కల్పించాలని నినాదాలు చేశారు. తమకు న్యాయం జరిగేవరకు ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఆందోళన కొనసాగిస్తామన్నారు. మండల కాపు కన్వీనర్ చిట్నీడి శ్రీనివాసరావు, మాకిరెడ్డి సత్తిబాబు, తోరం రఘు, బసవా ఆనంద్, వంగా నాయుడు, మొయిల సోమరాజు, కొల్లాటి అయ్యప్ప, బండిగుప్తాపు రాంబాబు, చిట్నీడి నాని, వర్రే బూరియ్య, యాళ్ల పల్లంరాజు, కె.బ్రహ్మన్న, మెరికల నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో కాపులు నిరసన తెలిపారు.

ఉప్పలగుప్తంలో


ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు మద్దతు తెలుపుతూ నంగవరంలో బుధవారం రాత్రి కాపుయువత ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ జిన్నూరి వెంకటేశ్వరరావు, సలాది రాముడు, జిన్నూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ముద్రగడకు అనుకూలంగా నినాదాలు చేశారు. కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ముద్రగడ చేస్తున్న శాంతియుత ఉద్యమానికి ప్రభుత్వం అడ్డంకులు కల్పించడం సబబుకాదని ఆందోళనకారులు నినాదాలు చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీమేరకు తక్షణమే రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రకటన జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.



అల్లవరం: నిరసన తెలుపుతున్న కాపులు

విగ్రహ ప్రతిష్ఠ పూజలు

ఉప్పలగుప్తం: ఎస్.యానాంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో విజయగణపతి విగ్రహప్రతిష్ఠ, ఆలయశిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మేకల నానాజీ, మంగాదేవి దంపతుల నిర్వహణలో గత మూడురోజులుగా ప్రతిష్ఠ పూజాకార్యక్రమాలు కొనసాగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ అవార్డు గ్రహీత సుదర్శనం వెంకటజనార్దనాచార్యులు పర్యవేక్షణలో ఆలయ పూజారితోపాటు పలువురు రుత్వికుల నిర్వహణలో ప్రతిష్ఠా కార్యక్రమాలు జరిగాయి. పరిసర ప్రాంతాలనుంచి పలువురు భక్తులు పాల్గొన్నారు. అన్నసమారాధన నిర్వహించారు.



తరలివచ్చిన భక్తజనం

'ముద్రగడ వెంటే కాపు యువత'

అమలాపురం టౌన్: హామీల అమలు కోసం కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రకు కాపు యువసేన పూర్తి సంఘీభావం తెలుపుతుందని ప్రచార కార్యదర్శి గారపాటి నాగేశ్వరరావు అన్నారు. అమలాపురం ఎర్రవంతెన వద్ద బుధవారం జరిగిన సమావేశానికి కార్యవర్గసభ్యుడు నిమ్మకాయల సురేష్ అధ్యక్షత వహించగా నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముద్రగడ పాదయాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత కాపు అనుబంధ కులాల ప్రతినిధులు అందరిపైనా ఉందన్నారు. సమావేశంలో యువసేన అధ్యక్షుడు కొప్పుల భాస్కరరావు, పడాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

★★★
ఆంధ్రజ్యోతి
కోనసీమ
గురువారం 3/8/2017
ఆంధ్రజ్యోతి ప్రాంతీయం

వడ్డిగూడెం హాస్టల్‌కు విద్యార్థులను తరలించాల్సిందే

అమలాపురంలో ప్రైవేటు హాస్టల్స్‌ను తనిఖీ చేసిన జేసీ మల్లికార్జున



విద్యార్థులతో మాట్లాడుతున్న జేసీ మల్లికార్జున

అమలాపురం(ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అమలాపురంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఆధీనంలో నడుస్తున్న హాస్టల్స్‌లోని బాలికలను ప్రభుత్వ హాస్టల్ భవనంలోకి మార్చాల్సిందేనని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున స్పష్టం చేశారు. వడ్డిగూడెంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ హాస్టల్ భవనంలోకి పట్టణంలోని రెండు విద్యాసంస్థల ఆధీనంలో నడిచే హాస్టల్స్‌లోని ప్రథమ సంవత్సరం జాయిన్ అయిన విద్యార్థినులను తరలించాల్సిందేనని అధికారులను ఆదేశించారు. హాస్టల్ సమస్యలపై కలెక్టర్‌కు అందిన ఫిర్యాదుల మేరకు బుధవారం ఆయన అమలాపురంలోని మదర్‌థెరెసా శాంతి ఒకేషనల్ కాలేజీలో నడిచే హాస్టల్స్‌తో పాటు మరో ప్రైవేట్ బాలుర హాస్టల్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆర్డీవో జి.గణేష్‌కుమార్, తహసీల్దార్ బి.బేబీజ్ఞానాంబ, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎంఎస్ శోభారాణి, ఏఎస్‌డబ్ల్యూవో కుసుమ విజయబాబు తదితరులు జేసీ వెంట ఉన్నారు. శాంతి ఒకేషనల్ కాలేజీకి చెందిన విద్యార్థినులు, మదర్‌థెరెసా కాలేజీకి చెందిన విద్యార్థినులు సుమారు 180 మందిని తక్షణమే తరలించాలని జేసీ మల్లికార్జున సూచించారు. ఆయా హాస్టల్స్‌లోని విద్యార్థినులతో జేసీ నేరుగా మాట్లాడారు. విద్యాసంస్థలకు చెందిన కొందరు ప్రతినిధులు విద్యార్థినులను ప్రలోభపెట్టే చర్యలను గ్రహించిన జేసీ వారిని దూరంగా ఉంచి విద్యార్థినులతో వాస్తవాలపై ముఖాముఖీ చర్చించారు. ప్రభుత్వం కోట్ల రూపాయల ఖర్చుతో ఏర్పాటుచేసిన హాస్టల్ భవనంలోకి వెళితే మరిన్ని సౌకర్యాలు పొందవచ్చునని అధికారులు విద్యార్థినులకు సూచించారు. సాధ్యమైనంత తొందరలో ఆయా హాస్టల్స్‌లో విద్యార్థినులను వడ్డిగూడెంలోకి హాస్టల్‌కు తరలించాలని జేసీ మల్లికార్జున ఆదేశించారు. 216ను ఆనుకుని ఎర్రవంతెన వద్ద సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న బాలుర వసతిగృహాన్ని జేసీ ఆకస్మికంగా పరిశీలించి అక్కడ ఏర్పాట్లపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థులను మరో హాస్టల్‌కు తరలించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం. అధికార పక్షానికి చెందిన కొందరు ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రైవేట్ హాస్టల్‌లో విద్యార్థులను కొనసాగించడంపై ఇప్పటికే అనేకమంది అటు ప్రభుత్వానికి, ఇటు జిల్లా అధికారులకు ఫిర్యాదుల పరంపరను కొనసాగిస్తున్నారు. ఈనేపథ్యంలో జాయింట్‌కలెక్టర్ ఆకస్మికంగా ప్రైవేట్ హాస్టల్‌లోని వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా అధ్యయనం చేసి తగు సూచనలు చేశారు.

ప్రైవేటు విద్యా సంస్థలకు కొమ్ము కాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

అమలాపురం టౌన్: స్థానిక వడ్డిగూడెంలో సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతిగృహ నిర్మాణం పూర్తయినా కొందరు ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు వసతిగృహాలను తమ ఆధీనంలోనే ఉంచుకుని ప్రభుత్వ సొమ్ములను దోచుకుంటున్నారని మాలమహానాడు జిల్లా కన్వీనర్ చీకురుమిల్లి కిరణ్ కుమార్ ఆరోపించారు. జూన్ 29న జాయింట్ కలెక్టర్ మల్లికార్జున అమలాపురంలోని బాలికల వసతిగృహాన్ని సందర్శించి తక్షణం ప్రైవేట్ వసతిగృహాల్లో ఉన్న విద్యార్థినులను తరలించాలని సాంఘికసంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణిని ఆదేశించినప్పటికీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. వసతిగృహానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించినప్పటికీ లాభాపేక్షతో కొందరు వ్యక్తులు ప్రైవేట్ వసతిగృహాలనుంచి విద్యార్థినులను పంపించడం లేదని విమర్శించారు. దీనిపై తక్షణం విచారణ నిర్వహించి సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే హైకోర్టులో కేసు దాఖలు చేస్తామని కిరణ్‌కుమార్ హెచ్చరించారు.

సబ్‌ప్లాన్ రుణాల్లో అవకతవకలపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

అల్లవరం: మండలంలో ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల రుణాల మంజూరులో అక్రమాలు జరిగి నిధులు దుర్వినియోగమైనందున దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వైసీపీ మండల నాయకులు డిమాండ్ చేశారు. మండల కన్వీనర్ కొనుకు బాపూజీ అధ్యక్షతన బుధవారం సమావేశమై అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కృషీ ట్రాక్టర్లు, గేదెల రుణాల్లో అక్రమాలు జరిగాయని, అర్హులైన ఎస్సీలకు రుణాలు అందలేదని, తుమ్మలపల్లిలో ఎస్సీ రుణాల మంజూరు అవకతవకలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుని డీఆర్‌డీఏ అధికారులు ఏపీఎంను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తుమ్మలపల్లిలో ఉన్నతి యూనిట్లు ఇవ్వకుండానే రుణాలు ఇచ్చారని, బీసీ-సీకి చెందిన ఒకే కుటుంబంలో ముగ్గురికి ఎస్సీ రుణాలు ఇచ్చిన సంఘటనపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి ఇజ్రాయిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇళ్ల శేషారావు, మండల కన్వీనర్ బాపూజీ, ఎస్సీ సెల్ కన్వీనర్ కలగట ఏసు పేర్కొన్నారు. తుమ్మలపల్లిలో సబ్‌ప్లాన్ నిధుల అక్రమాలకు బాధ్యత వహించి మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలిగా వడ్డి సుభాషిణి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసినవారికే ఇళ్లు మంజూరుచేయడం దారుణమన్నారు. కొన్నిచోట్ల ఒక్కో ఇంటి రుణం మంజూరుకు రూ.20 వేలు ఇస్తేనే పేరు రాస్తామని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. రొక్కాలవారిపాలానికి రహదారి నిర్మించాలని కలెక్టర్‌కు ఫిర్యాదుచేశామని, రోడ్డు నిర్మించకుంటే నిరవధిక దీక్ష చేస్తామని ఎంపీటీసీ సభ్యురాలు విజయశ్రీ, బొక్కా శ్రీనివాస్ పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు పులుసుగంటి గంగాధర్, కాట్రు రాబర్ట్, జల్లి శ్రీనివాసరావు, బొంతు కృష్ణమూర్తి, నాతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రూబెల్లా, మీజిల్స్ వ్యాధులపై అవగాహన సదస్సు

అమలాపురం రూరల్: బండారులంక బాపూజీ ఉన్నత పాఠశాలలో మీజిల్స్ రూబెల్లా వ్యాధి నిరోధకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. చైర్మన్ కాలెపు భీమేశ్వరరావు సిద్ధాంతి అధ్యక్షతన జరిగిన సదస్సుకు హెల్త్ సూపర్‌వైజర్ బి.కోటేశ్వరరావు, ఎంపీహెచ్‌ఈవో ఎన్.మోహనరావు హాజరయ్యారు. మీజిల్స్ రూబెల్లా వ్యాధి లక్షణాలను వివరించారు. సీఆర్‌పీ గూటం నాగన్న, కాలెపు కుమారస్వామి, జేవీఎస్ సోమయాజులు, వై.రామకృష్ణ, బీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కంచాలు మోగించి కాపుల నిరసన



కాపుల కొవ్వొత్తుల ప్రదర్శన

అల్లవరం: కాపులను బీసీలుగా గుర్తిస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకోవాలని, ముద్రగడ పద్మనాభం చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా అల్లవరం సెంటర్‌లో కాపులు కంచాలపై గరిటెలతో వాయించి బుధవారం నిరసన తెలిపారు. కాపులను బీసీల్లో చేర్చి రిజర్వేషన్లు కల్పించాలని నినాదాలు చేశారు. తమకు న్యాయం జరిగేవరకు ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఆందోళన కొనసాగిస్తామన్నారు. మండల కాపు కన్వీనర్ చిట్నీడి శ్రీనివాసరావు, మాకిరెడ్డి సత్తిబాబు, తోరం రఘు, బసవా ఆనంద్, వంగా నాయుడు, మొయిల సోమరాజు, కొల్లాటి అయ్యప్ప, బండిగుప్తాపు రాంబాబు, చిట్నీడి నాని, వర్రే బూరియ్య, యాళ్ల పల్లంరాజు, కె.బ్రహ్మన్న, మెరికల నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో కాపులు నిరసన తెలిపారు.

ఉప్పలగుప్తంలో

ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు మద్దతు తెలుపుతూ నంగవరంలో బుధవారం రాత్రి కాపుయువత ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ జిన్నూరి వెంకటేశ్వరరావు, సలాది రాముడు, జిన్నూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ముద్రగడకు అనుకూలంగా నినాదాలు చేశారు. కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ముద్రగడ చేస్తున్న శాంతియుత ఉద్యమానికి ప్రభుత్వం అడ్డంకులు కల్పించడం సబబుకాదని ఆందోళనకారులు నినాదాలు చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీమేరకు తక్షణమే రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రకటన జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.



అల్లవరం: నిరసన తెలుపుతున్న కాపులు

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్


(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

విగ్రహ ప్రతిష్ఠ పూజలు

ఉప్పలగుప్తం: ఎస్.యానాంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో విజయగణపతి విగ్రహప్రతిష్ఠ, ఆలయశిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మేకల నానాజీ, మంగాదేవి దంపతుల నిర్వహణలో గత మూడురోజులుగా ప్రతిష్ఠ పూజాకార్యక్రమాలు కొనసాగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ అవార్డు గ్రహీత సుదర్శనం వెంకటజనార్దనాచార్యులు పర్యవేక్షణలో ఆలయ పూజారితోపాటు పలువురు రుత్వికుల నిర్వహణలో ప్రతిష్ఠా కార్యక్రమాలు జరిగాయి. పరిసర ప్రాంతాలనుంచి పలువురు భక్తులు పాల్గొన్నారు. అన్నసమారాధన నిర్వహించారు.



తరలివచ్చిన భక్తజనం

'ముద్రగడ వెంటే కాపు యువత'

అమలాపురం టౌన్: హామీల అమలు కోసం కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రకు కాపు యువసేన పూర్తి సంఘీభావం తెలుపుతుందని ప్రచార కార్యదర్శి గారపాటి నాగేశ్వరరావు అన్నారు. అమలాపురం ఎర్రవంతెన వద్ద బుధవారం జరిగిన సమావేశానికి కార్యవర్గసభ్యుడు నిమ్మకాయల సురేష్ అధ్యక్షత వహించగా నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముద్రగడ పాదయాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత కాపు అనుబంధ కులాల ప్రతినిధులు అందరిపైనా ఉందన్నారు. సమావేశంలో యువసేన అధ్యక్షుడు కొప్పుల భాస్కరరావు, పడాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



మరిడమ్మ ఆదాయం రూ. 75లక్షలు

పెద్దాపురం: మరిడమ్మ అమ్మవారి దేవస్థానం ఆదాయం రూ.75లక్షల వచ్చినట్టు దేవస్థానం కార్యనిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ ఆర్.పుష్పనాధం తెలియజేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జూన్ 24 వతేదీ నుంచి జూలై నెలాఖరు వరకు అమ్మవారి జాతర వైభవంగా జరిగిందన్నారు.

అంధకారంలో అనపర్తి



● బిల్లులు చెల్లించక వీధి దీపాలకు కరెంట్ కట్

అనపర్తి : అనపర్తి పంచాయతీ వీధి దీపాలకు బిల్లులు చెల్లించక పోవడంతో మూడు రోజుల క్రితం విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్‌ను నిలుపుదల చేశారు. అనపర్తి పంచాయతీ 1.30కోట్ల రూపాయల విద్యుత్ బిల్లులు బకాయి పడింది. అయితే బకాయిలు చెల్లించక పోవడంతో మార్చి 7వ తేదీన అధికారులు విద్యుత్ సరఫరా నిలిపి చేశారు. దీంతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చొరవతో కొంత బకాయి చెల్లించడంతో విద్యుత్‌ను పునరుద్ధరించారు. అయితే అప్పటి నుంచి ప్రతి నెలా వచ్చే బిల్లును క్రమం తప్పకుండా చెల్లించాలని లేకుంటే విద్యుత్‌ను నిలిపి వేస్తామని పంచాయతీని విద్యుత్ అధికారులు హెచ్చరించారు. అయితే రెండు నెలలుగా నెల వారీ బిల్లుకు కూడా చెల్లించక పోవడంతో అధికారులు విద్యుత్‌ను నిలిపి వేయడంతో గ్రామం అంధకారంలో పడింది. ఈ విషయమై విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ అన్నవరంను వివరణ కోరగా నెల వారి బకాయి పడిన బిల్లులు చెల్లిస్తే విద్యుత్‌ను పునరుద్ధరిస్తామని అన్నారు. వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించే విధంగా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



పూజల నిర్వహిస్తున్న సత్యనారాయణరెడ్డి బానుమతి దంపతులు

వైభవంగా ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన

అనపర్తి : గ్రామ సంరక్ష మహా ధ్వజ స్థంభ ప్రతిష్టాపన బుధవారం వైభవంగా జరిగింది. రెండు రోజులుగా పెడపర్తికి చెందిన యలమంచిలి కృష్ణమూర్తి శివాచార్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం యంత్ర పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్తి సత్యనారాయణరెడ్డి భానుమతి దంపతుల చేతుల మీదుగా ధ్వజ స్థంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వేద పండితులు వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు కర్రి ధర్మారెడ్డి, ఎంపీపీ తేతలి ఉమామహేశ్వరి నారాయణరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి, జనార్దన స్వామి ఆలయ కమిటీ చైర్మన్ తేతలి రాము, ధ్వజ స్థంభ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు ద్వారంపూడి కొండారెడ్డి, పోతంశెట్టి నారాయణరెడ్డి, నల్లమిల్లి వీర్రాఘవరెడ్డి, నల్లమిల్లి మురళి, ద్వారంపూడి మంగిరెడ్డి, సత్తి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌లు

ఆలమూరు: దివ్యాంగులకు ఆర్టీసీ బస్ పాస్‌లు పంపిణీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో ఐ.రాజేశ్వరరావు తెలిపారు. మండలంలో విద్యార్థులతోపాటు దివ్యాంగులు బస్‌పాస్‌ల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చునని చెప్పారు. దివ్యాంగుల సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్, మూడు ఫోటోలు జత చేసి విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు.

సంధిపూడిలో స్వస్థ విద్యావాహిని

ఆలమూరు:ఆలమూరు మండలం సంధిపూడిలో బుధవారం స్వస్థ విద్యావాహిని నిర్వహించారు. గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో స్వస్థ విద్యావాహిని బృందం సభ్యులు ఆదర్శ, అనమ్య, పలువురు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, పారిశుధ్య కార్యక్రమాల అమలును పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనంను పరిశీలించారు.

విద్యార్థులను తీర్చిదిద్దాలి:డీవైఈవో

సామర్లకోట: స్థానిక యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యా ప్రగతి తీరును పరిశీలించిన ఉపవిద్యాశాఖాధికారి దడాల వాడపల్లి పాఠశాల అధ్యాపక బృందాన్ని అభినందించారు. బుధవారం పాఠశాల సందర్శించిన డీవైఈవోకు పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు 9.8 జీపీఏ సాధించి ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్టు పరిచయం చేయగా పాఠశాల అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఆయా సబ్జెక్టుల వారీ ప్రగతి తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యు.సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయుడు తాళ్లూరి వైకుంఠం, జాన్ కెనడీబాబు, రాజేశ్వరి, తేజోలత తదితరులు పాల్గొన్నారు. పాఠశాలలో కెరీర్ ఫౌండేషన్ కోర్సు నిర్వహించడాన్ని డీవైఈవో అభినందించారు.

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ	ఫిదా
సత్యగౌరి	గౌతమ్‌నందా



ఆలమూరులో షిర్డిసాయిబాబాకు వినతిపత్రం అందజేస్తున్న కాపులు

కాపు సంఘం ఆధ్వర్యంలో సాయిబాబాకు వినతిపత్రం

ఆలమూరు: కాపులను బీసీ జాబితాలో చేర్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మనస్సు మార్చాలని కోరుతూ ఆలమూరులో కాపులు సాయిబాబాకు బుధ వారం వినతి పత్రం అందజేశారు. మండల కాపు సంఘం అధ్యక్షుడు చల్లాప్రబాకరరావు ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిరసన ప్రదర్శనలు కొనసాగున్నాయి. కార్యక్రమంలో చల్లా నానాజీ, గంటావీర్రాజు, కోలా వేంకటేశ్వరరావు, చల్లాబూషణం తదితరులు పాల్గొన్నారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ కిషోర్‌బాబు (ఇన్‌సెట్‌లో) ప్రమాద వశాత్తు బావిలో పడి మృతి చెందిన జగదీష్

ప్రమాదవశాత్తు బావిలో పడి తాపీ మేస్త్రి మృతి

అనపర్తి(పెదపూడి):పెదపూడి మండలం పెదపూడికి చెందిన తాపీమేస్త్రి బుధవారం తన ఇంటిలోని బావిలో పడి మృతి చెందాడు. పెదపూడి ఎస్ఐ కె. కిషోర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కోలా జగదీష్(40) ప్రమాద వశాత్తు తన ఇంటిలోని బావిలో పడి మృతి చెందాడు. తాపీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్న జగదీష్, బుధవారం మధ్యాహ్నాం పని ముగించుకుని ఇంటికి చేరుకున్నాడు. ఈ క్రమంలో భోజనం చేసేందుకు కాళ్లు, చేతులు శుభ్రపరచుకునేందుకు బావి వద్దకు వెళ్లిన జగదీష్ బావిలో నీరు తోడుతుండగా ప్రమాద వశాత్తు బావిలో పడ్డాడు. బావి చిన్నది కావడంతో జగదీష్ తలకిందులుగా పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. శబ్దం విన్న జగదీష్ భార్య అనంత లక్ష్మి పరుగున వచ్చి కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వారు వచ్చి బావిలోకి నిచ్చెన దింపి జగదీష్‌ను పైకి తీసుకువచ్చారు. అప్పటికే జగదీష్ మృతి చెందాడు. మృతుని భార్య అనంత లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.



జొన్నాడలో తల్లిపాల వారోత్సవాలలో తల్లులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తల్లిపాలతో పిల్లల ఆరోగ్యం పదిలం

ఆలమూరు: ఆలమూరు మండలం జొన్నాడలో బుధవారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. గ్రామంలోని మూడు అంగన్‌వాడీ సెంటర్ల పరిధిలోని తల్లులకు తల్లి పాల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చాపల రూతియ్య, ఉపసర్పంచ్ తాడి శ్రీనివాసరెడ్డి, కపిలేశ్వరపురం ఐసీడీఎస్ సీడీపీవో డి.విజయశ్రీ, ఎంపీటీసీ సభ్యులు గంటా జయలక్ష్మి, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు.



బిక్కవోలులో రాటముహూర్తం చేస్తున్న దృశ్యం

గణపతి ఉత్సవాలకు రాటముహూర్తం

బిక్కవోలు: కొంకుదురు మార్కెట్ సెంటర్‌లోని గణపతి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు బుధవారం రాట ముహూర్తం చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చిన్నం వీరభద్రారెడ్డి మాట్లాడుతూ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ద్వారంపూడి వెంకటరెడ్డి, కర్రి రామారెడ్డి, మల్లిడి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

కూలగొట్టి వదిలేశారు..?

- ముందుకుసాగని దానవాయిబాబు గుడి - సీటీఆర్ఐ రోడ్డు అభివృద్ధి పనులు
- మేజర్ డ్రైన్ పనులు ప్రారంభమైనా నత్తనడక
- మబ్బులు పట్టినా, వర్షం కురిసినా గుండెజారినంత పనవుతుందంటున్న స్థానికులు


పునాదులను ఆనుకుని ఉన్న మట్టి జారిపోతున్న దృశ్యం

రాజమహేంద్రవరం అర్బన్: మాస్టర్‌ప్లాన్ అమల్లో భాగంగా రెండు నెలల క్రితం నగరపాలక సంస్థ అధికారులు చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం క్వారీ ఏరియాలోని ప్రజలకు శాపంగా మారుతోంది. పనులు ప్రారంభించి రెండు నెలలు గడిచినా రోడ్డు విస్తరణ, డ్రైన్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనుల్లో ఏమాత్రం పురోగతి లేకపోగా, తీవ్రమైన నిర్లక్ష్యం కనబడుతోంది. దైనందిన పనుల కోసం రోడ్డుపైకి రావాలన్నా, తిరిగి ఇళ్లల్లోకి వెళ్లాలన్నా సర్కస్‌ఫీట్లు చేయాల్సి వస్తోంది. మరోపక్క ఆకాశంలో మబ్బులువేస్తే చాలు వీరి గుండెలు ఝల్లుమంటున్నాయి. వర్షం కురిసిందంటే తమ ఇళ్ల పునాదులు ఎక్కడ కూలిపోతాయోననే ఆందోళనతో కంటిమీద కునుకులేకుండా గడుపుతున్నారు.

వివరాల్లోకి వెళితే.... క్వారీ ఏరియాలోని 48, 50 డివిజన్ల పరిధిలోని దానవాయిబాబు గుడి - సీటీఆర్ఐ రోడ్డు (వయా పనసచెట్టు సెంటర్) విస్తరణ పనులు నగరపాలక సంస్థ అధికారులు ఇటీవల చేపట్టారు. దీనికోసం రోడ్డుకు రెండువైపులా వ్యాపార, నివాసగృహాలను పెద్దఎత్తున తొలగించారు. ఈ సమయంలో కొంద రు ఆందోళన చేసినా అధికారులు ఏమాత్రం తగ్గకుండా ముందుకెళ్లారు. అధికారులు అనుకున్నంతమేరకు అడ్డువచ్చిన డాబాలు, పక్కా ఇళ్లు, చెట్లు అనే తేడా లేకుండా ప్రొక్లెయినర్‌తో తొలగించి వేశారు. కొన్ని ఇళ్లు సగానికి సగం పోవడంతో అందులో నివాసం ఉంటున్నవారు వేరే ప్రాంతాలకు అద్దెకు వెళ్లిపోయారు. మరికొంతమంది మాత్రం అవస్థలు పడుతూనే అక్కడే నివాసం ఉంటు న్నారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టి రెండునెలలు కావస్తున్నా ఎక్కడి పనులు అక్కడే వదిలేయడంతో బాధిత కుటుంబాల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఈ క్రమంలో కొన్ని షాపులు కూడా పోవడంతో వ్యాపారస్థులు ఇప్పటికీ తిరిగి వ్యాపారాలు మొదలెట్టలేకపోయారు. రెండు నెలలుగా ఇక్కడి చిరువ్యాపారులు కనీస బేరాల్లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు విస్తరణ పనులకు ముందు తీసుకొచ్చిన సరుకులనే అమ్ముకుంటూ కాలం గడుపుతున్నారు.

మబ్బు పడితే చాలు బెంబేలు

రోడ్డు విస్తరణకోసం కొన్ని డాబాలు, ఇళ్లను పునాదుల వరకూ కొట్టేయడంతో మట్టి కిందకు జారిపోతోంది. దీంతో ఇక్కడ నివాసముంటున్న కుటుంబాల్లో తీవ్రమైన ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక మబ్బుపట్టినా, వర్షం కురిసినా ఇక్కడివారి ఆందోళన రెట్టింపవుతోంది. వర్షానికి పునాదుల పక్కనున్న మట్టి మొత్తం కిందకు జారిపోవడమే దీనికి కారణం. అధికారులు డ్రైన్లు నిర్మిస్తే గోడలు, పునాదులను పటిష్టపరిచే పనులు చేసుకుందామని బాధిత కుటుంబాలు ఆశిస్తున్నా, అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదనే విమర్శలున్నాయి. పునాదులకు సపోర్టుగా ఉండే మట్టి కిందకు జారిపోతే చాలా భయంగా ఉంటోందని శ్రీనివాస్ అనే డ్రైవర్ ఆవేదన వ్యక్తం చేశాడు. తక్షణమే పనులు చేపట్టి పూర్తిచేయాలని కోరాడు. నాలుగు రోజుల క్రితం దానవాయిబాబు గుడి వైపున డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభించినా ఈ పనులు ఒక్కడుగు కూడా ముందుకు సాగడంలేదు. చివరకు ఈ పనులు ఎప్పటికి పూర్తవుతాయనేది ఎవ్వరూ చెప్పడంలేదు. ఇదిలా ఉంటే, ఈ రోడ్డు విస్తరణ పనుల కోసం రూ.20 లక్షల నిధులు కేటాయించినట్టు సమాచారం. ఎప్పటిలోగా పనులు పూర్తవుతాయనేది ప్రశ్నార్థకంగా మారింది. నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించినా వారి నుంచి అధికారికంగా ఎలాంటి వివరాలు తెలియడంలేదు.


విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టిన దానవాయిబాబు గుడి - సీటీఆర్ఐ రోడ్డు ఇదే



పనసచెట్టు సెంటర్ అభివృద్ధి ఉన్నట్టా ?లేనట్టా ?

దానవాయిబాబు గుడి నుంచి పనసచెట్టు సెంటర్ వరకూ రోడ్డుకిరువైపులా విస్తరణ పనులు చేపట్టిన టౌన్‌ప్లానింగ్ అధికారులు పనసచెట్టు సెంటర్ అభివృద్ధి ఊసెత్తడంలేదు. దీంతో ఈ సెంటర్ అభివృద్ధి ఉన్నట్టా? లేనట్టా అనే సందేహాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. పనసచెట్టు సెంటర్ అభివృద్ధికి సంబంధించి ఇప్పటివరకూ అధికారులు ప్రతిపాదనలు కూడా పెట్టలేనట్టు తెలుస్తోంది. కోరుకొండ రోడ్డులోని క్వారీమార్కెట్ సెంటర్ నుంచి సీటీఆర్ఐ సెంటర్, రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిమీదుగా నిత్యం భారీగా వాహనాలు రాకపోకలు ఉంటాయి. అత్యవసర కేసుల్లో ప్రభుత్వాసుపత్రికి వచ్చే అంబులెన్స్‌లో కూడా ఇదేమార్గంలో వచ్చి వెళుతుంటాయి. దీంతో ఈ రోడ్డు అత్యంత కీలకంగా మారింది. ఇంతటి ప్రాధాన్యత రోడ్డును పక్కాగా, పూర్తిస్థాయిలో విస్తరణ చేపడితే భవిష్యత్ అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుం దని ఈ ప్రాంత ప్రజానీకం, స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పేపరుమిల్లు రోడ్ పల్ఫ్ మిల్లుకు వెళ్ళే మలుపు



మల్లయ్యపేట మలుపు



ఆ మలుపులు ప్రమాదాలకు పిలుపులు

- కనురెప్ప వాల్చేలోపు అడ్డంగా వాహనాలు
- తరచూ ప్రమాదాలు

రాజమహేంద్రవరం సిటీ : ఆ మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. రాజమహేంద్రవరం గోదావరినదిపై నాలుగవ బ్రిడ్జిపై రహదారుల రాకపోకలు ప్రా రంభమయ్యాక నగరంలోకి అడుగు పెట్టడానికి అతి దగ్గరలో ఉన్న మార్గం కాతేరుగుండా రాజమహేంద్రవరంలోకి వచ్చే రహదారి. దీంతో ఆ మార్గం గుండా ఆటోల నుంచి భారీ వాహనాల వరకు రాకపోకలు విపరీతంగా పెరిగాయి. అదే స్థాయిలో ప్రమాదాలు జరుగుతున్నాయి. గామన్ బ్రిడ్జి వద్ద అప్రోచ్ రోడ్ దిగుతుండగా, ఎడమ, కుడి వైపుల నుంచి వచ్చే వాహనాలు కనిపించకపోవడం వల్ల అది ప్రమాదభరితంగానే మారింది. ఈ ప్రదేశంలో అయి తే నెలలో ఒక ప్రమాదమైనా జరిగి పదుల సంఖ్యలో గాయపడడం, ఒకరిద్దరు మృత్యువాత పడడం జరుగుతుంది. అయినా ప్రమాదాల నివారణకు ఇక్కడ ఎటు వంటి చర్యలు కానరావడం లేదు. ఆ సెంటర్‌కు వెడితేనే ఎటునుంచి ఏ వాహనం వస్తుందోనని భయపడే పరిస్థితి.

ప్రమాదకరంగా మారిన మల్లయ్యపేట మలుపులు

రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరు గ్రామ పరిధిలో ఉన్న మల్లయ్యపేట చెరువు మలుపులు ప్రమాదకరంగా మారాయి. మల్లయ్యపేటను ఆనుకుని రాజమహేంద్రవరంలో ఉన్న పేపర్ మిల్లుకు వందలాది లారీల కలప లోడ్‌లు 24గంటలూ ఈ మార్గం గుండానే వస్తా యి. అదేవిధంగా ఇసుకలోడు లారీలు కూడా సీతానగరం ర్యాంప్ నుంచి ఈ రహదారి గుండానే వస్తాయి. మల్లయ్యపేట చెరువు గట్టును ఆనుకుని ఉన్న రెండు మలుపులు అత్యంత ప్రమాదకరంగా మారాయి. వాహనం ఎదురుగా వచ్చే వరకు కనిపించదు. దీంతో అక్కడ రోడ్ ప్రమాదాలు జరుగుతున్నాయి. నెలరోజుల క్రితం పేపర్‌మిల్లుకు కలప లోడుతో వెడుతున్న లారీ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టి అక్కడే రోడ్డుకు పక్కగా పార్క్ చేసిన కారుపై తిరగబడింది. మలుపులో లారీ అదుపులోకి రాకపోవడంవల్లే ఈ ప్రమాదం జరిగింది. దీనికి తోడు అంబేద్కర్ విగ్రహం సెంటర్ మలుపు కూడా ప్రమాదకరంగానే ఉంది. ఈ రెండు మలుపుల్లోను ఎటువంటి ప్రమాద హెచ్చరికలు లేకపోవడం, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో భారీ వాహనాల నుంచి టూ వీలర్స్ వరకు అతి వేగంగా ఈ మలుపులుగుండానే వెడుతున్నాయి.



గతంలో లారీ అదుపు తప్పి కారుపై బోల్తా కొట్టిన దృశ్యం (ఫైల్ ఫోటో)

దీంతో ప్రమాదపుటంచున అక్కడ స్థానికంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారులు, నివాసం ఉంటున్న ప్రజలు బిక్కు బిక్కుమంటున్నారు. అదేవిధంగా ప్రతిరోజు ఉద యం 8 నుంచి 9, సాయంత్రం 4 నుంచి 5 మధ్య స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఈ కూడళ్ళలోనే రోడ్డు దాటుతూ ఉంటారు. ఒక్కోసారి చిన్నపాటి ప్రమాదాలకు గురై ఆ విధ్యార్థులు గాయాలపాలైన పరిస్థితి.

పల్ఫ్ మిల్లుకు వెళ్ళే కూడలిలో

మల్లయ్యపేట పెట్రోల్ బంక్ వద్ద ఉన్న కూడలి అత్యంత ప్రమాదకరంగా మారింది. అక్కడే కలప లోడ్‌తో ఉన్న లారీలు రోడ్డుకు ఇరువైపులా నిలిపివేయడంతో ఆ కూడలి వద్ద వాహనాలు ఫ్రీగా వెళ్ళే పరిస్థితి లేదు. మరో పక్క గోదావరి లంకలోంచి సాయంత్రం 6 నుంచి 7 మ ధ్య అదే రోడ్డు గుండా గేదెలు వెళ్ళడంతో అవి కనిపించక బైక్‌లు అదుపు తప్పి కిందపడి మృత్యువాత పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. లారీలు కనిపించక ఎదురెదురుగా గుద్దేసి గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. ఇ లా ఈ మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మా రాయి. ఆయా ప్రాంతాల్లో హెచ్చరికల బోర్డులు, స్పీడ్ బేకర్లు, వేగ నియంత్రణా బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నిర్దేశించిన ప్రాంతాల్లోనే వాహనాలు నిలపాలి: ఎస్ఐ శివకృష్ణ

గొల్లప్రోలు: జాతీయ రహదారిపై రద్దీని దృష్టిలో ఉంచుకుని గొల్లప్రోలు పట్టణ పరిధిలో నిర్దేశిమచిన ప్రాంతాల్లోనే వాహనాలను నిలపాలని గొల్లప్రోలు ఎస్ఐ బి.శివకృష్ణ సూచించారు. ఈ మేరకు పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో నోటీసు బోర్డులు ఏర్పాటు చేశారు. ఆటోలు, కార్లు, స్కూలు బస్సులు, లారీలు, ఇతర వాహనాలను సాయి బాబా గుడి, మండల పరిషత్ కార్యాలయం వద్ద మాత్రమే ఆపాలని చెప్పారు. మిగిలిన ప్రాంతాల్లో వాహనాలు నిలిపితే జరిమానా విధించడంతో పాటు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు పాటించకుండా మెయిన్‌రోడ్డులో ఇష్టారాజ్యంగా ఆటోలు నిలిపిన 27మంది డ్రైవర్లకు రూ.12,700 జరిమానా విధించినట్టు ఎస్ఐ తెలిపారు.



పింగళి వెంకయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

'ఆదిత్య'లో ఘనంగా పింగళి జయంతి

ప్రతాప్‌నగర్ (కాకినాడ): జగన్నాథపురంలోని ఆదిత్య ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలో పింగళి వెంకయ్య జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. బీఈడీ, డీఈడీ, తెలుగు, హిందీ, పండిట్ విద్యార్థుల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయసుధాకరరెడ్డి అధ్యక్షత వహించారు. పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచం నలుమూలలా ఇనుమడింపజేసేలా వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపొందించడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు భానుమూర్తి, భార్గవరాముడు, సత్యనారాయణ, పీవీవీ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ల పరిధిని పునః సమీక్షించాలి

బీజేపీ నగర అధ్యక్షుడు పెద్దిరెడ్డి రవికిరణ్

కాకినాడ క్రైం: కాకినాడ అర్బన్, రూరల్ పరిధిలోని పోలీస్‌స్టేషన్ల స్థానం, పరిధిని పునఃసమీక్షించాలని బీజేపీ నగర అధ్యక్షుడు పెద్దిరెడ్డి రవికిరణ్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్పీ విశాల్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పోలీస్ స్టేషన్లు వాటికున్న పరిధిలలో లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంద్రపాలెం పోలీస్‌స్టేషన్ కాకినాడ అర్బన్ గాంధీనగర్‌లో ఉందని, కానీ దాని పరిధి కాకినాడ రూరల్‌లోని ఇంద్రపాలెం, కొవ్వాడ, తూరంగి, సామర్లకోట మండలం వరకు ఉందన్నారు. సర్పవరం పోలీస్‌స్టేషన్ పరిధి కూడా చాలా విస్తృతంగా ఉందని, దుమ్ములపేట వాసులు వారికి దగ్గరలో ఉన్న పోర్టు పోలీస్ స్టేషన్‌కి బదులు సర్పవరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నగరంలో అన్ని పోలీస్‌స్టేషన్ల పరిస్థితీ ఇలాగే ఉందని... ప్రజలే కాక, పోలీసు సిబ్బంది కూడా నేరస్థలానికి వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారన్నారు. తక్షణమే పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో పెరుగుతున్న బెట్టింగులు, పేకాటలపై కూడా నిఘాను పటిష్టపరచాలని కోరారు. ఎస్పీకి వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ నగర ప్రధాన కార్యదర్శి చోడవరపు పవన్, ఉపాధ్యక్షుడు పైడా వెంకటనారాయణ, సుబ్బారావు, వీరబాబు ఉన్నారు.



ఎస్పీ విశాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న రవికిరణ్, బీజేపీ నేతలు

నిరాదరణకు గురైన పిల్లల రక్షణ అభినందనీయం

అడిషనల్ ఎస్పీ దామోదర్



అవగాహన సదస్సులో మాట్లాడతున్న ఏఎస్పీ దామోదర్

కాకినాడ క్రైం: జిల్లాలోని చైల్డ్‌కేర్ ఇనిస్టిట్యూషన్ చిల్డ్రన్ హోమ్స్‌కు కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంపై బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కాకినాడ గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ ఏఆర్ దామోదర్ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకురాలు (పీడీ) శారదాదేవి హాజరయ్యారు. ఏఎస్పీ దామోదర్ మాట్లాడుతూ సమాజంలో నిరాదరణకు గురైన పిల్లల రక్షణలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయమన్నారు. ప్రతీ చిల్డ్రన్ హోమ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా పిల్లల కదలికను ఎప్పటికప్పుడు గుర్తించవచ్చని, ఎవరైతే అపసామాన్య ప్రవర్తనను కలిగి ఉంటారో వారికి తగిన కౌన్సెలింగ్ అందించడం ద్వారా బాలల ప్రవర్తనా మార్పునకు కృషి చేయవచ్చన్నారు. ఐసీడీఎస్ పీడీ శారదాదేవి మాట్లాడుతూ ఏజెన్సీలో చదువులు మధ్య ఆపివేసే బాలల సంఖ్య ఎక్కువగా ఉందని, ఈ విషయంలో స్వచ్ఛంద సంస్థలు చొరవ చూపి వారి అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. రీజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ప్రొబేషన్ అధికారి నందగోపాల్ మాట్లాడుతూ పిల్లలతో పనిచేస్తున్న హోమ్స్‌లో ఈ నెల 10లోగా రాజమహేంద్రవరం జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ వై.సత్యశివనాథ్, జిల్లా బాలల పరిరక్షణాధికారి సీహెచ్ వెంకటరావు, జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యురాలు పద్మావతి, స్పెషల్ జువైనల్ పోలీస్ యూనిట్ డీఎస్పీ విజయారావు, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్స్ బాలప్రభాకర్, చిరంజీవి, ప్రకాశరావు, సిబ్బంది పాల్గొన్నారు.



కంచాలపై చప్పుడు చేస్తూ నిరసన తెలుపుతున్న డీసీసీ అధ్యక్షుడు నానాజీ, నాయకులు

ముద్రగడ ఉద్యమానికి సంఘీభావం తెలపాలి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంతం నానాజీ

కార్పొరేషన్: పార్టీలకతీతంగా కాపులందరూ ఏకమై బీసీ రిజర్వేషన్ల సాధనకు కృషి చేస్తున్న ముద్రగడ పద్మనాభం ఉద్యమానికి సంఘీభావం ప్రకటించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంతం నానాజీ విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం జగన్నాథపురం వంతెన సమీపంలో కంచాలను మోగిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ కాపుల ఆకలి కేకలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినపడేలా నిరసన తెలుపుతున్నామన్నారు. అధినాయకుని మెప్పు కోసం వెంపర్లాడకుండా కాపుల అభ్యున్నతికి పార్టీలకతీతంగా బీసీ రిజర్వేషన్ల సాధనకు కృషి చేయాలన్నారు. ఎంతటి కష్టనష్టాలు వచ్చినా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీగా కాంగ్రెస్ కాపులకు మద్దతు పలుకుతోందన్నారు. కార్యక్రమంలో నాయకులు తూము బన్ను, పెద్దాడ సుబ్బారాయుడు, ఆకుల వెంకటరమణ, జవ్వాద్ ఆలీ, బొల్లంరెడ్డి రవిరాజా, రాళ్లపల్లి రమణ, అల్లాడి ప్రసాద్, బసవా ప్రభాకర్, బుర్రా పద్మనాభం, కంభం రాజబాబు, పి.కృష్ణ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

'డయాలసిస్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలి'

కార్పొరేషన్: నామమాత్రపు రుసుముతో అందిస్తున్న రోటరీ డయాలసిస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ భద్రరాజు కోరారు. టూటౌన్ సమీపాన ఓవర్ బ్రిడ్జి దిగువ గల రోటరీ డయాలసిస్ సెంటర్ సేవలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డయాలసిస్ సేవలకు వచ్చే రోగుల నుంచి అతి తక్కువ రుసుం వసూలు చేస్తున్నామన్నారు. రోగులకు డాక్టర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో సేవలు అందిస్తున్నామని తెలిపారు. బ్లడ్ బ్యాంక్ కమిటీ సభ్యుడు చార్మినార్ వర్మ మాట్లాడుతూ రోటరీ డిస్ట్రిక్ట్ పరిధిలోనే డయాలసిస్ సెంటర్ నిర్వహిస్తున్నది రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ మాత్రమేనన్నారు. రోటరీ ఆసుపత్రిలో ఇతర వైద్య సేవలను ప్రజలు పొందదచ్చన్నారు. ఎంపీ తోట నరసింహం ఆర్థిక సహకారంతో రెండు డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ కమిటీ కార్యదర్శి నెక్కంటి శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



డయాలసిస్ సెంటర్‌లో రోగిని పరీక్షిస్తున్న దృశ్యం

'శిశు దశ నుంచే నోటి పరిశుభ్రత అవసరం'

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): శిశు వుకు ఆరు నెలల వయసు నుంచి దంతాలు రావడం మొదలై రెండేళ్లు వచ్చేసరికి పాల దంతాలు వస్తాయని దంత వైద్యుడు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట ఎన్టీఆర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ అడ్డాల మాట్లాడారు. శిశువుకు ఒక పన్ను వచ్చిన నాటి నుంచి శుభ్రమైన గుడ్డ లేదా వేలితో కానీ శుభ్రం చేయాలన్నారు. పాలు తాగే వయసులో పాల దంతాలకు కూడా పిప్పిపళ్లు రావచ్చని, చాక్లెట్లు, కేక్‌లు, ఐస్‌క్రీం వంటి తీపి పదార్థాలను తినడం వల్ల అవి దంతాలకు అతుక్కుపోయి దంత క్షయం వచ్చే అవకాశం ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు పేస్టులు, బ్రష్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రవికుమార్, మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాదరావు, భగవతి తదితరులు పాల్గొన్నారు.

5న రాజీవ్‌గాంధీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేటలోని రాజీవ్‌గాంధీ డిగ్రీ కళాశాలలో ఈ నెల 5న హిందూజా గ్లోబల్ సొల్యూషన్ కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ కోటిబాబు తెలిపారు. ఏదైనా డిగ్రీ, బీటెక్, ఎంటెక్, ఎంసీఏ, ఎంబీఏ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులన్నారు. ఆంగ్లంలో కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు టైపింగ్ స్కిల్స్ కలిగి నిమిషానికి 30 పదాలు టైప్ చేయగలిగి ఉండాలన్నారు. ఎంపికైన వారికి రూ.1,40,000 వార్షిక వేతనం చెల్లిస్తారన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, విద్యార్హతల నకళ్ల కాపీలతో కళాశాలలో సంప్రదించాలని కోరారు. ఇతర వివరాలకు 94904 71594 నెంబరుకు ఫోను చేయాలన్నారు.

సీఎం, ఆర్థిక మంత్రి ప్రకటనపై ఉద్యోగుల హర్షాతిరేకాలు

కాకినాడ సిటీ: ఉద్యోగులను 50 ఏళ్లకే స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేయించే విషయమై వివిధ పత్రికలు, ప్రసార మాధ్యమాల్లో వచ్చిన కథనాలపై సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు స్పందించిన తీరుపట్ల ఉద్యో గవర్గాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ ఆధారంగా ఉద్యోగులను తొలగిస్తారని వచ్చిన వార్తలకు సీఎం చంద్రబాబు, మంత్రి యనమల పుల్‌స్టాప్ పెట్టారని ఏపీ జేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ పితాని త్రినాథ్ పేర్కొన్నారు. వారు చేసిన ప్రకటనలతో అపోహలు తొలగిపోయాయన్నారు. రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, కార్యవర్గం చూపిన చొరవ ఫలితంగా ఉద్యోగుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని త్రినాథ్ పేర్కొన్నారు. మూడేళ్లలో ఉద్యోగుల పెండింగ్ డిమాండ్లు అనేకమైనవి క్లియర్ అయ్యాయని పేర్కొన్నారు. ఉద్యోగుల పట్ల కచ్చితమైన నిర్ణయాలు చేసిన సీఎం చంద్రబాబు, మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్పకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగు లకు రెండు డీఏలు బకాయి వుందని, వీటిని ప్రభుత్వం విడుదల చేయాలని, ముఖ్యంగా ఆర్థిక మంత్రి యనమల దృష్టి పెట్టాలని కోరారు.

ముంపులో 35 డివిజన్

నీట మునిగిన రామకృష్ణారావుపేట
ప్రజలకు తప్పని పాట్లు




రామకృష్ణారావుపేటలో వర్షపు నీటిలో వాహనదారుల పాట్లు (పైన), పూర్తిగా జలమయమైన ఓ వీధి (కింద)

పోర్టు సిటీ: ముంపులో నగరం మునకేసింది. స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా ఎక్కడిక్కడ డ్రైన్లు తవ్వేసి తీరుబడిగా నిర్మాణాలు చేస్తుండటంతో వర్షపు నీరు పోయే దారిలేక వీధులన్నీ మోకాలి లోతు నీటిలో ఉండిపోయాయి. దీంతో ఎలా వెళ్లాలో తెలియక జనం నానాఅవస్థలు పడ్డారు. నగర పరిధిలోని చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి. డ్రైన్ల నిర్మాణానికి గతంలో ఉన్న వాటిని తవ్వేసి నెలల తరబడి చేస్తున్న పనులకు తోడు ఏర్పాటుచేసిన అవుట్‌లెట్‌లు మూసుకుపోవడంతో బుధవారం కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. 35వ డివిజన్ రామకృష్ణారావుపేట ప్రాంతం పూర్తిగా నీటితో నిండి చెరువులా దర్శనమిస్తోంది. నగర అభివృద్ధికి లక్షలు వెచ్చిస్తున్నా వాటి ఫలితాలు ప్రజలకు అందట్లేదు. చిన్నపాటి వర్షాలకు సైతం వీధులన్నీ కాలువల్లా మారుతున్నా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో సామాన్య ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. పైగా ఈ ప్రాంతమంతా కార్పొరేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్నా పనుల్లో జాప్యం తప్పడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పనులను సకాలంలో పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



నీటిలో ప్రజల ఇక్కట్లు



సినిమా రోడ్డును ముంచెత్తిన వర్షపు నీరు



ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకున్న విద్యార్థినులతో సీబీఎం చైర్మన్ రత్నకుమార్

వ్యాధి నిరోధక టీకాలతో ఆరోగ్య పరిరక్షణ

కాకినాడ (ఆంధ్రజ్యోతి): వ్యాధి నిరోధక శక్తి ఉన్న టీకాలను సకాలంలో పిల్లలకు అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని పరిరక్షించవచ్చని సీబీఎం విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ముత్తాబత్తుల రత్నకుమార్ పేర్కొన్నారు. తొమ్మిది నెలల చిన్నారి నుంచి 15 ఏళ్లలోపు విద్యార్థులకు మీజిల్స్-రుబెల్లా (ఎంఆర్) టీకాలను ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేయాలని గొప్ప నిర్ణయం తీసుకుందని ఆయన కొనియాడారు. చిన్నతనం నుంచి పిల్లలకు తగిన సమయాల్లో టీకాలు వేయించడం వల్ల వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. వ్యాధి రహిత సమాజం కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన పెంపొందించుకుని ప్రతీ ఒక్క విద్యార్థీ టీకా వేయించుకునేలా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా సీబీఎం జూబ్లీ బాలికల హైస్కూలులో 270 మంది విద్యార్థినులకు ఎంఆర్ టీకా వేయించారు. ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి కార్యక్రమం సక్రమంగా అమలయ్యేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శాంతిగ్రేస్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...

ప్రతాప్‌నగర్ (కాకినాడ): లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ ఆధ్వర్యంలో ఆరోమస్ బ్లూమింగ్ బర్డ్స్, నెహ్రూ ఎయిడెడ్ స్కూళ్ల విద్యార్థులు 500 మందికి మీజిల్స్-రుబెల్లా (ఎంఆర్) టీకాలు వేసినట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆర్‌వీ రమణమూర్తి తెలిపారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ, గాంధీ, ప్రకాష్, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ఆనంద్	ఫిదా
అంజని	దండుపాళ్యం-2
గీత్	ముబారకన్
సంగీత్	గౌతమ్‌నంద
దేవిస్క్రీన్ 1	గౌతమ్‌నంద
దేవిస్క్రీన్ 2	ఫిదా
దేవిస్క్రీన్ 3	నిన్నుకోరి
శ్రీప్రియ	వాసుకి
పద్మప్రియ	శమంతకమణి
సీ1	డీజే దువ్వాడ జగన్నాథం
సీ2	వాసుకి
మయూరి	దండుపాళ్యం-2
సత్యగౌరి	అమీతుమీ
తిరుమల	గౌతమ్‌నంద
వీర్‌కమల్	రారండోయ్ వేడుక చూద్దాం
లక్ష్మి	గౌతమ్‌నంద

గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ కొనసాగించాలి

కలెక్టరేట్ వద్ద సీపీఎం ధర్నా

కలెక్టరేట్: గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ కొనసాగించాలని కలెక్టరేట్ వద్ద బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోదీ అచ్చేదిన్ (మంచిరోజు) వస్తుందని పేర్కొన్నారన్నారు. అయితే కార్పొరేటర్లకు మాత్రమే మంచి రోజులు ఉన్నాయని, సామాన్యులకు గడ్డురోజులేనా అని ధర్నాలో పాల్గొన్న పలువురు నాయకులు ప్రశ్నించారు. వంట గ్యాస్పై క్రమంగా సబ్సిడీ తగ్గిస్తూ భవిష్యత్తులో పూర్తిగా తొలగిస్తామని కేంద్ర ప్రకటించిన దృష్ట్యా ఈ ఆందోళన చేపట్టామన్నారు. జిల్లా కార్యదర్శి దువ్వా శేషుబాబ్జీ మాట్లాడుతూ ఇప్పటికే అనేకసార్లు పెట్రోలియంతో పాటు గ్యాస్ ధరను కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు. తాజాగా గ్యాస్‌పై పూర్తిగా సబ్సిడీ తొలగిస్తామనడం దారుణమన్నారు. ప్రజలు సబ్సిడీని స్వచ్ఛందంగా వదులుకోవాలన్న మోదీ పిలుపునకు అనూహ్య స్పందన వచ్చిందని, బీజేపీ నాయకులు తాజా నిర్ణయం ఎందుకు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సిలిండర్‌పై సబ్సిడీ కొనసాగించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ధర్నాలో పలివెల వీరబాబు, ఎంవీ రమణ, వాసంశెట్టి సూర్యారావు, కృష్ణ, సతీష్, పద్మనాభం, కె.వీరబాబు, భవాని, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

జిలానీకి మాతృ వియోగం

కాకినాడ సిటీ: టీడీపీ సీనియర్ నేత, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ జహీరుద్దీన్ జిలానీ తల్లి రమీజున్నీసా (85) మంగళవారం ఉదయం కన్నుమూశారు. సాయంత్రం కొత్తూరు మదీనా మసీదు నుంచి అంతిమ యాత్ర జరిపి సాంబమూర్తినగర్‌లోని ముస్లిం శ్మశానవాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు. ఆమెకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె. జిలానీకి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మైనారిటీ వర్గాలకు చెందిన వారు సానుభూతి తెలిపారు.



రమీజున్నీసా (ఫైల్‌ఫొటో)

'విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోతే ఆందోళన'

ఇంద్రపాలెం (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గోదావరి కాలువ గట్టుపై నిర్మించిన పార్కులో వాటరింగ్ చేయడానికి మోటారుకు అవసరమైన విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయడంలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తే ఆందోళన చేపడతామని డీవైఎఫ్ఐ తెలిపింది. ఈ మేరకు డీవైఎఫ్ఐ గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మణికుమార్, భార్గవ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత పాలకవర్గం సమయంలో పంచాయతీ నిధులతో ప్రారంభమైన పార్కులో వివిధ రకాలుగా విడుదలైన నిధులతో కొంతవరకు అభివృద్ధి జరిగిందన్నారు. ఆట వస్తువులు, సిమెంటు బెంచీలను 'మన ఊరు-మన బాధ్యత' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్నామన్నారు. పార్కు రక్షణకు, మొక్కల పెంపకానికి పంచాయతీ కార్మికుడిని కేటాయించాలన్న గ్రామస్తుల విన్నపాన్ని అధికారులు పట్టించుకో వట్లేదన్నారు. దీంతో నీటిని యువకులు దూరం నుంచి మోసుకుని రా వాల్సి వస్తున్న దన్నారు. ఇది చూసిన కొంత మంది గ్రామ పెద్దలు మోటారు వేయించడానికి ముందుకు వచ్చారని, దానికి అవసరమైన విద్యుత్ సర్వీసుకు పంచాయతీ ఎన్‌వోసీ ఇవ్వాలి లేదా పంచాయతీ ఆధ్వర్యంలోనైనా విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని కోరారు. మూడు నెలలుగా పంచాయతీ కార్యదర్శికి విన్నవించినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ నెల 5వ తేదీలోపు కార్యదర్శి విద్యుత్ సర్వీసుకు ఎన్‌వోసీ ఇవ్వకపోతే పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ప్రేమించి మోసగించిన యువకుడిపై కేసు నమోదు

కరప: ప్రేమ పేరుతో మోసగించిన యువకుడిపై కేసు నమోదు చేసినట్టు కరప ఎస్ఐ మెల్లం జానకిరామ్ తెలిపారు. కాకినాడ మహాలక్ష్మినగర్ కాలనీకి చెందిన ఒక యువతి కరప మండలం గొర్రిపూడి గ్రామానికి చెందిన ఒక యువకుడు కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో పెళ్లి చేసుకోమని సదరు యువతి కోరగా కులం వేరుకావడంతో చేసు కోవడానికి నిరాకరించాడు. దీంతో బాధితురాలు కరప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కాకినాడ డీఎస్పీ ఆధ్వర్యంలో సదరు యువకుడిపై అత్యాచారం, ఎస్సీ, ఎస్టీ కేసులను నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జానకిరామ్ చెప్పారు.

రూ.5 కోట్లతో 118 సీసీ రోడ్ల నిర్మాణం

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అనంతలక్ష్మి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

కరప: కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 118 సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి తెలిపారు. కరప మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులకు పంచాయతీ 14వ ఆర్థిక సంఘం నిధులు జోడించి 30:70, 50:50 నిష్పత్తిలో ఈ పనులు చేపడుతున్నామన్నారు. కాకినాడ రూరల్ మండలంలో 98 పనులకు రూ.4,36,50,000, కరప మండలంలో 20 పనులకు రూ.59.10 లక్షలు కేటాయించామన్నారు. వారం క్రిత మే రూ.15 కోట్ల విలువైన పనులను ప్రకటించామని, ప్రస్తుత నిధులు దీనికి అదనమన్నారు. ఈ 118 సీసీ రోడ్లను అరట్లకట్ట, నడకుదురు, వలసపాకల, సర్పవరం, రమణయ్యపేట గ్రామాలకు కేటాయించినట్టు చెప్పారు. దీంతో నియోజకవర్గంలోని 43 గ్రామాల్లో సంవత్సరాంతానికి నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తిచేయనున్నామన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో నూరుశాతం సీసీ రోడ్లు పూర్తయిన దృష్ట్యా ఆయా గ్రామాల్లో సీసీ డ్రైన్‌లకు నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల సమస్యలను నెరవేర్చుతున్నామన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని పి.వెంకటాపురం, పండూరు, చీడిగ, పెద్దాపురప్పాడు, వేములవాడ గ్రామాల్లో ఇళ్ల పట్టాలు ఇచ్చి వాటిని మెరక చేశామన్నారు. ఈ ఐదు కాలనీల్లో ఇళ్లు కట్టుకునేవారికి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో రుణాలు మంజూరు చేశామన్నారు. ఈ కాలనీల్లో విద్యుత్ సదుపాయం కోసం ఇప్పటికే మంత్రి కిమిడి కళా వెంకట్రావుతో మాట్లాడామని, ఆయన వెంటనే స్పందించి సీఎండీకి లేఖ రాసి ఇచ్చారన్నారు. బుధవారం సీఎండీ నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి


'చలో ఢిల్లీ' గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

కరప: డిమాండ్ల సాధన కోసం ఈ నెల 9వ తేదీన చేపట్టనున్న 'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు టేకుమూడి ఈశ్వరరావు కోరారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రికను కరపలో బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పార్లమెంట్‌లో చేసిన చట్టాలను అమలుచేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ఉపాధి హామీ పథకానికి రూ.65వేల కోట్లు కేటాయించాలని, ఆహార భద్రత చట్టం ప్రకారం 35 కిలోల బియ్యం, 14 రకాల సరుకులు ఇవ్వాలని, పేద రైతులు, కౌలు రైతులకు రుణాలు మాఫీ చేయాలని, దళితులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని తదితర డిమాండ్లతో చలో ఢిల్లీ చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పొట్లకాయ కృష్ణ, అడబాల రామచంద్రరావు, నవరపు లాజర్, వాకపల్లి యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

యానాం: యానాంలో ఈ నెల 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై పరిపాలనాధికారి కార్యాలయంలో సమీక్ష జరిగింది. పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జీఎంసీ బాలయోగి క్రీడా మైదానంలో జరిగే వేడుకల్లో ఆయా శాఖల ద్వారా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. మంత్రి మల్లాడి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసులు, విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. సమావేశంలో పోలీసు, రెవెన్యూ, మునిసిపాలిటీ, ప్రజాపనులు, విద్యుత్, వ్యవసాయ, ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న పరిపాలనాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు

• సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	శమంతకమణి
శ్రీవీరేశ్వర	నిన్ను కోరి
సత్య (నీలపల్లి)	ఫిదా
దేవీమహల్(తాళ్లరేవు)	నిన్ను కోరి

యానాం సమాచారం


కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి మేనకాగాంధీతో చర్చిస్తున్న మంత్రి మల్లాడి

కేంద్ర మంత్రులతో మల్లాడి భేటీ


కేంద్ర మంత్రి రాధామోహన్‌సింగ్‌తో...

యానాం: పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిశారు. తొలుత స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి మేనకాగాంధీతో భేటీ అయ్యారు. ఈ శాఖకు సంబంధించి పుదుచ్చేరిలో అదనంగా 115 అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. తొలి దశలోనే యానాంకు కొన్ని కేంద్రాలు కేటాయించాలన్నారు. తర్వాత మత్స్య, వ్యవసాయ శాఖల మంత్రి రాధామోహన్‌సింగ్‌తో భేటీ అయ్యారు. సుమారు రెండు సంవత్సరాలపాటు ఒక్కో మత్స్యకారుడికి రూ.3,600 చొప్పున చెల్లించాల్సి ఉందని, ఈ మొత్తాన్ని విడుదల చేయాలని కోరారు. కాగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న తమిళనాడు, పుదుచ్చేరి రైతులతో ముఖ్యమంత్రి నారాయణస్వామి నేతృత్వంలో మంత్రులంతా కలిశారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాల మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలంటూ చేస్తున్న ఆందో ళనకు మద్దతు పలికారు. సమావేశాల్లో మంత్రులు నమఃశివాయ, కందస్వామి, షాజహాన్, కమల్‌కన్నన్, జాన్‌కుమార్ పాల్గొన్నారు.


పింగళి వెంకయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

జాతీయ పతాక రూపకర్తకు ఘన నివాళి

యానాం: జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్యకు అధికారులు, నాయకులు ఘన నివాళులర్పించారు. బుధవారం ఉదయం ఫెర్రీ రోడ్డులో గల ఆయన విగ్రహానికి పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమలానెహ్రూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వెంకయ్య సేవలను వివరించారు. కార్యక్రమంలో సీఐ ఖైదా జం, టౌన్ ఖాజీ ఎంఏ సిరాజుద్దీన్, మట్టపర్తి సుబ్బారావు, ఇస్మాయిల్, యర్రగుంట విశ్వేశ్వరరావు, సమాచార శాఖ అధికారి కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేపు రంగసామి జన్మదిన వేడుక

యానాం: పుదుచ్చేరి ఆలిండియా నమదరాజ్యం (ఎన్ఆర్) కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్.రంగసామి జన్మదిన వేడుకను శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆ పార్టీ యానాం శాఖ అధ్యక్షుడు వెలగా రాజేశ్వరరావు తెలిపారు. సర్కిల్ ది యానాంలో ఉదయం పది గంటల నుంచి జరిగే వేడుకలో పార్టీ కమిటీ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొనాలన్నారు. తొలుత ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెడతామన్నారు.



మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

ఆత్రేయపురం: మధ్యాహ్న భోజనపథకం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంఈవో పి.వరప్రసాదరావు పేర్కొన్నారు. బుధవారం బొబ్బర్లంక, పేరవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తనిఖీచేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం తీరుతెన్నులను ఆయన పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతం పెంచాలని కోరారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో ఆయన సమీక్షించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఆత్రేయపురం మండలంలోని ర్యాలి, వెలిచేరు గ్రామాల్లోని అయ్యప్పస్వామి ఆలయాల్లో బుధవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాల్లో భక్తజన సందడి నెలకొంది

కాపుల నిరసన

ఆత్రేయపురం: కాపులను బీసీల్లో చేర్చాలని కోరుతూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆత్రేయపురం, లొల్ల, వాడపల్లి తదితర గ్రామాల్లో కాపులు కొవ్వొత్తులు చేతబట్టుకుని బుధవారం నిరసన వ్యక్తం చేశారు. లొల్ల నుంచి వాడపల్లి వరకు పాదయాత్రగా వెళ్లి వేంకటేశ్వరస్వామికి వినతిపత్రం అందజేశారు. కాపు జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు ఎస్‌ఐ జేమ్స్ రత్నప్రసాద్ బందోబస్తు నిర్వహించారు. కాపు నేతల ఇళ్లవద్ద నిఘా ఉంచారు.


తల్లిపాల వారోత్సవాలు

ఆత్రేయపురం తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ఉచ్చిలి, పులిదిండి గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సర్పంచ్‌లు ఉర్రింకల త్రిమూర్తులు, కనుమూరి ప్రసాద్‌వర్మ పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అన్నఅమృత హస్తం ద్వారా గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు.

గాయపడిన మహిళ మృతి

ఆత్రేయపురం: గ్యాస్‌పై వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడిన వివాహిత మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్రేయపురం గ్రామానికి చెందిన గొట్టిముక్కల లక్ష్మి(58) మంగళవారం స్థానిక జ్ఞానపీఠంలో వంటచేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి తీవ్రంగా గాయపడింది. స్థానికులు రాజమహేంద్రవరం ఆసుపత్రికి తీసుకునివెళ్లగా చికిత్స పొందుతూ మృతిచెందింది.

కొత్తపేట పంచాయతీ కార్యదర్శిగా రామన్



కొత్త పేట: కొత్తపేట మేజర్ పంచాయతీ కార్యదర్శిగా వేగుళ్ల వెంకటరామన్ తిరిగి నియమితులయ్యారు. ఈయన గతంలో కార్యదర్శిగా పనిచేసినచోట కొన్ని ఖర్చులకుగాను బిల్లులు చూపనందుకు జిల్లా కలెక్టర్ విధులనుంచి తప్పించి ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ ఓవీవీ సత్యనారాయణను ఇన్‌చార్జి కార్యదర్శిగా నియమించారు. అయితే బిల్లులు అన్నీ సమర్పించడంతో సంతృప్తి చెందిన కలెక్టర్ తిరిగి కొత్తపేట కార్యదర్శిగానే కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రామన్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.

• సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	నిన్ను కోరి
అక్షర-2	వైశాఖం
పద్మశ్రీ	వాసుకీ
వెంకటేశ్వర	ఫిదా

డిప్యూటేషన్‌లో సిబ్బంది.. రోగుల అవస్థ

ఆలమూరు: ఆలమూరు మండలం పెదపళ్ల పీహెచ్‌సీలో సిబ్బందిని డిప్యూటేషన్‌పై తరలించడంతో రోగులకు వైద్యం అందక అవస్థ పడుతున్నారు. మీజిల్స్, రూబెల్లా టీకాలు వేయడానికి పెదపళ్ల పీహెచ్‌సీలో సిబ్బందిని డిప్యూటేషన్‌పై తరలించారు. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీసం మాత్రలు ఇచ్చే నాథుడే లేకపోవడంతో వెను తిరుగుతున్నారు. పెదపళ్ల పీహెచ్‌సీ పరిధిలో 16 మంది ఉంటే పూర్తిగా డిప్యూటేషన్‌పై తరలించారు. దీంతో వైద్యసేవలు పూర్తిగా నిలిచిపోయాయి. చొప్పెల్ల పీహెచ్‌సీ పరిధిలో 17మంది సిబ్బందిని డిప్యూటేషన్‌పై తరలించారు. అయితే చొప్పెల్లలో కొంత సిబ్బంది ఉండటంతో రోగులకు కనీస మందులు ఇచ్చే పరిస్థితి ఉంది. పెదపళ్లలో అయితే అధ్వాన్నంగా మారింది. ఇప్పటికైనా అధికారులు పరిస్థితిని గుర్తించి తక్షణం కొంత మంది సిబ్బంది డిప్యూటేషన్ రద్దు చేసి పీహెచ్‌సీలో వైద్యం అందించానికి ఏర్పాట్లు చేపట్టాలని కోరుతున్నారు.



పెదపళ్ల పీహెచ్‌సీలో ఖాళీగా ఉన్న కుర్చీలు

వాడపల్లి ఆలయంలో సమస్యల తిష్ఠ





వాడపల్లి వెంకన్న ఆలయంలో శునకాల అలజడి
అమరవీరుల స్థూపం వద్ద చెప్పులు విడిచిన భక్తులు

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి తరలివచ్చే భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆలయం వద్ద మౌలిక సదుపాయాలు లేవు. ఆలయం బయట అపారిశుధ్యం నెలకుంది. పాదరక్షల స్టాండులు ఏర్పాటు చేయలేదు. శునకాలు ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించి భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కొందరు అమరవీరుల స్థూపం వద్ద చెప్పులు విడిచి వెళ్లడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈవో ముదునూరి సత్యనారాయణరాజు సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.



ర్యాలి వద్ద పొంచిఉన్న ప్రమాదం

ఆదమరిస్తే అంతే సంగతులు

ఆత్రేయపురం: ఆత్రేయపురం మండలం ర్యాలి ఆర్‌అండ్‌బీ రోడ్డు వద్ద ప్రమాదం పొంచి ఉంది. ఆదమరిచి ప్రయాణిస్తే అంతే సంగతులు. స్థానిక బంగారమ్మగుడి మలుపులో ఆర్‌అండ్‌బీ రోడ్డు అప్రోచ్ విరిగిపోయింది. ప్రధాన కాల్వనుంచి పంటకాల్వకు తూరల ద్వారా సాగునీరు వెళ్తుంది. తూరలు పగిలిపోయి అప్రోచ్ జారిపోవడంతో పెనుప్రమాదం పొంచి ఉంది. నిత్యం ఈ రహదారిపై ర్యాలి, అంకంపాలెం, నార్కెడుమిల్లివాసులు తరచూ ప్రయాణిస్తూ ఉంటారు. ప్రసిద్ధి పుణ్యక్షేత్రం ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయానికి రాష్ట్ర నలుమూలలనుంచి టూరిస్టులు సందర్శిస్తూ ఉంటారు. అధికారులు మాత్రం హెచ్చరిక సూచిస్తూ రెండు కర్రలు పాతి చేతులు దులుపుకున్నారు. తక్షణమే కల్వర్టును నిర్మించి ప్రమాదాలను నివారించాలని ఈప్రాంతవాసులు కోరుతున్నారు.


సమస్యలపై దృష్టి పెట్టండి: బండారు



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి బండారు

కొత్త పేట: గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న మౌలిక సమస్యలపై బూత్‌కమిటీలు దృష్టి సారించాలని కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు పేర్కొన్నారు. బుధవారం వాడపాలెంలో బూత్‌కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా బండారు మాట్లాడుతూ సెప్టెంబరు నెలలో జరిగే ఇంటింటా తెలుగుదేశం పర్యటనను విజయవంతం చేయడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో బండారు సంజీవ్, సర్పంచ్ అజ్జరపు అర్జున్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి, బడుగు సాధుబాబు, బండారు వీరబాబు, కడియం భాస్కర్, ఆదిన సూర్యనారాయణ, బండారు బ్రహ్మాజీ, బండారు బులితాత, చీకట్ల అబ్బు, కోరం జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్‌గా సత్యనారాయణరెడ్డి



రావులపాలెం రూరల్: రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా సత్యనారాయణరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన కేపీ దాశరథి పదవీ విరమణ చేయడంతో సత్యనారాయణరెడ్డి ప్రిన్సిపాల్ బాధ్యతలు స్వీకరించారు. అధ్యాపకులు, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ నల్లమిల్లి సూర్యనారాయణరెడ్డి తదితరులు ఆయనను అభినందించారు.

ఆటో దగ్ధంపై కేసు నమోదు

కొత్త పేట: పాతకక్షల నేపథ్యంలో గుర్తుతెలియని దుండగులు ఆటో దగ్ధానికి పాల్పడినట్టు ఏఎస్‌ఐ టి.సాంబశివరావు తెలిపారు. వివరాల ప్రకారం మండలపరిధి అవిడి పెదపేటకు చెందిన చిల్లి ప్రసాదరావు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి ఇంటి బయట ఆటో పెట్టుకుని నిద్రిస్తుండగా ఒంటి గంటన్నర సమీపంలో అటువైపు వెళ్లే బాటసారులు ఆటో అంటుకుపోతుందని అరవడంతో బయటకు వచ్చి చూడగా, తన ఆటోపై ఎవరో పెట్రోల్‌పోసి దగ్ధం చేయడానికి పాల్పడ్డారని, పాతకక్షల నేపథ్యంలో ఇది జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆటో పాక్షికంగా దగ్ధమైంది. దీనిపై కేసునమోదు చేసి విచారణ చేస్తున్నట్టు ఏఎస్‌ఐ సాంబశివరావు తెలిపారు.

పాఠశాలలో ఇంగ్లిష్ క్లబ్ పోటీలు



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న దృశ్యం

రావులపాలెం రూరల్: రావులపాలెం రవీంద్రభారతి పాఠశాలలో ఇంగ్లిష్ క్లబ్ పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 1వ తరగతినుంచి 9వ తరగతివరకు చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లిషులో పలు కాంపిటీషన్ పరీక్షలు నిర్వహించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జడ్‌ఐ శ్రీనివాస్, డీన్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.



బాపూజీని సన్మానిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల కమిటీ సభ్యులు

ఉపాధ్యాయుడు బాపూజీ సేవలు ప్రశంసనీయం

కొత్త పేట: స్థానిక గోగివారిపేట ఎంపీపీ పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయుడు పీవీఎస్ బాపూజీని స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల యాజమాన్య కమిటీ ఘనంగా సత్కరించింది. విద్యార్థులందరూ చదువుకునేలా ప్రోత్సహించి వారి అభివృద్ధికి కృషిచేస్తున్న ఉపాధ్యాయుడు బాపూజీ అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బూశి వెంకటరామన్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి బూశి భాస్కరరావు, ఎస్‌ఎంసీ చైర్మన్ ములపర్తి శ్రీనివాస్, ములపర్తి మాణిక్యం, బూశి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం...ప్రజల హర్షం

మండపేట: పట్టణంలో బుధవారం ఉదయం కురిసిన వర్షంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో జనజీవనం స్తంభించింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు వెళ్లే వారు భారీ వర్షంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదే విధంగా పట్టణంలోని రహదారులు జలమయమయ్యాయి. మధ్యాహ్నం తెరిపి ఇవ్వడంతో ప్రజలు కాస్త ఉరట చెందారు. ఈ వర్షం వ్యవసాయ పనులకు ఎంతో ఉపకరిస్తుందని పలువురు రైతులు హర్షం చేస్తున్నారు. రెండు మూడు రోజులుగా ఎండలతో సతమతమవుతున్న ప్రజలకు ఈ వర్షం కాస్త ఊరటనిచ్చింది.



ముస్సిపల్ కమిషనర్‌కు సమస్యలను తెలుపుతున్న అంగన్‌వాడీ సంఘ నాయకులు

అంగన్‌వాడీ కేంద్రాలను కొనసాగించాలి

మండపేట: అంగన్‌వాడీ కేంద్రాలను తొలగించి మోడల్ స్కూల్స్ పేరిట మార్చే విధానాలకు నిరసనగా పట్టణంలోని అంగన్‌వాడీ సిబ్బంది బుధవారం ఆందోళన చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్దకు వచ్చిన అంగన్‌వాడీ సిబ్బంది, సంఘ నాయకులు గేటు ముందు వాటిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్రాల కుదింపు కారణంగా సిబ్బందికి ఇబ్బందులు తలెత్తుతాయని సీఐటీయు నాయకురాలు కె.కృష్ణవేణి, అంగన్‌వాడీ జిల్లా నాయకురాలు బేబిరాణి అన్నారు. ఆందోళన అనంతరం మున్సిపల్ కమిషనర్ వీ.వీ.కన్యాకుమారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకత్వ శిక్షణలో రాజగోపాలరెడ్డికి అవార్డు

రాయవరం: పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో నిర్వహించిన తెలుగుదేశం నాయకత్వ శిబిరంలో తాను ఉత్తమ ప్రతిభా అవార్డు సాధించినట్లు టీడీపీ మండల అధ్యక్షుడు కొవ్వూరి రాజగోపాలరెడ్డి బుధవారం తెలిపారు. రాయవరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాలకు చెందిన టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులకు మూడురోజులపాటు తణుకులో నాయకత్వ లక్షణాలపై శిక్షణ నిర్వహించారు. శిబిరంలో మూడు జిల్లాల నాయకుల్లో ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి పొందిన రాజగోపాలరెడ్డికి ఎక్సైజ్ శాఖ మంత్రి నుంచి ఉత్తమప్రతిభా అవార్డు, బహుమతి అందజేశారు. శిబిరంలో ప్రథమ బహుమతి సాధించి ప్రతిభాఅవార్డు అందుకున్న రాజగోపాలరెడ్డిని ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, పసలపూడి నీటివిని యోగదార్ల సంఘం అధ్యక్షుడు నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ మాకన మీనాక్షి, వైస్‌ఎంపీపీ సత్తి హిమరాణి సావిత్రిదేవి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి వై.ఆర్కేపరమహంస, పలువురు టీడీపీ నాయకులు అభినందించారు.



మంత్రి చేతుల మీదుగా బహుమతిని అందుకుంటున్న రాజగోపాలరెడ్డి

తాతపూడి ఆలయ సమీపంలో చెత్త తొలగింపు

కపిలేశ్వరపురం: మండలంలోని తాతపూడిలో ఒక దాత సహకారంతో బుధవారం ఆలయ సమీపంలోని చెత్త తొలగింపు చేపట్టారు. వ్యాపారరీత్యా విజయవాడలో స్థిరపడిన తాతపూడికి చెందిన మేకా వీరవెంకట సత్యనారాయణ ఇటీవల గ్రామానికి వచ్చారు. మల్లేశ్వరస్వామి ఆలయం సమీపంలోని రహదారి పక్కన చెత్త పేరుకుపోవడాన్ని గమనించారు. దీనిపై స్పందించిన ఆయన రూ 50 వేలతో చెత్త తొలగించే పనులను ప్రారంభించారు. ఆలయ సమీపంలోని ఖాళీ స్థలాన్ని మెరక చేసి మొక్కలు నాటి ఉద్యానవనంగా తీర్చిదిద్దనున్నారు. గ్రామంపై ఉన్న అభిమానంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. దాత సత్యనారాయణను సర్పంచ్ వెన్నేటి సత్యనారాయణ మూర్తి తదితరులు అభినందించారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకుని గ్రామాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ కోరారు.



తాతపూడిలో చెత్త తొలగింపు పనులు చేపట్టిన దాత సత్యనారాయణ

● సినిమా గైడ్

మండపేట

సత్యశ్రీ	వాసుకీ
రాజారత్న	దండుపాళ్యం-2
రాజారత్న	మాయ బజార్
అంబికా	శమంతకమణి
సప్తగిరి	గౌతమ్‌నంద
సప్తగిరి	నిన్ను కోరి
కృష్ణ	బాహుబలి
విజయమహల్	మాయ బజార్

కపిలేశ్వరపురం

అంగర: శ్రీభీమేశ్వర	ఫిదా
శ్రీవెంకట మాణిక్యాంబ	గౌతమ్‌నంద

చంద్రన్న బీమా సాయం అందజేత

రాయవరం: మండలంలోని నదురుబాద గ్రామానికి చెందిన సబ్బవరపు హైమావతి మృతి చెందగా ఆమె భర్తకు బుధవారం బీమా తాత్కాలిక సహాయాన్ని సర్పంచ్ జామి సీతారామాంజనేయులు, ఎంపీటీసీ సిరిపురపు శ్రీనివాసరావు నుంచి అందజేశారు. మృతురాలు కుటుంబానికి రూ.5వేల తాత్కాలిక సహాయం మంజూరవగా ఆమె భర్తకు సర్పంచ్, ఎంపీటీసీలు సొమ్మును అందజేశారు. కార్యక్రమంలో బీమామిత్ర లక్ష్మీ పాల్గొన్నారు.

నేడు టీడీపీ ఎస్సీసెల్ మండల సమావేశం

రాయవరం: మాచవరం గ్రామంలో టీడీపీ మండల ఎస్సీసెల్ సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు కోడి చిన్నఅప్పారావు బుధవారం తెలిపారు. మాచవరం శివాలయం సమీపంలో ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి కార్యవర్గ సభ్యులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాలతోపాటు ఎస్సీల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చిస్తామన్నారు.

మద్యం మత్తులో కాలేజీ విద్యార్థులను ఢీకొట్టిన యువకులు

మండపేట: మండపేట-ఆలమూరు రోడ్డులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో ఇద్దరు కాలేజీ విద్యార్థులు గాయపడ్డారు. మండపేట-ఆలమూరురోడ్డులో వున్న విజ్ఞాన్ కాలేజీకి చెందిన ఇద్దరు విద్యార్థులు బుధవారం ఉదయం కాలేజీ నుంచి రోడ్డు దాటుతుండగా రావులపాలెంకు చెందిన ముగ్గురు యువకులు మద్యం మత్తులో వారిని ఢీకొట్టారు. గాయపడ్డ విద్యార్థులను కాలేజీ యాజమాన్యం ఆసుపత్రికి తరలించింది. యువకులు పారిపోతుండగా స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మండపేట సీఐ గీతా రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థులను ఢీకొట్టిన ముగ్గురు యువకులలో ఇద్దరు పట్టుబడగా, ఒకరు పరారవగా, అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

దేవిశ్రీ ప్రసాద్ జన్మదిన వేడుకలు

రాయవరం: సినీ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ జన్మదిన వేడుకలు బుధవారం రాయవరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా వాలంటరీ బ్లడ్ డోనర్స్ అసోషియోషన్ అధ్యక్షుడు వెలగల ఫణికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంజయ్ గాంధీ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులు, అసోసియోషన్ నాయకులు కేక్‌ను కత్తిరించారు. అనంతరం ఫణికృష్ణారెడ్డి చేతుల మీదుగా వృద్ధులకు పండ్లు, రొట్టెలు, పాలప్యాకెట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గొర్తి భాస్కర్, గేలం సుబ్బారాయుడు, పడాల సుబ్రహ్మణ్యం, కొల్లి ఆనంద్, పసుపులేటి చిన్నారావు, కె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.



సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేస్తున్న దృశ్యం



తల్లిపాల విశిష్టతను తల్లులకు వివరిస్తున్న అంగన్‌వాడీలు

తల్లిపాలే చిన్నారులకు అమృతం

రాయవరం: రాయవరంలో అంగన్‌వాడీ వర్కర్సు, ఆయాల ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ సంఘం నాయకురాలు సలుమూరి కృష్ణకుమారి మాట్లాడుతూ తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. బిడ్డలకు పాలివ్వడం వల్ల తల్లుల్లో ఉన్న అపోహలను గర్భిణులకు వివరించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయాలు, కార్యకర్తలు, బాలింతలు పాల్గొన్నారు.



జాతీయపతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతిని నిర్వహిస్తున్న కామన

పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయం

మండపేట: జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతిని మండపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కామన ప్రభాకరరావు నేతృత్వంలో బుధవారం నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో వెంకయ్య చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. దేశం కోసం అహర్నిశలు శ్రమించారని కామన కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యేరుబోతు రాజబాబు, ముగ్గుళ్ల గణేష్, అలమండ మణికంఠ, వాసంశెట్టి రవీంద్ర, సీహెచ్.కోండ, కె.దుర్గాప్రసాద్, సుబ్రహ్మణ్యం, కె.బాబీ, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ టీఆర్ విగ్రహాన్ని అవమానించడం హేయం

కపిలేశ్వరపురం: అంగరలో ఎన్టీఆర్ విగ్రహానికి అవమానం జరగడం అమానుషమని బీజేపీ కపిలేశ్వరపురం మండల శాఖ ఖండించింది. బుధవారం అంగరలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ విగ్రహాన్ని అవమానించడం సామాజిక వర్గాల మధ్య చిచ్చుపెట్టేందుకే అన్నారు. ఇలాంటి సంఘటనకు పాల్పడిన దోషులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుణ్ణం బాపిరాజు, ఉపాధ్యక్షుడు చిలుకూరి సత్తిబాబు, గ్రామకమిటీ అధ్యక్షుడు ఉండమట్ల నాగబాబు, జిల్లా సహకార సంఘ కన్వీనర్ ముత్యాల పుల్లయ్య చౌదరి, జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు సూరిబాబు, మండపేట నియోజకవర్గ కన్వీనర్ రెడ్డి వీర వెంకటసత్యప్రసాద్, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

రెయిన్‌పాల్ కేంద్రం పరిశీలన



తాళ్లరేవు: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని రెయిన్‌ఫాల్ కేంద్రాన్ని ఏఎస్‌వో సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. కేంద్రం చుట్టు ఉన్న చెత్తను రెవెన్యూ సిబ్బంది సహకారంతో తొలగించారు. రెయిన్ ఫాల్‌ను పరిశీలించి జూన్ నెల కంటే జూలైలో వర్షపాతం తక్కువగా ఉందన్నారు. కేంద్రాన్ని మరింతగా ఆధునికీకరిస్తామని ఏఎస్‌వో తెలిపారు.

పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయం

● ఘనంగా జాతీయ జెండా రూపకర్త జయంతి ● పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు



ముమ్మిడివరంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రమణమూర్తి



ఐ.పోలవరంలో మాట్లాడుతున్న ఎంపీడీవో అప్పారావు

ముమ్మిడివరం: జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతిని ముమ్మిడివరం రఘుపతి వెంకటరత్నంనాయుడు మహిళా కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలల ప్రిన్సిపాల్ వై.రమణమూర్తి మాట్లాడుతూ పింగళి వెంకయ్య బహు బాషా వేత్త అని, భారతదేశ జాతీయ జెండాను రూపకల్పన చేశారని ఆయన చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో భారతీయుల్లో దేశభక్తిని పెంపొందించారన్నారు. కార్యక్రమంలో కళాశాలల కరస్పాండెంట్ టి.చక్రవర్తి, డైరెక్టర్ గణేశుల బ్రహ్మానందం, అధ్యాపకులు కె.దుర్గ, అనూష, టి.శ్రీదేవి, డీవీ శ్రీరామమూర్తి, కె.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఐ.పోలవరం: జాతీయ పతాకం రూపశిల్పి పింగళి వెంకయ్య మహోన్నత వ్యక్తి అని ఎంపీడీవో కె.అప్పారావు కొనియాడారు. పశువుల్లంక జడ్పీ పాఠశాల వద్ద బుధవారం పింగళి వెంకయ్య జయంతి ఉత్సవాలు నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం ఎన్.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 1921లో పింగళి వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపొందించారన్నారు. జాతీయ ఉద్యమంలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మోర్త ధర్మారావు, ఎం.బాలయోగి, ఎస్ఎన్ మునేశ్వరరావు, ఎంపీటీసీ అద్దంకి నాగమణి, బీరీ చిన్నారావు, కర్నీడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

'ఎంఆర్ వ్యాక్సినేషన్ ను జయప్రదం చేయాలి'

తాళ్లరేవు: గ్రామీణ ప్రాంత పీఎంపీ వైద్యులందరూ ప్రభుత్వం చేపడుతున్న మీజిల్స్-రుబెల్లా వ్యాక్సినేషన్ లో భాగస్వాములు కావాలని కాకినాడ అరుణ ఆసుపత్రి డాక్టర్ సీహెచ్.శేషగిరిరావు అన్నారు. బుధవారం నీలపల్లిలో పీఎంపీ వైద్యుల అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఎస్.ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశానికి వైద్యులు శేషగిరిరావు, హిమబిందు, టివీ. గోపీనాద్ ముఖ్యఅతిథులుగా హాజరై పీఎంపీలకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో పీఎంపీ జిల్లా అధ్యక్షుడు కె.బాబు, జనరల్ సెక్రటరీ బల్లా శ్రీనివాస్ తాళ్లరేవు పీఎంపీ సభ్యులు ఎస్‌కె.రహమాన్‌షరీఫ్, గుత్తుల సూర్యనారాయణ, యానాం పీఎంపీలు సీహెచ్.శ్రీనివాసరావు, ఎస్.రాంబాబు, డి.త్రిమూర్తులు, పాల్గొన్నారు.

కాట్రేనికోన: పల్లంకుర్రు పీహెచ్‌సీ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 3నుంచి 8వ తేదీ వరకు మీజిల్స్-రూబెల్లా వ్యాధి నిరోధక టీకాలు వేస్తారని పీహెచ్‌సీ వైద్యాధికారి కె.పార్వతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిది నెలలనుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికీ నిర్దేశించబడిన ప్రాంతాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన ఏఎన్ఎంలు ఈ టీకాలు వేస్తారని ఆమె తెలిపారు. పాఠశాలలు, ఏడబ్ల్యూడబ్ల్యూ సెంటర్లు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఈ వ్యాక్సిన్ వేస్తారన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.



తాళ్లరేవు మండలం నీలపల్లిలో మాట్లాడుతున్న డాక్టర్ శేషగిరిరావు

కాపుల నిరసన ర్యాలీ

ముమ్మిడివరం: రిజర్వేషన్ సాధనకు కాపునేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన అమరావతి పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నపల్లిలో బుధవారం కాపుల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎంపీటీసీ గొలకోటి సాయిబాబా ఆధ్వర్యంలో గ్రామంలో నిరసన ర్యాలీ నిర్వహించి పేరంటాళ్లమ్మ గుడిసెంటర్‌లో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చిన్నారులు, గ్రామస్థులు ఖాళీ కంచాలను గరిటెలతో కొట్టి నిరసన తెలిపారు. ముద్రగడ పాదయాత్రను జరగనివ్వాలని, కాపులపై పెట్టిన అక్రమకేసులు ఎత్తివేయాలని, కాపులకు రిజర్వేషన్ అమలుచేయాలని నినాదాలుచేశారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల హామీని వెంటనే అమలుచేయాలని అన్నారు. కార్యక్రమంలో గొలకోటి వెంకటేశ్వరరావు, గాలిదేవర లక్ష్మణ్, గణేశుల బ్రహ్మానందం, యేడిద దొరబాబు, గొలకోటి సత్తియ్యనాయుడు, బళ్ల వెర్రబ్బాయి, గాలిదేవర మంగయ్యనాయుడు, బొర్రా విష్ణు, దార్ల రెడ్డి, వెన్నా శ్రీనివాస్ పాల్గొన్నారు.

రూ.500 కోట్లతో బ్రాహ్మణ కార్పొరేషన్



టి.కొత్తపల్లిలో క్రెడిట్ సొసైటీ పత్రాలు అందిస్తున్న రవిప్రసాద్‌శర్మ

ఐ.పోలవరం: బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పేద బ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేషన్ ముమ్మిడివరం నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగాభట్ల రవిప్రసాద్‌శర్మ పేర్కొన్నారు. టి.కొత్తపల్లిలో బ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో బుధవారం సంక్షేమపథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పేద విద్యార్థులకు భారతి విద్యాపథకం ద్వారా ఆర్థికసాయం అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. వేద విద్యను ప్రోత్సహించేందుకు వేదవ్యాస పథకం అమలవుతోందని అన్నారు. ప్రభుత్వం రూ.500 కోట్లతో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుచేసినట్టు చెప్పారు. అనంతరం సభ్యులకు క్రెడిట్ సొసైటీ షేర్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మాగి సత్యప్రసాద్, పాకల గోపి, దుడ్డ ప్రసాద్, అయినవిల్లి శ్రీనివాస్, పసులూరి సాయి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	ఫిదా
శ్రీకృష్ణ	దండుపాళ్యం-2

బిడ్డకు తల్లి పాలే శ్రేష్ఠం

ముమ్మిడివరం: బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠమని, పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి అన్నారు. తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో బుధవారం నిర్వహించిన ర్యాలీలో చైర్‌పర్సన్ పాల్గొని మాట్లాడారు. ఐసీడీఎస్ పీవోలు టి.శారద, వై.విజయశ్రీలు మాట్లాడుతూ తల్లిపాలలో పోషకవిలువలు, రోగనిరోధక శక్తిని ఇచ్చే గుణాలు ఉంటాయని, తల్లిపాల వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ పి.రవివర్మ, కొత్తలంక సీహెచ్‌వో బి.సుజనావిక్టోరియా, పి.పద్మావతి, ఎన్.ఉమాదేవి, కె.కుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పీతల పెంపకందారులకు అవగాహన

కాట్రేనికోన: పీతల పెంపకం రైతులకు ఎన్ఎఫ్‌డీబీ, మత్స్యశాఖల ఆధ్వర్యంలో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై మూడురోజులు అవగాహన, శిక్షణ నిర్వహించనున్నట్టు మత్స్యశాఖ అభివృద్ధి అధికారి సీహెచ్ రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 3,4,5 తేదీల్లో ఈ అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పీతల పెంపకం రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మురమళ్ల విద్యార్థిని జ్యోతిర్మయికి ఎంటెక్‌లో గోల్డ్ మెడల్

ఐ.పోలవరం: ఆంధ్రా యూనివర్సిటీ 83-84వ స్నాతకోత్సవం సందర్భంగా ఎంటెక్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో మురమళ్ల గ్రామానికి చెందిన ఆకెళ్ల సీతారామలక్ష్మి జ్యోతిర్మయి ప్రథమస్థానం సాధించింది. ఈ సందర్భంగా జ్యోతిర్మయికి ఏయూ వీసీ విక్రమ్ దేవోవర్మ బంగారు పతకాన్ని, షుగర్‌కేన్ రీసెర్చ్ స్టేషన్ అనకాపల్లి గోల్డెన్ జూబ్లీ ఎండోమెంట్ ప్రైజ్‌ను బహూకరించారు. జ్యోతిర్మయిని తల్లిదండ్రులు ఆకెళ్ల లక్ష్మీనారాయణ, సుభద్ర, గ్రామస్థులు తదితరులు అభినందించారు.



స్నాతకోత్సవంలో బంగారుపతకం అందుకుంటున్న జ్యోతిర్మయి

కోకో సాగుపై రైతులకు శిక్షణ



రైతులకు శిక్షణ ఇస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్

ముమ్మిడివరం: కొబ్బరితోటలో కోకోను అంతరపంటగా సాగుచేయడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చునని ఉద్యానవనశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ శ్రీనివాసులు సూచించారు. స్థానిక ఎంఈవో కార్యాలయ ఆవరణలో బుధవారం కోకో రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి శ్రీనివాసులు అధ్యక్షత వహించి మాట్లాడారు. కోకో మొక్కలను సరైన సమయంలో కొమ్మలు కత్తిరించడం ద్వారా మొక్కలు బాగా పలవలు తొడిగి ఎక్కువ దిగుబడులు ఇస్తాయన్నారు. కొమ్మలు కత్తిరించడానికి ప్రత్యేక పరికరాలు ఉపయోగించాలని సూచించారు. కోకో సాగులో ఎరువుల యాజమాన్య పద్ధతులపై పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యానవనశాఖ అధికారి పి.అమర్‌నాధ్, కౌన్సిలర్ సానబోయిన సునీలాదేవి, రైతులు, ఎంపీహెచ్‌ఈవోలు పాల్గొన్నారు.

టీటీఆర్‌కు ఘన నివాళి



ఆటవస్తువులు పంపిణీచేస్తున్న రమణికుమారి

ముమ్మిడివరం: ప్రముఖ పారిశ్రామికవేత్త, సినీ నిర్మాత తాడి తాతారావు వర్ధంతిని ముమ్మిడివరంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. టీటీఆర్ ఘాట్‌లో తాతారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు తాతారావు సేవలను కొనియాడారు. కుటుంబసభ్యులు, అభిమానులు పలు సేవాకార్యక్రమాలు చేపట్టారు. కుమార్తె అల్లాడ రమణికుమారి 40మంది పేదవృద్ధులకు గొడుగులు, ముమ్మిడివరం పీవోఎం చిల్డ్రన్స్‌హోమ్ అనాథ పిల్లలకు ఆటవస్తువులు పంపిణీచేశారు. కార్యక్రమంలో తాడి నాగేశ్వరరావు, గంజి శ్రీనివాసరావు, దంగుడుబియ్యం శ్రీనివాసరావు, తాడి సత్యనారాయణమ్మ, తాడి పెదనరసింహారావు, తాడి కాశీవిశ్వేశ్వరరావు, కోలా సాయిబాబు, అల్లాడ రాజ్‌వర్ధన్, అల్లాడ ప్రజ్వల్ పాల్గొన్నారు.

గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపికపై గ్రామసభలు

తాళ్లరేవు: ఈ నెల 7వ తేదీన మండలంలోని 17గ్రామాల్లో గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపికపై మండలస్థాయి అధికారులతో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్.చినబాబు బుధవారం తెలిపారు. స్మార్ట్ పల్స్ సర్వే జాబితాను అనుసరించి లబ్ధిదారులను ఎంపిక చేస్తారని చెప్పారు. చొల్లంగి, చొల్లంగిపేటలో ఎంపీడీవో చినబాబు, జి.వేమవరం, కోరింగిలో మండల ఇంజనీర్ ఎన్.వెంకటేశ్వరరావు, గాడిమొగ, పటవలలో గృహనిర్మాణ ఎఈ సంషుద్దీన్, పోలేకుర్రు, పి.మల్లవరంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మారుతీరామ్, తాళ్లరేవులో తహసీల్దార్ ఎల్.జోసఫ్, జార్జీపేట, నీలపల్లిలో ఈవోపీఆర్‌డీ జె.వెంకటేశ్వరరావు, లచ్చిపాలెంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.మంగారత్నం, సుంకరపాలెంలో యు.వి.అరుణ, ఉప్పంగలలో సీహెచ్.నాగలక్ష్మి, ఇంజరంలో ఎంఈవో ఎ.మంగాయమ్మ, పిల్లంక, గోవలంకలో వ్యవసాయాధికారి ఎ.శిరీష గ్రామసభలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామసభలకు ప్రజలందరు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.



గణపతి ఉత్సవాలకు రాటముహూర్తం

బిక్కవోలు: కొంకుదురు మార్కెట్ సెంటర్‌లోని గణపతి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు బుధవారం రాట ముహూర్తం చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చిన్నం వీరభద్రారెడ్డి మాట్లాడుతూ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు ఉత్సవ కమిటీ సభ్యులు ద్వారంపూడి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సమస్యల వలయంలో గ్రామాలు

● దత్తతకు నోచుకోని వైనం

పెద్దాపురం రూరల్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛభారత్ నినాదంతో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు తాము జన్మించిన గ్రామానికి మేలు చేస్తే స్వచ్ఛభారత్ సాధించవచ్చని పిలుపునిచ్చారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తున్నారు. అయితే పెద్దాపురం మండలంలో అటువంటి స్ఫూర్తి కనిపించడం లేదు. మండల పరిధిలో 23 గ్రామాలు ఉన్నాయి. వీటిలో ఆర్‌బీ పట్నం గ్రామాన్ని కాకినాడ ఎంపీ తోట నరసింహం దత్తత తీసుకున్నారు. జె.తిమ్మాపురం గ్రామాన్ని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప దత్తత తీసుకున్నారు. ఇప్పటికే హోంమంత్రి ఆ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారు. ఇంకా అనేక గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. కొందరు అధికారులు గ్రామాలను దత్తత తీసుకున్నా వారి వల్ల ఒరిగింది ఏమీ కనిపించడం లేదు. పైగా కొన్ని గ్రామాలకు దత్తత అధికారులు వెళ్తున్న దాఖలాలు కనిపించడం లేదు. దీంతో గ్రామాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి.పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో పలు భారీ, మధ్యతరహా పరిశ్రమలు ఉన్నాయి. పారిశ్రామికవేత్తలు గ్రామాలను దత్తత తీసుకుంటే మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. కనీసం ఒక్కో పారిశ్రామికవేత్త ఒక్కో గ్రామాన్నైనా దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.



మేజర్ గ్రామ పంచాయతీ జి.రాగంపేట



ఉపాధ్యాయులతో డీవైఈవో సమీక్ష

విద్యార్థులను తీర్చిదిద్దాలి:డీవైఈవో

సామర్లకోట: స్థానిక యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యా ప్రగతి తీరును పరిశీలించిన ఉపవిద్యాశాఖాధికారి దడాల వాడపల్లి పాఠశాల అధ్యాపక బృందాన్ని అభినందించారు. బుధవారం పాఠశాల సందర్శించిన డీవైఈవోకు పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు 9.8 జీపీఏ సాధించి ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్టు పరిచయం చేయగా పాఠశాల అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఆయా సబ్జెక్టుల వారీ ప్రగతి తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యు.సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయుడు తాళ్లూరి వైకుంఠం, జాన్ కెనడీబాబు, రాజేశ్వరి, తేజోలత తదితరులు పాల్గొన్నారు. పాఠశాలలో కెరీర్ ఫౌండేషన్ కోర్సు నిర్వహించడాన్ని డీవైఈవో అభినందించారు.

మరిడమ్మ ఆదాయం రూ. 75లక్షలు

పెద్దాపురం: మరిడమ్మ అమ్మవారి దేవస్థానం ఆదాయం రూ.75లక్షల వచ్చినట్టు దేవస్థానం కార్యనిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ ఆర్.పుష్పనాథం తెలియజేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జూన్ 24 వతేదీ నుంచి జూలై నెలాఖరు వరకు అమ్మవారి జాతర వైభవంగా జరిగిందన్నారు. అమ్మవారికి వచ్చిన ఆదా యాన్ని బుధవారం దేవస్థానం కార్యాలయంలో లెక్కించినట్టు తెలిపారు. టిక్కెట్ల అమ్మకం ద్వారా 57లక్షల 76వేల 853 రూపాయలు, హుండీ ద్వారా 14లక్షల 57 వేల రూపాయలు, అమ్మవారికి మొక్కుల ద్వారా వచ్చిన వివిధ వస్తువులు వేలం వేయడం ద్వారా రూ.3లక్షల వచ్చిందని చెప్పారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 8లక్షల 44వేలు ఎక్కువ ఆదాయం వచ్చిందన్నారు. ఆదాయం లెక్కింపులో అమ్మవారి జాతర ప్రత్యేక అధికారి, దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు, పాల్గొన్నారు.

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	ఫిదా
జయలక్ష్మి 2	వాసూకీ
సత్యకృష్ణ	గౌతమ్‌నంద
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	వాసూకీ
శ్రీలలిత	శమంతకమణి
అరుణ	రాధ
వీరభద్ర	నిన్ను కోరి
శోభ	ఫిదా



సామర్లకోటలో ఎమ్ఆర్ వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

రెండోరోజు కొనసాగిన ఎమ్మార్ వ్యాక్సినేషన్

సామర్లకోట: మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ రెండవ రోజైన బుధవారం నిర్వహించారు. మొదటి రోజు 5483 మంది విద్యార్థులకు ఎమ్.ఆర్.వ్యాక్సినేషన్ టీకాలు ఇవ్వగా, రెండవ రోజైన బుధవారం 3235 మంది విద్యార్థులకు వ్యాక్సినేషన్ పూర్తి చేయడం ద్వారా సరాసరిన 96.45 శాతం లక్ష్యాన్ని సాధించారు. రెండవ రోజు వ్యాక్సినేషన్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల సమష్టి కృషితో విజయవంతమైంది. పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయుల సౌజన్యంతో వ్యాక్సినేషన్ సిబ్బందికి భోజన సదుపాయాలను కల్పించారు. కాగా గురువారం, శుక్రవారంలలో అంగన్‌వాడీ కేంద్రాలలో వ్యాక్సినేషన్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అంగన్‌వాడీ చిన్నారులు వయస్సు తక్కువ కావడంతో వ్యాక్సినేషన్ ఇచ్చిన అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. కాగా, మంగళవారం వ్యాక్సినేషన్ ప్రక్రియ జాప్యం కావడంపై వైద్య ఆరోగ్యశాఖాధికారులు తీవ్రంగా పరిగణించారు.



ఫ్యాక్టరీ స్థలాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

'ప్రజల ఉద్యమానికి సీపీఎం మద్దతు'

పెద్దాపురం: స్థానిక రెవెన్యూ డివిజన్‌లోని మర్రిపూడిలో గోదావరి బయో మెడికల్ వ్యర్థాల శుద్ధి కార్మాగారం ఏర్పాటును వ్యతిరేకిస్తున్న ప్రజా ఉద్యమానికి సీపీఎం మద్దతు ఇస్తుందని సీపీఎం కార్యదర్శి డి.శేషబాబ్జి అన్నారు. ఆయన బుధవారం ప్రతిపాదిత ఫ్యాక్టరీ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మర్రిపూడి, చినబ్రహ్మాదేవం, రాయభూపాలపట్నం గ్రామస్తులతో చర్చించారు. చర్చలో పాల్గొన్న మహిళా రైతు నాగమణి మాట్లాడుతూ తన పొలాన్ని చేర్చి ఈ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందన్నారు. తనకు తెలియకుండా తన పొలం మధ్యలో తూరుల వేసి దారి ఏర్పాటు చేశారన్నారు. దీనిపై జాయింట్ కలెక్టరుకు ఫిర్యాదు చేశానన్నారు. ఈప్రాంతంలో మర్రిపూడి, చినబ్రహ్మాదేవం, మేడపాడు, రాయభూపాలపట్నం, కొండపల్లి, వాలుతిమ్మాపురం. ఆనూరు, జి.కొత్తూరు పంచాయతీలు ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా తీర్మానాలు చేశాయని రైతులు తెలిపారు. ప్రజల ఆందోళనలను పరిగణలోకి తీసుకుని నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతులు జి.కాటంరాజు, ఎన్.సూరిబాబు, జి.సత్తిబాబు, ఎస్.శ్రీనివాసు పాల్గొన్నారు.

సామర్లకోటలో భారీ వర్షం

లోతట్టు ప్రాంతాలు జలమయం



భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం

సామర్లకోట: పట్టణంలో బుధవారం ఉదయం గంటపైబడి భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నెం.2 మార్కెట్టు, జయలక్ష్మి థియేటర్ రోడ్డు, ప్రకాష్‌నగర్, వీర్రాఘవపురం నుంచి నీలమ్మ చెరువుకు వెళ్లే ప్రధాన రహదారులపై సుమారు రెండు అడుగుల ఎత్తున మురుగునీరు ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మురుగునీరు మార్కెట్టులోకి ప్రవహించింది. దీంతో మార్కెట్టు వ్యాపారం పూర్తిగా స్తంభించింది. బుధవారం కురిసిన భారీ వర్షానికి వ్యవసాయ పనులకు కొంతమేర అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే నాట్లు పూర్తయిన, వెదజల్లు పద్ధతిలో సాగు అయిన పొలాల్లో ఈ వర్షాలు కొంత మేలు చేకూరుస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కర పెండలం దుంప పంటకు ఈ వర్షం ఎంతో మేలు చేస్తుందని రైతులు పేర్కొన్నారు.

ప్రకృతి సేద్యంపై అవగాహన అవశ్యం

వ్యవసాయ సహాయ సంచాలకురాలు భవాని



సామర్లకోట: ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవడం ద్వారా రైతులు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను సాధిచాలని వ్యవసాయ సహాయ సంచాలకురాలు భవాని పేర్కొన్నారు. అచ్చంపేట పశు వసతి గృహంలో ప్రకృతి వ్యవసాయం గోఆధారిత వ్యవసాయం బుధవారం సర్పంచ్ పోతల నాగమహేశ్వరి అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏ.డీ. మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన ఏర్పరిచారు. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి కమ్యూనిటీ రిసోర్సు పర్సన్లుగా హాజరైన విజయలక్ష్మి, రామారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో రసాయన ఎర ువులు, పురుగుమందులు వినియోగించకుండా స్వచ్ఛమైన పంటలు పండించాలన్నారు. నాణ్యమైన ఆరోగ్యవంతమైన పంటలకు గిట్టుబాటు ధర లభించి రైతులు మేలు పొందుతారన్నారు.

గణపతి ఉత్సవాలకు రాటముహూర్తం

బిక్కవోలు: కొంకుదురు మార్కెట్ సెంటర్‌లోని గణపతి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు బుధవారం రాట ముహూర్తం చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చిన్నం వీరభద్రారెడ్డి మాట్లాడుతూ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు సతీవియోగం

పెద్దాపురం రూరల్ : సిరివాడ మాజీ సర్పంచ్ ఇనకొండ రామారావుకు సతీ వియోగం కలిగింది. ఆయన భార్య చంద్రావతి (50) బుధవారం మృతి చెందారు. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె మృతిపట్ల పలువురు సంతాపం తెలియజేశారు.

రెయిన్‌పాల్ కేంద్రాన్ని పరిశీలించిన ఏఎస్‌వో

తాళ్లరేవు: మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలోని రెయిన్‌ఫాల్ కేంద్రాన్ని ఏఎస్‌వో సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. కేంద్రం చుట్టు గడ్డిపేరుకుపోవడంతో రెవెన్యూ సిబ్బంది సహకారంతో తొలగించారు. రెయిన్ ఫాల్‌ను పరిశీలించి జూన్ నెల కంటే జూలైలో వర్షపాతం తక్కువగా ఉందన్నారు. రెయిన్‌ఫాల్ కేంద్రాన్ని మరింతగా ఆధునికీకరిస్తామని ఏఎస్‌వో తెలిపారు.

ముద్రగడ పాదయాత్రను అడ్డుకోవడం దారుణం

● కాపులను బీసీల్లో చేర్చాలంటూ మొగలికుదురులో కొవ్వొత్తుల ర్యాలీ ● అంబాజీపేటలో కంచాలతో నిరసన



మామిడికుదురులో కాపుజేఏసీ నాయకుల కొవ్వొత్తుల ర్యాలీ



ముద్రగడను కలిసిన పి.గన్నవరం కాపు నాయకులు

మామిడికుదురు: కాపులను బీసీల్లో చేర్చాలంటూ కాపు జేఏసీ నాయకులు మొగలికుదురులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రిజర్వేషన్ల సాధనకోసం ముద్రగడ చేపట్టిన పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. పాదయాత్రకు అనుమతినివ్వాలని డిమాండు చేశారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని వెంటనే కాపులను బీసీల్లో చేర్చాలని డిమాండు చేశారు. కొవ్వొత్తులతో స్థానిక షిరిడీసాయిబాబా ఆలయం నుంచి జగ్గన్నపేట మీదుగా మొగలికుదురు వరకు నిరసన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో కాపు జేఏసీ మండల కన్వీనర్లు అడబాల తాతకాపు, జక్కంపూడి వాసు, నాయకులు తోరం భాస్కర్, పోతు కాశీ, తులా గోపాలకృష్ణ, వర్ధినేని తులసీరామ్, కటికరెడ్డి బుజ్జి, కొమ్ముల జంగమయ్య, సాధనాల రమేష్, నయినాల కన్నా, పాల్గొన్నారు.

అంబాజీపేట: కాపులకు ఇచ్చిన నెరవేర్చాలని ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా అంబాజీపేట సెంటర్‌లో కంచాలు వాయిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాపు నేతలు మాట్లాడుతూ ముద్రగడ శాంతియుతంగా చేపట్టే పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరారు. పాదయాత్రకు అనేక ఆంక్షలను పెట్టి అడ్డుకోవడం దారుణమన్నారు. పాదయాత్రకు వెళ్లే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి భయభ్రాతులంలకు గురిచేస్తున్నారన్నారు. అనంతరం ముద్రగడకు మద్దతుగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మైపాల తాతాజీ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, అరిగెల సూరిబాబు, బండారు శ్రీను, అప్పన శ్రీను, మంచాల వెర్రబ్బాయి, సుదాత్తుల రాము, కుంపట్ల శ్రీనుబాబు, సుంకర నాయుడు, నల్లా మౌళి, పత్తి దత్తుడు పాల్గొన్నారు.

ముద్రగడను కలిసిన జేఏసీ అధ్యక్షులు

పి.గన్నవరం రూరల్: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభాన్ని పి.గన్నవరం జేఏసీ మండలాధ్యక్షుడు కొమ్మూరి మల్లిబాబు బుధవారం తన నివాసంలో కలిసినట్టు తెలిపారు. ఉద్యమంలో కాపు నాయకులతోపాటు మహిళలు కూడా పాల్గొనడం అభినందనీయమని పద్మనాభం తెలియజేసినట్టు మల్లిబాబు పేర్కొన్నారు. బీవీపాలెంలో పలువురు మహిళలు నిరసన కార్యక్రమంలో గాయపడడంపై ముద్రగడ విచారం వ్యక్తంచేసినట్టు మల్లిబాబు తెలిపారు. ప్రతిఒక్కరిలో ఉద్యమస్ఫూర్తి ఉంటే రిజర్వేషన్లు సాధించడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నట్టు మల్లిబాబు తెలిపారు. వారంరోజులుగా మండలంలో జరిగిన ఉద్యమాలపై ముద్రగడకు వివరించానని మల్లిబాబు చెప్పారు ముద్రగడను కలిసిన వారిలో అప్పన సురేష్‌నాయుడు, కుప్పాల పెదకాపు, తాటికాయల శివ, దంగేటి దుర్గారావు ఉన్నారు.

కనకదుర్గమ్మకు వెండి కిరీటం బహూకరణ

పి.గన్నవరం రూరల్: పి.గన్నవరంలోని శ్రీలక్ష్మీకనకదుర్గమ్మవారికి కడలి శివరామకృష్ణ, పద్మావతి దంపతులు వెండి కిరీటాన్ని బుధవారం బహూకరించారు. రూ.30వేలు విలువ గల ఈ వెండి కిరీటానికి పురోహితులు ఖండవిల్లి మారుతీ ఆచార్యులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అలంకరించారు.



కనకదుర్గమ్మ ఆలయంలో వెండికిరీటాన్ని బహూకరిస్తున్న ఉపాధ్యాయ దంపతులు

రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

జేసీకి మెట్ల కాలనీ మహిళల వినతి



రహదారి నిర్మాణం కోసం జేసీని అడుగుతున్న మెట్ల కాలనీ మహిళలు

అంబాజీపేట: హాస్టల్ ప్రాంతంలో ఉన్న రహదారులు బురదమయంగా మారి నడిచేందుకు ఇబ్బందిగా ఉంటుందని రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మెట్లకాలనీకి చెందిన మహిళలు జేసీ మల్లి కార్జునరావుకు విన్నవించుకున్నారు. అంబాజీపేట మండలం గంగలకుర్రులో ఏర్పాటు చేసిన సమీకృత వసతి గృహంలో జిల్లాలోని 8వసతి గృహాల వార్డెలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ల కాలనీకి చెందిన మహిళలు జేసీతో మాట్లాడుతూ కాలనీ ఏర్పడి 12ఏళ్ళు గడుస్తున్నా నేటికి రహదారులు లేకపోవడంతో కాలనీవాసులు ఇక్కట్లుకు గురవుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో డ్వామా పీడీతో జేసీ ఫోన్లో మాట్లాడి గంగలకుర్రు మెట్లకాలనీలో రహదారిని నిర్మించాలని సూచించారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్ కు ఏర్పాట్లు పూర్తి



ప్రభాకరరావు

పి.గన్నవరం రూరల్: నాగుల్లంక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని గ్రామాలలో నేటి నుంచి రుబెల్లా ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని డాక్టర్ కేజే ప్రశాంత్ పేర్కొన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని వాడ్రేవుపల్లి, మానేపల్లి, నాగుల్లంక, మొండెపులంక, కె.ఏనుగుపల్లి, ఆర్.ఏనుగుపల్లి, వై. కొత్తపల్లి గ్రామాల్లో సుమారు 5264మంది పిల్లలకు ఈ వ్యాక్సిన్‌ను వేయనున్నట్టు ఆయన తెలిపారు. వైద్యసిబ్బంది 9బృందాలుగా ఏర్పడి షెడ్యూల్ ప్రకారం వ్యాక్సిన్ ప్రతి గ్రామంలో వేస్తారని ఆయన తెలిపారు.

మామిడికుదురు: నగరం పీహెచ్‌సీ పరిధిలో ప్రారంభం కానున్న మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్‌కు అన్నిశాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తిచేసినట్టు నగరం పీహెచ్‌సీ వైద్యాధికారి కాశిన ప్రభాకరరావు తెలియజేశారు. కార్యక్రమాన్ని గురువారం పి.గన్నవరం ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సూదా స్వామినాయుడు ప్రారంభిస్తార ని తెలిపారు. పీహెచ్‌సీ పరిధిలో 9వేలమంది 15సంవత్సరాలలోపు పిల్లలున్నట్టుగా గుర్తించామన్నారు. వివిధ తేదీల్లో స్కూల్సు, అంగన్‌వాడీ సెంటర్లలో వేసేందుకు ఏర్పాట్లు చేశామని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా స్కూలుకు కేటాయించిన తేదీల్లో పిల్లలకు వ్యాక్సిన్ వేయించేలా చూడాలని కోరారు. పూర్తి ఉచితంగా వేసే ఈ టీకాను తప్పనిసరిగా వేయించాలని కోరారు. కార్యక్రమంలో డీపీఎంవో రాజేంద్రకుమార్, సూపర్‌వైజర్లు ఎం.నాగేశ్వరరావు, ఎం.పాల్సన్, ఎం.శ్రీనివాస్, ఎస్.తాతయ్య, విమలకుమారి, స్టాఫ్‌నర్స్ కె.నిర్మల, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వర్లు పనిచేయక నిత్యావసరాల పంపిణీలో జాప్యం

పి.గన్నవరం రూరల్: పౌర సరఫరాల శాఖ ఇ-పోస్ మిషన్లలో వెర్షన్‌ను మార్చడంతో సర్వర్లు సరిగా పనిచేయక నిత్యావసర వస్తువుల పంపిణీలో జాప్యం జరుగుతోందని పలువురు డీలర్లు పేర్కొన్నారు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు కనీసం పదికార్డులకు కూడా రేషన్ ఇవ్వలేక పోతున్నామని వారు అంటున్నారు. ఇంతవరకు 4.5వెర్షన్ ఉండగా పౌరసరఫరాల శాఖ తాజాగా 4.6కు మార్చడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అయితే రెండుమూడ్రోజుల్లో పూర్తిస్థాయిలో సర్వర్లు పనిచేస్తాయని, తరంగస్థాయిని మార్చడంతో జాప్యం జరుగుతోందని అధికారులు పేర్కొన్నారు. అయితే రేషన్‌షాపుల చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతున్నామని వినియోగదారులు వాపోతున్నారు.

రాష్ట్రస్థాయి మినీ వాలీబాల్ పోటీలకు ముంగండ విద్యార్థులు

పి.గన్నవరం రూరల్: ముంగండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు రాష్ట్రస్థాయి మినీ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల హెచ్‌ఎం బి.సుభాషిణి పేర్కొన్నారు. ఇటీవల బిక్కవోలులో జరిగిన మినీ వాలీబాల్ సెలక్షన్స్‌లో గూటం గంగాభవానీ, మామిడిశెట్టి మున్నీబేబీ, మట్టపర్తి ధనలక్ష్మీదేవి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఆమె తెలిపారు. ఈ విద్యార్థులు నెల్లూరు జిల్లా ఓజోలిలో జరిగే మినీ వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పీఈటీ జేఎం లక్ష్మయ్యను హెచ్‌ఎం బి.సుభాషిణి, ఎస్‌ఎంసీ ఛైర్మన్ సరెళ్ల జానకీలక్ష్మి, సర్పంచ్ నేలపూడి చిట్టికుమారి, ఎంపీటీసీ సభ్యులు పిండి వరదరాజు, పెచ్చెట్టి దుర్గమ్మ, ఉపాధ్యాయులు గెడ్డం ఆనందరావు, డి.బాలయ్య, వై.శ్రీనివాస్, ఎం.భీమారావు తదితరులు అభినందించారు.



రాష్ట్రస్థాయి మినీవాలీబాల్ పోటీలకు ఎంపికైన ముంగండ విద్యార్థులతో ఉపాధ్యాయులు

అన్నదాన ట్రస్టుకు రూ.25వేలు విరాళం

అయినవిల్లి: అయినవిల్లి శ్రీసిద్ధివినాయక ఆలయ అన్నప్రసాద ట్రస్టుకు అమలాపురం పట్టణానికి చెందిన దాత, విశ్రాంత తహసీలా ్దర్ ఉద్ధీశపు కేశవరామ్మూర్తి విరాళం అందించారు. భార్య మహేశ్వరి జ్ఞాపకార్థం అయినవిల్లి సిద్ధి వినాయక ఆలయ అన్నప్రసాద ట్రస్టుకు రూ. 25,002 విరాళంగా అందించారు. ఆలయ ప్రధానార్చకులు సురేష్ దాతకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వా మివారి చిత్రపటాన్ని బహూకరించారు.



కేశవరామ్మూర్తికి వినాయకుని ప్రతిమను అందజేస్తున్న అర్చకులు

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	ఫిదా
పద్మప్రియ	ఏజెంట్ భైరవ
వెంకటేశ్వర	వాసుకి
శ్రీనివాస	గౌతమ్‌నంద

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం

కాకినాడలో భారీ వర్షం.. నీట మునిగిన రహదారులు.... ప్రజల ఇక్కట్లు



గొడుగు తిరిగిపోయింది..



ముందు చూడు సోదరా! భారీ గాలివానలో ఏమిటీ తొందర!



యుద్ధానికి కాదు..వర్షంలో వెళుతున్నారు!



కూసింత వర్షానికే..రోడ్లపై ఇలా...

నీటి మడుగులో..


రాజీవ్‌గాంధీ హైస్కూల్

కార్పొరేషన్ చెంతనున్నా తప్పని సమస్యలు☆ చిన్నపాటి వర్షానికే చెరువులా పాఠశాల☆ విద్యార్థులు వ్యాధుల బారినపడే అవకాశం ఉందని తల్లిదండ్రుల ఆందోళన☆ ఫిర్యాదు చేసినా పట్టించుకోని యంత్రాంగం

పోర్టు సిటీ: కార్పొరేషన్ చెంతనున్న ఈ పాఠశాల సమస్యలకు కేంద్రంగా మారింది. ప్రతీ సమస్యకు ఈ పాఠశాలను ఒక ఆనవాలుగా చూపించవచ్చనే విధంగా ఇక్కడి పరిస్థితులు కనిపిస్తున్నాయి. నగరంలో డజనుకు మించి హైస్కూళ్లు ఉన్నప్పటికీ... కార్పొరేషన్‌కు చేర్చి ఉండటంతో ఈ పాఠశాల అన్ని రకాలుగా ముందు వరుసలో ఉంటుందని... అందరి దృష్టి దీనివైపే ఉంటుంది. అయితే ఆ దిశగా ఇక్కడ పరిస్థితులు లేవు. వందల మంది చదువుకునే ఆవరణ కొద్దిపాటి వర్షానికే ముంపులో మునకలేస్తున్న వైనం వింటే విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన నెలకొంటుంది. చదువు ఒక్కటే కాదు.. ఆరోగ్యం కూడా పాడైతే ఎవరిది బాధ్యతని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.... కార్పొరేషన్‌కు చెంతన ఆనంద భారతి హైస్కూలుగా పిలిచే రాజీవ్ గాంధీ ఉన్నత పాఠశాలలో 758 మంది విద్యా వి ద్యా ్య ర ్ ్థ ల ు చదువుతున్నారు. నగర పరిధిలో 14 హైస్కూళ్లు ఉండగా అందులో ఇది ఒకటి. కార్పొరేషన్‌కు ఏ అవసరం వచ్చినా, ర్యాలీల కోసం గానివ్వండి, గౌరవ వందనాల కోసం కానివ్వండి.. ఇలా ఏం జరిగినా ఈ పాఠశాలపై వాలిపోతుంటారు. కానీ ఇక్కడ మాత్రం ఏ సమస్యను పట్టించుకోరు. వందలాది మంది చిన్నారులు తిరుగాడే ఈ ఆవరణలో చిన్నపాటి వర్షం కురిసిందంటే అంతే సంగతులు. బుధవారం కురిసిన వర్షంతో పాఠశాలలో నడిచే ఏడు సెక్షన్‌లు నడుమ ఉన్న ఖాళీ ప్రదేశం నీటిలో మునిగిపోయింది. దీంతో మోకాలి లోతు నీటిలో విద్యార్థులు ఎటూ వెళ్లే దారిలేక బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. పైగా రెండు సెక్షన్లను ఖాళీ చేయించి మరో త రగతి గదిలో కలిపి ఉంచాల్సి వచ్చిందని ఉపాధ్యాయులు చెపుతున్నారు. దీనికి తోడు నగర పరిధిలోని సినిమా రోడ్డును ముంపు బారి నుంచి రక్షించేందుకు అడ్డగోలుగా ఏర్పాటుచేసిన డ్రైన్‌ను పాఠశాల ఆవరణలోనే నిర్మించినా ఇక్కడ వీరికి అక్కరకు రావట్లేదు. దీనిపై ప్రధానోపాధ్యాయుడు ఎస్‌వీఎల్ రాజును వివరణ కోరగా కొద్దిపాటి వర్షానికి ఇలా ముంపునకు గురికావడం జరుగుతుందని, చాలాసార్లు సమస్యను కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఇటీవల విద్యార్థులు, సిబ్బందితో కలసి కొంత మెరక చేయించినా... బాగా పల్లంకావడంతో తమ వల్ల కాలేదన్నారు. డ్రైన్‌లోకి కాలువ తీసి దారి చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. వర్షం వస్తే ఆ నీరు ఇంకిపోయే వరకూ ఇదే పరిస్థితన్నారు. ఇలాంటి వాతావరణం వల్ల పిల్లలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ఉపాధ్యాయులు వాపోతున్నారు. తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పేదరికం కారణంగా.. పిల్లలకి తమకు పట్టిన అవస్థ పట్టకూడదని..సర్కారీ బడులకు పంపిస్తుంటే ఇలాంటి సమస్యలతో.. వారు ఆందోళన చెందుతున్నారు. అభివృద్ధి ఫలాల్లో ముందుడాల్సిన ఈ పాఠశాల సమస్యలకు ముందు సౌకర్యాలకు దూరమన్నట్టుగా తయారైంది. ఇప్పటికైనా కార్పొరేషన్ ప్రత్యేకాధికారి, కలెక్టర్ ఈ పాఠశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుంది. లేదంటే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం కానుంది.



ఆనందభారతీ హైస్కూల్ ఆవరణలో నీటి మడుగును తలపిస్తున్న దృశ్యం



విద్యార్థుల అవస్థలు



అరకొరా సౌకర్యాలకు తోడు ఈ నీళ్లు ఒకటి..



విద్యార్థులు, సిబ్బంది శ్రమదానంతో డ్రెయిన్ లా తవ్వినా ఫలితం కనిపించలేదు...

వర్షాకాలంలో..

ఆహార నియమాలు తప్పక పాటించాలి

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): వర్షాకాలంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గి ఇన్‌ఫెక్షన్ల బారినపడే అవకాశం ఉన్నందున మనం తీసుకునే ఆహారంలో జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ కుమార్ యాదవ్ తెలిపారు. కాకినాడ రూరల్ మండలం సర్పవరం జంక్షన్ సమీపంలోని బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో మాట్లాడారు. వర్షాకాలంలో జీర్ణశక్తి తక్కువగా ఉండటంతో ఎసిడిటీ, మలబద్దకం వచ్చే అవకాశం ఉందన్నారు. వేపుళ్లు, నూడిల్స్ తదితర ఫాస్ట్‌ఫుడ్స్ తినవద్దన్నారు. పెరుగు, ఐస్‌క్రీం వంటి చల్లని పదార్థాలు తీసుకోవద్దని, కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. రోగనిరోధక శక్తి పెంచే నిమ్మ, నారింజ, దానిమ్మ, జామ, బత్తాయి వంటి పండ్లను తీసుకోవాలని డాక్టర్ యాదవ్ సూచించారు. సదస్సులో రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాదరావు, రాఘవరావు, గంగరాజు, బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డలకు ఆరోగ్యం

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): తల్లిపాలను బిడ్డలకు అందజేస్తే జీవితాంతం ఆరోగ్యవంతంగా ఉంటారని డాక్టర్ లక్ష్మణ్‌ప్రసాద్ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట పంచాయతీ పరిధిలోని రాయుడుపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఫ్యాషన్‌పై వ్యామోహంతో పలువురు తల్లులు పిల్లలకు పాలివ్వడం లేదన్నారు. ముర్రుపాలలో మాంసకృతులు, ఖనిజాలు, విటమిన్లు, బీటా కెరోటిన్ వంటి ఎన్నో పోషకాలు ఉంటాయన్నారు. బిడ్డలకు తల్లి పాలివ్వడం వల్ల తల్లికి మధుమేహం, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి వ్యాధులు రావన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజకుమారి, మాజీ సర్పంచ్ రత్నప్రసాదరావు, పద్మావతి, పలువురు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను అందించాలి

రౌతులపూడి: ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గంగాసూరిబాబు అన్నారు. బుధవారం ఎంపీడీవో రాధకృష్ణకుమారికి వినతిపత్రం అందించారు. ములగపూడి, రౌతులపూడి ఉన్నత పాఠశాలల్లో మూలనపడిన కంప్యూటర్లను మరమ్మతు చేసి ఉపాధ్యాయులను నియమించాలన్నారు. బలరాంపురం, రౌతులపూడి పాఠశాలల్లో ప్రహరీ నిర్మించాలన్నారు. మండలంలో ప్రాథమిక ఆదర్శ పాఠశాలకు ఫర్నిచర్, కంప్యూటర్లు, డిజిటల్ క్లాసురూములు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యావికాస వేదిక కన్వీనర్ కేవి రమణ పాల్గొన్నారు.




ధర్మవరంలో చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఆందోళనకారులు. పక్క చిత్రంలో రౌతుపాలెంలో కొవ్వొత్తుల ర్యాలీ

ముద్రగడ పాదయాత్రకు అనుమతివ్వాలి

• ధర్మవరంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం • కొనసాగుతున్న పోలీసుల తనిఖీలు

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం గ్రామంలో శనివారం పలువురు ఆందోళనకారులు సీఎం చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. కాపు నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు దిష్టిబొమ్మను ధర్మవరం సీతంపేట నుంచి ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శన రామారావుపేట, సినిమాహాల్ సెంటర్ మీదుగా ప్రధాన రహదారిలో నంది సెంటర్‌కు చేరుకుని అక్కడ సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతులు ఇవ్వక పోవడాన్ని నిరసిస్తూ వీరు ఈ ఆందోళన చేపట్టారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా ఆందోళనకారులు నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో సానా నూకరాజునాయుడు, చల్లా సత్యనారాయణ, బొల్లు సోమన్నదొర, బొల్లు తాతాజీ, నానిపల్లి చంటి, నానిపల్లి శ్రీను, అమరపల్లి త్రిమూర్తులు, దాడి శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

రౌతుపాలెంలో కొవ్వొత్తుల ర్యాలీ: మండలంలోని రౌతుపాలెం గ్రామంలో బుధవారం రాత్రి పలువురు కాపులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతులివ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కొనసాగించారు.

కొనసాగుతున్న ఆందోళన: ప్రత్తిపాడులో బుధవారం 375 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారని సీఐ అద్దంకి శ్రీనివాసరావు తెలిపారు. ప్రత్తిపాడు ఫారెస్టు చెక్‌పోస్టు సెంటర్, సంతోషిమాత ఆలయ హైవే జంక్షన్, అంబేద్కర్ కళామందిర్ సెంటర్, ప్రగతి స్కూల్ తదితర చోట్ల పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు వివరించారు. నేటి నుంచి ముద్రగడ తిరిగి పాదయాత్రకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో గ్రామంలో పోలీసు బలగాలు మోహరించాయి. ముఖ్యంగా కిర్లంపూడి వైపు వెళ్లే వాహనాల వివరాలతో పాటు అటుగా వెళ్లే వారి వివరాలను కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు.



మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన

ఏలేశ్వరం: సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఆందోళన చేపట్టారు. కాకరపల్లి సునీత, కె.బంగారుపాప, బి.నాగలక్ష్మి తదితరుల నేతృత్వంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలు ముందుగా పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. మండలంలో ప్రిమోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయడంతో మూడేసి అంగన్‌వాడీ కేంద్రాలను ఒక అంగన్‌వాడీ కేంద్రంగా ఏర్పాటు చేయడం ద్వారా ప్రస్తుతమున్న అంగన్‌వాడీ కేంద్రాలను తగ్గించే ప్రయత్నాలను ప్రభుత్వం విడనాడాలని నినాదాలు చేస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబును కలిసి సమస్యలపై వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎన్.అమలావతి, నాగలక్ష్మి, ఆర్.రత్నకుమారి, పి.నూకరత్నం, సుజాత తదితరులు పాల్గొన్నారు.



కత్తిపూడిలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న కాపునేతలు

కాపులకు రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం

శంఖవరం: కాపులకు రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం సాగిస్తామని అరెస్టులతో బెదిరిపోయేది లేదని కాపునేతలు గౌతు సుబ్రహ్మణ్యం, గౌతు అర్జిబాబు అన్నారు. బుధవారం కత్తిపూడి కోర్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంతో తామంతా నడుస్తామన్నారు. కల్లబొల్లి మాటలకు కాలం చెల్లిందని ఇక కాపులకు రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని డిమాండు చేశారు. కమిషన్లతో కాలం సాగదీయడంతోపాటు పోలీసులతో తమ వారిని అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గౌతు వాసు, పెనుమచ్చు సత్యవతి, గాబు కృష్ణ, జీలకర్ర లక్ష్మణ్, గౌతు నగేష్, గౌతు కృష్ణారావు, గౌతు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.




నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న చేనేత సంఘం జిల్లా అధ్యక్షుడు. సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఏలేశ్వరం: చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా చేనేత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సమటం రమణ మహేష్ కోరారు. బుధవారం ఏలేశ్వరంలో బసవేశ్వర కర్ణభక్త చేనేత సంక్షేమ సంఘం తొలి కార్యవర్గ మహాసభను నిర్వహించారు. దీనికి సంఘం రాజమండ్రి, విజయవాడ నగర అధ్యక్షుడు వీరం రామలింగేశ్వరరావు, వాసపల్లపురాజుతో కలిసి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమణమహేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సంఘం అభివృద్ధితో పాటు అన్ని రంగాల్లోను ప్రగతి సాధించేలా సభ్యులంతా ఐకమత్యంతో హక్కులు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన బసవేశ్వర కర్ణభక్త చేనేత సంక్షేమ సంఘం కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షుడిగా శిద్దానికోటి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షుడిగా చిక్కంశెట్టి అర్జునరావు, కార్యదర్శిగా కుడికా సూర్యనారాయణ, జాయింట్ సెక్రటరీగా తమ్మా మల్లేశ్వరరావు, కోశాధికారిగా అతివెల నరసింహప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా సాగా మల్లిఖార్జునరావు, విశ్వనాధుల సత్తిబాబు, వెన్నా శ్రీనివాసరావు, తమ్మా గోపాలరావు, దొడ్డిపట్ల శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. అనంతరం ఆయా నూతన కార్యవర్గ సభ్యులతో జిల్లా అధ్యక్షుడు, ముఖ్య అతిథులు ప్రమాణ స్వీకారం చేయించి సత్కరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

సేంద్రియ పద్ధతితో అధిక దిగుబడులు

శంఖవరం: సేంద్రియ పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చునని ఉద్యానవన శాఖాధికారి ఏ.శ్రీవల్లి అన్నారు. బుధవారం మండలంలో రైతులకు సేంద్రియ పద్ధతిలో జీడితోటల పెంపకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జీడితోటల్లో ఎండిన, వ్యాధిగ్రస్త కొమ్మలు కత్తిరించడం ద్వారా ఎరువుల వాడకం తగ్గించవచ్చునన్నారు. సేంద్రియ పద్ధతిలో ఎరువులుగా మార్చే వర్మీకంపోస్టు పద్ధతిని వివరించారు. కార్యక్రమంలో సింఫెడ్ కంపెనీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత, ఎంపీటీసీ నాగేశ్వరరావు, చిన్న, జోగిబాబు, ఎంపీఈవో, రైతులు పాల్గొన్నారు.

గిడజాంలో కాపుల కొవ్వొత్తుల ర్యాలీ

రౌతులపూడి: గిడజాం గ్రామంలో ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా పలువురు కాపులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మండల జేఏసీ నాయకులు కూరగాయల వెంకటరమణ, వనుము కూటయ్య ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. ఎన్నికల్లో కాపులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా కాపుల రిజర్వేషన్ సాధించే వరకూ ముద్రగడ పాదయాత్ర ఆగదన్నారు. కార్యక్రమంలో పలువురు కాపులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఫిదా
జయశ్రీ	గౌతమ్‌నంద

కత్తిపూడి:

సత్యనారాయణ	గౌతమ్ నందా

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు



నేటి నుంచి గ్రామసభలు

ప్రత్తిపాడు: మండలంలో నేటి నుంచి గృహనిర్మాణ లబ్ధిదారులకు గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవోతో కూడిన మూడు బృందాలు గ్రామసభలు నిర్వహించనున్నాయి. గురువారం ఒమ్మంగి, ఉత్తరకంచి, 4న పెదశంకర్లపూడి, చినశంకర్లపూడి, లంపకలోవ, బవురువాక, 5న ప్రత్తిపాడు, ఏలూరు, శరభవరం, గజ్జనపూడి, చింతలూరు, 7న వెంకటనగరం, యుజెపురం, 8న రాచపల్లి, పెద్దిపాలెం, బురదకోట, 9న గోకవరం, పోతులూరు, వాకపల్లి, 10న ధర్మవరం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు.

పిఠాపురంలో భారీ వర్షం

పిఠాపురం: పట్టణంలో బుధవారం భారీ వర్షం కురిసింది. కొంత సమయం వర్షం కురవడం, తర్వాత ఎండకాయడంతో పాటు మరలా వర్షం పడటంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. వర్షంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. డ్రెయిన్లు పొంగిపొర్లడంతో ప్రదాన రహదారులపైకి నీరు చేరింది. మధ్యాహ్నం నుంచి ఉక్కపోత వాతావరణంలో ప్రజలు అవస్థలు పడ్డారు.



జలమయమైన రహదారి

గొల్లప్రోలులో వర్షం



గొల్లప్రోలులో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

గొల్లప్రోలు: పట్టణంలో కురిసిన వర్షంతో రహదారులు జలమయమయ్యాయి. ఉదయం నుంచి నెలకొన్న ఉక్కపోత వాతావరణంతో సతమతమైన ప్రజలు తదనంతరం చల్లబడిన వాతావరణంతో సేదతీరారు. మధ్యాహ్నం నుంచి మరలా స్వల్పంగా ఎండకాసింది. ఉదయం కురిసిన వర్షానికి డ్రైన్లు పొంగిపొర్లి రోడ్డుపైకి నీరు చేరింది.

పిఠాపురంలో కాపు నేతల కొవ్వొత్తుల ర్యాలీ



పిఠాపురంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపు జేఏసీ నాయకులు

పిఠాపురం: కాపులను బీసీల్లో చేర్చాలంటూ మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చేయనున్న పాదయాత్రకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కాపు ఐక్యవేదిక నాయకులు బుధవారం రాత్రి పిఠాపురం పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వారు నిరసించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ముద్రగడ గురువారం నుంచి పాదయాత్ర చేపడతారని, దానిలో తామంతా పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు గుండా వెంకటరమణ, తలిశెట్టి వెంకటేశ్వరరావు, బొజ్జా మాణిక్యాలరావు, బాలిపల్లి రాంబాబు, కొండేపూడి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలులో కాగడాల ర్యాలీ

గొల్లప్రోలు: కాపులను బీసీల్లో చేర్చాలనే డిమాండ్‌తో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చేపట్టనున్న పాదయాత్రకు సంఘీభావంగా గొల్లప్రోలు పట్టణంలో కాపులు బుధవారం రాత్రి కాగడాల ర్యాలీ నిర్వహించారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తానన్న ప్రభుత్వం అడ్డుకునేందుకు ప్రయత్నించడాన్ని వారు నిరసించారు. గురువారం నుంచి చేపట్టే పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో కాపు నాయకులు మొగలి అయ్యారావు, దాసం పూసలు, సోమిశెట్టి రాంబాబు, మొగలి నందబాబు, నాగులాపల్లి సన్యాసిరావు, మల్లిపాముల తాచు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌కేపాలెంలో

పిఠాపురం రూరల్: ముద్రగడ పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ పిఠాపురం మండలం ఎఫ్‌కేపాలెంలో కాపు నాయకులు బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాదయాత్రకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని, కాపులను బీసీల్లో చేర్చాలని నినాదాలు చేశారు.



గొల్లప్రోలులో కాగడాల ర్యాలీ చేస్తున్న కాపు నాయకులు



పిఠాపురం మండలం ఎఫ్‌కేపాలెంలో కొవ్వొత్తుల ర్యాలీ

పాఠశాల విద్యార్థులకు వ్యాక్సినేషన్



హార్వెస్ట్ స్కూలులో విద్యార్థులకు ఎమ్ఆర్ వ్యాక్సినేషన్ చేస్తున్న వైద్య సిబ్బంది

పిఠాపురం: పట్టణంలోని పాఠశాలల విద్యార్థులకు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమం చురుగ్గా సాగుతున్నది. పిఠాపురంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను వైద్య సిబ్బంది సందర్శించి వారికి వ్యాక్సిన్లు వేస్తున్నారు. సోమ, మంగళవారాల్లో 14వేల 794మంది విద్యార్థులకు వ్యాక్సిన్ చేసినట్లు పిఠాపురం ప్రభుత్వాసుపత్రి ప్రదాన వైద్యాధికారి డాక్టర్ విజయశేఖర్ తెలిపారు. కార్యక్రమం జరుగుతున్న తీరును మునిసిపల్ కమిషనరు ఎం.రామ్మోహన్ పరిశీలించారు.

గట్లపై కంది సాగుతో అదనపు ఆదాయం

గొల్లప్రోలు రూరల్: వరి, పత్తి తదితర పంటలు సాగుచేసే పొలాల గట్లపై కంది సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని రైతు శిక్షణా కేంద్రం డిప్యూటీ డైరెక్టరు బోసుబాబు తెలిపారు. జాతీయ ఆహార భద్రతా మిషన్ కార్యక్రమం ద్వారా వరి,పత్తి గట్లపై కందిసాగుపై రైతులకు బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. చీడపీడల నుంచి పంటకు రక్షణ కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌టీసీ ఏడీ రాజశేఖర్, వ్యవసాయశాఖ ఏడీ పద్మశ్రీ, వ్యవసాయాధికార్లు సుధామాధురిచ గంగాధర్, ఏఎంసీ డైరెక్టరు పినకా వెంకట్రావు, సాగిరాజు సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు తక్షణం పూర్తిచేయాలి

గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్



సమావేశంలో ప్రసంగిస్తున్న గృహనిర్మాణశాఖ డీఈఈ

కొత్తపల్లి: ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో మంజూరైన ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలని గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తపల్లి మండలంలో వీఆర్వోలు, వీఆర్ఏ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి ఫీల్డు అసిస్టెంట్లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో గృహనిర్మాణ శాఖ డీఈఈ సత్యనారాయణ మాట్లాడుతూ 2014-15 నుంచి 2017-18 సంవత్సరాలలో ఎన్టీఆర్ గృహనిర్మాణపథకం కింద మంజూరైన ఇళ్లు ఎంత వరకు నిర్మించారో పరిశీలించి వారంలోగా పనులు చేపట్టాలన్నారు. వాటిలో ఇంకా నిర్మాణాలు ప్రారంభించని గృహాలు, ప్రారంభించిన ఇళ్లు ఏదశలో నిలిచిపోయాయనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఎక్కడైతే ఇళ్లు నిర్మాణాలు ప్రారంభం కాలేదో ఆయా గ్రామాల్లో ఇళ్లను వారం రోజుల్లోగా నిర్మాణ పనులను చేపట్టాలని డీఈఈ సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శులకు, వీఆర్వో, వీఆర్ఏ, ఫీల్డ్ అసిస్టెంట్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో నిర్మాణాలు చేపట్టని ఇళ్ల సంఖ్యను బట్టి నలుగురు అధికారులు సమానంగా విభజించుకుని నిర్మాణాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈఈ ఆదేశించారు. సమావేశంలో కొత్తపల్లి ఎంపీడీవో పాటంశెట్టి నారాయణమూర్తి, తహసీల్దార్ కర్నీడి రత్నకుమారి,ఈవో పీఆర్డీ డీ మోషే, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దుర్గాడలో ఎరువుల నిల్వలు స్వాధీనం



గొల్లప్రోలు మండలం దుర్గాడలో అనధికారికంగా నిల్వ ఉంచిన ఎరువుల బస్తాలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

గొల్లప్రోలు రూరల్: మండలంలోని దుర్గాడ గ్రామంలో అనధికారికంగా ఎరువులు విక్రయిస్తున్నారన్న సమాచారంతో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు జీవీ పద్మశ్రీ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నిల్వలు ఉన్న ఇల్లు తాళాలు వేసి ఉండటంతో పోలీసులు, వీఆర్వో శేషగిరి సమక్షంలో తెరిపించారు. అక్కడ రూ.52వేల917 విలువైన 44 బస్తాల యూరియా, 26 బస్తాల డీఏపీ, 12 బస్తాల 20-20-0-13 ఎరువులు ఉన్నట్లు గుర్తించారు. ఎటువంటి లైసెన్సు లేకుండా ఎరువుల విక్రయాలు జరుపుతున్నట్లు గుర్తించి వీటిని సీజ్ చేశారు. ఈనిల్వలు గాది నూకరాజుకు చెందినవిగా గుర్తించి 6ఏ కేసు నమోదు చేసినట్లు వ్యవసాయాధికారిణి ఎన్.సుధామాధురి తెలిపారు.

వర్షం కురిస్తే భీమ్‌నగర్ వాసులకు అవస్థలే





పిఠాపురం మండలం నరసింగపురం శివారు బీమ్‌నగర్‌లో రోడ్లపై నిలిచిపోయిన వర్షపు నీరు

పిఠాపురం రూరల్: ఆ కాలనీ పట్టణానికి చేర్చి ఉంటుంది.. పరిధి మాత్రం పంచాయతీది..వారు పట్టించుకోరు అక్కడి ప్రజల కష్టాలు తీరవు ఇది పిఠాపురం మండలం నరసింగపురం శివారు భీమ్‌నగర్ కాలనీలో నెలకొన్న పరిస్థితి. డ్రైన్లు, రోడ్ల నిర్మాణం సక్రమంగా సాగక వీరు పడుతున్న ఇబ్బందులు వర్ణణాతీతం. వర్షం కురిస్తే పరిస్థితి మరీ దారుణం. ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడంతో పాటు ఇళ్లలోకి చేరుతుంది. నీరు తొలగడానికి రోజుల సమయం పడుతుండటంతో ఆ ప్రాంతం దుర్గంధపూరితంగా మారి ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. అధ్వానంగా మారిన రహదారులపై నడవలేని పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ. ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా



కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు చెబుతున్నా తమ కాలనీలో రహదారులు, డ్రైన్ల అభివృద్ధికి ఏవిధమైన చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. రోడ్లపై నీరు నిలవకుండా చూడటంతో పాటు రహదారులు, డ్రైన్లు అభివృద్ధి చేయాలని వారు కోరుతున్నారు.

దేశాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర



ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం సాంబశివరావు దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం: దేశాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. పిఠాపురం పట్టణంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయుడిగా పనిచేసిన సాంబశివరావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హెచ్ఎం దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పిఠాపురం ఎంఈవో వరప్రసాద్, అర్బన్ డీఐ వాణికుమారి, జీఏఎల్ దేవి, శ్యాంబాబు, కేవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఏజెంటు భైరవ
అన్నపూర్ణ	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర	--
శివదుర్గ	రెండు రెళ్లు ఆరు
శ్రీసత్యా	నిన్ను కోరి

మోడరన్ సేవా శిబిరం

రామచంద్రపురం: మోడరన్ డిగ్రీకళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు మున్సిపల్ పాఠశాలలో నిర్వహిస్తున్న మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమంలో పాల్గొని సేవాకార్యక్రమాలు చేట్టారు. బుధవారం పట్టణంలోని రత్నంపేట, బ్రాడీపేట, పీసావరం, కె.సావరం, ముచ్చుమిల్లి ప్రాంతాల్లో ఉన్న పలు పాఠశాలలో వలంటీర్లు తమసేవలను అందించారు. ఈకార్యక్రమాన్ని మోడరన్ అధినేత జీవీ రావు, ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు జి.మాణిక్యం, జి.పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు.

● మినీ ఇంటర్వ్యూ



అన్ని వర్గాలకు అందుబాటులో గ్రంథాలయం

శాఖా గ్రంథాలయాధికారి వీధి లక్ష్మయ్య

గ్రంథాలయంలో ఎన్ని పుస్తకాలు ఉన్నాయి?
సమారుగా 30వేల పుస్తకాలున్నాయి.
పోటీపరీక్షలకు సంబంధించిన పుస్తకాలున్నాయా?
విద్యార్థులకు పోటీపరీక్షలకు సంబంధించిన పుస్తకాలు ఎన్నో ఉన్నాయి.
ఏఏ రకాల పుస్తకాలున్నాయి?
అధ్యాత్మిక గ్రంథాలు, పిల్లలకు ఉపయోగపడే బాలసాహిత్యం, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు, మహిళలకు ఉపయోగపడే పుస్తకాలు ఇంకా అనేక రకాల పుస్తకాలున్నాయి.
భవనం ఏమేరకు సరిపోతోంది?
భవనం శిథాలవస్థకు చేరడంతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం రాజకోట మున్సిపల్ స్కూల్‌లో గ్రంథాలయాన్ని నడుపుతున్నాం.

● రామచంద్రపురం

'స్వచ్ఛ పక్వాడ' ప్రారంభం



కళాశాల ఆవరణను శుభ్రంచేస్తున్న విద్యార్థినులు

రామచంద్రపురం: స్థానిక శ్రీకృత్తివెంటి పేర్రాజు పంతులు పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాలలో స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుధవారం ఇందులో భాగంగా ఆ కళాశాల విద్యార్థులు స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించి కళాశాల ఆవరణను శుభ్రంచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ షేక్ మహ్మద్‌షరీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిబ్బంది రమణ, జగపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం
అన్నపూర్ణ — **వాసుకి**
రాజగోపాల్ — **పటేల్ సర్**
కిషోర్
సూర్య స్క్రీన్-1 — **గౌతమ్‌నంద**
సూర్య స్క్రీన్-2 — **ఏజెంట్‌భైరవ**
ద్రాక్షారామ
శివరంజని — **వాసుకి**
శ్రీలక్ష్మి — **గౌతమ్‌నంద**
సూర్య — **డీజే**



నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ సిబ్బంది



జీవో ప్రతులను దగ్ధం చేస్తున్న సిబ్బంది

అంగన్‌వాడీ సిబ్బంది నిరసన

రామచంద్రపురం: అంగన్‌వాడీ సెంటర్ల విలీనాన్ని విరమించుకోవాలని డిమాండ్‌చేస్తూ రామచంద్రపురం పట్టణ, మండల పరిధిలోని అంగన్‌వాడీ సిబ్బంది ధర్నా చేసి జీవో ప్రతులను దగ్ధం చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బైఠాయించి వారు నిరసన వ్యక్తంచేశారు. పట్టణంలోని రాజబాబునగర్ సెంటర్‌ను వైఎస్సార్‌నగర్ సెంటర్‌లో విలీనం చేయడం వల్ల బాలింతలు సుమారు కిలోమీటరుకు పైబడి ఉన్న దూరాన్ని నడిచి రాజబాబునగర్ నుంచి వైఎస్సార్ నగర్‌కు వెళ్లవలసి వస్తోందని వారు వాపోయారు. దీని వల్ల మహిళలు ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వ్యయప్రయాశలకు గురౌతున్నారన్నారు. ఈవిధంగా నాలుగు సెంటర్లను వేరే సెంటర్లతో కలపడంతో పిల్లలతోపాటు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా సీడీపీవో వెంకటనర్సమ్మ వేధింపులు భరించలేకున్నామంటూ ఆమెకు వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎస్.కృష్ణకుమారి, డి.ఆదిలక్ష్మి, ఎం.దుర్గమ్మ, సీహెచ్ సత్యవేణి, ఆర్.మంగవేణి, కె.దుర్గ, జి.సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

బిందెలతో మహిళల నిరసన

రామచంద్రపురం: కాపులను బీసీలో చేర్చే ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్‌చేస్తూ మహిళలు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. బుధవారం స్థానిక గుబ్బలవారి పేటలో యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డిసురేష్ నాయకత్వంలో మహిళలు బిందెలను ఎత్తిచూపుతూ నిరసన తెలిపారు. కాపులను ఎట్టి పరిస్థితులలోను బీసీ జాబితాలో చేర్చకూడదంటూ వారి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా రాష్ట్ర నాయకులు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, కాకరపల్లి రవికాంత్, నున్నబోయిన శ్రీరాములు మాట్లాడుతూ కాపులను బీసీలో చేర్చితే ఉధ్యమిస్తామన్నారు. అదేవిధంగా పాలకొల్లులో బీసీ మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన సీఐ రజనీకుమార్‌ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈసమస్యపై ఈనెల 4న ఆమరణ నిరాహారదీక్షను చేపడుతునట్లు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కట్టా శ్రీరాములు, పాటి వరప్రసాద్, బ్రహ్మారావు, వాసంశెట్టి చంద్రశేఖర్, యనమదల శ్రీనివాస్, కాద శ్రీను పలువురు మహిళలు పాల్గొన్నారు.



బిందెలతోనిరసన తెలుపుతున్న మహిళలు, నాయకులు

మద్యం దుకాణాన్ని తొలగించాలి

ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు చిన్నమాదిగ

రామచంద్రపురం: స్థానిక రాజబాబునగర్ మాదిగ పేటకు దగ్గరలో ఉన్న మద్యం షాపును వెంటనే ఎత్తివేయాలని ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు ఆకుమర్తి చిన్నమాదిగ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఆ మద్యం దుకాణం వల్ల మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారని పేటను చేర్చి ఆ దుకాణం ఉండటంతో ఇబ్బందులు మరింత ఎక్కువగా ఉన్నాయన్నారు. ఆపేటకు చెందిన మహిళలు ధర్నా చేసినా అధికారులలో స్పందనలేకపోవడం దురదృష్టకరమన్నారు. దళిత పేటలను చేర్చి మద్యం దుకాణాలను అధికంగా ఏర్పాటుచేసి దళితుల ఆరోగ్యంతో ప్రభుత్వం ఆటలాడుకుంటోందన్నారు. ఆ దుకాణాన్ని ఎత్తకపోతే ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

ఉద్యోగులు పెన్షనర్లకు ఆరోగ్య పరీక్షల వరం

రామచంద్రపురం: ఉద్యోగులకు, పెన్షనర్లకు పూర్తిస్థాయి ఆరోగ్య పరీక్షలు(మాస్టర్ హెల్త్ చెకప్) నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం పట్ల ఏపీ గ్రామరెవెన్యూ అధికార్లజిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈమేరకు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మద్దాల బాపూజీ బుదవారం విలేఖర్లతో మాట్లాడుతూ తొలి దఫాలో వయస్సుతో నిమిత్తం లేకుండా పరీక్షలు జరుగుతాయని, రెండో విడత 40 ఏళ్లు నిండిన ఉద్యోగులకు మాత్రమే చేస్తారని టెండర్ల ద్వారా ఎంపికచేసిన ఆస్పత్రులు, ల్యాబ్‌లలోనే వాటిని నిర్వహిస్తారన్నారు. టెండర్ల ప్రక్రియకు సుమారు 45రోజులు గడువు అవసరమై ఉన్నందున సెప్టెంబర్ నుంచి ఈ పరీక్షలు అమలులోకి రానున్నాయన్నారు. చికిత్సకు అయ్యే ఖర్చులో 50శాతం ఉద్యోగులే భరించాల్సి ఉందన్నారు. పురుషులకు 27రకాలు, స్త్రీలకు 28రకాల పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అనంతరం వచ్చే ఫలితాలను బట్టి ఆల్ట్రాసౌండ్, విటమిన్‌డీ3, ప్రోస్టేట్ గ్రంధి, క్యాన్సర్ పరీక్షలు చేయించుకొనే అవకాశాన్ని కల్పిస్తారన్నారు. ఈ పరీక్షల వల్ల ఉద్యోగుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని ప్రభుత్వ ఆస్పత్రులు ద్వారా మందులు సరఫరా చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ సమీక్షిస్తోందన్నారు. ఆ ఆరోగ్యపరీక్షలు ఉద్యోగులకు ఒక వరంలాంటిదని ఆయన ఆనందం వ్యక్తంచేశారు.

కె.గంగవరంలో భారీ వర్షం

కె.గంగవరం: మండలంలో బుధవారం భారీవర్షం కురిసింది. ఉదయం 9 నుంచి 12గంటల వరకూ ఏక బిగిన కురిసిన వర్షంతో జనజీవనం స్తంభించింది. వర్షం కారణంగా వ్యవసాయ పనులు నిలిచిపోయాయి. వ్యవసాయ పనులు చేసుకునే రైతులు ఇబ్బంది పడ్డారు.

భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శనీయం

ఎమ్మెల్సీ సోము వీర్రాజు

రాజానగరం: అభివృద్ధిలో భారతదేశం రానున్న రోజుల్లో ప్రపంచ దేశాల్లోనే అగ్రగామిగా నిలుస్తుందని ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి మండలి సలహాదారుడిగా నియమితులైన మోది సత్తిబాబుకు నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని అన్నదాన సత్రంలో ఏర్పాటుచేసిన అభినందనసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు దొడ్డా అర్జునరావు అధ్యక్షతన జరిగిన అభినందనసభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ ఇప్పటికే యోగాడేను నిర్వహిస్తున్నాయన్నారు. భారతదేశ కీర్తి ప్రతిష్ఠలను నలుదిశలా ఇనుమడింప చేయాలన్న సంకల్పంతోనే బీజేపీ పనిచేస్తోందన్నారు.

మోదికి ఘన సత్కారం

రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమితులైన రాజానగరం గ్రామానికి చెందిన మోది సత్తిబాబును ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన సత్తిబాబు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, రాజమహేంద్రవరం పార్లమెంట్ కన్వీనర్‌గా అనేక పదవులు చేపడుతున్నారన్నారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. అనంతరం సత్తిబాబును పూలమాలలు, దుశ్శాలువాలు, బంగారు ఉంగరంతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ తులసి, నీరుకొండ వీరన్న చౌదరి, గంగిశెట్టి సోమేశ్వరరావు, గంటా స్వామి, తన్నీరు త్రిమూర్తులు, దుర్గపు నూకరాజు, కంకటాల సత్యనారాయణ, దొండపాటి లాజర్, బోయిడి దుర్గారావు, దూలం పెద్ద, కామరాజు చౌదరి, సుంకర చిన్నారావు, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు నిడమర్తి సత్తిరాజు పాల్గొని సత్తిబాబును పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.



సత్తిబాబుకు బంగారు ఉంగరాన్ని బహూకరిస్తున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి : అక్కు వీసీ

దివాన్‌చెరువు: ఆధునిక సమాజంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు అన్నారు. అప్పుడే మంచి ఫలితాలు సాధించగలమని చెప్పారు. నన్నయ విశ్వ విద్యాలయానికి ఇన్‌ఫోప్లేట్ టెక్నాలజీ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్‌కి మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ ఎంవోయూ ద్వారా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగంలో చదువుతున్న బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవసరమైన పూర్తి మెటీరియల్ తక్కువ ఖర్చుతోనే ఆన్‌లైన్ ద్వారా లభిస్తుందన్నారు. విద్యా సులభతరం అయిన నేపథ్యంలో విద్యార్థికి అవసరమైన ఏ సమాచారం అయినా ఆన్‌లైన్ ద్వారా లభిస్తోందన్నారు. అయితే వాటిలో విద్యార్థులకు ఉపయోగపడే సమాచారం మాత్రమే అందించడంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులకు అవసరమైన సమాచారం మాత్రమే ఇవ్వడం కోసమే ఈ కంపెనీతో అవగాహన కుదుర్చుకున్నామన్నారు. దీని ద్వారా బీటెక్ చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ చాలా తక్కువ ఖర్చుతో లభిస్తుందని చెప్పారు. ఈ మెటీరియల్ ఫొటోలు, వీడియోల రూపంలో ఉంటుందని, సంస్థ సూచించే విధంగా విద్యార్థులు ఆన్‌లైన్‌లో పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ టి.మురళీధర్, ఇన్‌ఫోప్లేట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ ఒ.రమేష్, నన్నయ విశ్వవిద్యాలయం ఐటీడీన్ ఆచార్య పి.సురేష్ వర్మ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పెర్సిస్ తదితరులు పాల్గొన్నారు.

15 గంటల విద్యుత్ సరఫరా చేయాలి

కోరుకొండ: వర్షాభావ పరిస్థితుల్లో రైతులు డీలా పడుతున్నారని అందువల్ల ప్రస్తుతం ఇస్తున్న 7గంటల విద్యుత్ సరఫరాను 15గంటలకు పొడిగించాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటి వరకూ పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటిని విడుదల చేయలేదని వర్షాలు సరిగాలేక పుష్కరసాగునీరు రాక రైతులు వరినాట్లు వే యలేకపోతున్నారని రైతులు పేర్కొన్నారు. కనీసం బోర్లు ఉన్న చోటైనా నాట్లు వేద్దామంటే 7గంటల విద్యుత్ సర ఫరా సరిపోవడం లేదన్నారు. అందువల్ల 15గంటలు విద్యుత్ సరఫరా చేసినట్లయితే బోర్లు కిందైనా వరినాట్లు వేసుకునే అవకాశం ఉంటుందన్నారు. దీనిపై వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి విద్యుత్ సరఫరాలకు ఆదేశాలివ్వాలన్నారు.

ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

దివాన్‌చెరువు: విద్యార్థులకు చక్కని విద్యా బోధన అందించి అందరి మన్ననలను ఉపాధ్యాయులు చిరంజీవి, సుబ్బలక్ష్మి అందుకున్నారని కొండ గుంటూరు సర్పంచ్ పల్లేటి వెంకటలక్ష్మి, ఎంపీటీసీ పెమ్మనబో యిన వెంకటేష్ అన్నారు. కొండ గుంటూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చిరంజీవి, సుబ్బలక్ష్మి వేరే పాఠశాలకు బదిలీ అయ్యా రు. ఈసందర్భంగా గురువారం జరిగిన సభ లో వీరిద్దరికి పాఠశాల తరపున మనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. తమకు జరిగిన సన్మానానికి ఉపాధ్యాయులు ఉచితరీ తిన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వీరబాబు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ఆధ్వర్యంలో..

కొండ గుంటూరు గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. సర్పంచ్ పల్లేటి వెంకటలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ తల్లి పాలతో పిల్లల వ్యాధినిరోధక శక్తి పెరు గుతుందన్నారు. ఈసందర్భంగా 15ఏళ్లలోపు చిన్నారులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లిలు తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్ హోమ్స్‌కు కొత్త రిజిస్ట్రేషన్లపై అవగాహన

కాకినాడ క్రైం: జిల్లాలోని చైల్డ్‌కేర్ ఇనిస్టిట్యూషన్ చిల్డ్రన్ హోమ్స్‌కు కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంపై బుధవారం అవగా హన సదస్సు ఏర్పాటుచేశారు. కాకినాడ గాం ధీభవన్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా అడిషనల్ ఎస్పీ ఏఆర్ దామోదర్ శ్రీ, శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకురాలు (పీడీ) శారదాదేవి హాజరయ్యారు. ఏఎస్పీ దామోదర్ మాట్లాడుతూ సమాజంలో నిరా దరణకు గురైన పిల్లల రక్షణలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయమన్నారు. ప్రతీ చిల్డ్రన్‌హోమ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా పిల్లల కదలికలను ఎప్పటిక ప్పుడు గుర్తించవచ్చని, ఎవరైతే అపసా మాన్య ప్రవర్తనను కలిగి ఉంటారో వారికి త గిన కౌన్సెలింగ్ అందించడం ద్వారా బాలల ప్రవర్తనా మార్పునకు కృషిచేయవచ్చన్నారు. ఐసీడీఎస్ పీడీ శారదదేవి మాట్లాడుతూ ఏజెన్సీలో చదువులు మధ్య ఆపివేసే బాలల సంఖ్య ఎక్కువగా ఉందని, ఈ విషయంలో స్వచ్ఛంద సంస్థలు చొరవ చూపి పిల్లల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. రీజ నల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ప్రొబేషన్ అధికారి నందగోపాల్ మాట్లాడుతూ పిల్లలతో పనిచే స్తున్న హోమ్స్‌లో ఈ నెల 10వ తేదీలోగా రా జమహేంద్రవరం జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ వైసత్యశివనాథ్, జిల్లా బాలల పరిరక్షణాధికారి సీహెచ్ వెంక టరావు, జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యురాలు పద్మావతి, స్పెషల్ జువైనల్ పోలీస్ యూనిట్ డీఎస్పీ విజయారావు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

సీతానగరం:
గీతా బాలాజీ : గౌతమ్‌నంద
రామదుర్గ : నిన్నుకోరి
కోరుకొండ:
రామకృష్ణ : శమంతకమణి

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

అక్కు ఉపకులపతి ముత్యాలునాయుడు

దివాన్‌చెరువు: ఆధునిక సమాజంలో మారుతున్న సాంకే తిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు అన్నారు. అప్పుడే మంచి ఫలితాలు సాధించగలమని చెప్పారు. నన్నయ విశ్వ విద్యాలయానికి ఇన్ఫోప్లేట్ టెక్నాలజీ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్‌కి మధ్య అ వగాహనా ఒప్పందం కుదిరింది. ఈ ఎంవోయూ ద్వారా విశ్వ విద్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగంలో చదువుతున్న బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవసరమైన పూర్తి మెటీరియల్ తక్కువ ఖర్చుతోనే ఆన్‌లైన్ ద్వారా లభిస్తుంద న్నారు. విద్యా సులభతరం అయిన నేపథ్యంలో విద్యార్థికి అవసరమైన ఏ సమాచారం అయినా ఆన్‌లైన్ ద్వారా లభి స్తోందన్నారు. అయితే వాటిలో విద్యార్థులకు ఉపయోగపడే సమాచారం మాత్రమే అందించడంలో తల్లిదండ్రులు, అధ్యాప కులు పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులకు అవసరమైన సమాచారం మాత్రమే ఇవ్వడం కోసమే ఈ కంపెనీతో అవగా హన కుదుర్చుకున్నామన్నారు. దీని ద్వారా బీటెక్ చదువుతు న్న విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ చాలా తక్కువ



ఒప్పంద పత్రం అందుకుంటున్న ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మురళీధర్

ఖర్చుతో లభిస్తుందని చెప్పారు. ఈ మెటీరియల్ ఫొటోలు, వీ డియోల రూపంలో ఉంటుందని, సంస్థ సూచించే విధంగా విద్యార్థులు ఆన్‌లైన్‌లో పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ టి.మురళీధర్, ఇన్ఫోప్లేట్ టెక్నా లజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ ఒ.రమేష్, నన్నయ విశ్వవిద్యా లయం ఐటీడీన్ ఆచార్య పి.సురేష్ వర్మ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పెర్సిస్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణీ



అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు

తల్లిపాల విశిష్టతను తెలియజేయాలి : చంటిబాబు

దివాన్‌చెరువు: తల్లిపాల విశిష్టతను తెలియజేయడంలో అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాజా నగరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గంగిశెట్టి చంటిబాబు అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాలచర్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఐసీడీఎస్ రాజానగరం ప్రాజెక్టు సీడీపీవో వై.సుశీలా కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చంటిబాబు మాట్లాడుతూ ప్రతి గర్భిణికి, బాలింతకు తల్లిపాల ప్రాముఖ్యత, శిశు సంరక్ష ణపై అవగాహన కల్పించాలని కోరారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో సుశీలకుమారి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్య తను వివరించేందుకు ఈనెల 7వరకూ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. తల్లిపాలతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. ఈసందర్భంగా ఎమ్మార్ వ్యాక్సిన్ గురించి అవగాహన కల్పించారు. గ్రామంలోని ఇద్దరు గర్భిణు లకు సామూహిక సీమంతాలు చేశారు. ఎంపీటీసీ మాజీ బీజేపీ నాయకుడు గంగిశెట్టి సోమేశ్వరరావు, పాలచర్ల గ్రామం లోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలలోని 65మంది పిల్లలకు ఏకరూప దుస్తులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.వరలక్ష్మి, జన్మభూమి కమిటీ సభ్యులు గంగిశెట్టి వీరబ్రహ్మ వసంతరాయుడు, పి.రామకృష్ణ, ఆర్.దుర్గ, వి.తులసీ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బా లింతలు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

రాజానగరం: తమ సంఘంలో ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభా వంతులైన పేదవిద్యార్థులకు తమ సంఘం తరపున ఆర్థిక సహాయం అందచేస్తున్నట్లు రాజానగరంలోని కరికాల భక్తుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, శ్రీశైలం వెల్ఫేర్ కమిటీ సభ్యుడు బైరెడ్డి మల్లిబాబు తెలిపారు. ఈసందర్భంగా రాజాన గరంలోని రావులచెరువు గట్టున ఉన్న శ్రీగోగులమ్మ ఆలయ సన్నిధిలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఈమేరకు చెక్కులను అందచేశారు. ఈసందర్భంగా సంఘ అధ్యక్షుడు మల్లిబాబు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన తమ సంఘంలోని సభ్యుల పిల్లలకు చదువులో మరింత ప్రోత్సాహం చాలనే ఉద్దేశంతో ఈనిర్ణయం తీసుకున్నామన్నారు. రెండేళ్లుగా ఈకార్యక్రమం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నామ న్నారు. దీనిలో భాగంగా గ్రామానికి చెందిన సాంబత్తుల రా మ తులసికి రూ.5వేలు, దేవపాటి సతీష్‌కు రూ.5 వేలు నగదు చెక్కులను అందచేశామన్నారు. కార్యక్రమంలో సాంబ త్తుల రామకృష్ణ, గాడి రాజారావు, పాలాడి మల్లేశ్వరరావు,



విద్యార్థుల తల్లిదండ్రులకు చెక్కు అందజేస్తున్న సంఘ సభ్యులు

మటపల్లి బాజ్జి, గాడి శ్రీను, సాంబత్తుల శ్రీను, పాలాడి శ్రీను, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రతిభావంతులైన పేద విద్యార్థులను సంఘ సభ్యులంతా అభినందనలు తెలిపారు.

ఎమ్మార్ టీకా వేయించడం సామాజిక బాధ్యత : డాక్టర్ రవికుమార్



సమావేశంలో ప్రసంగిస్తున్న వైద్యాధికారి రవికుమార్

దివాన్‌చెరువు: చిన్నారులకు మీజిల్స్-రుబెల్లా టీకాను వేయించడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావిం చాలని పాలచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి పి.రవికుమార్ కోరారు. పాలచర్ల పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాలలో గల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ఎమ్మార్ నోడల్ ఉపాధ్యాయులతో బుధవారం సమావేశం నిర్వహించారు. పాలచర్ల పీహెచ్‌సీలో జరిగిన ఈ సమావే శంలో రవికుమార్ మాట్లాడుతూ ఈనెల 7 నుంచి తమ పీహెచ్‌సీ పరిధిలోని చిన్నారులకు ఎమ్మార్ టీకా వేసేం దుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 9నెలల నుంచి 15ఏళ్లలోపు చిన్నారులు 8,723 మందికి టీకాలు వేసేందుకు లక్ష్యంగా నిర్వహించుకున్నామన్నారు. అయితే చిన్నారులందరికీ ఈ టీకాలు వేయించేందుకు వీలుగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ టీకాలు వేసే తేదీలను, ఎమ్మార్ టీకా కేంద్రాలు వివరాలను కూడా విస్తృత ప్రచారం చేయాల న్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మార్ టీకా ప్రగతి తది తర సమాచారాన్ని తమకు తెలియచేయాలని కోరారు. ముఖ్యంగా నిర్ణీత లక్ష్యంలో గల ప్రతి చిన్నారికి ఈ వ్యాక్సిన్ అందేలా శ్రద్ధ వహించాలన్నారు. ఈకార్యక్ర మంలో పాలచర్ల పీహెచ్‌సీ పరిధిలోగల 42 ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలకు చెందిన ఎమ్మార్ నోడల్ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి చెక్కుల పంపిణీ



గాడాలలో చెక్కుల పంపిణీ దృశ్యం

కోరుకొండ: కోరుకొండ మండలం గాడాల గ్రామంలో బుధవారం సాయంత్రం గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి చెక్కు లు పంపిణీ చేశారు. స్వచ్ఛభారత్ పథకం ద్వారా 15మం ది మహిళలు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. వీరందరికీ ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున రాజమహేంద్ర వరం మార్కెట్ కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు, టీడీపీ మండల కన్వీనర్ మింగి లక్ష్మీనారాయణ తదితరు లు పాల్గొన్నారు.

శబరిమలకు అయ్యప్పమాలధారుల సైకిల్‌యాత్ర

రాయవరం: మండలంలోని వి.సావరం గ్రామానికి చెందిన ముగ్గురు అయ్యప్ప మాలధారులు బుధవారం గ్రామం నుంచి శబరిమలకు సైకిల్‌యాత్ర చేపట్టారు. గ్రామానికి చెందిన గురుస్వామి నౌడు త్రిమూర్తులు ఆధ్వ ర్యంలో మేడిశెట్టి శ్రీరాములు, నులుకుర్తి దుర్గాప్రసాద్ అయ్యప్పస్వామి దీక్ష చేపట్టి సైకిల్‌పై శబరిమలైకు బయ లుదేరారు. స్థానిక శివాలయం వద్ద ప్రత్యేకపూజలు నిర్వ హించి యాత్రచేపట్టారు. మాట్లాడుతూ 21రోజులు సైకిల్ యాత్రచేసి శబరిమల చేరుకుంటామని నౌడు త్రిమూ ర్తులు చెప్పారు. తాను 19వసారి అయ్యప్పదీక్ష చేపట్టడం తోపాటు గతంలోను సైకిల్‌యాత్ర చేసినట్లు చెప్పారు.

సత్యదేవుని సన్నిధిలో దివ్యదర్శన భక్తులు

అన్నవరం: పేద భక్తులకు ప్రధాన ఆలయాల దర్శనంలో భాగంగా చేపట్టిన దివ్యదర్శన కార్యక్రమంలో భాగంగా బుధవారం విశాఖ జిల్లా కొయ్యూరు మండలానికి చెందిన 250 మంది భక్తులు సత్యదేవుడిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సూపరింటెండెంట్ బలుపు సత్యశ్రీనివాస్ తదితరులు స్వాగతం పలికారు.



ఉపాధిహామీ గ్రామ సభలు

కోరుకొండ: మండలంలో 20గ్రామ పంచాయతీలలో ఈనెల 7 వరకూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి సంబంధించి 9వ విడత గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఉపాధిహామీ డ్వామా పీడీ ఒక ప్రకటనలో తెలియజేశారు. దీని ప్రకారం బుధవారం నరసాపురం, దోసకాయలపల్లి, కణుపూరు, మునగాల, కాపవరం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. నరసాపురం గ్రామసభకి మండల ఇంజనీరింగ్ అధికారి వి.శ్రీరామకృష్ణ, దోసకాయలపల్లి గ్రామసభకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ టీవీ సుబ్బారావు, కణుపూరు గ్రామసభలకు మండల వ్యవసాయ అధికారి జీబీ కరుణాకరరాజు, మునగాల గ్రామ సభకు గృహనిర్మాణశాఖ ఏఈ జి.ప్రసాద్, పరిశీలకులుగా హాజరయ్యారు. 4వ తేదీన గాదరాడ, శ్రీరంగపట్నం గ్రామాలలో గ్రామసభలు జరుగుతాయన్నారు. 6వ తేదీన కోరుకొండ, గాడాల, కోటికేశవరం, బొల్లెద్దుపాలెం, బూరుగుపూడి, రాఘవాపురం గ్రామాల్లోనూ 7వ తేదీన బుచ్చింపేట, కోటి, మదురపూడి గ్రామాల్లోనూ, గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామసభల అనంతరం ఈనెల 8న మండల ప్రజాపరిషత్ వద్ద సోషల్ ఆడిట్‌పై పబ్లిక్ హియరింగ్ సభ ఉంటుందన్నారు.

పేదలకు వేపాలదిబ్బను ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలి

దివాన్‌చెరువు: దివాన్‌చెరువు పంచాయతీ పరిధిలో గల లక్ష్మీపతి చెరువు, రేగుల చెరువు, నర్సి చెరువులలో నివసిస్తున్న పేదలతోపాటు గ్రామంలోని అర్హులందరికీ వేపాలదిబ్బను ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయాలని దివాన్‌చెరువు సామాజిక కార్యకర్త సూరారపు డేవిడ్‌రాజు కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పంచాయితీలో ప్రభుత్వ భూమి వేపాలదిబ్బ ఉన్నప్పటికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో జాప్యం ఎందుకు జరుగుతుందో అర్థం కావడం లేదన్నారు. అలాగే గ్రామ పంచాయతీ నుంచి పారిశుధ్య కార్మికులు ఏకరూప దుస్తులు, సబ్బులు నిమిత్తం విత్‌డ్రా చేసిన రూ.1.80 లక్షలు నిధులతో వెంటనే కార్మికులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలన్నారు. తద్వారా కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

1.50లక్షల మందికి ఎమ్మార్ వ్యాక్సిన్

డీఎం అండ్ హెచ్‌వో చంద్రయ్య



అంగర పీహెచ్‌సీలో ప్రసవాల పరిస్థితులను తెలుసుకుంటున్న డీఎంఅండ్‌హెచ్‌వో చంద్రయ్య

కపిలేశ్వరపురం: జిల్లాలో లక్షా53వేల మంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశామ ని డీఎం అండ్ హెచ్‌వో కె.చంద్రయ్య అన్నా రు. బుధవారం మండలంలోని అంగర పీహెచ్‌సీలో ఆయన ఎంఆర్ వ్యాక్సిన్ అమలుపై వైద్య, ఆరోగ్య సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాక్సినేషన్ సక్రమంగా అమలు జరుగుతోందని, కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో తల్లిదండ్రులు అవగాహనలేక అభ్యంతరాలు తెలపడంతో సక్రమంగా సాగడంలేదన్నారు. వారానికి నాలుగు రోజుల చొప్పున నెలరోజులు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తామని తెలిపారు. రోగులకు మెరుగైన సేవలందించాలని సిబ్బందికి సూచించారు. అనం తరం మండపేట ప్రభుత్వాసుపత్రిలో ఆయన రూబెల్లా టీకా వేసే కేంద్రాన్ని పరిశీలించారు. ఆయనవెంట రామచంద్రపురం డివిజనల్ ఆఫీసర్, కె.సత్యనారాయణ, స్థానిక ఎంపీహెచ్‌ఎస్ పి.సురేష్, వైద్య, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శనీయం

ఎమ్మెల్సీ సోము వీర్రాజు



సత్తిబాబుకు బంగారు ఉంగరాన్ని బహూకరిస్తున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు

రాజానగరం: అభివృద్ధిలో భారతదేశం రానున్న రోజుల్లో ప్రపంచ దేశాల్లోనే అగ్రగామిగా నిలుస్తుందని ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ అభివృద్ధి మండలి సలహాదారుడిగా నియమితులైన మోది సత్తిబాబుకు నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని అన్నదాన సత్రంలో ఏర్పాటుచేసిన అభినందనసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు దొడ్డా అర్జునరావు అధ్యక్షతన జరిగిన అభినందనసభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ ఇప్పటికే యోగాడేను నిర్వహిస్తున్నాయన్నారు. భారతదేశ కీర్తి ప్రతిష్ఠలను నలుదిశలా ఇనుమడింప చేయాలన్న సంకల్పంతోనే బీజేపీ పనిచేస్తోందన్నారు.

మోదికి ఘన సత్కారం

రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమితులైన రాజానగరం గ్రామానికి చెందిన మోది సత్తిబాబును ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన సత్తిబాబు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, రాజమహేంద్రవరం పార్లమెంట్ కన్వీనర్‌గా అనేక పదవులు చేపడుతున్నారన్నారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. అనంతరం సత్తిబాబును పూలమాలలు, దుశ్శాలువాలు, బంగారు ఉంగరంతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ తులసి, నీరుకొండ వీరన్న చౌదరి, గంగిశెట్టి సోమేశ్వరరావు, గంటా స్వామి, తన్నీరు త్రిమూర్తులు, దుర్గపు నూకరాజు, కంకటాల సత్యనారాయణ, దొండపాటి లాజర్, బోయిడి దుర్గారావు, దూలం పెద్ద, కామరాజు చౌదరి, సుంకర చిన్నారావు, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు నిడమర్తి సత్తిరాజు పాల్గొని సత్తిబాబును పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.



పాఠశాల ఆవరణలో ఆకుకూరల సాగు



న్యూట్రీ గార్డెన్స్‌లో అరటి తోటలు

న్యూట్రీ గార్డెన్స్‌లో పచ్చదనం కళకళ

దివాన్‌చెరువు: న్యూట్రీ గార్డెన్స్‌లో పెంపకంతో పాలచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పచ్చదనంతో కళకళలాడుతోంది. పాఠశాలకు ఉన్న కొద్ది స్థలాన్ని సైతం చక్కగా వినియోగించుకుంటూ మొక్కల పెంపకంలో పాఠశాల విద్యార్థులను కూడా ఉపాధ్యాయులు భాగస్వాములను చేస్తున్నారు. పాలచర్ల జడ్పీఉన్నత పాఠశాలలో అయిదారేళ్లుగా అరటి మొక్కలను సాగు చేస్తుండగా, రెండేళ్ల కాలంగా గోంగూర, తోటకూర, పాలకూరతోపాటు వంగ, బెండ వంటి కూరగాయలను పెంచుతున్నారు. ఉన్నత పాఠశాల వెనుక భాగంలో, ముందు భాగంలో ఖాళీగా ఉన్న స్థలంలో కేవలం దాదాపు రెండు సెంట్ల విస్తీర్ణాన్ని ఈ న్యూట్రీగార్డెన్ వంటి వాటిని మధ్యాహ్న భోజన పథకంలోని వంటకు వినియోగించి విద్యార్థులకు వడ్డిస్తున్నారు. మరికొన్నింటిని చుట్టు పక్కల వారికి పంచి పెడుతున్నారు. ఈ తోటలో సాగులో పాఠశాల విద్యార్థులు కూడా భాగస్వామ్యులవుతారని ఉపాధ్యాయులు చెప్పారు. దీనిపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.ఆదినారాయణ మాట్లాడుతూ మంచి పోషక విలువలు గలిగిన కూరగాయలను సేంద్రియ పద్ధతిలో పండించిన స్వచ్ఛమైన వాటిని ఆహారంగా తీసుకోవాలని విద్యార్థులకు వివరించేందుకు తమకు న్యూట్రీ గార్డెన్ పెంపకం బాగా ఉపయోగపడుతోందన్నారు. పాఠశాల తోటలో పండించిన కూరగాయలను ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలు ద్వారా వండించి పాఠశాల విద్యార్థులకే వడ్డించడం జరుగుతోందన్నారు.

రూ.4కోట్ల పన్ను చెల్లింపునకు అంగీకారం

మిగిలిన వారిపై త్వరలోనే దాడులు :కమిషనర్

తుని: తునిలో మంగళవారం ఇన్‌కాం ట్యాక్స్ అధికారులు దాడులు చేసిన నేపథ్యం లో 11కోట్ల అదనపు ఆదాయానికి గాను సంబంధిత వ్యక్తులు రూ.4కోట్ల పన్ను చెల్లించేందుకు అంగీకారం తెలిపినట్లు తెలిసింది. విశాఖపట్నం ఇన్‌కాం ట్యాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్ సీహెచ్ ఓంకారేశ్వర్ ఆధ్వర్యంలో 12మంది అధికారు లు 60మంది సిబ్బంది సర్వే ఆపరేషన్ నిర్వహించారు. పట్టణం లోని నగల వ్యాపారులు, కొంతమంది డాక్టర్లు పెద్ద మొత్తం లో ఆదాయాన్ని సంపాదించినప్పటికి తగిన రీతిలో ఆదాయం పన్ను చెల్లించనట్లు గుర్తించారు. దీంతో అధికారుల మంగళవారం ఉదయం 11నుంచి అర్ధరాత్రి 2గంటల వరకు దాడులు జరిపారు. అదనపు ఆదాయానికి రూ.4కోట్లు వరకు ఈ నెలాఖరు లోగా పన్ను చెల్లించేందుకు పన్ను చెల్లింపుదారులు అంగీకరించారు. ఇదేరీతిలో పట్టణంలో అనేక మంది వ్యాపారులు, వైద్యులు వారి ఆదాయానికి అగిన రీతిలో పన్ను చెల్లింపు జరగడం లేదని తమవద్ద సమాచారం ఉందని ఏ సమయంలోనైనా మిగిలివారిపై దాడులు నిర్వహిస్తామని అధికారులు చెప్పారు.

కౌశికలో జారిపడి వ్యక్తి మృతి

అంబాజీపేట: గంగలకుర్రు అగ్రహారం శివారు ప్రాంతంలో ఉన్న అప్పర్‌కౌశికలో ప్రమాదవశాత్తు వ్యక్తి జారిపడి మంగళవారం రాత్రి మృతి చెందాడు. గంగలకుర్రు అగ్రహారానికి చెందిన మట్టా కమలేశ్వరరావు (46) మంగళవారం రాత్రి పాడిగేదెను ఇంటికి తీసుకొస్తున్న సమయంలో కౌశిక గట్టు నుంచి జారిపడిపోయాడు. దీంతో కమలేశ్వరరావు మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. మృతుడు కుటుంబ సభ్యులు చిట్టిమేను వెంకటేశ్వరరావు ఫిర్యాదుతో కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్.భీమరాజు తెలిపారు.

కాంట్రాక్ట్ లెక్చరర్లకు న్యాయం చేయండి


ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు కాంట్రాక్టు లెక్చరర్ల వినతి



ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు వినతి పత్రం అందచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు

రాజానగరం: తమ సర్వీసును క్రమబీకరిస్తామంటూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలుచేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వి.కనకరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ సోము వీర్రాకు వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా బుధవారం స్థానిక విలేఖర్లతో వారు మాట్లాడుతూ కాంట్రాక్టు వ్యవస్థను తీసుకువచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. సమాన పనికి సమానవేతనం కల్పించాలంటూ సుప్రీంకోర్టు చెప్పిన తీర్పును సైతం అమలుజేయకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల పిల్లలు చదువుకునే ప్రభుత్వ కళాశాలలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కళాశాలలు తెరిసి మూడు నెలలు కావస్తున్నా తమను రెన్యువల్ చేయలేదన్నారు. దీనిపై ఎమ్మెల్సీ సోము వీర్రాజు స్పందిస్తూ ఒప్పంద అధ్యాపకుల సమస్యలను వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు లక్ష్మణరావు, అమర్ కళ్యాణ్, నరసింహం, బాలమురళి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సుందరకాండ పారాయణం



సుందరకాండ పారాయణ దృశ్యం

కోరుకొండ: స్థానిక ఆర్యవైశ్య కోరుకొండ రామాలయం వద్ద బుధవారం పవిత్ర శ్రావణమాసం దసమి పర్వదిన సందర్భంగా ఉభయ వేధాంత పండితులు ఇరగవరపు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణ భక్తి ప్రపత్తులతో జరిగింది. అంతకు ముందు కోదండరాముడుకి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి సహస్ర తులసీదళ అర్చన, అమ్మవారికి సహస్ర కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్వవైశ్య సమాజానికి చెందిన మహిళలు, ఆలయ కమిటీ వారు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నేడు టీడీపీ మండల సమావేశం

కోరుకొండ: కోరుకొండ టీడీపీ మండల సమావేశం గురువారం మధ్యాహ్నం 3గంటలకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు జరుగుతుందని టీడీపీ మండల కన్వీనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు. ఈసమవేశానికి పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు గ్రామ కమిటీ అధ్యక్షులు, గ్రామ కమిటీ కార్యదర్శులు హాజరుకావాలని పేర్కొన్నారు.

పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరంసిటీ: భార్య గొడవ పడి పుట్టింటికి వెళ్లిపోవడంతో మనస్తాపం చెందిన భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. వివరాల్లోకి వెళ్లితే స్థానిక రైల్వే క్వార్టర్స్ కుచెందిన ముత్యాల కిరణ్‌కుమార్ తన భార్య వెంకటపద్మావతితో గొడవ పడ్డాడు. దీంతో అక్కడికి సమీపంలో ఉన్న పుట్టింటికి ఆమె వెళ్లిపోయింది. అనంతరం భార్యకోసం వెళ్లిన కిరణ్ కుమార్ ఇంటికి రావాలని కోరినా ఆమె నిరాకరించడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగాడు. వెంటనే బంధువులు అతడిని చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు టూటౌన్‌పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎంఆర్ వ్యాక్సిన్ చిన్నారులకు తప్పనిసరి

మేయర్ పంతం రజనీశేషసాయి

వ్యాక్సిన్ వేసే ప్రక్రియను పర్యవేక్షించిన ఎమ్మెల్యే ఆకుల, మేయర్, కమిషనర్ విజయరామరాజు



వ్యాక్సిన్ ప్రక్రియను పరిశీలిస్తున్న మేయర్ , ఎమ్మెల్యే, కమిషనర్

రాజమహేంద్రవరం సిటీ: ప్రాణాంతక వ్యాధులు రాకుండా మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్‌ను చిన్నారులకు తప్పనిసరిగా వేయాలని రాజమహేంద్రవరం మేయర్ పంతం రజనీశేషసాయి అన్నారు. రాజమహేంద్రవరంలో తుమ్మలోవ, సీతంపేట, లిస్టర్‌పేట, నన్నయ్య హైస్కూల్ తదితర ప్రాంతాలలోని రుబెల్లా టీకాల వేసే కార్యక్రమాన్ని మేయర్, ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, కమిషనర్ విజయరామరాజులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ళ మధ్య వయస్సు కలిగిన పిల్లలందరికీ వేయించాల్సిన బాధ్యత వారివారి తల్లిదండ్రులు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య సిబ్బందిపైన ఉందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నారులలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతులుగా ఉండడానికి ఈ వ్యాక్సిన్ ఉపయోగపడుతుందని తెలిపారు. 3, 5 తేదీలలో నగరంలో ఈ వ్యాక్సిన్ వేస్తారని ఆయన తెలిపారు. కమిషనర్ విజయరామరాజు మాట్లాడుతూ రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పని చేయాలని సూచించారు. అనంతరం వార్డుల వారీగా పాఠశాలలో జరుగుతున్న వ్యాక్సిన్ ప్రగతిపై సమీక్షించారు. ఈ వ్యాక్సిన్ భద్రపరచిన ఎఫ్ఆర్‌సీ, అంబేద్కర్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్లను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రెడ్డి పార్వతి, అదనపు కమిషనర్ శ్రీనివాసరావు, మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏసీపీగా సత్యనారాయణరాజు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా సీహెచ్ సత్యనారాయణరాజు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. గోదావరి అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (గుడా)లో జూనియర్ ప్లానింగ్ అధికారిగా బాధ్యతలు నిర్వహి



స్తున్న సత్యనారాయణ రాజు అక్కడ నుంచి బదిలీపై రాజమహేంద్రవరం ఏసీపీగా వచ్చారు. గతంలో నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగంలో పలు హోదాల్లో పని చేసిన అనుభవం సత్యనారాయణ రాజుకు ఉంది. ఈ సందర్భంగా సత్యనారాయణ రాజును కార్పొరేషన్ సిబ్బంది అభినందించారు.

● సినిమా గైడ్

అశోక	బాహుబలి-2
స్వామి	దండుపాళ్యం-2
గీతా అప్సర	వాసుకి
కుమారి	ఫిదా
నాగదేవి	శమంతకమణి
శ్రీ శివజ్యోతి	మాయామాల్
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	నిన్నుకోరి
మేనక	ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్-8
అనూశ్రీ(సాయికృష్ణ)	గౌతమ్‌నంద
సూర్యప్యాలెస్	గౌతమ్‌నంద
సూర్యమినీ	ముబారకాం
శ్యామల	ఫిదా
రాజా	గౌతమ్‌నంద

వేదాంత ఉపన్యాసాలు

గోదావరిసిటీ: కళాగౌతమీ ఆధ్వర్యంలో ఈనెల 10నుండి 12 వరకూ స్థానిక ధర్మంచర కమ్యూనిటీ హాల్లో సాయంత్రం 6గంటలకు వేదాంత ఉపన్యాసాలు జరుగుతాయని ఆ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ బీవీఎస్ మూర్తి తెలిపారు. విద్యారణ్య బాష్య పండితుడు కడియాల వెంకట సత్యసీతారామ ఘనపాఠి కర్మతత్వంపై, మహామహోపాధ్యాయ విశ్వనాధ గోపాలకృష్ణశాస్త్రి బ్రహ్మతత్వంపై, శాస్త్రకల్పద్రుమ చిర్రావూరి శ్రీరామశర్మ ఉపాసనాతత్వం పై మూడు రోజులు ఉపన్యాసాలు జరుగుతాయని ఆ యన తెలిపారు. 14న టి.నగర్ విశ్వేశ్వరస్వామి కల్యాణమండపంలో కళాగౌతమీ వార్షిక సభ జరుగుతుందన్నారు.

పింఛన్ పంపిణీ కేంద్రంలో మేయర్, ఎమ్మెల్యే తనిఖీ

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక 39వ డివిజన్‌లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో పింఛన్ పంపిణీ కేంద్రాన్ని మేయర్ పంతం రజనీ శేషసాయి, ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణలు బుధవారం తనిఖీ చేశారు. అక్కడ పింఛన్లు పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. పింఛన్లు లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతినెల సకాలంలో వచ్చి పింఛను తీసుకుని వెళ్ళాలని నగరంలో అర్హులుగా ఉండి, ఇంకా పింఛను రానివారికి పింఛను వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. నగరంలో అర్హులందరికీ ఇళ్ళు వచ్చే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ రెడ్డి పార్వతి, ఈఈ, అధికారులు పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న మేయర్, ఎమ్మెల్యే (2 ఆర్‌జెవై సిటీ 1 అని నెట్‌లో)

పింఛను పంపిణీలో నిర్లక్ష్యం వహించొద్దు

● కమిషనర్ విజయరామరాజు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థలో అర్హులైన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న పింఛను పంపిణీలో ఏఅధికారి నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని కమిషనర్ విజయరామరాజు హెచ్చరించారు. బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలలో పింఛను పంపిణీ చేస్తున్న బట్వాడా కేంద్రాల వద్ద పని తీరును ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందికి అక్కడి నుంచే పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 18,724 మంది పింఛను దారులు ఉండగా, బుధవారం నాటికి 50 శాతం బట్వాడా జరిగిందని తెలిపారు. మిగిలిన పింఛన్లు సకాలంలో చెల్లించేలా చేపడుతున్నామని తెలిపారు.



పింఛన్ బట్వాడా కేంద్రంలో ఐరిష్ తనిఖీ చేస్తున్న దృశ్యం

దేశ ఔన్నత్యానికి ప్రతీక మన జాతీయ పతాకం

ఘనంగా పింగళి 140వ జయంతి



పింగళి వెంకయ్యకు నివాళులర్పిస్తున్న సుబ్బారాయుడు తదితరులు

గోదావరిసిటీ: దేశ ఔన్నత్యాన్ని దేశ గౌరవాన్ని పెంపొందించే జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపొందించడం దేశానికే గర్వ కారణమని ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ అధ్యక్షుడు బూర్లగడ్డ సుబ్బారాయుడు అన్నారు. పింగళి 140వ జయంతోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మంగళవారపు పేటలో ట్రైనింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జాతీయ పతాకం గురించి క్లుప్తంగా వివరించారు. అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రాచర్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ పాఠశాల ప్రాంగణంలో మహనీయుల విగ్రహాన్ని ప్రతిష్ఠించడమే కాకుండా వారి చరిత్రను విద్యార్థులకు తెలియజెప్పి. విగ్రహాల పట్ల తీసుకొంటున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. కో ఆప్షన్ సభ్యుడు కోడూరి విఠోబా మహారాజ్ మాట్లాడుతూ జాతీయపతాకాన్ని రూపొందించిన ఆంధ్రుడు పింగళి జాతి గుండెల్లో ఉండాల్సింది పోయి, పోటీ పరీక్షల్లో ఆయనొక జనరల్ నాలెడ్జ్ ప్రశ్నగా మిగిలిపోవడం బాధాకరమన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన పింగళి ఆదర్శనీయుడని 23వ డివిజన్ కార్పొరేటర్ యిన్నమూరి రాంబాబు అన్నారు. మాజీ కార్పొరేటర్ కురగంటి సతీష్ మాట్లాడుతూ ప్రపంచములోనే దేశ ప్రతిష్టను పెంచేలా హిందూ, ముస్లిం, క్రైస్తవుల చిహ్నాన్ని జాతీయ జెండాలో పొందుపర్చి మన తెలుగువారి ఔన్నత్యాన్ని చాటారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చక్కా త్రినాథ్, రెడ్డి పణిబాబు, కర్రి సత్యనారాయణ, ఉప్పల శ్రీను, ఎస్‌కె.రబ్బానీ, సంపత్, సూపరింటెండెంట్ నరసింహ, రమణ, మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

5న అమెరికా చిన్నారుల గీతా పారాయణం

గోదావరిసిటీ: రాజమహేంద్రవరం గౌతమీ ఘాట్‌లో శ్రీదత్తముక్తి క్షేత్రంలో ఈనెల 5వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు అమెరికాకు చెందిన చిన్నారులు సింధు(12), శృతి(9) ఇద్దరు సోదరీమణులు భగవద్గీత పారాయణం చేస్తారని దత్తక్షేత్రం నిర్వాహకులు తెలిపారు. చిన్నారులు కాలిఫోర్నియాలో ఉంటున్న విప్పర్తి ఆనందమూర్తి, విజయలక్ష్మి దంపతుల కుమార్తెలని చెప్పారు. తమ పిల్లలకు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ఆధ్యాత్మిక నేపధ్యాన్ని బాల్యంలోనే అలవరచాలన్న సంకల్పంతో మైసూరు శ్రీదత్త పీఠాధిపతి, శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులతో హనుమాన్ చాలీసా, భగవద్గీత వంటివి నేర్పించారు. టెక్సాస్‌లో జరిగిన 24 గంటల హనుమాన్ చాలీసా కార్యక్రమంలో ఈ చిన్నారులు రాణించి గిన్నిస్‌బుక్‌లో నమోదయ్యారు. భగవద్గీతలోని 700శ్లోకాలతోపాటు ఆధ్యాత్మిక అంశాలను మైసూరులో సచ్చిదానందస్వామీజీ సమక్షాన గతనెలలో ఆలపించి వారి ఆశీస్సులు పొందారు. స్వామీజీ సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

దేవాంగ పేద విద్యార్థులకు రూ.5లక్షల ఉపకార వేతనాలు

రాజమహేంద్రవరం సిటీ: తొలి విడతగా ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి, ఇంటర్ చదువుతున్న పేద దేవాంగ విద్యార్థులకు రూ.5లక్షల ఉపకార వేతనాలు అందజేయనున్నట్టు దేవాంగ యూత్ ఫౌండేషన్ సంస్థ చీఫ్ కో ఆర్డినేటర్ పుచ్చల రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారిని ఆదుకోవడానికి నూతనంగా స్థాపించబడిన దేవాంగ యూత్ ఫౌండేషన్ ఆవిర్భావ వేడుకలు ఈనెల 6వ తేదీ ఉదయం 10గంటలకు స్థానిక జాంపేట కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దేవాంగ కులానికి చెందిన ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తామన్నారు.

రెండో రోజు 29,107 మంది చిన్నారులకు రెబెల్లా వ్యాక్సిన్

రాజమహేంద్రవరంసిటీ: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో రెండో రోజు మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ 29,107 మంది చిన్నారులకు వేసినట్లు కమిషనర్ విజయరామ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. నగరపరిధిలో రెండురోజులు నిర్ధేశించిన ప్రదేశాలలో నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం, కార్పొరేషన్ సిబ్బంది చేపట్టారు. నగరంలోని కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలు హైస్కూల్స్, అంగన్‌వాడీ సెంటర్లు, అర్బన్ హెల్త్ సెంటర్లలో రుబెల్లా వ్యాక్సిన్‌ను ప్రతిష్టాత్మకంగా చెపట్టి చిన్నారులకు సిబ్బంది వేశారని ఆయన తెలిపారు. బుధవారం 60 అంగన్‌వాడీ కేంద్రాలు, 99 పాఠశాలల్లోని వ్యాక్సిన్ అందజేసినట్టు తెలిపారు. రెండురోజులు కలిపి 67,410 మంది చిన్నారులకు వ్యాక్సిన్ ఇచ్చామన్నారు. నగరంలో ఉన్న 172 అంగన్ వాడీ కేంద్రాలల్లోనూ గురువారం వ్యాక్సిన్ వేస్తారని ఆయన తెలిపారు.


విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది


వ్యాక్సినేషన్ వేయిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

కంటిపూడి స్కూల్లో..

కంటిపూడి రామారావు ప్రాథమిక పాఠశాలలో రుబెల్లా వ్యాక్సిన్‌ను మెప్మా అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పెనుగొండ విజయభారతి ఆధ్వర్యంలో చిన్నారులకు వేయించారు. 9నెలల నుంచి 15 ఏళ్ళ మధ్య వయస్సు కలిగిన పిల్లలందరికీ రుబెల్లా వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పద్మావతి, ఉపాధ్యాయులు, వైద్య శిబ్బంది పాల్గొన్నారు.

ట్రైనింగ్ కళాశాలలో ..

రాజమహేంద్రవరం స్థానిక ట్రైనింగ్ కళాశాలలో ప్రభుత్వం చెపట్టిన ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో 353 మంది విద్యార్థులకు బుధవారం వ్యాక్సిన్ ఇచ్చారు. దీనిలో ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ రాచెర్ల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు కేవస్ శాస్త్రి, మాజీ కార్పొరేటర్ కురగంటి సతీష్, కళాశాల పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

3, 5 తేదీల్లో వ్యాక్సిన్

21వ డివిజన్ పరిధిలో రూబెల్లా వ్యాక్సిన్ వేయించుకోని పిల్లలకు 3, 5 తేదీలలోను వ్యాక్సిన్ వేస్తారని ఆ డివిజన్ కార్పొరేటర్ కొమ్మా శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక బంగారయ్య పాఠశాలల్లో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సినేషన్ ఆయన బుధవారం వేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుహాసిని, కార్పొరేషన్ ఎంహెచ్‌వో డాక్టర్ మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో నేడు ఉచిత వైద్య శిబిరం

రాజమహేంద్రవరంసిటీ: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉదయం 9గంటలకు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ గుబ్బల రాంబాబు, తుమ్మిడి అరుణ్‌కుమార్‌లు తెలిపారు. దీనికి ప్రముఖ సినినటుడు సుమన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని చెప్పారు. ఈ వైద్యశిబిరంలో చక్రధర్ హాస్పటల్, పరమహంస యోగానంద నేత్రాలయం, సీఆర్‌డీ డెంటల్ క్లీనిక్, ఆయుష్ విభాగం వైద్యులు వైద్యసేవలందిస్తారని తెలిపారు. దీనికి అతిథులగా 50డివిజన్ కార్పొరేటర్ గుత్తుల మురళీధర్, ఓఎన్‌జీసీ మహిళా సమితి దుర్గాభవాని పాల్గొంటారని తెలిపారు. ఈ వైద్య శిభిరాన్ని లాలాచెరువు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

పలువురు కాపునేతల సంఘీభావం

గోదావరిసిటీ: ముద్రగడ పద్మనాభం తలపెట్టిన చలో అమరావతి పాదయాత్ర నేపథ్యంలో గృహ నిర్బంధంలో ఉన్న రాజమహేంద్రవరం కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నందెపు శ్రీనివాస్‌కు పలువురు నేతలు సంఘీభావం తెలిపారు.

ఘనంగా పింగళి వెంకయ్య140వ జయంతి

గోదావరిసిటీ: స్థానిక రాజమహేంద్రవరం పీజీ కళాశాలలో పింగళి వెంకయ్య 140వ జయంతి వేడుకలు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పింగళి వెంకయ్య ఉద్యమ కారుడిగా 19వ ఏటనే దేశభక్తిని చాటుకున్నారన్నారు. పింగళి వెంకయ్య మదిలో జాతీయ జెండా ఇలా ఉండాలనే విషయాలను నిర్ణయించుకుని దాని గురించి దేశమంతటా ప్రచారం చేశారన్నారు. అన్ని వర్గాలవారిని దృష్టిలో పెట్టుకుని ఆయన రూపొందించిన జాతీయ పతాకం దేశానికి ప్రతీకా మిగిలిందని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ నాళం రజని మాట్లాడుతూ పింగళి ఆనాడు తాను చనిపోయిన తరువాత తన బౌతికకాయంపై జాతీయ జెండాను ఉంచి కాటి వరకూ తీసుకుని వెళ్ళిన తరువాత ఆ జెండాను రావిచెట్టుకు కట్టమని ఆయన కోరారన్నారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య సోదరుడి కుమార్తె పీవీకే దుర్గానాగేశ్వరిని ఘనంగా సత్కరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై.రామారావు మాట్లాడుతూ పింగళి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.



దుర్గానాగేశ్వరిని సత్కరిస్తున్న దృశ్యం

మాస్టర్ మైండ్స్ విద్యార్థికి ఆలిండియా ర్యాంక్


మాస్టర్ మైండ్స్ విద్యార్థిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ

రాజమహేంద్రవరం సిటీ: ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అక్కౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సీఏ-ఐపీసీసీ పరీక్ష ఫలితాలలో మాస్టర్ మైండ్స్ విద్యార్థి కె.గిరీష్ నాగసాయి ఆల్ ఇండియా 35వ ర్యాంకు సాధించినట్టు బ్రాంచ్ అడ్మిన్ ప్రిన్సిపాల్ దేవీరెడ్డి భవాని ప్రసాద్, అకడమిక్ ప్రిన్సిపాల్ ఎం.ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ ఆయన కార్యాలయంలో విద్యార్థి కె.గిరీష్‌నాగసాయిని శాలువాతో పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి అభినందించారు. సీఏ వంటి జాతీయ స్థాయి కోర్సులలో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించడం నిజంగా హర్షించదగిన విషయమని తెలిపారు. విద్యార్థులందరూ ముందు ముందు కోర్సులలో కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణులై మంచి చార్టర్డ్ అక్కౌంటెంట్‌లుగా స్థిరపడాలని ఈ సందర్భంగా శాసనసభ్యుడు ఆకాంక్షించారు. అత్యుత్తమమైన విద్యా ప్రణాళిక, అనుభవజ్ఞులు ప్రతిభావంతులైన అధ్యాపక బృందంచే ఇచ్చే విద్యాబోధన విద్యార్థులు మంచి ర్యాంకులు పొందడానికి, మంచి పాస్ పర్సంటేజ్ సాధించడానికి దోహదపడుతోందని బ్రాంచ్ ప్రిన్సిపాల్ తెలిపారు.

మద్యం దుకాణం తొలగించాలని వినతి

రాజమహేంద్రవరంసిటీ: స్థానిక ఎస్‌కేఆర్ ఉమెన్స్ కాలేజి వసతి గృహం గేటు సమీపంలో ఉన్న మద్యం దుకాణాన్ని అక్కడ నుంచి తొలగించాలని వైసీపీ ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిళారెడ్డి డిమాండ్ చేశారు. ఆమె కళాశాల ప్రిన్సిపాల్, స్థానికులతో కలసి బుధవారం ఎక్సైజ్ సూపరింటిండెంట్ సూర్జీత్ సింగ్‌ను కలసి సమస్యను వివరించారు. వసతిగృహం గేటుకు దగ్గరలోనే మద్యం దుకాణం పెట్టారని దీని వల్ల విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని విన్నవించారు. దీనిపై స్పందించిన ఇఎస్ వినతి పత్రాన్ని అందిస్తే తాను పరిశీలించి ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఈడీ కాలేజి ప్రిన్సిపాల్ ఉమా, మైనార్టీ నాయకులు మహ్మద్ అరీఫ్, ఉపాధ్యాయురాలు వైశాలి తదితరులు పాల్గొన్నారు.

కేసు విత్‌డ్రా చేసుకోవాలంటూ భార్యపై దాడి

రాజమహేంద్రవరంసిటీ: కేసు విత్‌డ్రా చేసుకోమంటూ స్థానిక మూలగొయ్యకు చెందిన సంగీత అనే మహిళను ఆమె భర్త అప్పలనర్సయ్య దాడి చేసి గాయపర్చినట్లు త్రీటౌన్‌పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళ్ళితే రాజమహేంద్రవరంనకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ అప్పలనర్సయ్య భార్య సంగీతను విడాకుల కోసం వత్తిడి తెచ్చి వేధింపులకు గురి చేయడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఆ కేసును విత్‌డ్రా చేసుకోమని భార్యపై మంగళవారం దాడి చేసి గాయపర్చాడని తీవ్రంగా గాయపడిన ఆమెను బంధువులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారని బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు త్రిటౌన్ పోలీసులు తెలిపారు.



జోరు వాన

రాజమహేంద్రవరంసిటీ: రెండురోజులుగా ఎండలు కాసి ఉష్ణోగ్రతలు మళ్లీ పెరిగిన నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ పలు ప్రాంతాల్లో జోరుగా కురిసిన వర్షాలకు నగర ప్రజలు కొంత ఊరట పొందారు. అయితే ఈ వర్షం నగరంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితం కావడంతో వర్షం కురవడం లేదదనుకుని బైటకు వచ్చిన ప్రజలు వర్షబారిన పడి ఇబ్బంది పడ్డారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

2-7-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	16-00
టమాట	38-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	35-00
దొమ్మేరు వంకాయలు	38-00
పచ్చిమిర్చి	24-00
బెండకాయలు	24-00
కాకరకాయలు	32-00
బీరకాయలు	16-00
క్యాబేజీ	14-00
క్యారెట్	24-00
దొండకాయలు	24-00
బంగాళాదుంపలు	12-00
గోరుచిక్కుడు	28-00
దోసకాయలు	18-00
ఆనబకాయ	13-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	30-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	-
చిలకడదుంపలు	28-00
పెండలం	24-00
కంద	25-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	28-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	50-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	32-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	50-00
కొత్తిమీర కట్ట	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

- రాజమహేంద్రవరం అర్బన్

పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరంసిటీ: భార్య గొడవ పడి పుట్టింటికి వెళ్ళిపోవడంతో మనస్తాపం చెందిన భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. వివరాల్లోకి వెళ్ళితే స్థానిక రైల్వే క్వార్టర్స్ కుచెందిన ముత్యాల కిరణ్‌కుమార్ తన భార్య వెంకటపద్మావతితో గొడవ పడ్డాడు. దీంతో అక్కడికి సమీపంలో ఉన్న పుట్టింటికి ఆమె వెళ్ళిపోయింది. అనంతరం భార్యకోసం వెళ్ళిన కిరణ్ కుమార్ ఇంటికి రావాలని కోరినా ఆమె నిరాకరించడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగాడు. వెంటనే బంధువులు అతడిని చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు టూటౌన్‌పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎంఆర్ వ్యాక్సిన్ చిన్నారులకు తప్పనిసరి

మేయర్ పంతం రజనీశేషసాయి

వ్యాక్సిన్ వేసే ప్రక్రియను పర్యవేక్షించిన ఎమ్మెల్యే ఆకుల, మేయర్, కమిషనర్ విజయరామరాజు



వ్యాక్సిన్ ప్రక్రియను పరిశీలిస్తున్న మేయర్ , ఎమ్మెల్యే, కమిషనర్

రాజమహేంద్రవరం సిటీ: ప్రాణాంతక వ్యాధులు రాకుండా మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్‌ను చిన్నారులకు తప్పనిసరిగా వేయాలని రాజమహేంద్రవరం మేయర్ పంతం రజనీ శేషసాయి అన్నారు. రాజమహేంద్రవరంలో తుమ్మలోవ, సీతంపేట, లిస్టర్‌పేట, నన్నయ్య హైస్కూల్ తదితర ప్రాంతాలలోని రూబెల్లా టీకాల వేసే కార్యక్రమాన్ని మేయర్, ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, కమిషనర్ విజయరామరాజులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ళ మధ్య వయస్సు కలిగిన పిల్లలందరికీ వేయించాల్సిన బాధ్యత వారివారి తల్లిదండ్రులు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య సిబ్బందిపైన ఉందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నారులలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతులుగా ఉండడానికి ఈ వ్యాక్సిన్ ఉపయోగపడుతుందని తెలిపారు. 3, 5 తేదీలలో నగరంలో ఈ వ్యాక్సిన్ వేస్తారని ఆయన తెలిపారు. కమిషనర్ విజయరామరాజు మాట్లాడుతూ రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పని చేయాలని సూచించారు. అనంతరం వార్డుల వారీగా పాఠశాలలో జరుగుతున్న వ్యాక్సిన్ ప్రగతిపై సమీక్షించారు. ఈ వ్యాక్సిన్ భద్రపరచిన ఎఫ్ఆర్‌సీ, అంబేద్కర్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్లను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రెడ్డి పార్వతి, అదనపు కమిషనర్ శ్రీనివాసరావు, మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీ కేంద్రంలో మేయర్, ఎమ్మెల్యే తనిఖీ

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక 39వ డివిజన్‌లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో పింఛన్ పంపిణీ కేంద్రాన్ని మేయర్ పంతం రజనీ శేషసాయి, ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణలు బుధవారం తనిఖీ చేశారు. అక్కడ పింఛన్లు పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. పింఛన్లు లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి నెల సకాలంలో వచ్చి పింఛను తీసుకుని వెళ్ళాలని నగరంలో అర్హులుగా ఉండి, ఇంకా పింఛను రానివారికి పింఛను వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. నగరంలో అర్హులందరికీ ఇళ్ళు వచ్చే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ రెడ్డి పార్వతి, ఈఈ, అధికారులు పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న మేయర్, ఎమ్మెల్యే (2 ఆర్‌జెవై సిటీ 1 అని నెట్‌లో)

పింఛను పంపిణీలో నిర్లక్ష్యం వహించొద్దు

● కమిషనర్ విజయరామరాజు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థలో అర్హులైన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న పింఛను పంపిణీలో ఏఅధికారి నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని కమిషనర్ విజయరామరాజు హెచ్చరించారు. బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలలో పింఛను పంపిణీ చేస్తున్న బట్వాడా కేంద్రాల వద్ద పని తీరును ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందికి అక్కడి నుంచే పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 18,724 మంది పింఛను దారులు ఉండగా, బుధవారం నాటికి 50 శాతం బట్వాడా జరిగిందని తెలిపారు. మిగిలిన పింఛన్లు సకాలంలో చెల్లించేలా చేపడుతున్నామని తెలిపారు.



పింఛన్ బట్వాడా కేంద్రంలో ఐరిష్ తనిఖీ చేస్తున్న దృశ్యం

కార్పొరేషన్ ఏసీపీగా సత్యనారాయణరాజు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా సీహెచ్ సత్యనారాయణరాజు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. గోదావరి అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (గుడా)లో జూనియర్ ప్లానింగ్ అధికారిగా బాధ్యతలు నిర్వహి



స్తున్న సత్యనారాయణ రాజు అక్కడ నుంచి బదిలీపై రాజమహేంద్రవరం ఏసీపీగా వచ్చారు. గతంలో నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగంలో పని హోదాల్లో పని చేసిన అనుభవం సత్యనారాయణ రాజుకు ఉంది. ఈ సందర్భంగా సత్యనారాయణ రాజును కార్పొరేషన్ సిబ్బంది అభినందించారు.

దేశ ఔన్నత్యానికి ప్రతీక మన జాతీయ పతాకం

ఘనంగా పింగళి 140వ జయంతి



పింగళి వెంకయ్యకు నివాళులర్పిస్తున్న సుబ్బారాయుడు తదితరులు

గోదావరిసిటీ: దేశ ఔన్నత్యాన్ని దేశ గౌరవాన్ని పెంపొందించే జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపొందించడం దేశానికే గర్వ కారణమని ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ అధ్యక్షుడు బూర్లగడ్డ సుబ్బారాయుడు అన్నారు. పింగళి 140వ జయంతోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మంగళవారపు పేటలో ట్రైనింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జాతీయ పతాకం గురించి క్లుప్తంగా వివరించారు. అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రాచర్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ పాఠశాల ప్రాంగణంలో మహనీయుల విగ్రహాన్ని ప్రతిష్ఠించడమే కాకుండా వారి చరిత్రను విద్యార్థులకు తెలియజెప్పి. విగ్రహాల పట్ల తీసుకొంటున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. కో ఆప్షన్ సభ్యుడు కోడూరి విరోబా మహరాజ్ మాట్లాడుతూ జాతీయపతాకాన్ని రూపొందించిన ఆంధ్రుడు పింగళి జాతి గుండెల్లో ఉండాల్సింది పోయి, పోటీ పరీక్షల్లో ఆయనొక జనరల్ నాలెడ్జ్ ప్రశ్నగా మిగిలిపోవడం బాధాకరమన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన పింగళి ఆదర్శనీయుడని 23వ డివిజన్ కార్పొరేటర్ యిన్నమూరి రాంబాబు అన్నారు. మాజీ కార్పొరేటర్ కురగంటి సతీష్ మాట్లాడుతూ ప్రపంచములోనే దేశ ప్రతిష్ఠను పెంచేలా హిందూ, ముస్లిం, క్రైస్తవుల చిహ్నాన్ని జాతీయ జెండాలో పొందుపర్చి మన తెలుగువారి ఔన్నత్యాన్ని చాటారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చక్కా త్రినాథ్, రెడ్డి పణిబాబు, కర్రి సత్యనారాయణ, ఉప్పల శ్రీను, ఎస్.కె.రబ్బానీ, సంపత్, సూపరింటెండెంట్ నరసింహ, రమణ, మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

అశోక	బాహుబలి-2
స్వామి	దండుపాళ్యం-2
గీతా అప్సర	వాసుకి
కుమారి	ఫిదా
నాగదేవి	శమంతకమణి
శ్రీ శివజ్యోతి	మాయామాల్
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	నిన్నుకోరి
మేనక	ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్-8
అనూశ్రీ(సాయికృష్ణ)	గౌతమ్‌నంద
సూర్యప్యాలెస్	గౌతమ్‌నంద
సూర్యమినీ	ముబారకా
శ్యామల	ఫిదా
రాజా	గౌతమ్‌నంద

వేదాంత ఉపన్యాసాలు

గోదావరిసిటీ: కళాగౌతమీ ఆధ్వర్యంలో ఈనెల 10నుండి 12 వరకూ స్థానిక దర్పంచర కమ్యూనిటీ హాల్లో సాయంత్రం 6గంటలకు వేదాంత ఉపన్యాసాలు జరుగుతాయని ఆ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ బీవీఎస్ మూర్తి తెలిపారు. విద్యారణ్య బాష్య పండితుడు కడియాల వెంకట సత్యసీతారామ ఘనపాఠి కర్మతత్వంపై, మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణశాస్త్రి బ్రహ్మతత్వంపై, శాస్త్రకల్పద్రుమ చిర్రావూరి శ్రీరామశర్మ ఉపాసనాతత్వం పై మూడు రోజులు ఉపన్యాసాలు జరుగుతాయని ఆ యన తెలిపారు. 14న టి.నగర్ విశ్వేశ్వరస్వామి కల్యాణమండపంలో కళాగౌతమీ వార్షిక సభ జరుగుతుందన్నారు.

5న అమెరికా చిన్నారుల గీతా పారాయణం

గోదావరిసిటీ: రాజమహేంద్రవరం గౌతమీ ఘాట్‌లో శ్రీదత్తముక్తి క్షేత్రంలో ఈనెల 5వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు అమెరికాకు చెందిన చిన్నారులు సింధు(12), శృతి(9) ఇద్దరు సోదరీమణులు భగవద్గీత పారాయణం చేస్తారని దత్తక్షేత్రం నిర్వాహకులు తెలిపారు. చిన్నారులు కాలిఫోర్నియాలో ఉంటున్న విప్పర్తి ఆనందమూర్తి, విజయలక్ష్మి దంపతుల కుమార్తెలని చెప్పారు. తమ పిల్లలకు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ఆధ్యాత్మిక నేపథ్యాన్ని బాల్యంలోనే అలవరచాలన్న సంకల్పంతో మైసూరు శ్రీదత్త పీఠాధిపతి, శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులతో హనుమాన్ చాలీసా, భగవద్గీత వంటివి నేర్పించారు. టెక్సాస్‌లో జరిగిన 24 గంటల హనుమాన్ చాలీసా కార్యక్రమంలో ఈ చిన్నారులు రాణించి గిన్నిస్‌బుక్‌లో నమోదయ్యారు. భగవద్గీతలోని 700శ్లోకాలతోపాటు ఆధ్యాత్మిక ఆధ్యాత్మిక అంశాలను మైసూరులో సచ్చిదానందస్వామిజీ సమక్షాన గతనెలలో ఆలపించి వార ఆశీస్సులు పొందారు. స్వామిజీ సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

15 గంటల విద్యుత్ సరఫరా చేయాలి

కోరుకొండ: వర్షాభావ పరిస్థితుల్లో రైతులు డీలా పడుతున్నారని అందువల్ల ప్రస్తుతం ఇస్తున్న 7గంటల విద్యుత్ సరఫరాను 15గంటలకు పొడిగించాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటి వరకూ పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటిని విడుదల చేయలేదని వర్షాలు సరిగాలేక పుష్కరసాగునీరు రాక రైతులు వరినాట్లు వేయలేకపోతున్నారని రైతులు పేర్కొన్నారు. కనీసం బోర్లు ఉన్న చోటైనా నాట్లు వేద్దామంటే 7గంటల విద్యుత్ సరఫరా సరిపోవడం లేదన్నారు. అందువల్ల 15గంటలు విద్యుత్ సరఫరా చేసినట్లయితే బోర్లు కిందైనా వరినాట్లు వేసుకునే అవకాశం ఉంటుందన్నారు. దీనిపై వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి విద్యుత్ సరఫరాలకు ఆదేశాలివ్వాలన్నారు.

అధికారులపై ఆరోపణలు మానుకోవాలి

- టీడీపీ ఎస్సీసెల్ నాయకులు

కడియం: తాము కూడా తెలుగుదేశం పార్టీ నాయకులమేనని అందరినీ కలుపుకొని ముందుకెళ్లాలని టీడీపీ ఎస్సీసెల్ నాయకులు తెలిపారు. బుధవారం కడియంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంవద్ద టీడీపీ ఎస్సీసెల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాయల సత్యనారాయణ, జల్లి కృపారావులు మాట్లాడుతూ రాజమహేంద్రవరంరూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, దళితులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించారని తెలిపారు. ఇటీవల ఓ అధికారిపై ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారుతెలిపారు. తాము కూడా టీడీపీ పార్టీలో ఉన్న దళితులమే అని అందరినీ సమన్వయ పరచాలే తప్ప వారి వ్యక్తిగత విషయాల కోసం జాతిని అడ్డుపెట్టుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జల్లి కృపారావు, కాయల సత్యనారాయణ, చికిలే కిషోర్, మోతుక మునియ్య, కనికెళ్ళ బుల్లియ్య, బళ్ళ అన్నవరం, మద్దిరాల సద్గుణరావు, చింతపర్తి సత్యనారాయణ, విప్పర్తి శ్రీను, ముత్యాలరావు, ఒగిరాల రాజు, తూలూరి సత్యనారాయణ, ఎంఆర్పీఎస్ నాయకులురత్నంరాజు పాల్గొన్నారు.


టీడీపీ ఎస్సీసెల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఎమ్మెల్యే గోరంట్ల సహకారంతో అభివృద్ధి

- కడియపులంక సర్పంచ్ వారా పాప

కడియం: రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి సహకారంతో తమ గ్రా మంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని కడియపులంక సర్పంచ్ వారా పాప, ఆమె భర్త వారా రాములు తెలిపారు. దోసాలమ్మకాలనీ ప్రాంతంలో ఇటీవల నిర్మిస్తున్న సీసీ రోడ్లను వారా రాము పరిశీలించారు. ఈ సందర్భంగా రాము మా ట్లాడుతూ దోసాలమ్మ కాలనీలో సీసీరోడ్లు, డ్రైన్లు లేక ప్రజలు ఇబ్బందుల దృష్ట్యా ఎమ్మెల్యే గోరంట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. దీంతో ఈ ప్రాంతంలో 14వ ఆర్థికసంఘం నిధులు, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.80లక్షల నిధులతో 15 సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. 90శాతం రోడ్లు పూర్తయ్యాయని మిగిలిన రోడ్లు త్వరలో పూర్తి చే సి దోసాలమ్మకాలనీలో సమస్యలు లేకుండా చూ స్తామని రాము తెలిపారు. దోసాలమ్మ కాలనీ ప్రాంతంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రేషన్‌డిపో, విద్యార్థులకు పాఠశాల సదుపాయం కల్పించే యోచనలో ఉన్నా మని ఈ విషయాన్ని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ వారా పాప, ఆమె భర్త వారా రాము తెలిపారు.


కడియపులంకలో సీసీ రోడ్ల పనులను పరిశీలిస్తున్న దృశ్యం

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

అక్కు ఉపకులపతి ముత్యాలునాయుడు

దివాన్‌చెరువు: ఆధునిక సమాజంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు అన్నారు. అప్పుడే మంచి ఫలితాలు సాధించగలమని చెప్పారు. నన్నయ విశ్వ విద్యాలయానికి ఇన్ఫోప్లేట్ టెక్నాలజీ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్‌కి మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ ఎంవోయూ ద్వారా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగంలో చదువుతున్న బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవసరమైన పూర్తి మెటీరియల్ తక్కువ ఖర్చుతోనే ఆన్‌లైన్ ద్వారా లభిస్తుందన్నారు. విద్యా సులభతరం అయిన నేపథ్యంలో విద్యార్థికి అవసరమైన ఏ సమాచారం అయినా ఆన్‌లైన్ ద్వారా లభిస్తోందన్నారు. అయితే వాటిలో విద్యార్థులకు ఉపయోగపడే సమాచారం మాత్రమే అందించడంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులకు అవసరమైన సమాచారం మాత్రమే ఇవ్వడం కోసమే ఈ కంపెనీతో అవగాహన కుదుర్చుకున్నామన్నారు. దీని ద్వారా బీటెక్ చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ చాలా తక్కువ ఖర్చుతో లభిస్తుందని చెప్పారు. ఈ మెటీరియల్ ఫోటోలు, వీడియోల రూపంలో ఉంటుందని, సంస్థ సూచించే విధంగా విద్యార్థులు ఆన్‌లైన్‌లో పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ టి.మురళీధర్, ఇన్ఫోప్లేట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ ఒ.రమేష్, నన్నయ విశ్వవిద్యాలయం ఐటీడీన్ ఆచార్య పి.సురేష్ వర్మ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పెర్సిస్ పాల్గొన్నారు.


ఒప్పంద పత్రం అందుకుంటున్న ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మురళీధర్

భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శనీయం

ఎమ్మెల్సీ సోము వీర్రాజు

రాజానగరం: అభివృద్ధిలో భారతదేశం రానున్న రోజుల్లో ప్రపంచ దేశాల్లోనే అగ్రగామిగా నిలుస్తుందని ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ అభివృద్ధి మండలి సలహాదారుడిగా నియమితులైన మోది సత్తిబాబుకు నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని అన్నదాన సత్రంలో ఏర్పాటుచేసిన అభినందనసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు దొడ్డ అర్జునరావు అధ్యక్షతన జరిగిన అభినందనసభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ ఇప్పటికే యోగాడేను నిర్వహిస్తున్నాయన్నారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను నలుదిశలా ఇనుమడింపచేయాలన్న సంకల్పంతోనే బీజేపీ పనిచేస్తోందన్నారు. రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమితులైన రాజానగరం గ్రామానికి చెందిన మోది సత్తిబాబును ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన సత్తిబాబు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, రాజమహేంద్రవరం పార్లమెంట్ కన్వీనర్‌గా అనేక పదవులు చేపడుతున్నారన్నారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. అనంతరం సత్తిబాబును పూలమాలలు, దుశ్శాలువాలు, బంగారు ఉంగరంతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ తులసి, నీరుకొండ వీరన్న చౌదరి, గంగిశెట్టి సోమేశ్వరరావు, గంటా స్వామి, తన్నీరు త్రిమూర్తులు, చిన్నారావు, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు నిడమర్తి సత్తిరాజు పాల్గొని సత్తిబాబును పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

యువత స్వయం ఉపాధివైపు అడుగులు వేయాలి

- సీనియర్ టీడీపీ నాయకుడు ప్రసాదు


మొదటి కొనుగోలు చేస్తున్న ప్రసాద్

కడియం: యువత స్వయం ఉపాధివైపు అడు గులు వేయాలని సీనియర్ టీడీపీ నాయకులు వెలుగుబంటి సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుధవా రం కడియంలో గుత్తుల హరీష్ ఏర్పాటు చేసిన వ్యాపారసంస్థను వెలుగుబంటి ప్రసాదు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాదు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం కాపు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా యువత స్వయం ఉపాధి పొందేలా తోడ్పాటునిస్తుందన్నారు. ప్రభు త్వం అందించే సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధివైపు నడవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెలుగుబంటి రఘురామ్(నాని), ఉప్పులూరి బాబి, తంగెళ్ళ బాలు, ప్రదీప్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదలకు వేపాలదిబ్బను ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలి

దివాన్‌చెరువు: దివాన్‌చెరువు పంచాయతీ పరిధిలో గల లక్ష్మీపతి చెరువు, రేగుల చెరువు, నర్సి చెరువులలో నివసిస్తున్న పేదలతోపాటు గ్రామంలోని అర్హులందరికీ వేపాలదిబ్బను ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయాలని దివాన్‌చెరువు సామాజిక కార్యకర్త సూరారపు డేవిడ్‌రాజు కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పంచాయితీలో ప్రభు త్వ భూమి వేపాలదిబ్బ ఉన్నప్పటికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో జాప్యం ఎందుకు జరుగుతుందో అర్థం కావడం లేదన్నారు. అలాగే గ్రామ పంచాయతీ నుంచి పారిశుద్ధ్య కార్మికులు ఏకరూప దుస్తులు, సబ్బులు నిమిత్తం విత్‌డ్రా చేసిన రూ.1.80 లక్షలు నిధులతో వెంటనే కార్మికులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలన్నారు. తద్వారా కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

ఉపాధ్యాయుల సేవలుఅభినందనీయం

దివాన్‌చెరువు: విద్యార్థులకు చక్కని విద్యా బోధన అందించి అందరి మన్ననలను ఉపాధ్యాయులు చిరంజీవి, సుబ్బలక్ష్మి అందుకున్నారని కొండగుంటూరు సర్పంచ్ పల్లేటి వెంకటలక్ష్మి, ఎంపీటీసీ పెమ్మసభోయిన వెంకటేష్ అన్నారు. కొండ గుంటూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చిరంజీవి, సుబ్బలక్ష్మి వేరే పాఠశాలకు బదిలీ అయ్యా రు. ఈసందర్భంగా గురువారం జరిగిన సభ లో వీరిద్దరికి పాఠశాల తరపున ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. తమకు జరిగిన సన్మానానికి ఉపాధ్యాయులు ఉచితరీతిన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వీరబాబు పాల్గొన్నారు.

కొండగుంటూరులోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సర్పంచ్ పల్లేటి వెంకటలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలతో పిల్లలు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు.

విశ్రాంత ఆర్టీఏ అధికారికి సత్కారం

కడియం: రవాణాశాఖలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీవిరమణ పొందిన విశ్రాంత మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ కాళ్ళ సత్యనారాయణను కడియపులంక లారీ ట్రాన్స్‌పోర్టు యజమానులు ఘనంగా సత్కరించారు. పూలమాలవేసి దుశ్శాలువా కప్పి సత్కరించారు. ట్రాన్స్‌పోర్టు నిర్వాహకులు గానుగుల రాంబాబు(బుజ్జి) మాట్లాడుతూ రవా ణా శాఖలో నిజాయితీగా సేవలందించిన అధికారి సత్యనారాయణ కృషి ప్రశంసనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో లారీ ట్రాన్స్‌పోర్టు నిర్వాహకులు, లారీ యజమానులు ఉన్నారు.


విశ్రాంత ఆర్టీఏ అధికారికి సత్కారం చేస్తున్న లారీ యజమానులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాజోలు: పొన్నమండ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ పనులు నిర్వహిస్తున్నందున గురువారం విద్యుత్ నిలుపుదల చేస్తామని రాజోలు ట్రాన్స్‌కో ఏడీఈ సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. ఈసందర్భంగా రాజోలులో బుధవారం ఆయన మాట్లాడుతూ కాట్రేనిపాడు, మెరకపాలెం, కూనవరం, ములికిపల్లి, పొన్నమండ, గోగన్నమఠం, మగటపల్లి గ్రామాల్లో విద్యుత్ పనులు నిర్వహించనున్నామని అందువల్ల విద్యుత్ నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

● మినీ ఇంటర్వ్యూ



పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం

సూర్యావతి, రామేశ్వరం సర్పంచ్

● గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారా?
ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామంలో మురుగునీరు చేరినచోట కాలనీల్లో బ్లీచింగ్ చల్లి పారిశుధ్య చర్యలు చేపడుతున్నాం.

● ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు చేపట్టారా?
ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు లబ్ధిదారులకు అందేలా నిర్మాణాలు చేపడుతున్నామన్నారు.

● మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నారా?
గ్రామంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించేవిధంగా ప్రతిపాదనలు సిద్ధంచేసి అధికారులకు పంపించాం.

తాగునీరు సక్రమంగా జరుగుతుందా?
గ్రామంలో తాగునీటిని సక్రమంగా పంపిణీ చేస్తున్నాం.

● అంతర్వేది

పింగళిని స్ఫూర్తిగా తీసుకోవాలి

మలికిపురం: జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మలికిపురం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ ఆనంద్ అన్నారు. పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా మలికిపురం కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్.ప్రభాకర్, ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో దగ్ధంపై కేసు నమోదు

కొత్తపేట: పాతకక్షల నేపథ్యంలో గుర్తుతెలియని దుండగులు ఆటో దగ్ధానికి పాల్పడినట్టు ఏఎస్ఐ టి.సాంబశివరావు తెలిపారు. వివరాల ప్రకారం మండలపరిధి అవిడి పెదపేటకు చెందిన చిల్లి ప్రసాదరావు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి ఇంటి బయట ఆటో పెట్టుకుని నిద్రిస్తుండగా ఒంటి గంటన్నర సమీపంలో అటువైపు వెళ్లే బాటసారులు ఆటో అంటుకుపోతుందని అరవడంతో బయటకు వచ్చి చూడగా, తన ఆటోపై ఎవరో పెట్రోల్‌పోసి దగ్ధం చేయడానికి పాల్పడ్డారని, పాతకక్షల నేపథ్యంలో ఇది జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆటో పాక్షికంగా దగ్ధమైంది. దీనిపై కేసునమోదు చేసి విచారణ చేస్తున్నట్టు ఏఎస్ఐ సాంబశివరావు తెలిపారు.

● సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	ఫిదా
శంకర్	గౌతమ్‌నంద
పద్మజ	వాసుకి
సత్యజ్యోతి	రైల్వే ఆంటీ

లక్కవరం:

వేణుగోపాల	గౌతమ్‌నంద



లక్కవరంలో మద్యంషాపు తొలగించాలంటూ ధర్నా

మద్యం షాపు తొలగించాలంటూ ధర్నా

మలికిపురం: లక్కవరంలో పంచాయతీ, గుడి సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలని బుధవారం గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఇటీవల పలుసార్లు మద్యంషాపు తొలగించాలని అధికారులకు ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ స్పందించ లేదని ఆరోపించారు. కార్యక్రమంలో ముదునూరి విష్ణుమూర్తిరాజు, శ్రీనివాసరాజు, శ్రీనురాజు, మంగం ప్రసాదరావు, దారా సత్తిబాబు, దేవ రాజేంద్రప్రసాద్, మట్టా రామారావు, పీతల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ముద్రగడకు మద్దతుగా వినూత్న నిరసన

మలికిపురం: కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతుగా ఉన్న నాయకులంతా తమ పదవులకు రాజీనామా చేయాలని లక్కవరంలో జరిగిన జేఏసీ సమావేశం తీర్మానించింది. ఆ విధంగా చేయకపోతే కాపుజాతి క్షమించదన్నారు. జాతీయ రహదారిపై వంటావార్పు చేపట్టాలని, కంచాలు, గరిటెలతో నిరసన తెలపాలని తీర్మానించారు. కార్యక్రమంలో మంగెన నాగభూషణం, మంగెన సింహాద్రి, గంటా నాయుడు, మేకల ఏసుబాబు, ముప్పర్తి త్రిమూర్తులు, కూనపరెడ్డి రాంబాబు, నామన నాగభూషణం, రావి ఆంజనేయులు, అడబాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



అప్పనరామునిలంక పంచాయతీ వార్షికోత్సవం

అంతర్వేది: అప్పనరామునిలంకలో పంచాయతీ కార్యాలయంలో ఐదో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సర్పంచ్ బర్రే శ్రీను అధ్యక్షతన గ్రామ అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి అనంతరం పంచాయతీ వార్షికోత్సవ కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు.

గాయపడిన మహిళ మృతి

ఆత్రేయపురం: గ్యాస్‌పై వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడిన వివాహిత మహిళ చికిత్స పొందుతూ మృతిచెందింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్రేయపురం గ్రామానికి చెందిన గొట్టిముక్కల లక్ష్మి(58) మంగళవారం స్థానిక జ్ఞానపీఠంలో వంటచేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి తీవ్రంగా గాయపడింది. స్థానికులు రాజమహేంద్రవరం ఆసుపత్రికి తీసుకునివెళ్లగా చికిత్స పొందుతూ మృతిచెందింది.

విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

అంతర్వేది: కేశవదాసుపాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నల్లి శామ్యూల్‌రాజు అధ్యక్షతన ఎనిమిదేళ్లపాటు పాఠశాల ఉపాధ్యాయునిగా పనిచేసి మలికిపురం మండలం బదిలీపై వెళ్లిన ఏఎన్ వాణిని సర్పంచ్ మట్టపర్తి గంగాభవానీ, ఉపాధ్యాయులు సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన ఆమె సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో హెచ్ఎం పి.బ్రహ్మాజీరావు, ఎం.హేమంతకుమార్, డి.శుభాకర్ తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని వాణిని సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి వినతిపత్రం

మలికిపురం: 216 జాతీయ రహదారి అలైన్‌మెంట్ మార్చాలని, నరసాపురం-సఖినేటిపల్లి మధ్య వశిష్ఠనదిపై వంతెన నిర్మించాలని తదితర పలు సమస్యలపై కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీకి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజాప్రతినిధులు బుధవారం పార్లమెంటు హాలులో వినతిపత్రం సమర్పించారు. రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు మంత్రిని దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీ కంభంపాటి హరిబాబు, గోకరాజు గంగరాజు, కె.రామ్మోహననాయుడు, తోట రామలక్ష్మి, పండుల రవీంద్ర, తోట నరసింహం, ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, ఎమ్మెల్సీ షరీఫ్ పాల్గొన్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.



కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి వినతిపత్రం ఇస్తున్న ప్రజాప్రతినిధులు

ఆకర్షణీయ గ్రామాలుగా
తీర్చిదిద్దేందుకు కృషి

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో ప్రతి గ్రామాన్ని ఆకర్షణీయ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని బృంద జిల్లా డైరెక్టర్ యడ్ల మైఖేల్ తెలిపారు. బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన ఆకర్షణీయ గ్రామాల ప్రతినిధుల సంయుక్త నిర్వహణలో ప్రతి గ్రామం నుంచి కొంతమందికి ఉపాధి కల్పించి వారితో గ్రామాల డేటాను సేకరిస్తున్నామన్నారు. సఖినేటిపల్లిలో ఈ బృందాలకు ట్రైనింగ్ క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో బిజినెస్ డెవలప్‌మెంట్‌ను పెంచేందుకు ప్రయోగాత్మకంగా ఆకర్షణీయ గ్రామాలను ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల డైరెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మోరి స్మార్ట్ విలేజ్ విశ్వవిద్యాలయంలో ఆకర్షణీయ గ్రామాలపై శిక్షణనిస్తున్న దృశ్యం

సమస్యలపై దృష్టి పెట్టండి: బండారు

కొత్తపేట: గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న మౌలిక సమస్యలపై బూత్‌కమిటీలు దృష్టి సారించాలని కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు పేర్కొన్నారు. బుధవారం వాడపాలెంలో బూత్‌కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా బండారు మాట్లాడుతూ సెప్టెంబరు నెలలో జరిగే ఇంటింటా తెలుగుదేశం పర్యటనను విజయవంతం చేయడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో బండారు సంజీవ్, సర్పంచ్ అజ్జరపు అర్జున్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి, బడుగు సాధుబాబు, బండారు వీరబాబు, కడియం భాస్కర్, ఆదిన సూర్యనారాయణ, బండారు బ్రహ్మాజీ, బండారు బులితాత, చీకట్ల అబ్బు, కోరం జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి నేత్రదానం



తుని: పట్టణంలోని పాతబజారువీధికి చెందిన రంగనాయకమ్మ నేత్ర దానం చేశారు. ఆమె ఇటీవల మృతిచెందారు. రంగనాయకమ్మ నేత్రాలను ఆమె కుటుంబ సభ్యులు కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంకుకు దానం చేశారు. సంస్థ ప్రతినిధి కిశోర్ నేత్రాలను సేకరించి ఐబ్యాంకుకు అందించారు. మరొకరికి చూపును ప్రసాదించాలనే రంగనాయకమ్మ పెద్ద మనసును అంతా కొనియాడారు.

● మినీ ఇంటర్వ్యూ



పారదర్శకంగా భూరికార్డుల నిర్వహణ

టీవీ సూర్యనారాయణ, తహసీల్దార్

● భూరికార్డుల నిర్వహణపై ఇటీవల ఆరోపణలు వచ్చాయి..ఇప్పుడు పరిస్థితి ఎలా ఉంది?

అంతా బాగానే ఉంది. తొండంగి మండలంలో ఎప్పుడూ పారదర్శకంగానే వ్యవహరిస్తున్నాం. కొంతమంది అవగాహనా లోపంతో ఆరోపణలు చేయడం తప్ప ఎప్పుడూ తప్పు చేయలేదు. తప్పు చేయం కూడా.. తొండంగిలో ఎక్కువ ప్రభుత్వ భూములున్నందున ఎస్ఈజెడ్ పరిహారం మంజూరులో ఇబ్బందులు వస్తున్నాయి.

● డిఫారం భూముల బదలాయింపులో ఇబ్బందులు ఉన్నాయా?

అవును. డిఫారం భూములు చేతులు మారడంతోనే ఇబ్బందులు వస్తున్నాయి. పాత రైతుల పేరుమీదే పరిహారం వస్తుంది.. దీంతో కొత్త వారు ఆందోళనకు గురవుతున్నారు. దీంతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోవాలి. కొత్తగా భూములు కొనుగోలు చేసిన వారిపేరిట పరిహారం ఇవ్వాలి.

● రేషన్ షాపుల పర్యవేక్షణ జరుగుతోందా?

రేషన్ దుకాణాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. సమయపాలన పాటించాలంటూ డీలర్లకు సూచనలు అందిస్తున్నారు. సరుకులు సక్రమంగా పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.



తొండంగిరూరల్: పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్స్ పెరగడానికి ప్రధాన కారణం మరుగుదొడ్ల వ్యవస్థ సక్రమంగా లేకపోవడమేనని సుప్రీంకోర్టు గుర్తించి అన్ని పాఠశాలల్లోను మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశించింది. దీంతో ప్రభుత్వం సర్వశిక్షాభియాన్, ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయించింది. అయితే వాటిని పట్టించుకునేవారు కరువవ్వడంతో నిరుపయోగంగా మారాయి. నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అధ్వాన స్థితికి చేరుకున్నాయి. తలుపులు ఊడిపోయి, బేసిన్ పగిలిపోయి, మట్టి పట్టి వాటిని వినియోగించలేని పరిస్థితి వచ్చింది. పాఠశాలల్లో మరుగుదొడ్ల వ్యవస్థ అధ్వానంగా ఉండడం మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు కూడా గుర్తించారు. అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే లోపాలను గుర్తించే విధంగా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు ఏ పాఠశాలలో ఏ పరిస్థితి ఉందో అనే అంశంపై సర్వే ప్రారంభించారు. దీంతో లోపాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో అసలు మరుగుదొడ్లను వాడడం లేదనే విషయం వెలుగు చూసింది. మండల విద్యాశాఖాధికారులు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించే పనిలో నిమగ్నమయ్యారు. నివేదిక అందిన తర్వాత పాఠశాలల్లో మరుగుదొడ్ల వ్యవస్థలో మార్పులు వస్తాయని విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తాం..
మండల విద్యాశాఖాధికారి షేక్ బాబ్జీ

ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల వ్యవస్థపై సమగ్ర సమాచారం సేకరించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం.. అనంతరం మరమ్మతులు చేపట్టి పాఠశాలల్లోని తాగునీరు, మరుగుదొడ్ల వ్యవస్థను మెరుగుపరుస్తాం. చిన్నచిన్న రిపేర్లు తలెత్తినపుడు వెంటనే స్పందించకపోవడం వల్ల విలువైన యూనిట్లు దెబ్బతింటున్నాయి. దీనిపై ప్రధానోపాధ్యాయులకు సూచనలు అందిస్తాం.

రాయితీపై వ్యవసాయ పనిముట్లు, క్రిమి సంహారక మందులు

మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు

కోటనందూరు: రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు, క్రిమి సంహారక మందులు, సూక్ష్మ పోషకాలు అందిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ పనిచేస్తోందని అన్నారు. కేఏ మల్లవరం గ్రామానికి చెందిన రైతులకు బుధవారం రూ. 5 లక్షల మేర రుణాలు అందించారు. ఈ సందర్భంగా కృష్ణుడు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. ఇప్పటికే చాలా మంది రైతులు రుణాలు పొందారన్నారు. ఇంకా ఎవరైనా అర్హులుంటే రుణం కోసం దరఖాస్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాడి రాజుబాబు, జడ్పీటీసీ సభ్యురాలు లగుడు శివకుమారి, సొసైటీ సెక్రటరీ పి. రమేష్, కొండబాబు, అచ్చిపాత్రుడు, శివ పాల్గొన్నారు.



రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న యనమల కృష్ణుడు

'పవన్ కల్యాణ్‌పై నిందలు మోపడం సరికాదు'

కోటనందూరు: పవన్ వ్యక్తిత్వం పూర్తిగా తెలుసుకోకుండా ముద్రగడ పద్మనాభం నిందలు మోపడం సరికాదని కాపు యువకుల సమావేశంలో పలువురు అన్నారు. అన్ని వర్గాలకు మంచి చేయాలనే ఉద్దేశంతో పవన్ ముందుకెళుతున్నారని ప్రజా సమస్యలపై పోరాడుతున్నారన్నారు. అలాంటి వ్యక్తిపై ఏదైనా వ్యాఖ్యానించినప్పుడు ఆచితూచి వ్యవహరించాలని సూచించారు. కాపు సంఘం నాయకుడు సామినీడి కృష్ణార్జున మాట్లాడుతూ ముద్రగడకు ఒక పార్టీ కానీ ఎజెండా కానీ లేదన్నారు. అతని ఉద్యమానికి మద్దతు కూడా లేదన్నారు. వాసం మల్లిబాబు, వాసం దొరబాబు, తేనే శేఖర్, కీర్తి వెంకన్న, వాసం దేవదానం, ఎం. మధు, డి. చక్రం, వాసం చక్రం, వాసం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

● తొండంగి అర్బన్

నేడు 'తాండవ' సమావేశం

కోటనందూరు: తాండవ రిజర్వాయర్ ఆయకట్టుదారుల సమావేశాన్ని గురువారం ప్రాజెక్టు కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు ప్రాజెక్టు చైర్మన్ పారుపల్లి కొండబాబు తెలిపారు. సమావేశానికి నీటి సంఘం అధ్యక్షుడు, రైతులు ప్రాజెక్టు డైరెక్టర్లు, అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు.

ఆయకట్టు భూములకు పంపా జలాలు విడుదల

అన్నవరం: మెట్ట ప్రాంత రైతులకు వరప్రదాయిని అయిన పంపా రిజర్వాయర్ నుంచి ఆయకట్టు భూములకు పంపా జలాలను విడుదల చేశారు. తొండంగి మండలాభివృద్ధి కమిటీ చైర్మన్, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు యడ్ల బేతాళుడు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. యనమల రామకృష్ణుడు, కృష్ణుడు ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అవసరమైతే పుష్కర నుంచి కూడా పంపా రిజర్వాయర్‌కు నీటిని మళ్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇరిగేషన్ డీఈ శేషగిరి రావు మాట్లాడుతూ ప్రస్తుతం పంపా నీటిమట్టం 90 అడుగుల ఉందని తొలిరోజు 50 క్యూసెక్కులు విడుదల చేశామని క్రమేపీ పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పంపా చైర్మన్ మాకినీడి రాంబాబు, వైస్ చైర్మన్ పడాల సత్తిబాబు, ఎన్.శ్రీను, సురేష్, ఈఈ జగదీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



పంపా జలాలు విడుదల చేస్తున్న బేతాళుడు

వర్తకులు ముగింపు సరుకుల వివరాలు తెలియజేయాలి



సూచనలు అందిస్తున్న చంద్రకాంత్

తుని: వర్తకులు ముగింపు సరుకును మదింపు చేసే వివరాలను అధికారులకు తెలియజేయాలని ఆడిటర్ కలువ చంద్రకాంత్ సూచించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తటవర్తి రాజా అధ్యక్షతన బుధవారం వర్తకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ వివిధ అంశాలపై వర్తకులకు అవగాహన కల్పించారు. వ్యాపారులు అధికారులకు సమర్పించాల్సిన ఫారాల గురించి వివరించారు. సమావేశంలో ఛాంబర్ మాజీ అధ్యక్షుడు కారుమూరి హనుమంతరావు, పెనుగొండ కామరాజు తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తుని:	
శ్రీరామ	డీజే
వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	నిన్నుకోరి
పాయకరావుపేట:	
గౌతమ్	నిన్నుకోరి
చిత్రమందిర్	రాధ
సాయిమహల్	శమంతకమణి
సూర్యమహల్	దండుపాళ్యం2
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా

అంగన్ వాడీల ఆందోళన

తుని: పట్టణాల్లో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లను కుదించడాన్ని నిరసిస్తూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స, హెల్పర్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కమిషనర్ వెంకట్రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లను కుదించడం వల్ల మహిళలు, చిన్నపిల్లలకు పూర్తిస్థాయిలో సేవలు అందవని అన్నారు. ఇప్పటికైనా నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. వై. దనలక్ష్మి, వి.మీనా కుమారి, ఆర్.ఉమామహేశ్వరి, డి.మణికుమారి, ఎం.లోవరత్నం, ఎం. కామేశ్వరి, సిహెచ్. గనిరాజు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న అంగన్ వాడీలు




నీటి కుంటల్లో బాతులు

వ్యాపారం వెరీ గుడ్డు

● ఆశాజనకంగా బాతు గుడ్డు ధర ● పెంపకందారుల ఆనందం ● ప్రోత్సాహకరంగా ఎగుమతులు

తొండంగి అర్బన్: బాతుల పెంపకం లాభసాటిగా మారింది. పలువురు బాతుల పెంపకంపై దృష్టి సారిస్తున్నారు. గుడ్డు ధర ఆశాజనకంగా ఉండడంతో పాటు ఒడిషా, పశ్చిమబంగా రాష్ట్రాలకు ఎగుమతులు ప్రోత్సాహకరంగా ఉండడంతో పెంపకందారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో వర్షాలు లేక పొలాలు, నీటి కుంటలు, చెరువులు ఎండిపోవడంతో బాతుల పెంపకానికి ఇబ్బందిగా మారింది. ఎండల కారణంగా ఆహారం దొరక్క బాతులు బక్కచిక్కిపోవడంతో గుడ్ల నాణ్యత లేక కొనుగోళ్ల పడిపోయాయి. ఇటీవల మళ్ళీ ధరలు పెరుగుతుండడంతో పెంపకందారులు ఖుషీగా ఉన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పొలాలు, చెరువులు, నీటి కుంటలు ఎక్కడ చూసినా నీళ్ళే కనబడుతున్నాయి. దీంతో బాతుల పెంపకందారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వాతావరణం అనుకూలంగా మారడంతో మళ్ళీ బాతుల పెంపకందారులు ఇటుగా వస్తున్నారు. ఒంగోలు, ఇతర జిల్లాల నుంచి వచ్చి పెంపకం చేపడుతున్నారు.

ప్రోత్సాహకరంగా బాతు గుడ్డు ఎగుమతులు

బాతుల పెంపకందారులకు మాంసం కన్నా గుడ్లే ప్రధాన ఆదాయవనరు. సాధారణంగా బాతుగుడ్లకు తెలుగురాష్ట్రాల్లో అంతగా ఆదరణ ఉండదు. ఇక్కడ వారు బాతుగుడ్లను తినేందుకు ఇష్టపడరు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కువగా తింటుంటారు. రోజూ బాతు గుడ్ల కోసం ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు వ్యాన్ల మీద వస్తుంటారు. పెంపకందారుల నుంచి గుడ్లను కొనుగోలు చేసి ఎగుమతి చేస్తుంటారు. ఒడిషా, బీహార్, బెంగాల్ తదితర రాష్ట్రాల్లో బాతు గుడ్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. ప్రస్తుతం గుడ్డ ధర 6.50 రూపాయలు ఉంది. నిన్నటి వరకు గుడ్లను కొనుగోలు చేసేవారేలేరని పెంపకందారులు చెప్పారు. ఇప్పుడు ఎక్కువ మంది వస్తుండడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బాతులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిందే..

బాతుల పెంపకం అంత ఆషామాషీ వ్యవహారం కాదు. కంటికి రెప్పలా కాపాడుకోవాలి. నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. పగలంతా పొలాల్లోని నీటి కుంటల్లో తిరిగి బాతులు ఆహారాన్ని సంపాదించుకుంటాయి. పెంపకందారులు రోడ్డ పక్కన ప్లాస్టిక్ వలలు చుట్టి అందులో రాత్రి వేళల్లో బాతులను ఉంచుతారు. పెంపకందారులు వాటి పక్కనే గుడారాలు వేసుకుని జీవిస్తారు. పాములు, ఇతర విష పురుగుల ప్రభావం కూడా అధికంగానే ఉంటుంది. ఒక్కోసారి పెంపకందారులు ప్రాణాల మీదకు కూడా తెచ్చుకుంటారు. చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో పెంపకందారులు బాతులను పెంచుతున్నారు. ప్రభుత్వం రాయితీలు అందిస్తే మరింత ప్రోత్సాహకరంగా ఉంటుందని వారు అంటున్నారు.

ఉపాధి కూలీలకు గిట్టుబాటు కూలి కల్పించాలి

ఎంపీడీవో భమిడి శివమూర్తి


సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీడీవో

తొండంగిఅర్బన్: ఉపాధి హామీ కూలీలకు సాధ్యమైనంత ఎక్కువ కూలి గిట్టుబాటయ్యేలా పనులు కల్పించాలని ఎంపీడీవో భమిడి శివమూర్తి సూచించారు. ఉపాధి హామీ అధికారులు, సిబ్బందితో బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 194 రూపాయలకు తక్కువ కాకుండా కూలి వచ్చేలా చూడాలన్నారు. కొత్తపనులు గుర్తించి ఎక్కువ పనిదినాలు కల్పించాలన్నారు. వనం- మనం కార్యక్రమం కింద రోడ్ల పక్క ఉద్యానవన తోటలను పెంచాలన్నారు. అవసరమైన చోట్ల జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి పనులు పూర్తి చేయాలన్నారు. దీనిపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ, సహకారాలు తీసుకోవాలన్నారు. పనులపై అలసత్వం వహించరాదన్నారు. వ్యవసాయ పనులు వేగంగా జరుగుతున్నందున వ్యవసాయశాఖాధికారులు రైతులకు మరింత సహాయ, సహకారాలు అందించేవిధంగా సర్వం సిద్ధంగా ఉండాలన్నారు. అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. వర్షాలు వస్తున్నందున అందుకనుకూలంగా పనులు చేయాలన్నారు. ఎక్కువగా నీటి వనరులకు సంబంధించిన పనులు చేపట్టాలన్నారు. ఉపాధిహామీ ఏపీవో బి. చిరంజీవిరావుయాదవ్, సూపరింటెండెంట్ సత్యనారాయణ, ఏపీఎం సత్తిబాబు, పంచాయతీ కార్యదర్శులు, సూరాడ రాంబాబు, మొయ్యేటి తారకేశ్వరరావు, ద్రాక్షారపు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ


ఇంటి ప్లాన్ లను అందిస్తున్న చైర్మన్ యినుగంటి సత్యనారాయణ

తుని: అర్హులైన వారందరికీ సొంతి ఇంటిని నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ అన్నారు. 24వ వార్డులో గృహ నిర్మాణాలకు బుధవారం ఆయన ప్లాన్ లు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలను అన్ని విధాల ఆదుకోవాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. పట్టణంలో ఇళ్లు లేనివారందరికీ పక్కా గృహాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మొత్తం 5 వేల గృహాలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు రాపేటి సూరిబాబు, కర్రి వెంకటరమణ, రాపేటి పద్మ, మళ్ల పార్వతి, ఆడారి అచ్చిరాజు పాల్గొన్నారు.

'ముద్రగడ పాదయాత్రపై ఆంక్షలు తగవు'

కాపు నాయకుల కొవ్వొత్తుల ప్రదర్శన

తుని: ముద్రగడ పాదయాత్రను ప్రభుత్వం అనుమతించాలని డిమాండ్ చేస్తూ కాపు జేఏసీ నాయకులు బుధవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. శాంతి భద్రతల పేరుతో పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకుంటుందని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా ముద్రగడ పాదయాత్ర చేసి తీరతారని కాపు నాయకుడు, ముద్రగడ వియ్యంకుడు నరిశే శివాజీ అన్నారు. ఉద్యమాన్ని అణచివేయాలని కాపు జాతి సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతుందని తెలిపారు. కార్యక్రమంలో సకురు నాగేంద్ర, కుసనం దొరబాబు, పోడిశెట్టి గణేష్, వంగలపూడి గోవిందబాబు, గరగా సూర్యారావు, వంగలపూడి వాసు, మాకినీడి బాబు, ప్రగడ చక్రరావు, వేముల శివ, కంకిపాటి జమీలు, బోడాల కనకబాబు తదితరులు పాల్గొన్నారు.


పట్టణంలో కాపు నాయకుల కొవ్వొత్తుల ప్రదర్శన

సేంద్రియ ఎరువులతో సాగు లాభదాయకం


సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని పరిశీలిస్తున్న నాయకులు

తునిరూరల్: సేంద్రియ ఎరువులతో సాగు చేపట్టాలని ఆత్మ కమిటీ చైర్మన్ గొల్లపల్లి రాంబాబు అన్నారు. తేటగుంటలో వర్మీకంపోస్టు తయారీ విధానాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లాభసాటి అని అన్నారు. సేంద్రియ పద్ధతులతో రైతులు వివిధ రకాల కూరగాయాలను పండించడం అభినందనీయమన్నారు. సర్పంచ్ గజ్జి అప్పలరాజు, సొసైటీ అధ్యక్షుడు గొల్లపల్లి నూకరాజు, పేరూరి బాబు, గజ్జి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మెట్టలో భారీ వర్షం

జగ్గంపేట/గండేపల్లి: జగ్గంపేట, గండేపల్లిలో బుధవారం ఉదయం భారీ వర్షం కురిసింది. ఉదయం రెండు గంటల పా టు ఎడతెరిపిలేకుండా వర్షం పడింది. వర్షాకాలం ప్రారంభమైన తర్వాత మొదటిసారిగా భారీ వర్షం కురవడంతో రహదారులన్నీ నిండిపోయాయి. పల్లపు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా జగ్గంపేట తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాలు నీటమునగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు గంటలపాటు జనం రాకపోకలు స్తంభించాయి. ఎక్కడికక్కడే ప్రజలు ఇళ్లకు పరిమితమయ్యారు. వర్షంతో వాహనదారులు అవస్థలు ఎదుర్కొన్నారు. మరోపక్క కొన్నిరోజులుగా ఎండ తీవ్రత, ఉక్కపోతకు గురైన ప్రజలు బుధవారం కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు. భారీవర్షం పంటల సాగుకు ఉపయోగకరంగా ఉంటుందని రైతులు అంటున్నారు.. గండేపల్లి మండలం ఎన్టీరాజాపురం రోడ్డు మార్గంలో చెరువు తెగిపోవడంతో నీరు ఉధృతంగా బయటకు వచ్చింది.. స్థానికులు చేపలు పట్టుకున్నారు. వర్షం దాటికి రోడ్లన్నీ చెరువుల్లా మారాయి.

నీట మునిగిన పంట పొలాలు

గోకవరం: గోకవరం మండలంలో బుధవారం హఠాత్తుగా కురిసిన భారీ వర్షానికి ప్రజలు అతులాకుతులమయ్యారు. ముఖ్యంగా చాలా ప్రాంతాలలో పంట పొలాలు నీట మునిగాయి. ఆకుమడులకు మాత్రం చాలావరకు ఈవర్షం కలిసి వచ్చిందనే చెప్పవచ్చు. గోకవరంలోని డ్రైవర్సుకాలనీ వర్షపు నీటితో నిండిపోయింది. పలు ఇళ్ల చుట్టూ నీరు చేరడంతో స్థానికులు సంచరించేందుకు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఏజెన్సీ ప్రాంతం నుంచి వచ్చే వర్షపు నీటికి బురదకాలువ కూడా ప్రవహించింది. రోడ్డుపై ఏర్పడ్డ పెద్దపెద్ద గోతులలోకి నీరు చేరడంతో వాహనదారులు నానా అగచాట్లు పడ్డారు.

● మినీ ఇంటర్వ్యూ



నర్సరీల ఎక్స్‌పోతో రైతులకు సాంకేతిక పరిజ్ఞానం

ఎ.మల్లిఖార్జునరావు, ఉద్యానవనశాఖ అధికారి

●ఉద్యానవన రైతులకు ప్రస్తుతం ఉన్న పథకాలు ఏమిటి ?

ఈనెల 15నుంచి 19వరకు విజయవాడ సిద్దార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల కాంపౌండ్‌లో ఆర్గానిక్ అండ్ నర్సరీ ఎక్స్ పో జరుగుతుంది.

●ఈ నర్సరీ ఎక్స్‌పో రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుంది?

ఈనర్సరీ ఎక్స్‌పోలో వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి నర్సరీ రైతులు వస్తారు. తద్వారా వారు అవలంబిస్తున్న సాంకేతిక విధానాలు మన నర్సరీ రైతులు తెలుసుకోవడం, మనం అవలంబిస్తున్న విధానాలు, కొత్త పోకడలు వారు తెలుసుకోవడం జరుగుతుంది. దీనిద్వారా మనకు కొంత సాంకేతిక వస్తుంది.

●ఈ నర్సరీ ఎక్స్‌పోలో నర్సరీ రైతులు స్టాల్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందా?

ఈ ఎక్స్‌పోలో స్టాల్ ఏర్పాటు చేసుకోవాలనుకుంటే 10x10 సైజు అయితే రూ.7,500 అదే 10x16 సైజు స్టాల్ అయితేరూ.10వేలు చెల్లించాల్సి ఉంటుంది.

●ఎంతమంది రైతులకు అవకాశం ఉంటుంది? స్టాల్ ఏర్పాటుకు ఏమి చేయాలి?

20 మంది రైతుల వరకు స్టాల్ ఏర్పాటుచేసుకునే అవకాశం ఉంది. రైతులు ఆయా స్టాల్ పరిమాణం బట్టి సదరు సొమ్మును కమీషనర్ ఆఫ్ హార్టికల్చర్, గుంటూరు పేరుమీద డీడీ రూపంలో తీసి, దరఖాస్తు పూర్తిచేసి ఈ నెల 8లోపు ఉద్యానవనశాఖ కార్యాలయంలో ఇవ్వాలి.

●కడియం

మౌలిక సదుపాయాలు కల్పించండి

● హుకుంపేట, రామకృష్ణనగర్ వాసుల మొర



గుంతలమయంగా తయారైన రోడ్డు

రాజమహేంద్రవరంరూరల్: కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు నిర్వహించామంటున్న పాలకులు మాటలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. అధికారుల అలసత్వ ధోరణితోనే పనులు ముందుకు సాగడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఎమ్మెల్యే తీసుకొచ్చిన నిధులను వాటిని సక్రమంగా వినియోగించుకోలేని పరిస్థితి రూరల్ మండలంలో ఏర్పడింది. చాలావరకు రోడ్లన్నీ ప్రపోజల్స్‌కే పరిమితమవుతున్నాయేతప్ప ఆచరణకు నోచుకోవడంలేదు. దీంతో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్నా వారికి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేకపోతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రాజమహేంద్రవరం రూరల్ మండలం హుకుంపేట పంచాయతీ పరిధిలోని రామకృష్ణనగర్ ప్రాంతంలో సుమారు 15 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. నేటికి ఆ ప్రాంతంలో గ్రావెల్, మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. రోడ్డంతా గుంతలు పడి వర్షం పడితే చాలు తమ బాధలు వర్ణనాతీతమని ఆ ప్రాంత వాసులు ఎస్‌కేవీ ఆలీమస్తాన్ తదితరులు చెబుతున్నారు. కనీసం డ్రైనేజీ సౌకర్యం కూడా లేదని, రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు ఉండడంతో పాములు కూడా తిరుగుతున్నాయని దీంతో భయం గుప్పెట్లో వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. వీధి లైట్లు కూడా లేవని, చీకటిపడితే అంధకారంగా తయారవుతుందని, ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామకృష్ణనగర్ సాయిబాబా దేవాలయానికి ఎదురుగా ఉన్న 3వ వీధిలో మరింత దారుణంగా ఉందని ఆ ప్రాంతవాసులు చెబుతున్నారు. గ్రామసభలోను, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమాలలోను, జన్మభూమి కార్యక్రమాలలోను మా ప్రాంత సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్ళామని ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని చెబుతున్నారు. గతనెల రోజులుగా అయితే హుకుంపేటలో పారిశుధ్యం మరింత దారుణంగా తయారైందని చెబుతున్నారు. రోడ్ల డ్రైనేజీ విషయమై పంచాయతీ కార్యదర్శికి ఎప్పుడు చెప్పినా ప్రపోజల్ తయారైంది. రోడ్లు వేస్తామని చెబుతున్నారేగాని తమ సమస్యలు పట్టించుకోవడంలేదని చెబుతున్నారు. రామకృష్ణనగర్, సాయిబాబా గుడికి ఎదురుగా ఉన్న 3వ రోడ్డునే పక్కన పెడుతున్నారని, అటు, ఇటు రోడ్లు వేశారని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని కొన్ని ప్రాంతాల్లో జన సంచారం లేనిచోట, నాయకులు సిఫార్స్‌చేసిన చోట మాత్రమే అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారని, ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న తమ ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయారని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.



రోడ్డు పక్కన ఏపుగా పెరిగిన చెట్లు

హుకుంపేట, రాజవోలు కార్యదర్శుల బాధ్యతల స్వీకరణ

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండలం పరిధిలో గత కొంతకాలంగా నెలకొన్న కార్యదర్శులు బదిలీలు, రిలీవ్‌లు, ఇన్‌చార్జిలు, వ్యవహారం ముగిసినట్లయింది. హుకుంపేట గ్రామ కార్యదర్శిగా ఎస్‌వీ ఆదిత్య, రాజవోలు గ్రామ కార్యదర్శిగా ఎస్‌వీఆర్ సత్యనారాయణలు బాధ్యతలు స్వీకరించినట్టు ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. ఎస్‌వీ ఆనంద్ అనపర్తి మండలం కుతుకులూరు గ్రామకార్యదర్శిగా పనిచేస్తూ హుకుంపేటకు బదిలీపై వచ్చారు. అదేవిధంగా ఎస్‌వీఆర్ సత్యనారాయణ, ఆలమూరు మండలం సందిపూడి గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ బదిలీపై రాజవోలుకు వచ్చారు. ఇక మండలంలో తొర్రేడు, కోలమూరు గ్రామాలకు పూర్తిస్థాయి కార్యదర్శులను నియమిస్తూ మండలంలో చాలా వరకు సమస్యలు పరిష్కారమవుతాయి. కాతేరు, బొమ్మూరు గ్రామాలను పరిపాలనా విభాగంలో కొంతకాలం ఇన్‌చార్జిల పాలనే కొనసాగనుంది.

బుర్రిలంకలో కాపుల వినూత్న నిరసన

జోరున వర్షంలోను మోకాళ్లపై ప్రదర్శన

కడియం: బుర్రిలంకలో బుధవారం కాపు నాయకులు వినూత్న ప్రదర్శన చేశారు. జోరున వర్షం కురుస్తున్నా మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. మాజీ మంత్రి, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా ఆందోళన చేపట్టారు. కాపులకు ఇస్తామన్న రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ముద్రగడ పాదయాత్ర చేయడం ఖాయమని ఆయనకు మద్దతుగా తామంతా ఎపుడూ ఉంటా మని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టి నర్సయ్య, పాటంశెట్టి రవి, తాడాల చక్రవర్తి, తిరుమలశెట్టి శ్రీను, కొత్తపల్లి మూర్తి, పాటంశెట్టి సుబ్బారావు, నాగిరెడ్డి రామకృష్ణ, పాటంశెట్టి సునీల్, ఈలి సత్తిబాబు, ఆకుల బాబీ, రత్నం విజయ్, ఏకే రాజు, నాగిరెడ్డి రామ్ లక్ష్మణ్, రత్నం అయ్యప్ప, రత్నం సూరిబాబు, గాద రామన్న, రత్నం చిన్నబ్బులు తదితరులు పాల్గొన్నారు.



బుర్రిలంకలో మోకాళ్లపై నిరసన తెలుపుతున్న కాపు నాయకులు

అన్ని హంగులతో పంచాయతీ భవనాన్ని నిర్మించాలి

● ఈఈ పి.విజయసాయి

కడియం: గ్రామ సుపరిపాలనకు పంచాయతీ కార్యాలయాన్ని అన్ని హంగులతో నిర్మించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.విజయసాయి అన్నారు. దుళ్ళలో రూ.13లక్షల 50వేల ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులు, రూ. లక్షా 50వేలు పంచాయతీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ పంచాయతీ భవనంలో ఏర్పాటుచేస్తున్న సర్పంచ్, కార్యదర్శి, ఎగ్జిక్యూటివ్ గదులను, సమావేశ మందిరాలను అన్నిరకాల హంగులతో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఈఈ విజయసాయి జేఈ రాజబాబుకు పలు సూచనలు చేశారు. భవిష్యత్‌లో బహుళ అంతస్తులకు ఉపయోగపడే విధంగా పునాది ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ, డీఈ రమేష్, జేఈ రాజబాబు తదితరులు ఉన్నారు.



పంచాయతీ భవనాన్ని పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ ఈఈ, డీఈ

జడ్పీటీసీ రోజా విషయంలో న్యాయం జరగాలి

● అంబేద్కర్ యూత్ నిరసన

కడియం: దళిత జెడ్పీటీసీ పాలపర్తి రోజాకు ప్రభుత్వ కార్యాలయంలో జరిగిన అవమానంపై వెంటనే న్యాయం చేయాలని అంబేద్కర్ యూత్ డిమాండ్ చేసింది. దుళ్ళలో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్‌యూత్ నిరసన తెలిపారు. జెడ్పీటీసీ రోజాకు ప్రభుత్వ కార్యాలయంలో అవమానం జరిగిందని దళితనాయకులంతా ఫిర్యాదు చేసి 48గంటలు దాటినా ఇప్పటికీ న్యాయం జరగలేదనివారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూత్ వరసాల శ్రీను, గుంటూరి రమేష్, గుంటూరి ప్రవీణ్, గుంటూరి పుల్లాజీ తదితరులు ఉన్నారు.



దుళ్ళలో అంబేద్కర్ విగ్రహంవద్ద నిరసన తెలుపుతున్న అంబేద్కర్ యూత్

'ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోండి'

గోకవరం: ప్రభుత్వ సాయాన్ని గృహనిర్మాణ లబ్ధిదారులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కె.రత్నకుమారి, తహసీల్దార్ పీవీవీ గోపాలకృష్ణ అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో హౌసింగ్ లబ్ధిదారుల ఎంపికపై బుధవారం నిర్వహించిన గ్రామసభలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తహసీల్దార్లు మాట్లాడుతూ పల్స్ సర్వేలో నమోదైన లబ్ధిదారులను గుర్తించి వారికి గృహనిర్మాణ పథకంలో ఇళ్లను మంజూరు చేశామన్నారు. ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని వారు లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.

ఉమా గోకర్ణేశ్వరస్వామి ఆలయంలో కాపు జేఏసీ నాయకుల పూజలు

గోకవరం: కాపులకు ఇచ్చిన హామీలను పరిష్కరించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని గోకవరంలోని శ్రీ ఉమాగోకర్ణేశ్వరస్వామి ఆలయంలో బుధవారం కాపు జేఏసీ నాయకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. కాపు నాయకుడు ముత్యం నాని ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పరమశివునికి సమర్పించారు. కాపులను అణచివేసే రీతిలో సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని పలువురు దుయ్యబట్టారు. వీరికి స్థానిక దళిత నాయకుడు వరసాల ప్రసాద్ తన సంఘీభావాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో కాపు నాయకులు దాసరి ధర్మరాజు, పల్లెల రామకృష్ణ, సుంకర పెద్దపండు, మైపాల పండు, సుంకర చిన్నపండు, అరిసెపు డాక్టర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

వీఎస్ మహల్	ఫిదా
శ్రీవిజయాటాకీస్	ఫిదా
శ్రీవెంకటసూర్య	గౌతమ్‌నంద
మురళీకృష్ణ	గౌతమ్‌నంద